ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Kadapa, Nizamabad, Ongole, Warangal, Tirupathi,Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

25-2-2024 ఆదివారం సంపుటి: 30 సంచిక: 25 పేజీలు: 16 వెల: 8.00

టిటిడి క్యాలెండర్‌లో ఇక తిరుపతి పుట్టినరోజు వేడుక 3లో

100 సీట్లతో బిజెపి తొలి జాబితా సిద్ధం 5లో


మోదీ ప్రభుత్వ గ్యారెంటీ
మన సంకల్పం వికసిత భారత్
అన్నదాతల సౌభాగ్యం
లక్ష 25 వేల PM కిసాన్ సమృద్ధి కేంద్రాలు
ఒన్ స్టాప్ షాప్‌గా అభివృద్ధి చేయబడ్డాయి; రైతులకు ఇంటి దగ్గరే ఆధునిక సౌకర్యాలు, సమాచారం అందుతోంది
మరింత సమాచారం కొరకు స్కాన్ చెయ్యండి


cbc 22201/13/0295/2324

# టిడిపి-జనసేన ఉమ్మడి అభ్యర్థులు రెడీ

## తొలివిడతలో టిడిపి-94, జనసేన-5గురు అభ్యర్థుల జాబితా

## పొత్తులో జనసేనకు 24 అసెంబ్లీ, 3 ఎంపి సీట్లు

## కుప్పం నుంచి చంద్రబాబు, మంగళగిరి నుంచి లోకేష్, తెనాలి నుంచి నాదెండ్ల మనోహార్ బరిలోకి


శనివారం విజయవాడలో ఉమ్మడి జాబితాను విడుదలచేస్తున్న చంద్రబాబు, పవన్

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం,జనసేన పార్టీల తరపున శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితా విడుదలైంది. టిడిపి అధినేత చంద్రబాబు,జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ఒకే వేదికపై నుంచి ఈ అభ్యర్థుల పేర్లను ప్రకటించారు.తొలి విడుతగా 94 చోట్ల పోటీ చేసే తెలుగుదేశం పార్టీ అభ్యర్థుల పేర్లను చంద్రబాబు ప్రకటించారు పొత్తులో భాగంగా అసెంబ్లీ స్ధానాలు,3 లోక్‌సభ స్థానాల్లో జనసేన పార్టీ పోటీ చేయనుంది. ఇందులో 5 అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులను పవన్ ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు కుప్పం నుంచి,చలనచిత్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ హిందుపురం నుంచి, ఆయన అల్లుడు నారా లోకేష్ మంగళగిరి నుంచి పోటీ చేస్తారు జనసేన రాజకీయ వ్యవహారాల ఇన్‌చార్జి నాదెండ్ల మనోహార్ తెనాలి నుంచి పోటీ చేస్తారు.ఈ సీటు విషయంలోను,నందిగామ,జగ్గయ్యపేట టిక్కెట్ల విషయంలో కొంతసేపు జనసేన పట్టుబట్టిన చివరి టిడిపికే ఆ సీట్లు ఇవ్వడానికి జనసేన అంగీకరించిందంటున్నారు. పవన్ కల్యాణ్ >>2



# వ్యవసాయ అనుబంధ రంగాల్లో మహిళలకు మెరుగైన ఉపాధి

## సుస్థిర ఆదాయ లక్ష్యంతో 'జగనన్న జీవక్రాంతి' పథకం

## మహిళా రైతులకు పలు ప్రోత్సాహకాలు, రాయితీ సదుపాయాలు: సిఎం జగన్

**విజయవాడ, ఫిబ్రవరి24, ప్రభాతవార్త ప్రతినిధి:** రైతులకు వ్యవసాయంతో పాటుగా ప్రత్యామ్నయ ఆదాయ వనరులను వృద్ధి చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందుబాటు లోకి తీసుకుని వస్తుందని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు, వ్యవసాయంతో పాటు అనుబంధరంగాల్లో గ్రామీణ మహిళలకు కీలక భాగస్వామ్యం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటికే పాడిపరిశ్రమ, సన్నజీవులు, కోళ్లపెంపకం వంటి అంశాల్లో స్త్రీలకు ప్రభుత్వం అన్నిరకాలు చేయూతను అందిస్తోంది.ఈ చర్యలతో పాటు వ్యవసాయరంగంలో స్త్రీలకు అండగా నిలవాలనే దిశలో ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టాలని అధికారులకు సిఎం వైఎస్ జగన్మోహన రెడ్డి ప్రత్యేక ఆదేశాలు జారీచేసారు. ఆయా వ్యవసాయ అనుబంధ రంగాల గురించి రైతు భరోసా కేంద్రాల ద్వారా మహిళా రైతులకు సందేశాలు పంపారు. వ్యవసాయ ఆదారిత అనుబంధ రంగాల్లో స్త్రీల భాగస్వామ్యం మరింత వృద్ధి చేసేందుకు ప్రభుత్వం సంపూర్ణ చేయూతను అందిస్తోందని సిఎం జగన్ తెలిపారు. రైతులకు వ్యవసాయంతో పాటుగా ప్రత్యామ్నయ ఆదాయ వనరులను వృద్ధి చేసుకునేందుకు వీలుగా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందుబాటు లోకి తీసుకుని వస్తుందని ముఖ్యమంత్రి అన్నారు, సిఎం జగన్ జీవనక్రాంతితో పాటుగా వ్యవసాయ రంగంలో అందుబాటులోకి తీసుకుని వచ్చిన వివిధ పథకాల అమలుపై ఎప్పటికప్పుడు విస్తృత స్థాయిలో పర్యవేక్షణ నిర్వహిస్తున్నారు. అధికారు లకు ఈపథకాల అమలుకు సంబంధించి అధికా రులకు అన్ని అంశాల్లో సూచనలు చేసామన్నారు. అధికారులద్వారా ఈ పథకాల ప్రయోజనాలను పొందాలన్నారు. ప్రతి రైతు ఆర్థికంగా వ్యవసాయంతో పాటు అనుబంధరంగాలపైన దృష్టిపెట్టాలన్నారు. రైతు కుటుంబాల్లో ఆర్థిక పరిపుష్టత పెరగాలంటే మన మహిళలు అనుబంధ రంగాలపై దృష్టి పెట్టాలన్నారు.వారు ఆర్థిక ంగా నిలద్రొక్కునేందుకు సం క్షేమ పథకాలను అమలు చేయాల్సి వుందన్నారు. ఆ దిశలోఅక్క చెల్లెమ్మలు తక్కువ శ్రమ, తక్కువ పెట్టుబడితో ఆర్థికంగా పరిపుష్టిని సాధించి, జీవనస్థాయిని పెంచుకునేందుకు ప్రభుత్వం వారిని ప్రోత్స హిస్తుందన్నారు. అందులో భాగంగానే అమూల్ పాలవెల్లువ కార్యక్రమంలో భాగంగా అమూల్‌తో చేసుకున్న ఒప్పందంతో అనూహ్య లాభాలు పాల ఉత్పత్తి దారులు సాధిస్తున్నారని వివ రించారు. పాల ఉత్పత్తి రంగంలో ఎపి మహిళలు గత ప్రభుత్వ హయాంలో కన్నా రెట్టింపు ఆదా యాన్ని సాధిస్తున్నారన్నారు. మహిళలకు వ్యవసాయ అనుబంధంగా జీవన క్రాంతి పథకం కింద 45 ఏళ్లనుంచి 60 ఏళ్లవారికి లబ్ది కల్పిస్తామన్నారు. మొత్తం మూడు విడతలుగా >>2

# గ్రూప్-2 పరీక్షకు భారీ ఏర్పాట్లు

## రాష్ట్ర వ్యాప్తంగా 1327 కేంద్రాల ఏర్పాటు

## పర్యవేక్షణకు 24 మంది ఐఎఎస్ అధికారులు

## అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విస్తృత బందోబస్తు


శనివారం ఎపిపిఎస్సీ పరీక్షలపై సమీక్ష నిర్వహిస్తున్న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కెఎస్ జవహార్‌రెడ్డి

**విజయవాడ, ఫిబ్రవరి24, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ఈ నెల 25వ తేది ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించనున్న ఎపిపిఎస్సీ గ్రూపు-2 స్క్రీనింగ్ రాత పరీక్షలకు విస్తృతమైన ఏర్పాట్లు చేయడం జరిగిందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహార్‌రెడ్డి వెల్లడించారు.ఈ అంశంపై శనివారం విజయవాడలోని సిఎస్ క్యాంపు కార్యాయలం నుంచి ఆయన జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు,ఎపిపిఎస్సీ తదితర అధికారులతో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదివారం జరుగనున్న గ్రూపు-2 ప్రిలిమినరీ స్క్రీనింగ్ పరీక్షలు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంతంగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్లు ఎస్పీలను ఆదేశించారు.జిల్లాల్లో పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు,ఎస్పీలను సీఎస్ ఆదేశించారు. జిల్లాల్లో పరీక్షల నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్లు,ఎస్పీలను ఆదేశిస్తూ ఆయా పరీక్షా కేంద్రాల్లో తాగునీరు, విద్యుత్తు సరఫరా వంటి కనీస సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1327 కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగనున్నాయన్నారు.

ఉదయం 10.30గంటల నుంచి 1గంట వరకు పరీక్షలు జరుగుతాయి. పరీక్షలు సజావుగా జరిగేందుకు నిరంతర పర్యవేక్షణకై 24మంది అఖిల భారత సర్వీసుల అధికారులు 450మంది రూట్ అధికారులు, 1330 మంది లైజనింగ్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. అదే విధంగా 24వేల 142మంది ఇన్విజిలేటర్లు, మరో 8500 ఇతర సిబ్బందిని ఆయా పరీక్షా కేంద్రాల్లో నియమించడం జరిగిందన్నారు.విస్తృత బందోబస్తు చర్యల్లో భాగంగా 3971 మంది పోలీసు సిబ్బందిని నియమించడంతో పాటు పరీక్షా పత్రాలు,జవాబు పత్రాలు తదితర కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ నిర్దేశిత ప్రాంతాలకు సురక్షితంగా తరలించేందుకు వీలుగా 900 మంది ఎస్కార్ట్ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు.మొత్తం పరీక్షల తీరును ఎపీపీఎస్సీ నుండి 51 మంది అధికారులు పర్యవేక్షించనున్నారని తెలిపారు. ఎపీపీఎస్సీ కార్యదర్శి ప్రదీప్‌కుమార్ ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి ఏర్పడింది. ఇప్పటికే అదే ప్రాంతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది. మరట్వాడా నుండి దక్షిణ తమిళనాడు వరకూ అంతర్గతంగా కర్నాటక మీదుగా సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ఉపరితల ద్రోణి ఏర్పడింది. వీటి ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా రెండు రోజుల పాటు ఈ నెల 26వ తేదీ వరకూ తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది.

ఆంధ్రలో కూడా అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉంది. దక్షిణ తెలంగాణ, పరిసర ప్రాంతాలపై ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో పలు జిల్లాల్లో తేలికపాటి జల్లులు పడతాయని పేర్కొంది. ఆదివారం ఉత్తర తెలంగాణతో సహా 14 జిల్లాల్లోను, సోమవారం దక్షిణ తెలంగాణలోని 8 జిల్లాల్లో వర్షం కురిసే వీలుందని వెల్లడించింది. తెలంగాణలోని ఆసిఫాబాద్, మంచిర్యాల, కరీంనగర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, >>2

# కాపుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన పవన్

## - మంత్రి రోజా



**తిరువతిరూరల్, ఫిబ్రవరి24 ప్రభాత వార్త:** పొత్తులో భాగంగా తెలుగుదేశం పార్టీ, జనసేనకు కేటాయించిన సీట్ల లోనే తెలిసిపోయింది పవర్ లేని స్టార్ పవన్ కల్యాణ్ అని రాష్ట్ర మంత్రి ఆర్కే రోజా వ్యంగ్యఅస్త్రాలు విసిరారు. చంద్రబాబు విసిరే కుక్క బిస్కెట్ల కోసం పవన్ కల్యాణ తోక ఊపుతూ జనసైనికులను నిండా మోసం చేసారని ఆరోపించారు. కాపుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన ఘనత పవన్ కల్యాణ్‌కే దక్కుతుందన్నారు. శనివారం వేదాంతపురంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.

టిడిపి, జనసేన కూటమి అభ్యర్థుల జాబితాతోనే తెలుస్తోంది... వైఎస్సార్సీ 175/175 సీట్లను గెలుస్తామని ధీమా వ్యక్తం చేసారు. రెండు పార్టీలలో పోటీచేసే అభ్యర్థుల జాబితా చూసాక, పవన్ కల్యాణ్ ఎందుకు పార్టీ పెట్టాడో కూడా అర్థం కావడం లేదని, మాకేకాదు జనసేన నాయకులకు, కార్యకర్తలకు ఏమీ అర్థం కాని పరిస్థితిలో ఉన్నారని ఎద్దేవ చేసారు. నిన్నటివరకు పవర్ షేరింగ్, సీట్ షేరింగ్, ఓట్ షేరింగ్ అని ప్రగల్భాలు పలికాడని, తీరా చూస్తే పావలాశాతం కూడా సీట్లు తెచ్చుకోలేకపోయాడని విమర్శించారు. పవన్ కల్యాణ్ మోసపూరిత మాటలకు జనసైనికులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు.

2019లో ఓ సభలో పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ తన పార్టీని తెలుగుదేశం ఎలా చూస్తోందో చెప్పుకొచ్చిన విషయాన్ని గుర్తు చేసారు. సముద్రం ఎవరి కాళ్లు పట్టుకోదని...పర్వతం తలవంచదని పెద్దపెద్ద డైలాగులు కొట్టిన పవన్ కళ్యాణ్.. చంద్రబాబు వేసిన ముష్టికి ఎందుకు తలవంచారో జనసైనికులకు సమాధానం చెప్పాలన్నారు. చంద్రబాబు, బాలకృష్ణ, లోకేష్ పోటీ స్థానాలను ప్రకటించుకున్నారు గాని, పవన్ ఎక్కడి నుండి పోటీ చేస్తారో చెప్పలేదన్నారు. పవన్ పోటీ చేసే స్థానాన్ని చంద్రబాబు ఇంకా డిసైడ్ చేయలేదా అని వ్యంగ్యంగా మాట్లాడారు. 40 >>2


వనదేవతలను తీసుకెళుతన్న దృశ్యం

# వన దేవతలకు జన నీరాజనం

## 'అమ్మ'లను గమ్యస్థానాలకు తరలించే పండుగ

## మొక్కులు తీర్చి దీవెనలు పొందిన కోట్లాదిమంది భక్తులు

**మేడారం, ప్రభాతవార్త :** నాలుగు రోజులుగా ఎంతో వైభవంగా నిర్వహించిన మహాజాతర పండుగ శనివారంతో దేవతల వనప్రవేశానికి పునాదిగా నిలిచింది. గద్దెలపై కొలువుదీరిన సమ్మక్క, సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజు దేవ, దేవతలను గమ్యస్థానాలకు చేర్చేందుకు రాత్రి 6 గంటలకు పూజార్లంతా పయనమై గద్దెలకు చేరుకున్నారు. ఇందులో భాగంగానే సమ్మక్కపూజారులు, పూజార్ల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు ఆధ్వర్యంలో ప్రధానపూజారిమునేందర్ ఇంట్లో >>2

# జాహ్నవి మృతి కేసు రివ్యూ కోరిన భారత్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 24:** అమెరికాలో ఎపికి చెందిన జాహ్నవి కందుల మృతికి కారణమైన పోలీసు అధికారి కెవిన్ డవేపై నేరాభియోగాలు మోపడం లేదని అక్కడి అధికారులు వెల్లడించిన సంగతి తెలిసిందే. ఈ నిర్ణయాన్ని సమీక్షించాలని శనివారం సియాటెల్ భారత రాయబార కార్యాలయం కోరింది.జాహ్నవి కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నాం. తగిన పరిష్కారం కోసం ఈ కేసు గురించి స్థానిక అధికారులు, సియాటెల్ పోలీసుల వదనద గట్టిగా లేవనెత్తాం. సమీక్ష కోసం ప్రస్తుతం ఈ కేసులను సియాటెల్ అటార్నీ కార్యాలయానికి సిఫారసు చేసిన విషయం తెలిసిందే. దర్యాప్తు నివేదిక కోసం వేచి చూస్తున్నాం. ఈ విషయంలో సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నాం అని సియాటెల్‌లోని భారత రాయబార కార్యాలయం ఎక్స్‌లో పోస్టు పెట్టింది.

కర్నూలు జిల్లాకు చెందిన 23 ఏళ్ల కందుల జాహ్నవి 2023 జనవరిలో సియాటెల్‌లోని పోలీసు పెట్రోలింగ్ వాహనం ఢీకొని మృతి చెందిన విషయం తెలిసిందే. సాక్ష్యాధారాలు లేకపోవడంతో డవేపై అభియోగాలు మోపడంలేదని పేర్కొంటూ.. కింగ్ కౌంటీ ప్రాసీక్యూటింగ్ కార్యాలయం రెండు రోజుల క్రితం ప్రకటించింది. సీనియర్ అటార్నీలతో దీనిపై విచారణ జరిపిన తర్వాతే ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలిపింది.

# 613 కోట్లతో 'అమృత్ భారత్'

## 34 రైల్వే స్టేషన్ల ఆధునీకరణ: ద.మ. రైల్వే జిఎం అరుణ్ కుమార్ జైన్

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** రాబోయే అర్థ శతాబ్దిలో, ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రైల్వే మంత్రిత్వ శాఖ దేశ వ్యాప్తంగా చేపట్టనున్న 554కిపైగా రైల్వే స్టేషన్లలో ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అనుగుణంగా, అత్యాధునిక సదుపాయాలను కల్పించే క్రమంతో పాటు మరో 1500 ఆర్‌ఓబి/ ఆర్‌యుబిలకు, శంకుస్థాపన, ప్రారంభోత్సవాలను ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఈ నెల 26 వర్చువల్ ద్వారా చేయనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ తెలిపారు. ఈ మేరకు ఆయన శనివారం ఆన్‌లైన్‌లో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. అమృత్ భారత స్టేషన్ పథకంలో భాగంగా, ఎపిలో రెండు దశల్లో రూ.982.9 కోట్ల రూపాయల వ్యయంతో మొత్తం 49 స్టేషన్లను అమృత్ భారత్ స్టేషన్ పథకంలో అభివృద్ధి చేయనున్నట్లు ఆయన అన్నారు.

తొలిదశలో ఇప్పటికే 369.60 కోట్ల వ్యయంతో చేపట్టిన పనులు దాదాపుగా పూర్తి అయ్యాయని వాటిలో కొన్నింటిని ప్రారంభించడంతోపాటు, తాజాగా రెండోదశలో మంజూరు చేసిన రూ.613. 30 కోట్ల రూపాయల వ్యయంతో అదనంగా చేపట్టనున్న మరో 34 రైల్వే స్టేషన్లలో ఆధునికరించనున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రంలో రెండో దశలో స్టేషన్లలో మంజూరుచేసిన నిధుల వివరాలు.. ఆదోని రూ.10.26 కోట్లు, అనంతపురం రూ.9.29 కోట్లు, అనపర్తి రూ.20.71, బాపట్ల రూ.17.13, చీరాల రూ.17.13, చిత్తూరు రూ.13.99, కంభం రూ.11.7, ధర్మవరం రూ. 7.14, ద్రోణాచలం రూ.8.64, యలమంచిలి రూ.13.13, గిద్దలూరురూ.11.7, గుత్తి రూ.10. 81, గుడివాడ రూ.17.13, గుణదలరూ.14,13, గుంటూరురూ. 15.8,కడప రూ.20.35, మాచెర్ల రూ.9.5, మచిలీపట్నం రూ.17.13, మదనపల్లె రూ.8.01, మంగళగిరి రూ.13.6, మంత్రాలయం రోడ్ రూ.3.58, మార్కాపురం రోడ్ రూ.11.6, నడికూడి రూ.11.3, నంద్యాల రూ.10.6, నరసరావుపేట రూ.11.3, పాకాల రూ.7.28, రాజమండ్రి రూ.214.00, రాజంపేట రూ.5.93, రాయనపాడు రూ.12.13, సామర్లకోట రూ.15. 13, సత్తెనపల్లి రూ.11.3, శ్రీకాళహస్తి రూ.11.9, తాడిపత్రి రూ.7.68, విను >>2

25-2pg2exHMNWJQE.qxd:25-2pg2exHMNWJQE.qxd 1/1/02 7:05 AM Page 1





శనివారం ముంబయిలో ఒక లోకల్ ట్రైన్‌లో ప్రయాణించిన కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

# ముంబయి లోకల్ ట్రైన్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్

**ముంబయి, ఫిబ్రవరి 24:** కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం ముంబయి లోకల్‌ట్రైన్‌లో ప్రయాణిస్తూ అందరినీ ఆశ్చర్య పరిచారు. ఆమె ఘట్‌కోపర్‌నుంచి కళ్యాణ్‌వరకూ ట్రైన్‌లోప్రయాణిస్తూ అందరితోముచ్చటించినట్లు ఆమె కార్యాలయం అధికారిక ఎక్స్‌లో ట్వీట్ చేసింది. అందులో ఆమె యువతతో ఉత్సా హంగా మాట్లాడుతూ సెల్ఫీలకు ఫోజులిస్తూ కనిపించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి రైల్వే సదుపాయాలు సేవలపై ప్రయాణీకులను అడిగి తెలుసుకున్నారు. రైళ్లలో రద్దీ, మౌలిక సదుపాయాల కల్పనపై చర్యలు తీసుకోవాలని వారు ఆమెను కోరారు. నిర్మలమ్మ ఈ విధంగా రైల్లో ప్రయాణించి ప్రజలతో ముచ్చటించడంపై అన్నివర్గాల ప్రజలు ఆమెను అభినందిస్తున్నారు. రోజూ ఈ రైళ్లలో 60 లక్షలమంది ప్రయాణి స్తున్నారని, ప్రధానిమోడీ కూడా ఇలా రైళ్లలో ప్రయాణించి ప్రజలతో ముచ్చటిస్తుంటారు. గత ఏడాది ముంబయి మెట్రోలో కొత్తసేవలను ప్రారంభించిన అనంతరం మోడీ గుండావలి, మోగ్రా స్టేషన్లమధ్య మెట్రోలో ప్రయాణించారు. అప్పుడు ఆయనతోపాటు మహారాష్ట్ర ముఖ్య మంత్రి ఏక్‌నాథ్ షిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌లు కూడా ఉన్నారు.

# మెరుగైన ఉపాధి

>> జీవన క్రాంతి పథకాన్ని అమలు చేస్తారు. వ్యవసాయ అనుబంధరంగాలపై గత ప్రభుత్వాలు ఉదాశీనతను ప్రదర్శించాయన్నారు.గత ప్రభుత్వ హయాంలో ఇవి పూర్తి నిర్లక్ష్యానికి గురయ్యా యన్నారు. వాటికి పునర్జీవం కల్పించాలని ప్రభుత్వం ఎన్నడు ఆలోచన చేయలేదన్నారు.తాను ప్రజాసంకల్ప పాదయాత్రం సందర్భంగా ఇచ్చిన ఈ రంగాలకు మంచి చేకూరుస్తామని వాగ్దానం చేసా మన్నారు. ఈ రోజు నెరవేర్చామన్నారు. అక్కచెల్లె మ్మలకు తోడుగా నిలవాలన్నదే తమ ప్రభుత్వ ఆశయమన్నారు. వారికి జీవనోపాధి కోసం ఐటీసీ, అమూల్, రిలయెన్స్ ఫీఅండ్‌జీ, హెచ్‌ఎల్‌ఎల్, అల్లానావంటి సంస్థలతో ఒప్పందం,ఆయా సంస్థల సహకారంతో అక్కచెల్లెమ్మలకు ఆయా వ్యాపారాల్లో తోడ్పాటు కల్పిస్తామన్నారు. ఆ విధంగా వారికి వ్యాపారంలో లాభాలు వచ్చే విధంగా ప్రభుత్వం సహకారమందిస్తోందన్నారు.గొర్రెలు,మేకల యూని ట్లుల్లో నాణ్యమైన జీవాలు రావడానికి వీలుగా ఇద్దరు పశువైద్యులు,సెర్ప్ అధికారులు, బ్యాంకు అధికారులతో కమిటీని ఏర్పాటు చేసామన్నారు.

అవి లబ్ధిదారులకు అడుగడుగునా తోడుగా నిలుస్తాయన్నారు,వారికి ధృవీకరణ తరువాతే వాటి కొనుగోలుకు అవకాశం కల్పిస్తామన్నారు. గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాల ద్వారా జగనన్న జీవక్రాంతి, చేయూత,ఆసరా పథకాల ద్వారా అవసరమైన సేవలు అందిస్తామన్నారు, కీలకంగా పశువులు, జీవాలకు టీకాలు వేయడం, ఇతర వేటర్నరీ సర్వీసులు ఆర్బీకెల పరిధిలో చేస్తామన్నారు. రైతులకు మాదిరిగా పశువులకు పశు కిసాన్ క్రెడిట్ కార్డులు ఇస్తామన్నారు. వైఎస్సార్ సన్నజీవుల నష్ట పరిహారం (ఇన్సు రెన్స్)ను ఆర్బీకెల పరిధిలోకి తీసుకుని వస్తున్నామన్నారు. రాష్ట్రంలో మేకలు, గొర్రెలు పెంపకందారులకు అల్లానా గ్రూపు అందు బాటులో ఉంటుందన్నారు.వ్యవసాయ అనుబంధ రంగా మరింత సృజనాత్మకతను సాదించే దిశలో మహిళలకు శిక్షణ అందిస్తామన్నారు. వ్యవసా యంతో పాటుగా మేకలు,పశువులు,కోళ్ళు. చేపల సాగు వంటివి చేపడితే రైతు కుటు ంబాలకు అండగా ఉంటుందన్నారు.

కరువు,కాటకాలు వచి ్చనా అవి ఆదుకుంటా యన్నారు.రైతన్నలకు అక్కచెల్లెమ్మలకు అదనంగా ఆదాయం కల్పించే వనరులు అవి అన్నారు.ఈ విషయంలో మహిళలకు ప్రోత్స హం,ఆర్థికంగా సహకరించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంటుం దన్నారు. ఇప్పటి అమూల్,జగన్న పాలవెల్లువ ద్వారా వారి సగటు ఆదాయాన్ని ప్రభుత్వం వృద్ధి చేసిందన్నారు.

అదే రీతిలో వ్యవసాయ అనుబంధరంగాలపై ఆధారపడ్డ మహిళల కోసం జీవక్రాంతి పథకాన్ని అందుబాటులోకి తీసుకునివచ్చామన్నారు. మహిళ లకు మెరుగైన జీవనోపాధి, తద్వారా సుస్థిర ఆదాయం లక్ష్యమే 'జగనన్న జీవక్రాంతి'పథకం ముఖ్య ఉద్దేశంమన్నారు. మహిళలకు మెరుగైన జీవనోపాధి, తద్వారా సుస్థిర ఆదాయం లక్ష్యమే 'జగనన్న జీవక్రాంతి'పథకం ముఖ్యఉద్దేశం. వ్యవ సాయ అనుబంధ రంగాలను ప్రోత్స హించడం ద్వారా రైతుల్లో మరింత ఆర్థిక అభివృద్ధి వస్తుందన్నారు.



శనివారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతున్న టిడిపి అధినేత చంద్రబాబు. చిత్రంలో పవన్, నాదెండ్ల, అచ్చెన్నాయుడు, యనమల తదితరులు

# ఉమ్మడి అభ్యర్థులు రెడీ

>> ప్రస్తుతానికి జనసేన నుంచి తొలి జాబితాలో అయిదుగురి అసెంబ్లీ అభ్యర్థులను ప్రకటించారు.ఉమ్మడి జాబితాల విడుదల సందర్భంగా టిడిపి నేత చంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసం,భావి తరాల భవిష్యత్తు కోసమే జనసేనతో పొత్తు నిర్ణయం అన్నారు. తమ పొత్తు కుదిరిన రోజే వైఎస్సార్సీ పార్టీ కాడి వదిలేసేందన్నారు. భారతీయ జనతా పార్టీ కలిసివస్తే తగిన సమయంలో నిర్ణయం తీసుకుంటామన్నారు. తాము ఈ రోజు ప్రకటించిన ఉమ్మడి అభ్యర్థుల జాబితాను గమనిస్తే జనసేన అభ్యర్థులంతా విద్యావంతులేనన్నారు. టిడిపి, జనసేన జాబితాలో మొత్తం 19మంది మహిళలకు అవకాశం కల్పించామన్నారు.అభ్యర్థుల్లో 45 ఏళ్లలోపు వారు 24 మంది ఉండగా 60 ఏళ్లలోపు వారు 55 మంది,70 ఏళ్లలోపు వారు 20 మంది ఉన్నారన్నారు

**తెలుగుదేశం పార్టీ తొలి జాబితా అభ్యర్థులు వీరే**

ఇచ్ఛాపురం- బెండాళం అశోక్, టెక్కలి-అచ్చెన్ననాయుడు, అముదాలవలస- కూనరవికుమార్, రాజాం-కోండ్రు మురళీ,కురుపాం-తోయ్యక జగదీశ్వరి, పార్వతీపురం-విజయ్‌బోనెల,సాలూరు-గుమ్మడి సంధ్యారాణి, బొబ్బిలి -ఆర్‌ఎస్‌వీకేకు రంగారావు(బేబి నాయన) , గజపతినగరం-కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం-అదితి గజపతిరాజు, విశాఖ ఈస్ట్- వెలగపూడి రామకృష్ణబాబు, విశాఖ వెస్ట్ - పిజివిఆర్ నాయడు,అరకు-సియ్యారి దొన్నుదొర, పాయకరావుపేట-వంగలపూడి అనిత, నర్శీపట్నం- చింతకాయల అయ్యన్న పాత్రుడు,తుని-యనమల దివ్య,పెద్దాపురం-నిమ్మకాయల చిన రాజప్ప, ముమ్మిడివరం-దాట్ల సుబ్బరాజు,పి,గన్నరం- రాజేశ్‌కుమార్, కొత్తపేట-బండారు సత్యానందరావు, మండపేట-జోగేశ్వరరావు, రాజమండ్రి సీటి-ఆదిరెడ్డివాసు, జగ్గంపేట-జ్యోతుల వెంకట అప్పారావు(నెహ్రు), ఆచంట-పితాని సత్యనారాయణ, పాలకొల్లు- నిమ్మల రామానాయుడు, ఉండి-మంతెన రామరాజు, తణుకు-అరిమిల్లి రాధాకృష్ణ, చింతలపూడి-సోంగరోషన్, నూజివీడు- కొలసు పార్థసారధి, గన్నవరం-యార్లగడ్డ వెంకట్రావు, గుడివాడ-వెనిగండ్ల రాము,పెడన-కాగిత కృష్ణ ప్రసాద్, మచిలీపట్టణం-కొల్లు రవీంద్ర, పామర్రు-వర్ల కుమార రాజ, విజయవాడ ఈస్ట్ - గద్దె రామ్మోహనరావు, నందిగామ- తంగిరాల సౌమ్య, జగ్గయ్యపేట- శ్రీరామ్‌రాజగోపాల్(తాతయ్య),తాడికొండ - తెనాలి శ్రవణ్‌కుమార్,మంగళగిరి-నారా లోకేష్, పొన్నూరు- దూళిపాళ్ళ నరేంద్ర, మేమూరు(ఎస్సీ) - నక్కా ఆనంద్‌బాబు,రేపల్లె - అనగాని సత్యప్రసాద్, బాపట్ల - వి.నరేంద్రవర్మ, ప్రత్తిపాడు(ఎస్సీ)-బూర్ల రామాంజినేయులు,చిలకలూరిపేట-పత్తిపాటి పుల్లారావు, సత్తెనపల్లి-కన్నా లక్ష్మీనారాయణ, వినుకొండ-జివి ఆంజనేయులు,మాచర్ల-జూలకంటి బ్రహ్మానందరెడ్డి, యర్రగొండపాలెం(ఎస్సీ)-గూడూరి ఎరిక్సన్‌బాబు, పర్చూరు- ఏలూరి సాంబశివరావు, అద్దంకి-గొట్టిపాటి రవికుమార్,సంతనూతలపాడు(ఎస్సీ)- బొమ్మాజీ నిరంజన్ విజయకుమార్,ఒంగోలు-దామచర్ల జనార్ధన రావు, కొండపి-డోలా బాలవీరాంజనేయస్వామి, కనిగిరి-ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కావలి-కావ్య కృష్ణారెడ్డి, నెల్లూరు సిటీ- పి.నారాయణ, నెల్లూరు రూరల్-కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, గుడూరు(ఎస్సీ)- పాశం సునీల్‌కుమార్, సూళ్లూరుపూట (ఎస్సీ)-నెలవేల విజయశ్రీ, ఉదయగిరి-కాకర్ల సురేష్, కడప -మాధవిరెడ్డి, రాయచోటి-మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, పులివెందుల-మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి,మైదుకూరు-పుట్టా సుధాకర్ యాదవ్, ఆళ్ళగడ్డ-భూమా అఖిలప్రియ, కర్నూలు- టిజి భరత్, పాణ్యం-గౌరు చరితారెడ్డి, నంద్యాల-ఎన్‌ఎండీ ఫరూక్, బనగాలపల్లి- బిసి జనార్దనరెడ్డి, డోన్-కోట్ల సూర్యప్రకాశరెడ్డి, పత్తికొండ- కెఇ శ్యాంబాబు,కోడుమూరు-బొగ్గుల దస్తగిరి,రాయదుర్గం-కాలువ శ్రీనివాసులు,ఉరవకొండ-పయ్యావుల కేశవ్, తాడిపత్రి- జెసి అస్మిత్‌రెడ్డి,శింగనమల(ఎస్సీ)-బండారు శ్రావణిశ్రీ, కల్యాణ్‌దుర్గం-అమిలినేని సురేంద్ర బాబు, రాప్తాడు - పరిటాల సునీత, మడకశిర(ఎస్సీ)- ఎంఈ సునీల్‌కుమార్, హిందుపురం-నందమూరి బాలకృష్ణ, పెనుకొండ-సవిత, తంబళ్ళపల్లె-జయచంద్రారెడ్డి,పీలేరు-నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి, నగరి - గాలి భానుప్రకాశ్, గంగాధరనెల్లూరు(ఎస్సీ)-డాక్టర్ వివిఎం థామస్, చిత్తూరు-గురజాల జగన్‌మోహన్, పలమ నేరు-ఎస్.అమరనాథ్‌రెడ్డి, కుప్పం-నారా చంద్రబాబునాయుడులు టిడిపి అభ్యర్థులుగా పోటీ చేస్తారు.,

**జనసేనపార్టీ అసెంబ్లీ తొలిజాబితా అభ్యర్థులు వీరే ,**

నెల్లిమర నుంచి లోకం మాధవి, అనకాపల్లి నుంచి కొణతాల రామకృష్ణ, రాజానగరం నుంచి బత్తుల రామకృష్ణ,కాకినాడ రూరల్ నుంచి పంతం నానాజీ, తెనాలి నుంచి నాదెండ్ల మనోహార్‌లు జెఎస్పీ అభ్యర్థు లుగా రంగంలో ఉంటారు,ఈ జాబితా విడుదల సందర్భంగా పవన్ కల్యాణ్ ఉద్వేగంగా మాట్లాడుతూ మనం ఒక లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు.ఎన్ని సీట్లుల్లో పోటీ చేస్తున్నామో కాదు,ఎన్నింటిలో మనం అనుహ్య విజయాలను సాధించాలనే దానిపై దృష్టి పెట్టాలన్నారు.

# ఉపరితల ద్రోణి

>> వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తుందని ప్రకటించింది. హైదరాబాద్‌లో రాత్రి సమయాల్లో తేలకపాటి వర్షం పడుతుందని తెలిపింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని తెలంగాణ స్టేట్ డెవలప్‌మెంట్ అండ్ ప్లానింగ్ సొసైటీ వెల్లడించింది. అదే సమయంలో రాత్రి పూట ఉష్ణోగ్రతలు పెరిగే వీలుందని తెలిపింది. కాగా ఈ నెల 27వ తేదీ నుండి ఉష్ణోగ్రతలు పెరుగుతాయని పేర్కొంది.

# 'అమృత్ భారత్'

>>కొండ రూ.12.4 కోట్ల రూపాయల చొప్పున రెండో దశలో మొత్తం 34 రైల్వే స్టేషన్లను రూ.613.3 కోట్ల రూపాయలతో ఆధునికరించ నున్నట్లు ఆయన వెల్లడించారు.

అలాగే రాష్ట్రంలో 59, రాయలసీమలోని అన్నమయ్య, కడప, అనంతపురం, కర్నూలు, నారాయణపేట, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో మొత్తం 24 ప్రాంతాల్లో ఆర్‌యుబిలను శంకుస్థాపన గావించడంతోఓపాటు, జాతికి అంకితం చేయనున్నట్లు ఆయన తెలిపారు. సమావేశంలో ముఖ్య పౌర సంబంధాల అధికారి రాకేష్, పిఆర్‌ఓలు అనిల్‌కుమార్, రాజేష్, శ్రీనివాసులు, నాగరాజు, కరుణాకర్, ఆయా విభాగాల సంబంధిత జోనల్ ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రైల్వే అభివృద్ధి పనులకు ప్రధాని మోడి శంకుస్థాపన

**హైదరాబాద్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయను న్నారు. రాష్ట్రంతోపాటు దేశవ్యాప్తంగా 500పైగా అమృత్ భారత్ స్టేషన్‌లను ప్రారంభించను న్నారు. సోమవారం రాష్ట్రంలో రూ.621కోట్లు పనులకు శంకు స్థాపన చేయనున్నారు. అందులో భాగంగానే రాష్ట్రంలో రూ.230కోట్లకు పైగా నిధులతో చేపట్టనున్న 15 అమృత్ భారత్ స్టేషన్లు, రూ.169కోట్లకు పైగా నిధులతో 17 రైల్వే ఫ్లైఓటర్లు, అండర్‌పాస్‌లు నిర్మించను న్నారు. అంతేకాకుండా రూ.221కోటతో పూర్తి చేసిన మరో 32 రైల్వే ఫ్లై ఓవర్, రైల్ అండర్ పాస్‌లను జాతికి అంకితంచేస్తారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ తెలంగాణకు సంబంధించిన ప్రాజెక్టువిలువ రూ.621కోట్లు, రాష్ట్రంలో మొత్తం 40 అమృత్ భారత్ స్టేషన్ల పునరా వృద్ధికి రూ.224కోట్లు ఖర్చుచేస్తున్నారు. ఇందులో భాగంగానే రూ.894 అంచనా వ్యయంతో గత ఆగస్టు 21 అమృత్ భారత్ స్టేషన్ల పునరాభివృద్ధికి ప్రధానికి భూమి పూజ చేసిన సంగతి తెలిసింది. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. అమృత్ భారత్‌లో భాగంగా దక్షిణ మధ్యరైల్వే స్టేషన్ల ఆధునీకరణ, ఆర్‌ఓబి, ఆర్‌యుబి నిర్మాణానికి రూ.1853 కోట్లు కేటాయించారని జిఎం అరుణ్‌కుమార్ తెలిపారు.

## తాకట్టు పెట్టిన పవన్

>> ఐయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకునే చంద్ర బాబు, కేంద్రంలో చక్రం తిప్పుతానని డప్పుకొట్టు కునే చంద్రబాబు, పవర్‌లేని పవర్‌స్టార్‌లు సి.యం. జగన్మోహన్‌రెడ్డి చూసి వణికిపోతు న్నారని ఎద్దేవ చేసారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో కలుసుకుని, ఎవరి చంకనెక్కాలో తెలియని గందరగోళంలో ఉన్నారన్నారు.

# జన నీరాజనం

>> ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తరువాత ఆడబిడ్డలు మొక్కులు చెల్లించారు. డోలు వాయిద్యాలతో ధూప, దీప నైవేద్యాలు సమర్పించారు. అక్కడి నుండి గుడికి బయలుదేరి వెళ్ళారు. సమ్మక్క గుడిలో పూజారులు, గ్రామపెద్దలు సమ్మక్క దేవతకు ఇష్టానుసారంగా మొక్కులు సమర్పించారు. మహాజాతర పండుగ సందర్భంగా ఏమైనా పొరపాట్లు జరిగేదుంటే క్షమించమని వేడుకున్నారు. అక్కడి నుండి బయలుదేరి గద్దెలకు చేరుకున్నారు. పోలీసులు రూప్ పార్టీ బందోబస్తు నడుమ గద్దెలకు వెళ్లారు. మహాజాతర పండుగ సందర్భంగా చిలకలగుట్ట నుండి సమ్మక్క దేవతను కుంకుమ భరణి రూపంలో గద్దెలపై ప్రతిష్ట చేశారు. అదే కుంకుమ భరణిని వన ప్రవేశం సందర్భంగా దేవుని కుండలను గద్దెలపై ఉంచి కుంకుమ భరణి రూపంలో ఉన్న సమ్మక్కను తీసుకుని చిలకలగుట్టకు పయనమయ్యారు. కిలో మీటర్ దూరంలో ఉన్న చిలకలగుట్టకు చేరుకుని యధాస్థానంలో ఉన్న కుంకుమభరణిని ఉంచుతారు. రాత్రి 9 నుండి 10 గంటల నడుమ పూజారులు అంతా ప్రత్యేక పూజలు నిర్వహించి మళ్ళొచ్చే రెండేండ్లకు ఒకసారి జరిగే మహాజాతర పండుగకు వచ్చి దర్శిస్తామని మొక్కులు సమర్పించారు. అక్కడి నుండి బయలుదేరి గమ్యస్థానాలకు చేరుతారు. దేవతలను గమ్యస్థానాలకు తరలించే క్రమంలో పగిడిద్దరాజు (సమ్మక్కభర్త)ను పెనక వంశస్తులైన పూజారులు పగిడిద్దరాజును తీసుకుని డోలు వాయిద్యాలతో గోవిందరావుపేట మండలంలోని లక్ష్మీపురం చేరుకున్నారు. శనివారం రాత్రికి అక్కడ విడిది చేసి మరుసటి రోజైన ఆదివారం నాడు అక్కడి నుండి కదిలి లింగాల, గుండాల మీదుగా పూనుగొండ్లకు చేరుకుంటారు. పగిడిద్దరాజు ఆలయంలో ప్రతిష్ట చేసి మొక్కులు సమర్పించారు. అదేవిధంగా గద్దెలపై ప్రతిష్ట కాబడిన గోవిందరాజును కాక వంశస్తులైన పూజారులు తీసుకుని ఊరట్టం మీదుగా అర్ధరాత్రి సమయంలో కొండాయికు చేరుకున్నారు. పూజలు నిర్వహించి మరుసటి రోజు ఆదివారం పండుగ చేస్తారు. ఈ క్రమంలో సమ్మక్క కూతురు అయిన సారలమ్మను కాక వంశస్తులైన పూజారులు గద్దెలపై నుండి ప్రధాన పూజారులు అయిన కాక సారయ్య, కాక శ్యాం, కాక కిరణ్ డోలువాయిద్యాలతో కదిలించి కన్నెపెల్లికి చేరుకున్నారు. ఈ విధంగా నలుగురు దేవతలు క్రమాధిక్రమంలో గమ్యస్థానాలకు చేరుకున్నారు. లక్షలాది మంది భక్తులు చివరి రోజు అయిన శనివారం రోజు రాత్రి వరకు దేవతలంతా వన ప్రవేశం చేసే వరకు వేచి ఉన్నారు. దేవతలు పయనమై వెళ్ళే క్రమంలో గద్దెల ముందట దేవతల దీవెనలను పొందారు. రెండేండ్లకు ఒకసారి జరిగే జాతరకు మళ్ళీ వస్తామని మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శిశు సంక్షేమ, పంచాయతీరాజ్ శాఖల మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఐటిడిఏ పీవో అంకిత్, తహసిల్దార్ తోట రవీందర్ పూజారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆయన 'సిద్ధ'మైతే.. మాది యుద్ధం

## రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే 24 సీట్లలో పోటీ: పవన్

**అమరావతి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎక్కువ స్థానాలు తీసుకుని ప్రయోగం చేసేకంటే తక్కువ స్థానాలు తీసుకుని రాష్ట్ర ప్రజలకు ఉపయోగపడేలా ముందుకెళ్తున్నామని జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ అన్నారు. శనివారం 99 మందితో టిడిపి-జనసేన అభ్యర్థుల తొలి జాబితా ప్రకటన సమావేశంలో పవన్ మాట్లా డారు. రాష్ట్రాన్ని దారిలో పెట్టటమే లక్ష్యమని, పార్టీ, వ్యక్తి ప్రయోజనాలు దాటి రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకున్నామని అన్నారు.. 2019 నుంచి మనం అరాచక పాలనలో నలుగుతున్నామని, ఇలాంటి సమ యంలో బాధ్యతతో ఆలోచించామని తెలిపారు.. కొందరు 45కావాలి, 75కావాలన్నారని, వారితో అపుడే చెప్పానని, 2019లో 10 స్థానాలన్నా గెలిచి ఉంటే నేడు ఎక్కువస్థానాలు అడగటానికి అవకాశం ఉండేదని, అందుకే తక్కువ స్థానాల్లో గట్టి పోటీ ఇవ్వాలని 24 స్థానాల్లో పోటీచేస్తున్నా మని పవన్ తెలిపారు. జనసేనకు కేటాయించిన 24 స్థానాలే కనబడుతున్నాయని తెలిపారు.. కానీ 3 పార్లమెంట్ స్థానాల్లో పోటీచేస్తే 21 స్థానాలు జనసేనలో భాగమవుతాయని తెలి పారు.. పార్లమెంట్ స్థానాల పరిధిని కలుపుకుంటే 40 స్థానాల్లో పోటీచేస్తున్నట్టే లెక్క అని అన్నారు.. టిడిపి-జనసేన పొత్తు బలంగా ఉండాలని బిజెపిని దృష్టిలో పెట్టుకున్నామని తెలిపారు.. నాయకులందరూ వ్యక్తిప్రయోజ నాలు పక్కనబెట్టి రాష్ట్ర ప్రయోజనాలను ముందుకు తీసుకెళ్లాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పాటుకాగానే త్యాగాలు చేసినవారికి ప్రతిభను బట్టి ప్రతిఫలం భవిష్యత్తులో ఉంటుందన్నారు. జనసైనికులు, వీరమహిళలు మన ఓటు టిడిపికి వెళ్లటం ఎంతముఖ్యమో. టిడిపి ఓటు జన సేనకు వెళ్లటమూ అంతే ముఖ్యం అన్నారు. తప్పకుండా టిడిపికి జనసేన ఓటు బదిలీ అవ్వా లన్నారు. రాష్ట్రం అద్భుతంగా ఉంటుందన్నారు.. పొరపత్యాలు రాకూడదని, వైఎస్సార్సీ పన్నా గాలు సృష్టిస్తే కలిసికట్టుగా ఎదుర్కొంటామని అన్నార.. ఆయన సిద్ధం అంటున్నారు.. మేము యుద్ధం చేస్తాం.మనం గెలుస్తున్నాం.. మన ప్రభుత్వం రాబోతోంది..అని పవన్‌కల్యాణ్ ధీమా వ్యక్తం చేశారు.

## వారం - వర్జ్యం

తేది : 25-02-2024, ఆదివారం,
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
మాఘ మాసం, ఉత్తరాయనం
శిశిర ఋతువు, బహుళపక్షం
బ.పాడ్యమి రా.8.37, పుబ్బ తె.1.23
వ.ఉ.7.21-9.09
దు.సా.4.42-5.29, శతభిష కార్తె
శుభసమయం ఉ.7.30-8.30
రాహుకాలం-సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** కుటుంబ సభ్యుల ప్రేమాభిమాలు మానసిక సంతోషానికి కారణం అవుతాయి.

**వృషభం :** రాజకీయ పలుకుబడి పెంపొందించుకోగలుగుతారు. మీ మాటలకు విలువ పెరుగుతుంది.

**మిథునం :** విదేశీ సంబంధిత అవకాశాలు మీ రక్తసంబంధీకులకు కలిసి వస్తాయి. ధనలాభం.

**కర్కాటకం :** ఖర్చు పెట్టే ప్రతి రూపాయికి ఓ అర్థం ఉంటుంది. వినూత్నంగా ఆలోచనలు సాగిస్తారు.

**సింహం :** వృత్తి,ఉద్యోగాల పరంగా అనుకూలంగా ఉంటుంది. ఆర్థిక స్థితిగతులు మెరుగ్గా ఉంటాయి.

**కన్య :** సహోదర, సహోదరీ వర్గానికి మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు.

**తుల :** ప్రముఖుల యొక్క అండదండలతో అతికీలకమైన వ్యవహారాలను చక్కబరచుకోగలుగుతారు.

**వృశ్చికం :** వ్యాపారస్తులకు ఆర్థిక ప్రయోజనాలు బాగుంటాయి. ప్రత్యర్థివర్గంపైన విజయం సాధిస్తారు.

**ధనుస్సు :** చెవి,ముక్కు, గొంతు సంబంధిత ఇబ్బందులు చోటు చేసుకుంటాయి.

**మకరం :** భాగస్వామ్య వ్యాపారాలలో పెట్టుబడులను పెడతారు. అనారోగ్య సూచన.

**కుంభం :** రహస్య చర్చలు మంతనాలను సాగిస్తారు. దైవానుగ్రహం రక్షిస్తున్నట్లు భావిస్తారు.

**మీనం :** గౌరవప్రదమైన స్థానంలోని వారితోటి సత్సంబంధాలు మరింతగా బలపడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:24/02/24

DAY - SINGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 483891
2nd Prize Rs.7000/- 79806
3rd Prize Rs.3500/-
04454 26802 41576 43374 47256 61491 71534 79330 81294 94264
4th Prize Rs.200/-
0205 2784 3427 3643 4345 4514 5485 5652 8644 9614
5th Prize Rs.100/-
1328 1451 1461 1596 1667 1914 2696 4620 4665 5673
6th Prize Rs.50/-
0113 1442 2772 3556 5629 7501 8780
0321 1551 2783 3801 5665 7875 8883
0405 1573 2804 3815 5699 8026 9023
0562 1776 2845 3852 5755 8062 9151
0619 1799 3011 4285 5885 8151 9177
0628 1800 3054 4287 5976 8217 9634
0723 1948 3133 4671 6043 8258 9636
0774 2060 3186 4723 6110 8420 9755
0819 2103 3261 4725 6568 8517 9817
0905 2323 3276 4750 6918 8571 9951
0963 2450 3312 5028 6931 8597
0989 2495 3379 5169 7166 8691
1193 2621 3409 5286 7330 8692
1359 2663 3411 5470 7418 8707
1393 2678 3488 5538 7434 8724

DAY - KUIL SERIES Dr No:227
1st Prize Rs.100000/- 372780
2nd Prize Rs.7000/- 84619
3rd Prize Rs.3500/-
11551 22901 29314 42620 43137 51047 76186 77735 79783 85056
4th Prize Rs.200/-
0015 0258 1810 1846 1983 2058 2169 2732 5339 6200
5th Prize Rs.100/-
0924 1728 3511 3529 3760 4126 4794 8191 8911 9276
6th Prize Rs.50/-
0021 1608 3689 4802 6330 7067 8504
0200 1609 3820 4871 6336 7087 9088
0214 1757 3874 5124 6345 7125 9094
0536 1841 4045 5183 6398 7172 9337
0657 1952 4076 5259 6520 7246 9358
0777 2370 4206 5304 6523 7282 9532
0844 2432 4285 5349 6579 7341 9606
0929 2682 4458 5380 6705 7354 9746
0988 2784 4470 5576 6755 7548 9776
1080 2913 4502 5602 6799 7583 9976
1132 3285 4519 5668 6810 7654
1135 3334 4594 6022 6850 7827
1360 3354 4610 6101 6893 7872
1472 3487 4707 6192 6942 7910
1531 3586 4801 6213 6996 7955

## ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:24/02/24

DAY - ROSA SERIES Dr No:227
1st Prize Rs.100000/- 961500
2nd Prize Rs.7000/- 27977
3rd Prize Rs.3500/-
00456 03668 06168 06351 43910 52235 65501 71191 87910 91342
4th Prize Rs.200/-
0463 0887 1161 3880 5583 6021 6270 7592 8040 8595
5th Prize Rs.100/-
0204 1392 2741 3830 3899 6449 7010 7935 8181 9962
6th Prize Rs.50/-
0093 1666 2905 4847 6489 7561 8973
0121 1692 3141 4866 6559 7871 9006
0245 1811 3157 4951 6668 7900 9120
0307 2061 3166 5047 6784 7909 9175
0385 2142 3774 5304 6835 7963 9309
0446 2295 3946 5697 6910 8237 9390
0567 2324 3966 5788 6955 8286 9536
0624 2411 4020 5868 7034 8309 9540
0681 2439 4330 5881 7240 8356 9619
1071 2592 4351 6017 7286 8357 9870
1127 2612 4376 6194 7316 8619
1278 2670 4677 6241 7330 8640
1558 2693 4767 6256 7351 8732
1608 2713 4805 6353 7471 8762
1637 2754 4815 6395 7557 8852

DAY - DEAR SERIES Dr No:227
1st Prize Rs.100000/- 246225
2nd Prize Rs.7000/- 72850
3rd Prize Rs.3500/-
13788 15794 22965 26701 26939 37207 83106 91583 93817 99958
4th Prize Rs.200/-
3044 3363 3704 3873 3901 5171 5439 5890 8032 8703
5th Prize Rs.100/-
0174 3297 3414 3662 4573 5193 6174 6203 6532 9583
6th Prize Rs.50/-
0128 1939 3785 4929 6282 7557 8849
0585 1954 3925 5008 6382 7682 8997
0636 1994 4059 5014 6562 7689 9342
0652 2146 4169 5115 6649 7832 9362
0887 2211 4286 5202 6676 8104 9414
0917 2316 4304 5314 6713 8154 9470
0954 2322 4369 5534 6724 8279 9673
1058 2634 4419 5536 6867 8291 9822
1352 2799 4486 5664 7247 8329 9900
1432 2841 4506 6076 7254 8427 9904
1476 2849 4520 6150 7297 8548
1585 2921 4623 6154 7341 8580
1737 3082 4722 6210 7412 8707
1771 3422 4816 6214 7468 8714
1885 3647 4908 6262 7495 8770

## THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:24/02/24

DAY - THANGAM SERIES Dr No:227
1st Prize Rs.100000/- 121307
2nd Prize Rs.7000/- 34329
3rd Prize Rs.3500/-
14319 15079 20781 20991 23485 27205 34771 54889 92928 93314
4th Prize Rs.200/-
0457 0584 2172 2700 2912 3525 3651 3897 4478 4813
5th Prize Rs.100/-
1570 2182 3074 3276 4237 5168 6666 7389 8043 8998
6th Prize Rs.50/-
0214 1578 3062 4196 5975 7456 9000
0360 1673 3105 4648 6004 7612 9068
0388 1757 3264 4705 6046 7644 9198
0564 1937 3329 4722 6275 7664 9422
0646 2023 3364 4764 6387 7678 9457
0778 2054 3421 4827 6714 7782 9665
0855 2152 3427 4846 6737 8054 9798
0876 2181 3434 5122 6890 8078 9938
0990 2186 3493 5388 7031 8113 9969
0992 2448 3665 5492 7096 8280 9987
1024 2630 3672 5529 7146 8632
1194 2710 3744 5673 7171 8693
1233 2806 3789 5723 7238 8736
1434 2950 3871 5756 7245 8795
1499 3039 4135 5894 7333 8806

DAY - VAIRAM SERIES Dr No:86
1st Prize Rs.50000/- 598262
2nd Prize Rs.7000/- 55542
3rd Prize Rs.3500/-
04140 28701 30596 36590 63700 63780 68771 69759 82492 97364
4th Prize Rs.200/-
1051 2727 4984 5673 6081 7371 8218 8607 8774 9684
5th Prize Rs.100/-
0198 0498 0588 1614 3588 4362 5429 7064 7077 8563
6th Prize Rs.50/-
0064 1055 2731 4923 6458 7755 9232
0069 1091 2950 5036 6462 7916 9251
0180 1103 3190 5147 6681 7946 9289
0202 1127 3392 5187 6728 8108 9334
0235 1435 3835 5196 6935 8370 9358
0322 1520 3878 5268 6940 8493 9546
0523 1639 3900 5292 7006 8501 9633
0537 1698 3929 5308 7138 8530 9885
0591 1842 4183 5312 7153 8583 9906
0695 2191 4398 5352 7226 8603 9976
0710 2219 4443 5482 7260 8727
0801 2286 4452 5974 7285 8735
0862 2349 4651 6204 7464 8741
0879 2656 4693 6323 7586 8927
0892 2709 4766 6348 7619 9116

## NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:24/02/24

DAY - NALLANERAM SERIES Dr No:227
1st Prize Rs.50000/- 658223
2nd Prize Rs.7000/- 97104
3rd Prize Rs.3500/-
04645 10048 53447 58182 58740 67067 71238 75084 81072 85205
4th Prize Rs.200/-
1015 2040 2376 2800 3479 7509 7990 7994 8073 9003
5th Prize Rs.100/-
0135 1252 3644 5445 5615 6418 7339 7525 7552 7809
6th Prize Rs.50/-
0228 1882 3272 4930 6379 7226 8472
0230 1930 3421 4952 6428 7255 8481
0260 1935 3452 5003 6429 7383 8835
0358 1969 3740 5058 6442 7627 8965
0876 2365 3931 5351 6490 7681 9096
0926 2463 4099 5677 6493 7699 9166
1001 2528 4171 5801 6512 7728 9197
1291 2545 4188 6009 6658 7748 9304
1294 2560 4323 6035 6680 7754 9538
1300 2714 4527 6071 6717 7827 9579
1379 2720 4557 6212 6743 7917
1548 2807 4624 6278 6760 8000
1551 2832 4705 6280 7005 8055
1592 3238 4765 6317 7150 8071
1859 3249 4872 6376 7172 8303

DAY - MANI SERIES Dr No:86
1st Prize Rs.50000/- 824892
2nd Prize Rs.7000/- 48892
3rd Prize Rs.3500/-
13684 21515 29091 34056 49838 53762 54619 63774 76932 87600
4th Prize Rs.200/-
1337 1709 3595 4464 4587 5940 6602 6924 7036 8824
5th Prize Rs.100/-
0279 1193 1424 1702 1764 3846 5032 6743 7733 7853
6th Prize Rs.50/-
0065 2000 3317 4396 6254 7240 9169
0094 2299 3378 4601 6277 7301 9273
0172 2371 3424 4750 6334 7407 9596
0188 2382 3488 4790 6357 7438 9683
0551 2453 3700 4865 6544 7705 9732
0613 2498 3731 5129 6572 7779 9772
0851 2525 3767 5225 6587 7900 9795
0876 2714 3808 5488 6604 7919 9836
0977 2785 3868 5492 6701 8261 9844
1024 2839 3889 5541 6769 8518 9921
1079 3053 3916 5730 6782 8583
1146 3110 3976 5850 6922 8681
1310 3185 4030 6001 6952 8962
1419 3309 4275 6022 7089 9029
1990 3314 4366 6118 7138 9111

## KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:24/02/24

DAY - KUMARAN SERIES Dr No:227
1st Prize Rs.50000/- 739404
2nd Prize Rs.7000/- 32492
3rd Prize Rs.3500/-
14715 15644 17446 20544 27138 39974 60727 61654 66899 94431
4th Prize Rs.200/-
0911 1170 1764 3614 5360 6909 8144 8698 9493 9677
5th Prize Rs.100/-
3645 3738 4457 4978 4997 5668 5734 6045 6939 8720
6th Prize Rs.50/-
0135 2088 3982 4885 5666 7971 9476
0212 2364 4202 4890 5672 8066 9550
0989 2543 4270 4929 5696 8083 9656
1096 2552 4318 4960 5742 8111 9661
1161 2750 4352 5107 5874 8123 9795
1234 2796 4360 5178 5969 8223 9802
1359 3001 4374 5215 6075 8359 9833
1429 3355 4384 5251 6335 8400 9876
1490 3611 4518 5373 6541 8669 9877
1608 3615 4537 5421 6597 8712 9931
1720 3681 4563 5460 7144 8715
1833 3700 4590 5482 7370 8812
1910 3755 4610 5533 7373 8918
2004 3832 4643 5577 7405 8956
2014 3948 4860 5607 7881 9263

DAY - VISHNU SERIES Dr No:227
1st Prize Rs.50000/- 835364
2nd Prize Rs.7000/- 46655
3rd Prize Rs.3500/-
08755 41346 43365 50810 53295 54084 79652 81250 92495 94185
4th Prize Rs.200/-
0676 0762 1652 1737 2486 3629 3630 5757 6162 9521
5th Prize Rs.100/-
0179 0614 0722 1471 2945 4157 5635 5735 6460 9126
6th Prize Rs.50/-
0066 1962 3500 4931 6303 7228 8463
0253 2029 3755 4999 6443 7231 8648
0269 2078 3820 5140 6615 7254 8782
0288 2267 3856 5316 6658 7267 8825
0324 2290 3885 5344 6660 7280 8923
0380 2359 3932 5406 6701 7422 9264
0554 2618 4051 5511 6728 7536 9509
0838 2806 4199 5652 6861 7711 9542
1050 2887 4226 5654 6870 7722 9796
1218 2914 4271 5704 6970 7801 9889
1648 2942 4308 5884 7077 8161
1681 3104 4366 5916 7101 8202
1838 3223 4663 5933 7132 8215
1878 3243 4692 5944 7152 8365
1930 3274 4834 6127 7227 8367

## SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:24/02/24

SWARNALAXMI SERIES Dr No:227
1st Prize Rs.50000/- 192425
2nd Prize Rs.7000/- 79775
3rd Prize Rs.3500/-
13632 13980 24226 35626 46519 57350 68393 68710 68851 81521
4th Prize Rs.200/-
0674 2337 2575 5086 5581 5676 6586 6841 6930 6998
5th Prize Rs.100/-
0305 1514 2386 3613 4475 4536 5477 5755 6949 8930
6th Prize Rs.50/-
0055 1870 3325 4644 5555 7232 8508
0309 1908 3561 4648 5769 7469 8834
0347 2260 3619 4653 5781 7486 9232
0366 2400 3663 4809 5963 7495 9240
0827 2418 3667 4819 6044 7497 9276
0924 2445 3740 4825 6053 7538 9369
0979 2636 3895 5040 6315 7551 9670
1159 2698 3969 5198 6319 7610 9854
1172 2702 4041 5310 6393 7753 9876
1334 2827 4070 5334 6505 8009 9901
1474 2863 4112 5343 6775 8032
1485 2915 4217 5432 6802 8109
1512 3058 4243 5445 7027 8340
1709 3117 4412 5495 7067 8406
1815 3162 4462 5546 7213 8455

DAY - LION SERIES Dr No:86
1st Prize Rs.50000/- 434923
2nd Prize Rs.7000/- 67219
3rd Prize Rs.3500/-
12548 23587 34140 45150 56873 67645 78639 89137 89801 91960
4th Prize Rs.200/-
1345 2505 3502 3853 4267 5128 5541 8992 9019 9700
5th Prize Rs.100/-
4678 4886 5570 5682 6013 6049 7056 7617 8076 8511
6th Prize Rs.50/-
0168 1289 2869 4196 5839 7647 8630
0240 1321 3028 4226 5943 7669 8644
0318 1462 3171 4241 6237 7671 9117
0322 1465 3185 4297 6723 7688 9123
0481 1638 3246 4309 6860 7732 9428
0491 1655 3281 4470 6874 8278 9477
0570 1785 3294 4746 6910 8296 9796
0629 1831 3303 4804 7003 8316 9850
0776 2242 3402 4827 7141 8322 9932
0798 2314 3474 5082 7169 8346 9948
0808 2475 3475 5161 7305 8379
1039 2476 3510 5322 7336 8405
1164 2568 3754 5466 7466 8444
1215 2678 3802 5565 7499 8455
1264 2797 4105 5722 7636 8517

# టిటిడి క్యాలెండర్‌లో ఇక తిరుపతి పుట్టినరోజు వేడుక

## గోవిందనామస్మరణలతో పులకించిన తిరునగరి



**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** రామానుజాచార్యుల దివ్యహస్తాలతో ప్రారంభించబడిన తిరుపతినగరం 894 సంవత్సరాలు పూర్తిచేసుకుందని, ఇకపై ప్రతి ఏటా ఫిబ్రవరి 24 తిరుపతి ఆవిర్భావ వేడుకలు జరుపుకునేలా టిటిడి క్యాలండర్‌లో భాగం చేస్తామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ప్రకటించారు. తిరుపతి ఆవిర్భావ వేడుకను ప్రతి ఏడాది ఇదే రోజు సాంప్రదాయంగా, ఆచారంగా మారడానికి శ్రీకారం చుట్టిన ప్రతి ఒక్కరికీ శతసహస్రవందనాలు అన్నారు. స్వామివారి బ్రహ్మోత్సవాలను తలపించే విధంగా తిరుపతి ప్రజలందరూ కూడా వేనోళ్ళస్వాగతించారు. శనివారం ఉదయం తిరుపతి ఆవిర్భావ వేడుకలు గోవిందరాజస్వామి ఆలయం వద్దనుండి శోభాయాత్రగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమానికి టిటిడి పెద్దజీయంగారు,చిన్నజీయంగారు, టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, తిరుపతి ఎంఎల్‌సి డాక్టర్ సిపాయిసుబ్రమణ్యం, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, తిరుపతి ఎంపి డాక్టర్ మద్దిల గురుమూర్తి. తిరుపతినగరపాలకసంస్థ మేయర్ డాక్టర్ శిరీష, ఉపమేయర్ భూమన అభినయ్‌రెడ్డి, ముద్రనారాయణ, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఎప్ఎసిఎఒ బాలాజీ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, తిరుపతి ప్రజలు, కళాకారులు,సంగీత కళాశాల విద్యార్థులు భారీగా తరలివచ్చారు. తిరుపతి అభివృద్ధికి టిటిడి సంపూర్ణసహకారం అందిస్తుందని తెలిపారు. తిరుమల తరహాలో తిరుపతి సుందరంగా తీర్చిదిద్దేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రపంచం నలుమూలల నుండి తిరుమలకు వచ్చే యాత్రికులు తిరుపతిమీదుగా రావడం జరుగుతుందని, తిరుపతిని అన్ని విధాలా అభివృద్ధిచేస్తున్నామన్నారు. తిరుపతి ఆవిర్భావ వేడుకలతో నగరం శనివారం వేళ గోవిందనామాలతో పులకించింది. ఆధ్యాత్మిక శోభాయాత్ర అలరించింది. ఉదయం 8గంటలకు గోవిందరాజస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టిటిడి ఛైర్మన్ భూమన, టిటిడి ఇఒ ధర్మారెడ్డి తదితరులు శోభాయాత్రను ప్రారంభించారు. గోవిందనామ సంకీర్తనలు, భజనలు చేస్తూ తిరుపతిప్రజలు భక్తిప్రపత్తులు చాటారు. ఇటు చెక్కభజనలు, కోలాటాలతో కళాబృందాలు లయబద్ధంగా ఆడుతూ పాడుతూ ముందువరుసలో కదిలాయి. పౌరాణిక వేషధారణలు ఆకట్టుకున్నాయి. వేదపండి తులు వేదమంత్రోచ్చరణల మధ్య భక్తిచైతన్య యాత్ర సాగింది.

భక్తులు కూడా బిందెలతో పసుపునీళ్ళుపోసి ముగ్గులేసి భక్తిపూర్వకంగా స్వాగతించారు. తిరుమలతిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు తిరుపతి నగరపాలకసంస్థ కూడా తనవంతుగా భాగస్వామంతో సహకారం అందించింది.

# తిరుమల సమాచారం

## వేడుకగా గరుడాద్రివాసుని గరుడవాహన సేవ



**తిరుమల,ఫిబ్రవరి 24 ప్రభాతవార్తప్రతినిధి:** మాఘమాసం, పౌర్ణమివేళ శనివారం రాత్రి గరుడాద్రివాసుడు శ్రీవేంకటేశ్వరుని ఉత్సవ మూర్తి మలయప్పస్వామి తనకెంతో ప్రీతి పాత్రమైన గరుడ్మంతునిపై ఆలయ మాఢ వీధుల్లో ఊరేగారు. 108 దివ్యదేశాలలో అత్యంత విశిష్టమైనది శ్రీవారి గరుడసేవ, శనివారం సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగి సిన తరువాత స్వామివారు వాహనమం డపంవద్ద గరుడునిపై అధిరోహించి స్వామి వారు భక్తుల గోవింద నామస్మరణల మధ్య ఆలయ మాఢవీధుల్లో ఊరేగారు.





## వెంకన్న ఆశీస్సులందుకున్న న్యాయమూర్తులు

**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టీస్ జికె మహేశ్వరి, చెన్నై హైకోర్టు న్యాయమూర్తి డి. నాగార్జున్ కుటుంబంతో కలసి విఐపి బ్రేక్‌లో వేర్వేరుగా దర్శించుకున్నారు. ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన వీరికి ఆలయఅర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకుని తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. సన్నిధిలోకి చేరుకుని మూలవిరాట్టును దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి సేవలో శ్రీలంక డిప్యూటీ హైకమిషనర్

**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీలంక డిప్యూటీ హైకమిషనర్ వెంకటేశ్వరన్ శనివారం ఉదయం కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. ఉదయం ఆలయం లోనికి చేరుకున్న ఈయనకు టిటిడి అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. రంగనా యకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. గోవిందుని దర్శనంతో మనసు ప్రశాం తంగా ఉందన్నారు.



# పవన్‌కు ఎందుకు ఇంతటి దయనీయ స్థితి: సజ్జల



**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్త ప్రతినిధి:** టీడీపీ-జనసేన కూటమి తొలి జాబితాను గమనిస్తే పవన్ కల్యాణ్ ఎందుకు ఇంతటి దయనీయ స్థితిలో ఉన్నారన్న విషయం అర్థమవుతుందని ఏపీ ప్రభుత్వ సలహాదారులు వ్యాఖ్యానించారు.24 స్థానాలతో పవన్ వైకాంగ్రెస్‌పార్టీపై యుద్ధం చేయాలనుకుంటున్నారా అని ప్రశ్నించారు.ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ కనీసం ఆ 24 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించలేని స్థితిలో ఆయన ఉన్నారన్నారు.గత ఎన్నికల్లో రెండు చోట్ల పోటీ చేసి రెండు చోట్ల ఓడిపోయిన పవన్‌కు ఈ సారి కనీసం తాను పోటీ చేసే స్థానంపై కూడా స్పష్టత లేదన్నారు. మిగిలిన స్థానాల్లో కుడా టీడీపీ అభ్యర్థులే ఉంటారని పవన్ తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్ష పదవి తీసుకుంటే బాగుంటుందని ఎద్దేవా చేసారు.పవన్‌ను అభిమానించే వాళ్ళు ఇకనైనా ఆలోచించాలన్నారు. చంద్రబాబుకు ఎందుకు మద్దతు ఇస్తున్నాడో పవన్ చెప్పలేకపోతున్నాడన్నారు.ఇటీవలి వరకు ఎన్నో మాటలు చెప్పిన పవన్ ఇప్పుడు ఎందుకు మద్దతు ఇస్తున్నాడో పవన్ చెప్పలేకపోతున్నాడు,జనసేన అభ్యర్థులను కుడా చంద్రబాబే నిర్ణయిస్తారా ? ఓ రాజకీయ పార్టీని నడిపే లక్షణాలు పవన్ కల్యాణ్‌కు లేవని స్పష్టంగా తెలిసిపోయిందన్నారు.ఎవరు ఎన్ని సీట్లలో ఎక్కడ పోటీ చేసినా వైకాంగ్రెస్ పార్టీకి వచ్చిందన్నారు.వచ్చే ఎన్నికల్లో గెలిచేది తిరిగి అధికారం చేపట్టేది తమ పార్టీనే అన్నారు.టీడీపీ, జనసేన అయిదేళ్ళ నుంచి నేరుగా పొత్తులో ఉన్నాయన్నారు.ఆ రెండు పార్టీలతో స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ పడి గెలిచామన్నారు. ఇప్పుడు ఆ పార్టీ పొత్తులో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయడం మాకు పెద్ద ఆశ్చర్యం కాదన్నారు. చంద్రబాబు పొత్తుతో మా పార్టీ కాడిపాడేసిందని వ్యాఖ్యానించడం చూస్తుంటే ఆయన తెలివితేటలు చూసి జనం నవ్వుకుంటున్నారన్నారు. చంద్రబాబు బిల్డప్‌లు మానుకోవాలని హితవు చెప్పారు.

## తాడేపల్లిగూడెం సభనిర్వహణకు జనసేన-టిడిపి సమన్వయ కమిటీ నియామకం

**అమరావతి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** ఈనెల 28వ తేదీన తాడేపల్లిగూడెంలో నిర్వహించే జనసేన-టిడిపి బహిరగ సభను విజయవంతంగా నిర్వహించేందుకు సమన్వయ కమిటీ ఏర్పాటైంది.. 10 మంది సభ్యులతో ఈ కమిటీ ఉంటుందని తెలిపారు. ఈ కమిటీలో తెలుగుదేశం నుంచి ప్రత్తిపాటి పుల్లారావు, కొల్లు రవీంద్ర, నిమ్మల రామానాయుడు, ఎంవి సత్యనారాయణరాజు, జనసేన నుంచి కొటికలపూడి గోవిందరావు, కందుల దుర్గేష్, బొలిశెట్టి శ్రీనివాస్,పత్సమట్ల ధర్మరాజు, చాగంటి మురళీకృష్ణ, రత్నం అయ్యప్ప ఉన్నారని జనసేన అధ్యక్షులకు రాజకీయ కార్యదర్శి పి.హరిప్రసాద్ శనివారం తెలిపారు.

## ఎన్నికల్లో అవకతవకలను ప్రోత్సహిస్తున్న అధికార పార్టీ

### రాష్ట్ర బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల్లో అవకతవకలకు అధికార పార్టీ బహిరంగంగానే ప్రోత్సహిస్తోందని భారతీయ జనతా పార్టీ(బిజెపి) రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఆరోపించారు.వాలంటీర్లు ప్యాన్ గుర్తుపై ఓటేసేలా చేయాలని సీఎం జగన్ బహిరంగ సభలో చెప్పారన్నారు.మంత్రి ధర్మాన ప్రసాదరావు గ్రామ వాలంటీర్లను బూత్ ఎజెంట్లుగా ఉండాలని అన్నారు.ఇంకో ఎన్నికల సంగం నిబంధనలను అధికార పార్టీ అతిక్రమిస్తోందన్నారు.వీటిపై ఆధారాలతో ఎన్నికల కమీషన్‌కు ఫిర్యాదు చేసామన్నారు.దొంగ ఓట్ల అంశంలో ఎలక్షన్ కమిషన్ నిబంధనలను కొందరు ఉల్లంఘిస్తున్నారన్నారు.విజయవాడ బిజెపి కార్యాలయంలో 26 జిల్లా ఇంచార్జీల సమావేశంలో ఎన్నికల సమయంలో వ్యవహరించాల్సిన తీరుపై మార్గనిర్దేశనం చేయాలన్నారు. ఓటరును బూత్‌వరకు తీసుకురావడానికి చేయాల్సిన పనులపై ఇవాళ చర్చిస్తామని వెల్లడించారు. టీడీపీ-జనసేన మాత్రమే ప్రస్తుతానికి పొత్తులో ఉన్నాయన్నారు.తమ పార్టీలతో పొత్తులోకి వెళ్తుందా? లేదా అన్న విషయం అధి ష్టానం నిర్ణయిస్తుందన్నారు. బీజేపీని రాష్ట్రంలో ఆశీర్వదించడానికి ప్రజలు ముందకొస్తున్నా రన్నారు.

# మొదటి జాబితాకే కంపించిన తాడేపల్లి ప్యాలెస్

## వైఎస్సార్సీకి మైండ్ బ్లాంక్ తప్పదు: టిడిపి పొలిట్ బ్యూరోసభ్యుడు బోండా ఉమా వ్యాఖ్య



**అమరావతి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** రానున్న ఎన్నికలకు గానూ టిడిపి-జనసేన 118 స్థానాలు ఒకేసారి ప్రకటంచిందని, అంతా సాఫీగా జరిగిందని, వైకాపా మాదిరి ఎలా కుదుపులేమీ లేవని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు బోండా ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. 80 సీట్లు ప్రకటించానికే వైకాపా కల్లోలమైందన్నారు. అనేకమంది ఎంపిలు, ఎమ్మెల్యేలు వైకాపా నుంచి జారిపోయారన్నారు. జగన్ ఫ్రస్టేషన్‌లో ఉన్నారన్నారు. టిడిపి-జనసేన అభ్యర్థుల ప్రకటనతో వైకాపా అగ్రనేతలకు ప్యాంట్లు తడిసిపోయాయని అన్నారు.. దీంతో సజ్జల తెరమీదకు వచ్చి అవాకులు, చవాకులు పేలారన్నారు. పవన్ కళ్యాణ్ సీటు ప్రకటించలేదన్న సజ్జల, జగన్‌రెడ్డి ఏ సీటు నుంచి పోటీ చేస్తారో ఇంకా ఎందుకు ప్రకటించలేదో ముందు చెప్పాలన్నారు. మా పొత్తులు, మా సీట్ల గురించి ఓవర్‌గా రియాక్ట్ అవుతున్నారంటే, మీరు భయపడుతున్నట్టే కదా? అని అన్నారు..ఎగిరెగిరిపడుతున్న అంబటికి అసలు సీటు ఉందోలేదో చెప్పాలన్నారు. ఆయన సీటుకే గ్యారెంటీ లేదని, మళ్లీ టిడిపి-జనసేన పొత్తుపై మాట్లాడతారా? అని అన్నారు.. జగన్‌ను నమ్మి ఎక్కువ నోరు పారేసుకోవద్దన్నారు.. తానుచేసిన తప్పులకు బదిలీలు అని ఇప్పటికే 77 మందిని బలిచేశారన్నారు.. మళ్లీ మళ్లీ మారుస్తు న్నారని, రాబోయే ఎన్నికల్లో టిడిపి-జనసేన ఘన విజయం సాధించి జగన్ దోపిడీ పాలనకు, ప్రజా పీడనకు స్వస్తిపలకటం ఖాయం అని అన్నారు.

# టిడిపి-జనసేన అభ్యర్థుల ప్రకటనతో వైఎస్సార్సీకి వణుకు

## ఒక్కస్థానంలో అభ్యర్థిని ప్రకటించుకోలేని వైకాపా దుస్థితి

## అంబటి, రోజా, అమర్నాథ్‌లకు సీట్లున్నాయా?

## వైకాపా కార్యాలయాలు అద్దెకిచ్చుకోవటమే

## మీడియా సమావేశంలో టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు



**అమరావతి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** టిడిపి-జనసేన పార్టీల అధినేతలచే ఉమ్మడి అభ్యర్థుల జాబితా విడుదలతో ఏకంగా తాడేపల్లి ప్యాలెస్ కిందే భూకంపం వచ్చిందని, రాష్ట్రంలో ఎండలు పెరిగినప్పటికీ తాడేపల్లి కొంపలో మాత్రం ఎన్నికూలర్లు వేసినా అక్కడున్న నాయకులకు చెమటలు ఆగటం లేదని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు అన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. తెలుగుదేశం-జనసేన పొత్తు ప్రకటించింది మొదలు, నేటి అభ్యరుథల ప్రకటన వరకు జగన్‌మోహన్‌రెడ్డి, వైకాపా నేతలు ఎందుకంతగా మితిమీరి స్పందిస్తున్నారో తెలియ టం లేదన్నారు. టిడిపి-జనసేన కలిసే పోటీచే స్తాయని తొలినుంచీ చెబుతూనే ఉన్నామన్నారు. ఇరుపార్టీలు పొత్తుకు సిద్ధమైనప్పటి నుంచి వైకాపా ఏదోరకంగా తమ మధ్య విబేధాలు సృష్టించటానికి చేయాల్సిన కుట్రలన్నీ చేసిం దన్నారు. తాజాగా టిడిపి-జనసేన అభ్యర్థుల ప్రకటన తర్వాత కూడా సజ్జల పాతపాటే మాట్లాడితే, వైవిసుబ్బారెడ్డి, మంత్రులు అంబటి, రోజా సహా వైకాపా నేతలంతా ఒకరి తర్వా ఒకరు తమకొచ్చిన వణుకుడు రోగంతో మాట్లాడారని అన్నారు. 175 స్థానాలు గెలుస్తామని, గొప్పలు చెబుతున్న వైకాపా నేతలు టిడిపి-జనసేన పొత్తుని చూసి ఎందుకు భయపడుతున్నారని అన్నారు. టిడిపి-జనసేన కూటమి ఒకేసారి 99 మంది అభ్యర్థుల్ని ప్రకటించేసరికి వైకాపా నేతలు ప్యాంట్లు తడుస్తున్నాయన్నారు.. ప్రతిపక్షపార్టీల పొత్తుపై ఏడ్చేబదులు, ఐదేళ్లలో తానుచేసింది జగన్‌రెడ్డి ఎందుకు చెప్పుకోలేకపోతున్నారని అన్నారు. 50 రోజుల్లో మొత్తం తతంగం ముగిసి పోతున్నా కూడా,. జగన్‌రెడ్డి ఇప్పటికీ పూర్తిగా ఒక్క స్థానానికి కూడ అభ్యర్థిని ప్రకటిం చలేదన్నారు. ఇప్పటివరకు వైకాపా తరపున ప్రకటించిన వారంతా ఆయా నియోజక వర్గాలకు ఇన్‌చార్జిలు మాత్రమేనని, పోటీచేసే అభ్యర్థులు కాదరని గతంలో జగన్‌రెడ్డే చెప్పారన్నారు. టిడిపి-జనసేన పొత్తుపై నోరు పారేసుకుంటున్న అంబటి, రోజా, గుడివాడ అమర్నాథ్‌లకు సీట్లున్నాయా? గత ఎన్నికల్లో ప్రజలు గెలిపించిన ప్రజాప్రతినిధుల్ని ఇపుడు ఎన్నికలకు 6 నెలల ముందు వేరోచోరటకి మార్చటాన్ని ఏమనాలి? అని ప్రశ్నించారు. గతంలో జగన్‌రెడ్డి పవన్‌కళ్యాణ్‌పై వ్యక్తిగత విమర్శలు చేసినపుడు వైకాపాలోని కాపునేతలకు తమ వర్గం ఆత్మాభిమానం గుర్తుకురాలేదా? అని నిలదీశారు. టిడిపి-జనసేన పొత్తు ప్రజలు అంగీకరించి మనస్ఫూర్తిగా ఆహ్వానించిన పొత్తు అని అన్నారు. వారే స్వయగా ఏర్పాటు చేసిన పొత్తు అని పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత వైకాపా కార్యాల యాలు అద్దెకివ్వటమే అని అన్నారు. తెలుగుదేశానికి పొత్తులు కొత్తకాదని, ఓటమి తర్వాత వైకాపా చాప చుట్టేయటం ఖాయం అన్నారు. ఒక దుర్మార్గుడు, దుష్టుడు ప్రభుత్వాన్ని నడుపుతున్న వ్యక్తిని సాగనంపటానికి, ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకుండా చేయటానికి పొత్తులు అవసరం అని అన్నారు. 50 రోజుల్లో వైకాపా కథ ముగుస్తుంది..అని ఆనంద్‌బాబు అన్నారు.



## టిటిడి గోశాలకు సాహివాల్ దేశీయ గోవులు

### 25 ఆవులను బహుకరించిన దర్శి ఎమ్మెల్యే వేణుగోపాల్

**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి స్వచ్ఛమైన దేశీయజాతి ఆవుల నుండి పాలు,నవనీతం, నెయ్యి సేకరించేందుకు అవసరమైన దేశీయ సాహివాల్ జాతిగోవులను దర్శి ఎమ్మెల్యే వేణుగోపాల్ విరాళంగా అందజేశారు. గుజరాత్‌కు చెందిన ఈ సాహివాల్ 25గోవులను శనివారం సాయంత్రం టిటిడి ఎస్వీగోశాలకు అందజేశారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి సమక్షంలో ఎమ్మెల్యే వేణుగోపాల్ ఆవులను దాణా అందించారు. తిరుమల శ్రీవారి ఆలయంలో నిత్యకైంకర్యాలకు 30కిలోల నెయ్యి అవసరమవుతుంది. గతంలోనూ మద్దిశెట్టి వేణు గిర్‌జాతిగోవులు 25వాటిని అందించారు. ఈ సందర్భంగా దాత కుటుంబసభ్యులను టిటిడి అభినందించి,శ్రీవారి ప్రసాదాలు అందజేశారు. మరో 500వరకు దేశీయ గోజాతి ఆవులు అవసరమవుతాయి.

# టిటిడిపై రమణదీక్షితులు వివాదాస్పదవ్యాఖ్యలు

## ఖండించిన అహోబిలం మఠాధిపతి

**తిరుమల,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచప్రసిద్ధిచెందిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో జరు గుతున్న నిత్యకైంకర్యాలు ఆగమోక్తంగా జర పడం లేదని, స్వామివారికి నైవేద్యం సక్ర మంగా సమర్పించడంలేదని, పలు రకాల ఆరోపణలు చేసిన మాజీ ఆలయ ప్రధాన అర్చకులు ఏవి రమణదీక్షితుల వ్యాఖ్యలను అహోబిలంమఠం ఖండించింది. తిరుమల ఆలయం ఒకపవిత్రమైన పుణ్యక్షేత్రమని, కలియుగ ప్రత్యక్షదైవమ్ వేంకటేశ్వరస్వామి కొలువైన ఆలయంలో వైఖానస ఆగమోక్తం గానే నేటికీ నిత్య కైంకర్యాలు జరుగుతు న్నాయన్నారు. గతంలో తాను తిరుమల సందర్శించి ఆలయంలోని స్వామివారిని దర్శించుకోవడం చక్కగా జరిగిందన్నారు. భక్తులకు టిటిడి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తోందని, భక్తుల సేవలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మరింతగా పాలన సాగిస్తున్నారని లేఖలో పేర్కొన్నారు. మాజీ ప్రధానఅర్చకులు రమణదీక్షితులు చేసిన వ్యాఖ్యలు అర్థరహిత మని, ఆయన వెంటనే టిటిడికి, భక్తులకు క్షమాపణలు చెప్పాలని అహోబిలం మఠ తరపున శ్రీకార్యం డాక్టర్ ఎస్.పద్మనాభా చారి యార్ డిమాండ్ చేశారు. ఆలయ ప్రధాన అర్చకులుగా పనిచేసిన రమణదీక్షితులు ఇలా అబద్దాలు ప్రచారం చేయడం, భక్తుల్లో విశ్వాసాన్ని కోల్పోతారన్నారు.

# టిటిడి ఉద్యోగులకు మరింత అండగా

## రేపటి పాలకమండలి సమావేశంలో మరోమంచి శుభవార్త ఆత్మీయ సన్మానసభలో ఛైర్మన్ భూమనకరుణాకర్ రెడ్డి వెల్లడి



**తిరుమల,ఫిబ్రవరి24ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి ఉద్యోగులకు మరింత అండగా ఉం టానని, వారికి అవసరమైన కోర్కెలు తీర్చేం దుకు సిద్దంగా ఉన్నామని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి ఉద్ఘాటించారు. గతంలో తనకు ఎన్నో సన్మానాలు,అభినందన సభలు జరిగినా టిటిడి ఉద్యోగులు ఆత్మీ యంగా నిర్వహించిన ఈ సన్మాన కార్యక్రమం వ్యక్తిగతంగా నాకు ఎంతో తృప్తి, ఆనందం కలిగించిందన్నారు. టిటిడి ఉద్యోగులకు ఇంటిస్థలాలు ఇవ్వాలన్నది గత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయ మని, ఇప్పుడు నేను ఛైర్మన్‌గా సిఎం జగన్‌కు చెప్పడంతోనే ఆయన స్పందించి ఉద్యోగులం దరికీ ఇంటిస్థలాలు ఇచ్చారన్నారు. ఎంత కష్ట మైనా ఉద్యోగులకు ఇంటిస్థలాలు ఇవ్వడంలో వెనుదిరగలేదన్నారు. టిటిడి ఈఓగా ధర్మారెడ్డి ఉండటం వల్లే ఇన్ని గొప్పపనులు సాధ్యమ య్యాయని స్వయంగా కరుణా కర్‌రెడ్డి ఉద్యోగులతో అన్నారు. మీకు భిన్నాభిప్రాయాలు ఉండవచ్చుగానీ, ఉద్యోగుల కోసం చెప్పిన ప్రతిపనీ ధర్మారెడ్డి తన హృదయంతో చేశాడని కొనియా డారు. జెఈఓ వీరబ్రహ్మం కూడా పేదకుటుంబం నుండి వచ్చినవాడే కావున పేదల కష్టం తెలిసిన వ్యక్తిగా మీ కోసం మనసుపెట్టి పనిచేశాడ న్నారు. 26న జరిగే టిటిడి పాలకమండలి సమావేశం మరో శుభవార్తకూడా వెల్లడిస్తామని భూమన తెలిపారు. టిటిడి ఉద్యోగులు ఆత్మీయ సమావేశంలో కరుణన్నా మీ సహాయం చరిత్ర మరువదన్న అని , మా జీవితంలో వెలుగులు నింపిన మీ రుణాన్ని తగిన సమయంలో తీర్చుకుంటామని ఉద్వేగపూరితంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో చీర్లకి రణ్, హేమలత, ఆంజనేయులు, లోకనా ధం, రామచంద్ర యాదవ్, వెంకటేశ్వర్లు, నాగార్జున, రవికు మార్, రామకృష్ణ, మణి కంఠ, సునీల్‌కుమార్ యాదవ్, వంకీపురం పవన్, శివప్రసాద్,ధరణికుమార్, గోపికుమార్, అంకయ్య, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతిలో జోరుగా బిజెపి ప్రజాపోరు



**తిరుపతి,ఫిబ్రవరి 24ప్రభాతవార్తప్రతినిధి:** దక్షిణ భారతదేశంలో ప్రసిద్ధ ఆధ్యాత్మిక నగరం తిరుపతి సమగ్ర అభివృద్ధికి ,ప్రజలకు మౌళిక వసతులు కల్పనకు నిధులు కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోదీ ప్రభుత్వం కేటాయిస్తే,ఆ పనులు తాము చేశామని రాష్ట్రప్రభుత్వం చెబుతూ కేంద్రంపై విమర్శలు చేయడం దారుణమని బిజెపి రాష్ట్ర కార్యదర్శి,ప్రజాపోరు తిరుపతి జిల్లా కన్వీనర్ ఎస్.మునిసుబ్రమణ్యం అన్నారు. వైసిపి ప్రభుత్వం తీరు చూస్తే సొమ్ము కేంద్రానిది సోకు రాష్ట్ర ప్రభుత్వాన్నదన్నట్లు వ్యవహారం తయారైందని విమర్శించారు. కేంద్రం లోని మోదీ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమానికి అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ఇంటింటికి వివ రించే పిలుపుతో చేపట్టిన ప్రజాపోరు శనివారం తిరు పతి నగరంలో జోరుగా సాగింది. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్రకార్యదర్శులు మునిసుబ్రమణ్యం, భాను ప్రకాష్‌రెడ్డి, సామంచిశ్రీనివాస్, తిరుపతి జిల్లా నేత గుండాలగోపీనాథరెడ్డి మాట్లాడుతూ తిరుపతి జిల్లాకు ఐషర్, ఐఐటి,ఐఐఐటి .ఇం డియన్ కలినరీ ఇన్‌స్టిట్యూట్‌లను ఏర్పాటుచేసింది మోదీ ప్రభుత్వం అన్నారు. ఈ నాలుగు సాంకేతిక విద్యాసంస్థలు విద్యార్థుల ప్రతిభను మరింత ప్రోత్సహించడానికి, వారి భవిష్యత్తుకు బంగారు బాట వేయడానికి దేశ సాంకేతిక పరిజ్ఞానాన్ని విశ్వవ్యాప్తం చేయడానికి దోహదం చేస్తాయన్నారు. ఈ సంస్థల ఏర్పాటుకు కేంద్రం 57.87కోట్ల రూపాయలు విడుదల చేసిం దన్నారు. భారత్‌మాల పేజ్ వన్‌క్రింద రేణిగుంట-పొయ్య-నాయుడుపేట మధ్య ఆరులైన్లతో జాతీయరహదారి -71 విస్తరణ పనులకోసం 1,863కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందన్నారు. తిరుపతిలో పేదప్రజ లకు సురక్షితమైన మంచినీటిని అందించాలన్న సంకల్పంతో అమృత్ పథకం క్రింద 21,752 కొళాయిలను కేటాయించడం, మురుగునీటి పారుదలకోసం 16,439 కనెక్షన్‌లు ఇచ్చింది కేంద్రమేనన్నారు. తిరుపతిలో వైసిపి ఎమ్మెల్యే, నగరపాలకసంస్థ ప్రజాప్రతినిధులు తామే ఈ అభివృద్ధికి కారకులమని, తాము తప్పఇంకెవరు ఈ పనులు చేయలేరని గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదమనారు. కేంద్రప్రభుత్వ పథకాలను తమ పథకాలుగా వైసిపి నేతలు ప్రచారం చేసుకోవడం ప్రజలను నమ్మించడానికి మరోసారి మోసం చేయడమేనని మునిసుబ్రమణ్యం ఘాటుగా విమర్శించారు. తిరుపతినగర సమగ్రాభివృద్ధికి బిజెపి ప్రభుత్వం, మోదీ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు.


CSB Bank
Trusted Heritage Smart Future

**PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS**

The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank, the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal https://gold.samil.in on 4th March 2024 at 10.30 AM. The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank.

| S.No. | Branch Name | Account Name | Client ID | No of Acc. | Bal Outstanding as on 22-02-2024 | Weight (grams) |
|---|---|---|---|---|---|---|
| 1 | VIZIANAGARAM | BHEESETTI RAMACHANDRARAO | 4525703 | 2 | 233187.5 | 52.5 |
| 2 | VIZIANAGARAM | CHINTHADA RAVI | 4614615 | 2 | 121907.11 | 26.9 |
| 3 | VIZIANAGARAM | GEDDAM ESWARARAO | 4487996 | 2 | 137927.71 | 30.3 |
| 4 | VIZIANAGARAM | KANDI HYMAVATHI | 4639683 | 1 | 219430.49 | 50.6 |
| 5 | VIZIANAGARAM | MADDILA GOWRI | 7392981 | 2 | 129547.54 | 28.9 |
| 6 | VIZIANAGARAM | SAKHINETI ANANTHA RAJU | 7535923 | 1 | 75534.34 | 16 |
| 7 | RAJAM | VETURI SURESH | 4314065 | 1 | 51754.64 | 16 |
| 8 | SALUR | BUDUMURU SURYAPRAKASH | 4491052 | 1 | 196299.17 | 42.7 |
| 9 | SALUR | NAINA GANESH | 7416697 | 1 | 15300.44 | 3.3 |
| 10 | S KOTA | GEDDAM ESWARARAO | 4487996 | 1 | 160448.33 | 35.2 |
| 11 | S KOTA | KARU RAMAKRISHNA | 4591063 | 1 | 63689.82 | 13.9 |
| 12 | S KOTA | KILAPARTHI MUTYALA NAIDU | 4608588 | 5 | 1117950.06 | 232.1 |
| 13 | S KOTA | KOLUPURI GANAPATHI | 7569278 | 3 | 1339495.04 | 280.46 |
| 14 | S KOTA | KOTTHA RAMESH | 4485447 | 2 | 262270.22 | 55.88 |
| 15 | S KOTA | KOTYADA RAMANAMMA | 4528018 | 1 | 109518.71 | 23.2 |
| 16 | S KOTA | PASAGADA RAJU | 7453454 | 1 | 80751.64 | 18.5 |
| 17 | S KOTA | PINISETTI VASU | 4533310 | 1 | 94026.5 | 23.7 |
| 18 | KOTHAVALASA | RANDI SOMASEKHAR | 4508644 | 1 | 44264 | 11.3 |
| 19 | SRIKAKULAM | KUPPILI VIJAYASANKAR | 4613019 | 1 | 18034.97 | 4.16 |
| 20 | SRIKAKULAM | MURALI KRISHNA BOIANA | 4549851 | 1 | 189628.06 | 42.5 |
| 21 | SRIKAKULAM | NAVIRI RAJESWARA RAO | 4531421 | 3 | 203892.03 | 42.35 |
| 22 | SRIKAKULAM | PANKU SANTOSHI KUMARI | 7377711 | 2 | 169463.07 | 35.8 |
| 23 | SOMPETA | KARRI RAMU | 7624751 | 1 | 91265.01 | 21.6 |
| 24 | AMADAVALASA | GUGGILI SIMHACHALAM | 4653649 | 1 | 15032.09 | 3.05 |
| 25 | AMADAVALASA | MODALAVALASA MOHAN CHAND | 7678023 | 1 | 807982.5 | 175.8 |
| 26 | AMADAVALASA | PUTREVU KALPANA | 4636168 | 1 | 95633.25 | 20.45 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal https://gold.samil.in

Authorised Officer
CSB Bank

SRIKAKULAM, VIZIYANAGARAM | 25 February 2024

అవినీతి భరతం పడతామని, ఉక్కుపాదాలతో అణిచి వేస్తామని పాలకులు చెబుతున్నా మాటలు తప్ప చేతల్లో కనిపించడం లేదు. లక్ష్యాలు, ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రజల అభివృద్ధి, సంక్షేమంపై దృష్టిసారించి పాలకులు పథకాలను తీసుకొస్తున్నా కొందరు రాజకీయనేతలు, అధికారులు,దళారుల అక్రమాలు వారికి చెడ్డపేరు తెస్తున్నాయి. రాష్ట్రపురోగతి, పేదల అభ్యున్నతికి లక్షలకోట్ల రూపాయల ప్రజాధనంతో చేపడుతున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు అవినీతి కారణంగా ఆశించిన ఫలితాలు ఇవ్వకపోగా అక్రమార్కుల జేబులను నింపుతున్నాయి. కిందిస్థాయి ఉద్యోగి నుండి ఉన్నతాధికారులవరకూ కొంతమంది స్వార్థపరుల అవినీతి వేళ్లూనుకుపోవడం ఒక కారణమైతే,ప్రభుత్వాలను నడిపించే రాజకీయపార్టీలకు గట్టి సంకల్పం,నైతిక విలువలులేకపోవడం మరో కారణం. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల నిధుల్లోనూ వేలకోట్ల రూపాయల మేర పక్కదారి పట్టించి,ప్రజాధనాన్ని కొందరురాజకీయ నేతలూ మింగేస్తున్నారు. ఈ విధంగానే తెలంగాణలో గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మంగా, దేశంలో ఎక్కడాలేని విధంగా వివిధ సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రవేశపెట్టినా కొందరు నేతలు,అధికారుల స్వార్థం, అక్రమార్జన,అవినీతి వాటిని బడుగు, బలహీనవర్గాల దరికి చేరకుండా పోయాయి. ప్రధానంగా పేదింటి ఆడపిల్లల పెళ్లి కోసం ప్రవేశపెట్టిన కల్యాణలక్ష్మి, దళితబంధు, గొల్లకురుమలను సామాజికంగా అభివృద్ధిచేసేందుకు సబ్సిడీపై అందించేలా తీసుకొచ్చిన గొర్రెలపథకం. రాజకీయపార్టీలనాయకులు,అధికారులు ఇలా ఎవరికి ఇష్టంవచ్చినట్లు అవకాశంఉన్నంతమేరకూ దండుకుంటున్నారు.ఇక కొత్తగా వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం ప్రజా సంక్షేమం, అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని వివిధ పథకాలను ప్రవేశపెడుతుండగా, అవినీతి, అక్రమాలు జరగకుండా ఇవి ప్రజల వద్దకు సక్రమంగా చేరతాయనేది వేచి చూడాల్సిందే.

# సంక్షేమంలో స్వాహాకారులు!

**సిహెచ్ వి వి రఘుబాబు**

రాష్ట్రంలో పేదింటి ఆడపిల్లల పెళ్లి కోసం గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల్లో ఒకటైన కళ్యాణలక్ష్మి పథకం ఎలా దుర్వినియోగం అవుతుందో కళ్లకు కట్టే సాక్ష్యం ఇది. ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలో కొందరు రాజకీయ నేతలు తమ చేతివాటం చూపించారు. కూసుమంచి మండలానికి చెందిన ఒక మహిళకు 2017లో వివాహం జరిగింది. కిష్టాపురం అంగ్వాడీ కేంద్రంలో 2019 జనవరి 2న గర్భిణీగా నమోదు చేయించుకుని ప్రభుత్వం నుండి అందించే పౌష్టికాహారం కూడా నెలల తీసుకున్నట్లు రికార్డుల్లో నమోదైంది. ఆ తర్వాత ఆ మహిళ ఒక ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం రెండో కాన్పులో మరో బిడ్డకు కూడా జన్మనిచ్చింది. అయితే కొందరు నేతల వక్రబుద్ధి, అవినీతికి పాల్పడి ప్రభుత్వ సొమ్మును కాజేయాలనే దురుద్దేశ్యంతో అప్పటికే పెళ్లి అయి, ఇద్దరు పిల్లలు ఉన్న ఆ మహిళతో ఒప్పందం కుదుర్చుకుని కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో 2021 ఆగస్టు 16వ తేదీన మరోసారి పెళ్లి అయినట్లు ధృవీకరణ పత్రం కూడా తీసుకున్నారు. వాటితో పాటు పెళ్లికార్డులు, ఫొటోలు అన్నీ తయారు చేయించి కల్యాణ లక్ష్మిపథకం కోసం మీ సేవాలో దరఖాస్తు చేశారు. అనంతరం రూ.1,00,116 చెక్కుని అందుకుని ఒప్పందం ప్రకారం ఆ మహిళకు ఇవ్వాల్సిన వాటా ఇచ్చేసి మిగతా మొత్తాన్ని నేతలు తమ జేబులో వేసుకున్నారు. నిరుపేద ఆడపిల్లల పెళ్లి కోసం తీసుకొచ్చిన కళ్యాణలక్ష్మిని ఇటువంటి నేతలు, అధికారులు కలిసి పక్కదారి పట్టించడం విశేషం. ఇక దళితులను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో బిఆర్ఎస్ ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని తెచ్చింది. వాస్తవానికి దళిత బంధు అమలులో అవినీతి జరిగిందని గత సిఎం కేసీఆర్ బహిరంగంగా ఒప్పుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2023 ఏప్రిల్‌లో తెలంగాణ భవన్‌లో జరిగిన బిఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవంలో మాట్లాడుతూ దళితబంధు లబ్ధిదారుల నుండి కొందరు ఎమ్మెల్యేలు రూ.3 లక్షల వరకూ తీసుకుంటున్నారని, ఇది సరికాదని మందలించారు. కాగా వివిధ జిల్లాల్లో కొందరు దళారులు, ప్రజాప్రతినిధులు రవాణా, అధిక ధరలు, జిఎస్టీ పేరిట లబ్దిదారుల నుండి లక్షలకొద్దీ సొమ్ము వసూలు చేశారు. ఇంకొన్ని జిల్లాల్లో పార్టీ ఫండ్ పేరిట బలవంతపు వసూళ్లకు పాల్పడ్డారు. ఇవన్నీ ఇంటెలిజెన్స్ వర్గాలు ప్రభుత్వానికి చేరవేశాయి. మరికొన్ని చోట్ల కొందరైతే నిబంధనలకు విరుద్ధంగా తమ ఖాతాల్లోకి అక్రమార్జన సొమ్మును మళ్లించుకున్నారు. రూ.10 లక్షల




విలువైన యూనిట్లు మంజూరైతే జిఎస్టీ తదితర పేర్లతో రూ.2 నుండి 3లక్షల వరకూ కొందరు ప్రజాప్రతినిధులు వసూలు చేశారు. కొన్ని చోట్ల యూనిట్లు లేకున్నా, ఉన్నట్లు ఫొటోలు, తప్పుడు పత్రాలు సృష్టించి స్వాహా చేశారు. చారగొండ మండలంలో లబ్దిదారులకు రూ.10 లక్షలకు గాను రూ.7 నుండి 8 లక్షల విలువైన పరికరాలు, వస్తువులు మాత్రమే చేతికి అందాయి. రూ.10 లక్షల యూనిట్లకు రవాణా చార్జీల కింద రూ.20 వేలు, జిఎస్టీ నిమిత్తం 18 శాతంతో పాటు, కమిషన్ కింద మరికొంత మొత్తాన్ని కట్ చేసి మిగిలిన డబ్బుకే యూనిట్లు శాంక్షను చేశారు. మరోపక్క మంజూరైన డబ్బుకు యూనిట్లను ఇవ్వాల్సిన సంస్థలు ఇష్టానుసారం దోపిడీకి పాల్పడ్డాయి. లబ్దిదారుల ఖాతా నుండి యూనిట్ అమ్మిన సంస్థకు కాకుండా, ఇతరుల ఖాతాల్లోకి సొమ్ము మళ్లిపోయాయి. ఈ విధంగా ఒక ప్రజాప్రతినిధి తల్లికి చెందిన బ్యాంకు ఖాతాలోకి 7గురు లబ్దిదారుల నిధులు జమ అయ్యాయి. ఆ ప్రజాప్రతినిధి మేనత్త కుమారుడి ఖాతాలోకి మరో 5గురి సొమ్ము వెళ్లాయి. ములుగు జిల్లాలో పార్టీ డెవలప్‌మెంట్ ఫండ్ పేరుతో లక్షలు వసూలుచేశారు. కొందరి వద్ద రూ.20 నుండి 2లక్షల వరకూ వసూళ్లు చేశారు. కొత్తగూడెం లక్ష్మీదేవిపల్లి మండలంలో జరిగిన అక్రమాలపై కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపి కలెక్టరుకు వినతి పత్రం కూడా అందచేశారు. ఇక గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన అవినీతిని చూస్తే సంగారెడ్డి జిల్లాలో ఒక హీరోహోండా స్పెండర్ బండిపై 126 గొర్రెలను తరలించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో ఆ రికార్డును బ్రేక్ చేస్తూ 168 గొర్రెలు టాటా ఇండికా కారులో సరఫరా చేశారు. ఖమ్మంలో 84 గొర్రెలు మారుతీ ఓమ్నీ అది కూడా అంబులెన్సు లో సర్దుకుని వెళ్లాయి. ఇక నల్లగొండ జిల్లాలో 126 గొర్రెలు ఒక ఆటోలో ప్రయాణం చేశాయి. ఇదేం అతిశయోక్తి కాదు. ప్రభుత్వ రికార్డులు ఇవే చెబుతున్నాయి. గొర్రెల పంపిణీలో భాగంగా ఈ గొర్రెలన్నీ అలా ఇరుకుగా సర్దుకుని లబ్దిదారుల ఇళ్లకు వెళ్లినట్లు స్వయంగా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లుల్లో ఉన్నాయి. ఈ పథకం అమలుపై 7 జిల్లాల్లో లెక్కలు చేస్తే మొత్తం 336బిల్లుల్లో 53 రెండు చక్రాల బైకులు, 219 ప్యాసింజర్ ఆటోలు, 35కార్లు, 27బస్సుల్లో గొర్రెలను తీసుకెళ్లినట్లు రాశారు. మరో ఇద్దరు రెండు అంబులెన్సుల్లో తీసుకెళ్లినట్లు రికార్డు చేశారు.వీరింతా ఏదో ఒక బండి పేరు బిల్లుల్లో ఇరికించారు. మరో 262 బిల్లుల్లో అయితే వాళ్లు రాసిన నెంబరు పేరుతో అసలు ఏ బండీ లేదు. రవాణా శాఖ దగ్గర లేని రిజిస్ట్రేషన్ నంబర్లను రాసి గొర్రెలు పంపిణీ చేసిన అధికారులు, కాంట్రాక్టర్లునడబ్బు దండుకున్నారు. రాష్ట్రంలోని ఖమ్మం, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, నల్లగొండ, సంగారెడ్డి, సూర్యాపేట్, వరంగల్ జిల్లాల్లో లెక్కలు తీస్తే ఇవన్నీ బయటపడ్డాయి. ఈ జిల్లాల్లో మొత్తంగా 253.93 కోట్ల రూపాయలు దుర్వినియోగం జరిగాయి. మిగిలిన 26 జిల్లాల్లో కూడా రికార్డులు పరిశీలిస్తే గొర్రెల కుంభకోణం ఎంత పెద్దదో అర్థమవుతోంది. కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకూ రెండు రోజుల్లో ఇరవై ట్రిప్పులు వేయగలరా ఎవరైనా? కానీ గొర్రెల పంపిణీలో మాత్రం ఒకే బండి రెండు రోజుల్లో 74,364 కిలోమీటర్ల మేర ట్రిప్పు వేసింది. మహబూబ్‌నగర్ కేటాయింపుల్లో బిల్లు నంబరు 1808 కింద 9522 నంబరు కలిగిన బండి 2018 ఫిబ్రవరి 20న మీటర్ రీడింగ్ 2,54,553 కిలోమీటర్లు ఉంది. మళ్లీ ఫిబ్రవరి 22న మీటర్ రీడింగ్ 3,28,917కిలోమీటర్లు దగ్గరమొద లైంది.అంటే కేవలం రెండు రోజుల్లోనే ఇన్ని వేలకిలో మీటర్లు తిరేసిందని మన అధికారులు, కాంట్రాక్టర్ల లెక్క. ఒకే బండి ఒకే రోజు శ్రీకాకుళం నుండి మహబూబ్‌నగర్, కడప నుండి మహబూబ్‌నగర్ తిరిగింది. ఇక 2018 నుండి 2020 మధ్య చనిపోయిన 20 మందికి 2021లో గొర్రెలు ఇచ్చినట్లు రాశారు. వాళ్లు చనిపోయారని ప్రభుత్వమే ఆ కుటుంబాలకు బీమా కూడా ఇచ్చింది. దక్షిణ తెలంగాణలోని ఐదు జిల్లాల్లో 96 వేల యూనిట్ల పంపిణీ అని లెక్కల్లో చూపగా, వాస్తవానికి 29 వేలయూనిట్లే ఇచ్చారు.మరోపక్క గతఏడాది గొర్రెల స్కీం పేరుతో 8కోట్ల రూపాయల మేర అక్రమాలకు పాల్పడ్డారని మల్కాజిగిరి జిల్లా కొర్రెముల పశు వైద్యుని అరెస్ట్‌చేశారు.అంతేకాకుండా ఈ వ్యవహారంలో అతని భార్య, బావలతోపాటు,మరోవ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అలాగే ఇటీవల పశుసంవర్థక,భూగర్భజలాలు, వయోజన విద్య శాఖలకు చెందిన నలుగురు అధికారులు కాంట్రాక్టర్లతో కుమ్మక్కై బినామీ ఖాతాలతో 2.01 కోట్ల రూపాయలను స్వాహా చేయడంతో వారిని ఏసీబీ అరెస్ట్‌చేసింది. కాగా రాజు తలచుకుంటే కొరడా దెబ్బలకు కొదువేముంది అన్నమాటను నేటి పాలకులు గుర్తుంచుకుని వ్యవహరించాల్సి ఉంటుంది.రాష్ట్రంలోని బడుగు, బలహీనవర్గాలకు సంక్షేమ,అభివృద్ధి ఫలాలును సక్రమంగా అందించేందుకు అవినీతి,అక్రమాలకు పాల్పడిన రాజకీయ నేతలనుండి అధికారులు, ఇతరులు ఎవరైనాసరే వారిపై కరినంగా చర్యలుతీసుకుని శిక్షలు పడేలా చూడాలి.అయితే దీనికి పాలకులు కఠిన నిర్ణయాలు తీసుకుని అమలు చేసే దమ్ము, ధైర్యంఉంటేనే పేదప్రజలకు ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు,పథకాల ఫలితాలందుతాయి. ●

# ఎత్తులు..పొత్తులు

ఉత్తరప్రదేశ్

**ఎ.వి.వి ప్రసాద్**

ఇక కొద్ది రోజులలోనే లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ రానుండడంతో అన్ని పార్టీలలోను వేడి పెరుగుతోంది.పార్టీల మధ్య పొత్తుల కోసం, సీట్ల సర్దుబాట్ల కోసం ప్రయత్నాలు ముమ్మరమయ్యాయి. శత్రువులు మిత్రులుగాను, మిత్రులు శత్రువులుగాను మారిపోతున్నారు. ఎవరు ఎవరితో ఎటువంటి పొత్తు కుదుర్చుకోవాలో, అందుకు ఎటువంటి ఎత్తులు వేయాలో, 'ఇదే ఆలోచన,' సమయం లేదు మిత్రమా'సర్దుకుపోదాం' అంటూ ఏదోఒక అంకెవద్ద రాజీపడుతున్నారు. ముఖ్యంగా 'ఇండియా' కూటమిలో ఈపాట్లు ఎక్కువగా కనిపిస్తున్నాయనిపిస్తుంది. మూడోసారి అధికారంలోకి రావాలనుకొంటున్న ఎన్డీయె ఈసారి 400 సీట్లు తమ టార్గెట్ అని ఘంటాపథంగా చెబుతుంటే, తమకు ఎన్ని సీట్లు రాగలవో, ఎన్ని వస్తాయో 'ఇండియా' కూటమి ఇంకా లెక్కలు వేసుకోలేకపోతోంది. 'మీకు 400 సీట్లురావు' అని ఖర్గే బిజెపిని ఎత్తి పొడుస్తున్నారుగానీ, తమ కెన్ని వస్తాయో చెప్పలేకపోతున్నారు. దానికి ప్రధాన కారణం 'ఇండియా' కూటమిలోని పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు కప్పల తక్కెడలా మారడమే. ఆ కూటమిలో నిజంగా ఎన్ని పార్టీలున్నాయో ఇంకా అయోమయమే. తాము ఒంటరిగా పోటీ చేస్తామంటూ ప్రకటనలు చేసిన పార్టీలు మళ్లీ సీట్ల సర్దుబాటుకు ముందుకు రావడం, తాము సీట్ల సర్దుబాటు చేసుకొంటామని చెప్పిన పార్టీలు ఒంటరిగా రంగంలోకి దిగుతామనడం ప్రతిపక్ష శిబిరంలోకనిపిస్తున్న అస్పష్ట దృశ్యాలు.నితీశ్‌కుమార్ తన జెడి(యు)ను 'ఇండియా' కూటమి నుండి విడదీసి ఎన్డీయే కూటమిలోకి చేర్చిన తర్వాత ఆ బాటలో మరికొందరు కూడా నడవడం మొదలు పెట్టారు.బీహార్‌లో కూటమికి అనుకూల వాతావరణం బెడిసి కొట్టెనా,ఉత్తరప్రదేశ్‌లో సామరస్యంగా సాగుతుందను కొన్న కాంగ్రెస్‌కు తొలుత అక్కడకూడా బెడిసికొట్టినా, తర్వాతమార్గం సుగమం కావడం కొంతలో కొంతఆశాజనకం. యుపిలో ప్రస్తుతం బిజెపి బలంగానేఉంది. ఒకప్పుడు కాంగ్రెస్‌కు కంచుకోటగా ఉన్న రాష్ట్రం తర్వాత కొంతకాలం ఎస్పీకి, కొంతకాలం బిఎస్పీకి కూడా రాచబాట వేసింది.ఆ రెండు పార్టీలు సమర్థపాలన ఇవ్వలేక అధికారాన్ని బిజెపికి అప్పగించాయి. అయితే గత వైభవాన్ని మాత్రం కాంగ్రెస్ తిరిగి పొందలేకపోయింది. రెండు దశాబ్దాల తర్వాత కూడా తిరిగి తలెత్తుకోలేని స్థితిలోనే ఉండి పోయింది.ఈ దశలో ఏర్పడిన 'ఇండియా' కూటమిలో యుపికి సంబంధించి కాంగ్రెస్‌తో పాటు సమాజ్ వాది పార్టీ కూడా ఉంది. ఈ రెండుపార్టీలు గట్టిగా ప్రయత్నిస్తే బిజెపిని తెర వెనుకకు పంప గలవు. కానీ సీట్ల సర్దుబాటు దగ్గర తేడాలు రావడంతో వాటి భవిష్యత్తుపట్ల అందరు పెదవి విరిచారు.అయితే గత మంగళవారం (20, ఫిబ్రవరి) కాంగ్రెస్,ఎస్పీల అధినేతలు మరో దఫా జరిపిన కీలకచర్చలు చాలా వరకు అనుకూల ఫలితాలవివ్వడంతో ఈ రెండుపార్టీలు బిజెపికి గట్టిపోటీ నివ్వగలవనే అభిప్రాయం వినిపిస్తోంది. యుపితోపాటు మధ్యప్రదేశ్‌లో కూడా ఇరు పక్షాలమధ్యసీట్ల సర్దుబాటు ఓ కొలిక్కి వచ్చింది.యుపిలో మొత్తం 80 లోక్‌సభసీట్లు ఉండగా 62చోట్లఎస్పీ,17చోట్లకాంగ్రెస్, ఒక్క సీటులో ఆజాద్‌సమాజ్ పార్టీ పోటీ చేయ దానికి అవగాహన కుదిరినట్లు ఉభయపార్టీల అధినేతలు ప్రకటించారు.ఇక పొత్తుపొసగదను కొంటున్న సమయంలో సీట్ల సర్దుబాటు కూడా జరగడం వెనుక ఎఐసిసి ప్రధాన కార్యదర్శి అయిన ప్రియాంకగాంధీ కీలకపాత్ర పోషించినట్లు చెబుతున్నారు. అయోధ్యలో రామాలయం పునః ప్రతిష్టతో బిజెపి 'ఇమేజ్' అనేక రెట్లు పెరిగిందని అందరు భావిస్తుండడంతో,యుపిలో ఇక తాము ఆశలు వదులుకోవలసిందేనని ఎస్పీ, కాంగ్రెస్ నేతలు భావించారు. దానికితోడు ఉభయ పార్టీలకు చెందిన రాష్ట్ర స్థాయినేతల మధ్య వైషమ్యాలు పెరగడంతో సీట్ల సర్దుబాటు సాధ్యం కాదనే అంతా భావించారు. ఎస్పీ అధినేత అయిన అఖిలేష్ యాదవ్‌కూడా కాంగ్రెస్ ఎస్పీ పొత్తుపై


అఖిలేష్ యాదవ్

అనుకూల వ్యాఖ్యలు చేయకపోవడంతో ఇక ఈ రాష్ట్రంనుంచి నిష్క్రమించడమే మార్గమనికాంగ్రెస్ నేతలు భావించారు.కానీ అమేధి వంటి కంచుకోటలను వదిలివెళ్లడం ఇష్టంలేక పొత్తుయత్నాలు మళ్లీ చేశారు.అటు ఎస్పీకి కూడా కాంగ్రెస్ అవసరం చాలాఉంది.ఒంటరిగా బిజెపిని ఎదుర్కొనడం కష్టం గనుకచివరికి పొత్తుకు సమ్మతించింది. ఇప్పుడు సీట్ల సర్దుబాటు జరిగిన తర్వాత కూడా కాంగ్రెస్ అసంతృప్తిని వ్యక్తంచేస్తూ తాముకనీసం 25 సీట్లు ఆశించామనీ, కానీ17సీట్ల కంటె ఇవ్వ బోమని ఎస్పీ చెప్పిందనీ అంటోంది. తొలుత 11 సీట్లు మాత్రమే ఇస్తామని చెప్పిన ఎస్పీ చివరికి 17 సీట్లు కొంత ఇబ్బందికర వాతావరణాన్ని సృష్టించాయి. ఎట్టకేలకు వారణాసిలో పోటీ చేయ బోమనీ కాంగ్రెస్‌కు పూర్తిగా సహకరిస్తామనీ ఎస్పీ తెలిపింది. అదే సమయంలో మొరాదాబాద్ సీటును వదులుకొనేందుకు ఎస్పీ అంగీకరించింది. 29 లోక్‌సభస్థానాలున్న మధ్యప్రదేశ్‌లో సమాజ్‌వాదీ ఒక్క ఖజురహో స్థానంలో మాత్రమే పోటీ చేసి, మిగిలిన సీట్లలో కాంగ్రెస్‌కు మద్దతు పలుకనుంది. మధ్యప్రదేశ్‌లో ఎస్పీకి తగినంత బలం లేకపోయినా, కాంగ్రెస్‌కు కూడా గణనీయంగా తగ్గడంతో 28 సీట్లలో పోటీ చేసే కాంగ్రెస్ ఎన్ని స్థానాలను గెలుచుకొంటుందనే విషయంలో మాత్రం కచ్చితమైన అంకెలు చెప్పలేకపోతోంది. మరోపక్క ఆప్‌తో కూడా కాంగ్రెస్ చర్చలు జరుపుతోంది.హర్యానా, గోవా, అసోం, గుజరాత్‌లలో ఆప్‌కు ఒక్కో సీటు ఇచ్చి మిగిలిన అన్ని సీట్లలో కాంగ్రెస్ పోటీ చేయాలనుకొంటోంది.దక్షిణాదిలో కూడా పొత్తుల కోసం కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదిగాని, అవి అనుకూల ఫలితాలు ఇచ్చేలా కనిపించడం లేదు. అధికారంలో ఉన్న తెలంగాణ మినహా మిగిలినచోట్ల చాలా బలహీనంగా ఉంది. ఏం చేసినా మరో 100 రోజులే. ఏ పార్టీతో ఎలాంటి పొత్తుకుదుర్చుకోవాలనే విషయంపైనే కాంగ్రెస్ భవిష్యత్ ఆధారపడి ఉందని చెప్పకతప్పదు. బిజెపికి అయోధ్య కొన్ని సీట్లు అదనంగా ఇవ్వనున్నట్లు, రాహుల్ జోడో యాత్ర కాంగ్రెస్‌కు ఎన్ని ఇవ్వగలదో చూడాలి. ●

# జైల్లో ఉన్నా ఇమ్రాన్ రారాజే!

పాకిస్థాన్

**గన్ని మోహన్**

ప్రజా జీవితంలో ప్రవేశించిన నాయకులకు జైళ్లు, అత్యవసర పరిస్థితి లాంటి చీకటి రోజులు కొత్తేమీ కాదు. ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా నిలదొక్కుకుని మళ్లీ ప్రజల్లోకి వచ్చిన నేతలు అనేకమంది ఉన్నారు. అందుకు అమెరికా, చైనా వంటి అగ్రరాజ్యాలు కూడా మినహాయింపేమీ కాదు. పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌లో ఇప్పుడు అదే జరుగుతోంది. సుమారు 171కిపైగా కేసులు ఎదుర్కొంటూ నాలుగు కేసుల్లో జైలుశిక్ష అనుభవిస్తున్న పాకిస్థాన్ మాజీ ప్రధాని పిటిఐ పార్టీ అధినేత ఇమ్రాన్‌ఖాన్ తాను జైలులో ఉన్నా రారాజునేనని నిరూపించుకుంటున్నారు. వాస్తవానికి పాకిస్థాన్ తెహ్రీక్ ఇన్సాఫ్ ఎన్నికల్లో పోటీచేసే అర్హత కోల్పోయింది. ఆయన పార్టీకి ఉన్న క్రికెట్ బ్యాట్ గుర్తును కూడా పాక్ ఎన్నికల సంఘం రద్దుచేసింది. అసలు ప్రతిపక్షమే లేకుండా చేసి ఎన్నికల్లో గెలవాలని సంకీర్ణ కూటమి తలపోసినా పప్పులేమి ఉడకలేదు. మాజీ ప్రధానిపై నమోదయిన కేసుల్లో సైబర్ క్రైమ్, అధికార రహస్యాల లీకేజీ, తోషా ఖానా కేసు ఇలా ఒకటేమిటి ఒక్కొక్కటిగా తీర్పులు వెలువడుతూ వస్తున్నాయి. అయినప్పటికీ ఈనెలలో జరిగిన ఎన్నికల్లో పిటిఐ మద్దతుదారులు, పార్టీ నాయకులు అందరూ కూడా స్వతంత్రులుగా గెలిచి సంకీర్ణానికి సవాల్ విసిరారు. జాతీయ అసెంబ్లీలో ఉన్నమొత్తం 336 స్థానాల్లో 266మంది సభ్యులకు ప్రత్యక్ష ఎన్నికలు జరిగాయి. మిగిలిన 70స్థానాల్లో పది మంది మైనార్టీలు, 60 సీట్లు మహిళలకు రిజర్వు అయ్యాయి. ఎన్నికల్లో పార్టీలు గెలిచిన స్థానాల సంఖ్య ఆధారంగా ఈ నామినేటెడ్ స్థానాలు దక్కుతాయి. ప్రభుత్వం ఏర్పాటుకు కనీసం 135స్థానాలు కావాలి. ఇమ్రాన్‌పార్టీపై బ్యాన్ ఉంది. కానీ ఏపార్టీకి చెందని అభ్యర్థులుగా స్వతంత్రులుగా ఎన్నికయి ఇప్పుడు నవాజ్‌షరీఫ్ సంకీర్ణ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. అయితే ఎన్నికల నిబంధనల ప్రకారం ఏదో ఒక పార్టీతర పున గెలిచినవారై ఉండాలి. అందుకోసం ఖాన్ మద్దతుదారులు వేసిన వ్యూహానికి ఇప్పుడు నవాజ్ కూటమికి కళ్లు బైర్లు కమ్మాయి. దాయాది దేశంలో ఇస్లామిక్ రాజకీయ పార్టీల గ్రూప్‌గా పేరున్న ఇస్లామిక్ రాజకీయ, మతపరమైన పార్టీల గ్రూప్‌లో ఒక చిన్న పార్టీగా ఉన్న సున్నీ ఇత్తేహాద్ మండలిలో చేరేందుకు నిర్ణయించారు. ఎస్ఐసిగా పిలుస్తున్న ఈపార్టీ ఛైర్మన్ సయ్యద్ మహఫూజ్ ఒక్కరే ఈ ఎన్నికల్లో గెలిచారు. ఈ కూటమి పార్టీలో చేరడం వల్ల ఇప్పుడు ప్రభుత్వం ఏర్పాటుకు వాతావరణం సానుకూలం అవుతోంది. ఇప్పటికే తమ పార్టీ ప్రధాని అభ్యర్థిని ఒమర్ ఆయూబ్‌ఖాన్‌ను రంగంలోకి దించింది. పిటిఐ ఛైర్మన్‌గా ఉన్న గోహర్ అలీఖాన్ అయితే కూటమి మద్దతుతో ప్రభుత్వం ఏర్పాటు ఖాయం అన్న ధీమాతో ఉన్నారు. ఎస్ ఐసిలో చేరేందుకు ఎన్నికల సంఘానికి దరఖాస్తు చేస్తుంది. దేశ ఎన్నికల సంఘం అంగీకరిస్తే రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారిపోతాయి. సుమారు 100కిపైగా సీట్లు గెలిచిన ఇమ్రాన్ మద్దతుదారులు మైనార్టీ, మహిళలకు కేటాయించిన రిజర్వుడు స్థానాలు కూడా మరికొన్ని కలుస్తాయి. ఒకటో రెండో తక్కువయితే మరికొన్ని చిన్నపార్టీలను తెరపైకి తెచ్చి వారికి మంత్రిపదవుల తాయిలాలు పంపిణీతో తామే ప్రభుత్వం ఏర్పాటు చేసే ఏకైక లక్ష్యంతో పిటిఐ మద్దతుదారులున్నారు. దీనికితోడు ఎన్నికల్లో రిగ్గింగ్‌కు తాను తలొగ్గానని సీనియర్ అధికారి ప్రకటించడం, ఎన్నికల ఫలితాలను వెనువెంటనే ప్రకటించకపోవడం వంటి విమర్శల పాలవుతున్న నవాజ్‌షరీఫ్ సంకీర్ణ కూటమి మాత్రం మరోసారి షెహబాజ్ షరీఫ్‌నే ప్రధానిని చేసే దృఢనిర్ణయంతో ఉంది. అవిశ్వాసంతో గద్దె నుంచి దిగిపోయిన ఇమ్రాన్‌ను కేసులు వెంటాడుతున్న సంగతి తెలిసిందే. ప్రజల మధ్య ఉన్నా, జైలులో ఉన్న తన పలుకుబడి, పరపతి, జనాదరణ తగ్గలేదని ఇమ్రాన్ మరోసారి నిరూపించు కుంటున్నారు. ఎన్నికల్లో నవాజ్ పార్టీకి 75 స్థానాలు, భుట్టో స్థాపించిన పిపిపికి 54స్థానాలు రావడంతో మళ్లీ సంకీర్ణ కూటమికి బీజం పడింది. జాతీయ అసెంబ్లీలో 93 స్థానాలు గెలిచి ఇమ్రాన్ మద్దతుదారులు మళ్లీ ప్రభుత్వానికి సవాల్ విసిరారు. ఇప్పుడు ఈ సంఖ్యాబలంతోనే రిజర్వుడు స్థానాలు దక్కించుకున్న తర్వాత చిన్న పార్టీలతో కలిసి పనిచేస్తే మళ్లీ ప్రభుత్వం మాదేనన్న ధీమాతో ఇమ్రాన్‌తో పాటు ఆయన మద్దతుదారులు ఉన్నారు. 266 స్థానాల్లో 134 స్థానాలు మెజార్టీ మార్కుతో ఉంటాయి. ఇవికాక 70 సీట్లు మహిళలు, మైనార్టీలకు కేటాయించేవి కూడా ఇమ్రాన్ మద్దతుదారులను ఊరిస్తున్నాయి. ఇప్పటికీ పిటిఐ మద్దతుదారులు 93స్థానాల్లో కాదని మేం 180 స్థానాల్లో గెలిచా మని, ఎన్నికల్లో అక్రమాలు వల్లనే 93గా ప్రక టించారని ఆరోపించారు. సంకీర్ణంలో నవాజ్ షరీఫ్‌తోపాటు పిపిపి బిలావల్ జర్దారీ భుట్టోపార్టీ, ఎంక్యూఎం పార్టీలు కలిసిప్రభుత్వం ఏర్పాటుకు స్పష్టమైన మెజార్టీతో ఉన్నాయి. అయినా కూడా ఎక్కడ తమ అభ్యర్థులను ఇప్పుడు సున్నీ ఇస్లామిక్ కౌన్సిల్ లాగేసుకుంటుందోనన్న భయం ఈ పార్టీల నేతలకు పట్టుకుంది.అదే జరిగితే ఇమ్రాన్ మళ్లీ పాకిస్థాన్ గడ్డపై చక్రం తిప్పుతాడని నిస్సందేహంగా చెప్పుకోవచ్చు. ఇప్పుడు ఇమ్రాన్ మద్దతుదారుల వ్యూహాలు ఇలా ఉంటే ఇక అధికార కూటమి నుంచి మాత్రం ఇమ్రాన్‌ను ఎట్టి పరిస్థితుల్లోను జైలునుంచి రానీయకుండా చేసే లక్ష్యంతో ఉన్నట్లు కనిపిస్తోంది. మరో 25ఏళ్లపాటు పాక్ రాజకీయాల్లోకి ఇమ్రాన్ రాకుండా ఉంటే ఇక భవిష్యత్తు తమదేనని చెపుతున్నాయి. అందుకోసమే అన్నట్లుగా పాక్ కోర్టులు ఒక్కొక్కటిగా ఇమ్రాన్‌పై నమోదయిన కేసుల్లో తీర్పులు వెలువరిస్తున్నాయి. అయినా కూడా ఇమ్రాన్ జైలునుంచే చక్రం తిప్పుతున్నాడంటే మా నాయకుడు జైల్లో ఉన్నా మారాజే అని ఆపార్టీ నేతలు చెపుతున్న వివరాల్లో వాస్తవాలను కొట్టిపారేయలేం. ●


ఇమ్రాన్‌ఖాన్

# పాఠశాల విద్యపై సిసిఇ విఫల ప్రయోగం!

**డాక్టర్ ఏరుకొండ నరసింహుడు**

నిరంతరం సమగ్ర మూల్యంకనం(సిసిఇ) వల్ల విద్యార్థులకు ఏమాత్రం ఉపయోగం లేదని దేశంలోని 27 రాష్ట్రాలతో పాటు దీనిని 2009లో ప్రారంభించిన సెంట్రల్ బోర్డ్‌ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సిబిఎస్ఇ) సిసిఇ విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దీనిని రద్దు చేసినా, ఇది విఫలవుతున్నదని రిపోర్టులు వచ్చే సందర్భంలో పూర్వపద్ధతులను పునఃరుద్ధరించుకుంటున్న సమయంలో తెలంగాణ రాష్ట్రం 11 సంవత్సరాలు దానిపై ఎటువంటి సమీక్షలు నిర్వహించకుండా, ఆయా రాష్ట్రాలు రద్దు చేయడానికి పేర్కొన్న ఏకారణాన్ని కూడా అధ్యయనం చేయకుండా పాఠశాల విద్యలో దీనిని కొనసాగిస్తుండటం వల్ల రోజు రోజు ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సంఖ్యతోపాటు విద్యాప్రమాణాలు పడిపోయి పతనం అంచుకు చేరుకున్నాయి. ఒక విధానాన్ని ప్రవేశపెట్టేటప్పుడు అది ఎక్కడైనా విజయం సాధించిందా అని పరిశీలించిన అనంతరం, మన రాష్ట్రంలో కూడా ప్రయోగాత్మకంగా కొన్ని పాఠశాలల్లో ప్రారంభించి దానిని విస్తరించాలి. ఇదేది లేకుండానే సిసిఇలో భాగంగా ఒకసారి పరీక్షలలో, మరోసారి పాఠ్యపుస్తకాలలో, చివరకు ఉపాధ్యాయుల బోధనలో సంస్కరణలని ఎవరికి అంతుబట్టని, అర్థం కాని గందరగోళ విధానాలతో పాటు ఇటు ఉపాధ్యాయులను, అటు విద్యార్థులను గజిబిజికి దీనిని ప్రవేశపెట్టిన ఎస్‌సిఇఆర్‌టి గురిచేస్తున్నది. గతంలో యూనివర్సిటీ, ఆర్.ఐ.ఇ,సీఫెల్ లాంటి ఉన్నత విద్యా సంస్థలలో పనిచేసే సుదీర్ఘ బోధానానుభవం కలిగిన ఉన్నత విద్యావంతులతో విద్యార్థుల స్థాయికి తగ్గట్టుగా వారి పరిణతి పెంచే విధంగా పుస్తకాలు, పాఠ్యాంశాలు ప్రామాణికత కలిగి ఉండేవి. సిసిఇలో అర్హత, అనుభవం లేని కాపీ,పేస్ట్ మేధావులను రచయితలుగా మార్చడంతో, తమ పెత్తాన్నంత పాఠ్యాంశాలుగా రాయడంతో బోధించాల్సిన సిలబస్ విపతీరంగా పెరిగిపోయి పాఠ్యాంశాల తయారీలో పూర్తిగా శాస్త్రీయత లోపించి విద్యార్థులకు అటు అర్థం కాక, ఇటు చదువు రాక విద్యావ్యవస్థ సర్వనాశనమైంది. అక్షరాల నుండి, పదాలు, వ్యాక్యాలు నేర్చుకొనే విధానానికి స్వస్తి చెప్పి, వ్యాక్యాల నుండి పదాలు, అక్షరాలు నేర్చుకోవాలని కొత్తగా సూత్రీకరించడంతో మొత్తం బెడిసికొట్టి పేద విద్యార్థులకు చదువు రాకుండా పోయింది. మీరు చదువు గిట్లనే నేర్చుకున్నారాఅయ్యా అంటే ఏ సమాధానం రాదు! బ్యాగ్ బరువు తగ్గించాలని కమిషన్ చెబుతూ, నో బ్యాగ్ డేలు జరుపుతుంటే విపరీతమైన సిలబస్‌పెంచి బ్యాగు బరువు పెంచారు. ఇంటర్, డిగ్రీ,పి.జి పాఠ్యపుస్తకాలతో లింక్ తెగిపోయింది.ఇవిచదివితే మెడికల్, ఐఐటి సీట్లు అటుంచి ఐటిఐ సీటు కూడా రాదు. తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితం, సైన్స్, సాంఘిక సబ్జెక్టులతో పాటు 1.కళలు, సాంస్కృతిక విద్య, 2.ఆరోగ్య,వ్యాయామ విద్యా, 3.పని, కంప్యూటర్ విద్యా, 4. విలువ విద్య, జీవన నైపుణ్యాలు లాంటి సహ పాఠ్యాంశాలను ప్రారంభించి విద్యార్థిపై భారం పెంచి, బోధకులను నియమించకపోవడంతో, ఈ 11 సంవత్సరాల కాలంలో ఏ పాఠాశాలలో వీటిని బోధించకుండానే మార్కు వేస్తున్నారు. జాయ్‌ఫుల్ లర్నింగ్ పేరుతో ప్రారంభించబడిన ఈ ప్రోగ్రాం విద్యార్థికి ఏంజాయ్ లేకుండా చేయడమే కాక యాంత్రికంగా మార్చింది. ఉపాధ్యాయుడు, ఒక గైడ్‌గా, ఏమి బోధించకుండా ఉండాలట! విద్యార్థే అంతా అర్థం చేసుకోవడం, నేర్చుకోవడం ఎలా సాధ్యం? ఈ విధంగా భారం పెంచి అద్భుతమైన విద్యార్థిని సృష్టించబోతున్నామని అందమైన అబద్ధంతో సమాజాన్ని నమ్మించి సిసిఇని ప్రవేశపెట్టినవారు మోసం చేస్తున్నారు. పరీక్షల్లో సంస్కరణల పేరిట వాటి సంఖ్యను తగ్గించలేదు సరికదా, ఎప్పుడంటే అప్పుడు విద్యార్థికి చెప్పకుండా పరీక్ష పెట్టవచ్చు అనడం ఉపాధ్యాయుడిని, విద్యార్థిని గందరగోళానికి గురిచేయడమే కాకుండా సమయం వృధా అవుతున్నది!



ప్రశ్నపత్రం మొత్తం మార్చి పాఠ్యాంశం బయటి నుండి ప్రశ్నలు ఇచ్చి చిన్నపిల్లలను రాయమంటే ఎలా రాస్తారు? పాఠశాలల్లో నిరంతం ఇచ్చి అన్ని సబ్జెక్టల ప్రాజెక్ట్ పనులతో విద్యార్థి కంప్యూటర్ సెంటర్స్ చుట్టే తిరుగుతూ వేల రూపాయలను దోచిపెడుతున్నామని తల్లిదండ్రులు అభిప్రాయపడటం ఒక యూనియన్ అధ్యయనంలో తేలింది. ఈ విధానంలో ప్రవేశపెట్టిన పనుల వలన విద్యార్థిపై మానసిక ఒత్తిడి బాగా పెరిగి చదవడం, రాయడంలో వెనుకబడుతున్నాడు. పాఠశాలల్లో, ఇంటి దగ్గర కూడా విద్యార్థికి ప్రైవేట్ జీవితాన్ని ఈ విధానం దోచేసింది. దిన, వార,మాస పత్రికలు, గ్రంథాయాలు, ల్యాబ్‌లు, ఇంటర్నెట్ లాంటి సౌకర్యాలు అందుబాటులో లేని చోట ప్రాజెక్ట్ పనులు ఎలా సాధ్యం? అంతేకాదు ప్రతి ఉపాధ్యాయుడు తమ తమ సబ్జెక్ట్‌లకు చెందిన పనులను పదే పదే అడగడంతో ఆ బాధలు భరించలేక విద్యార్థులు పాఠశాలకు రోజుల తరబడి హాజరు కావడం లేదనేది ఆ యూనియన్ అధ్యయనంలో తేలింది. ప్రైవేటు పాఠశాలలు చదవడం, రాయడానికి ప్రాధాన్యత ఇస్తే ప్రభుత్వ పాఠశాలల్లో సిసిఇ, పరీక్షల విధానం ద్వారా మోక్షం వెతుకుతున్నారు. ప్రతి సంవత్సరానికి 4 ఫార్మెటీవ్, 2 సమ్మెటీవ్ పరీక్షలు. 4.ఎఫ్ఏల నుండి 20 ఇంటర్నల్ మార్కులు వేయడానికి ప్రైవేటు పాఠశాలలకు సిసిఇ ఒక ఆదాయవనరు. కొన్ని పాఠశాలల వారైతే దీనిని పాఠశాల ఫీజులో భాగం చేశారు. అమ్మాయిలకు అనేక ఇబ్బందులు, వేధింపులతో సిసిఇ గుదిబండగా మారింది. కుల జాఢ్యం కూడా ఇందులో తగలబడి, హోదాలు, పలుకుబడి,పైరవీల వారీగా మార్కులు పడుతున్నాయి. 60 శాతం ప్రైవేటు పాఠశాలలు దీని పరంగా ఏ రికార్డు నిర్వహించడం లేదని తనిఖీ బృందాల అధ్యయనంలో వెల్లడైంది. ఈ పనులను సకాలంలో పూర్తి చేసి సమర్పించని విద్యార్థులను ఉపాధ్యాయులు మందలించారని విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డ సంఘటనలు జరిగి, తప్పు ఉపాధ్యాయుని మీదకు నెట్టి విద్యాశాఖాధికారులు బలిచేశారు.సి.సి.ఇలో గ్రేడింగ్ పద్ధతి చాలా విచిత్రంగా ఉంటుంది. ఈ విధానంలో ఎక్కడ కూడా ఒక సబ్జెక్ట్‌లో మార్కులు ఎన్నివచ్చాయో ఎవ్వరికి తెలియనివ్వరు. అన్ని సబ్జెక్ట్‌లలో 92పై బడిమార్కులు వచ్చి ఒక దానిలో 92కు లోపల వస్తే అతని సి.జి.పి.ఏ 10/10 అవకాశం లేదు. 10/10 సి.జి.పి.ఏ వచ్చిన విద్యార్థికంటే 9.8, 9.7సి.జి.పి.ఏ వచ్చిన విద్యార్థికి మొత్తం మార్కులు ఎక్కువగా కూడా ఉండే అవకాశంఉంది. దీనిని బట్టి అర్థమయ్యేదేమిటంటే మార్కులు ఎక్కువ వచ్చిన వానికంటే కూడా 10/10 సి.జి.పి.ఏ వచ్చిన విద్యార్థిని తెలివైన విద్యార్థిగా ఈ విధానం ద్వారా దీనిని ప్రవేశపెట్టిన మేధావులు గుర్తిస్తున్నారు. ఇది ప్రైవేటు పాఠశాలల ప్రచారానికి బాగా ఉపయోపడుతున్నది. సిసిఇకి ఉన్నతి, ఎఫ్.ఎల్.ఎన్ లాంటి అనేక ప్రోగ్రాములు తెచ్చి ట్రైనింగ్‌లు ఇవ్వడం వల్ల పాఠశాల బోధనా సమయం పూర్తి నాశమవడంతోపాటు, ఎస్.సి.ఇ.ఆర్‌టి.లో డిప్యూటేషన్లు, ఫారిన్ సర్వీస్‌లపై చేరిన కొంతమందికి ఇది ఓ పెద్ద ఆదాయ వనరుగా మారి విద్యాశాఖలో ఓ ముఠా సామ్రాజ్యం సృష్టించబడి ఇంతకాలం రాజ్యమేలింది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల విద్యపై చేస్తున్న ప్రయోగాలను ఆపి, సిసిఇని రద్దు పరిచి సెమిస్టర్ విధానం లేదా పాత విధానం ప్రవేశపెడుతూ, కొత్త పాఠ్యపుస్తకాలను నిపుణులతో రాయించి, విద్యార్థిపై బ్యాగు బరువును, పరీక్షల భారాన్ని తగ్గించి చదవడానికి, రాయడానికి ప్రాధాన్యత ఇచ్చినప్పుడే పాఠశాలవిద్యావ్యవస్థ గాడినపడి విద్యార్థులకు నాలుగు అక్షరాలు వస్తాయి.పాపం చిన్న పిల్లలకు వాళ్లపై జరుగుతున్న ప్రయోగాలుతెలియవు. వాళ్ల అభిప్రాయలు అడిగే వాళ్లలేరు, వాళ్లకు తెలియజెప్పే వాళ్లలేరు. వాళ్ల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ ప్రయోగాల విషయంలో కళాశాల విద్యార్థుల్లాగా వాళ్లకు ధర్నాలు, రాస్తారోకోలు చేయడం తెలియదు. ●

# కొత్త నేర చట్టాలు.. జులై నుంచి అమల్లోకి

## నోటిఫికేషన్ జారీ చేసిన కేంద్రం



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:**మూడు నేర చట్టాలు ఈఏడాది జులై 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు కేంద్రం అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ మేరకు కేంద్రం అధికారికంగా ఈ ఏడాది జులై 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. ఈ మేరకు కేంద్రం అధికారికంగా నోటిఫికేషన్ జారీ చేసింది. ఇప్పటి వరకు అమల్లో ఉన్న భారతీయ శిక్షాస్మృతి, నేర శిక్షాస్మృతి, భారత సాక్ష్యాధార చట్టం -1872ల స్థానంలో భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగర్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య చట్టాలను వర్తింపజేయనున్నారు. గతేడాది ఆగస్టులో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా ఈ మూడు బిల్లులను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టారు. ఉభయ సభల ఆమోదం అనంతరం డిసెంబర్ 25న రాష్ట్రపతి సంతకంతో అవి చట్టరూపం దాల్చాయి. నేర న్యాయ వ్యవస్థలో సమగ్ర మార్పులతో నేర బిల్లులను కొత్తగా తెచ్చామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఈబిల్లులు ఆమోదం సందర్భంగా పార్లమెంట్‌లో తెలిపారు. ఉగ్రవాదానికి స్పష్టమైన నిర్వచనం ఇవ్వడంతో పాటు రాజద్రోహం వంటి పదాలను తొలగించామని, దేశానికి వ్యతిరేకంగా జరిగే దాడులను చేర్చామని వివరించారు. భారతీయ భావనతో న్యాయ వ్యవస్థ ఉండేలా బిల్లులను తెచ్చామని బానిసత్వ భావన నుంచి విముక్తి కల్పించామని చెప్పారు. పాతచట్టంలో అత్యాచారానికి 375,376 సెక్షన్లు ఉండేవి. కొత్త బిల్లులో దానిని సెక్షన్ 63గా పేర్కొన్నారు. పాత చట్టంలో హత్యకు 302 సెక్షన్ ఉండగా.. కొత్త బిల్లులో దానిని 101 సెక్షన్‌గా పెట్టారు. కిడ్నాప్‌నకు పాత చట్టంలో 359వ సెక్షన్ ఉండేది. కొత్త బిల్లులో దానిని సెక్షన్ 136 కిందచేర్చారు. ఏయే బిల్లులో ఏముందంటే.. న్యాయ సంహిత బిల్లులో కొత్తగా 20 నేరాల చేర్పు, ఐపీసీలోని 19 నిబంధనల తొలగింపు, 33నేరాల్లో జైలు శిక్ష పెంపు, 83 నేరాల్లో జరిమానా పెంపు, 23నేరాల్లో తప్పనిసరి కనీస శిక్ష విధింపు, కొత్తగా 6 నేరాల్లో సమాజ సేవా శిక్ష, పిల్లలకు నిర్వచనం, జెండర్‌లో ట్రాన్స్ జెండర్ల చేర్పు, దస్త్రాలుగా ఎలక్ట్రానిక్, డిజిటల్ రికార్డుల పరిగణన, చరాస్తికి విస్తృత నిర్వచనం, మహిళలు, పిల్లలపై నేరాలకు కొత్త అధ్యాయం, నేరప్రయత్నం, ప్రేరణ, కుట్రకు ప్రత్యేక అధ్యాయం. వ్యవస్థీకృత నేరాలు, ఉగ్రవాద చర్యలు, హిట్ అండ్ నర్, మూక దాడి పిల్లలను నేరాలకు వినియోగించడం, మహిళలను వ్యభిచార వృత్తిలో దింపడం గొలుసు దొంగతనం విదేశాల్లో నేరాలను ప్రోత్సహించడం, భారత సార్వభౌమత్వాన్ని, సమగ్రతను ఐక్యతను దెబ్బ తీయడం, ఫేక్ వార్తలను ప్రచురించడం వంటి నేరాలకు నిర్వచనం, ఆత్మహత్యకు ప్రయత్నించడం నేర జాబితానుంచి తొలగింపు, 44చోట్ల కోర్ట్ ఆఫ్ జస్టిస్ స్థానంలో కోర్టు అని వాడుక. పిల్లలు అనే పదానికి బిల్లు మొత్తంలో ఏకీకృత నిర్వచనం, 12చోట్ల డీనోట్స్ స్థానంలో మీన్స్ వాడుక దటీజ్ టూసే స్థానంలో నేమ్‌లీ వాడుక. దటీజ్ టూసే స్థానంలో నేమ్‌లీవాడుక, భారతీయ నాగరిక్ సురక్షా సంహితలో మేజిస్ట్రేట్ విధించే జరిమానా పరిమిత పెంపు, నేరాంగీక పరిధి విస్తరణ. గతంలో 19 నేరాలుండగా ప్రస్తుతం 10 ఏళ్ల అంతకంటే అధిక శిక్షల కేసులన్నింటికీ వర్తింపు. కొత్తబిల్లులో అత్యాచార కేసు చేర్పు మూడేళ్లలోపు శిక్షలుపడే కేసుల్లో అరెస్టుకు సీనియర్ పోలీసు అధికారుల ముందస్తు అనుమతి తప్పనిసరి, మొదటి 40 నుంచి 60 రోజులు రిమాండ్‌లో 15 రోజుల పోలీసు కస్టడీకి అనుమతి. అయితే బెయిలు ఇవ్వడానికి ఇది అడ్డంకికాదు, జప్తు, స్వాధీనం వంటి చర్యలకు విధివిధానాలు, తీర్పు వచ్చేవరకూ స్వయంగా హాజరు కాకపోయినా విచారణకు అవకాశం, దేశమంతా జీరో ఎఫ్ఐఆర్, ఎలక్ట్రానిక్ పద్ధతిలో ఎఫ్ఐఆర్ నమోదు, మూడు నుంచి ఏడేళ్ల లోపు శిక్షలు పడే కేసుల్లో ప్రాథమిక విచారణకు అనుమతి, దర్యాప్తుల్లో ఫొరెన్సిక్ సాయానికి అనుమతి, తీవ్రమైన నేరాల్లో డీఎస్పీస్థాయి అధికారి దర్యాప్తు, బెయిలుకు అర్థం సరళీకరణ, మొదటి కేసు నిందితుల సత్వర బెయిలుకు అవకాశం, నిర్దోషిగా విడుదల చేయాలని కోరుతూ వేసే కేసుల్లో బెయిలు సరళీకరణ, తొలిసారి నేరంచేసిన వారికివిధించే శిక్షల్లో మినహాయింపు నాలుగో వంతుగానీ, ఆరోవంతుగానీ విధింపు, కేసుల్లో పారదర్శకత, జవాబు దారీతనం, వేగంగా న్యాయంకోసం ఆడియో రికార్డుల పరిగణన, సాక్షులు, నిందుతుల వాంగ్మూలాల ఆడియో, వీడియో రికార్డులకు అవకాశం. ప్రజా ప్రతినిధులు, శాస్త్రీయ నిపుణులు, వైద్యాధికారి సాక్ష్యాలను రికార్డు చేయడానికి అవకాశం. శోధన, సీజ్ చేయడాన్ని విడియోతీసే అవకాశం. క్షమాభిక్ష పిటిషన్ విధి విధానాలు, సాక్షుల రక్షణకు ప్రత్యేక పథకం, మొదలైనవి ఉన్నాయి.



## గిర్ ఆవుల పెంపకంతో మేం ఆర్థికంగా బాగుపడ్డాం

### వారణాసిలో ప్రధానిమోడీతో మహిళా పాడిరైతులు

**వారణాసి, ఫిబ్రవరి 24:** ప్రధాని మోడీ తన సొంత నియోజకవర్గంలో అభివృద్ధి పనులు, వివిధప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు నిర్వహిస్తున్నారు. కొత్తగా నిర్మించిన అమూల్ బనస్ డైరీ ప్లాంట్‌నుప్రారంభించిన ఆయన స్థానికంగా పాల వ్యాపారం నిర్వహిస్తున్న కొంతమంది మహిళలతో ముచ్చటించారు. పశువుల పోషణ, దానివల్ల ఆర్థికంగా వారికి చేకూరే ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాని వారితో సరదా వ్యాఖ్యలుచేసారు. గిర్ ఆవుల పెంపకంతో మా కుటుంబ ఆదాయం పెరిగింది. మేం ఆర్థికంగా ఎదిగాం. ఈ ఆవులు మా కుటుంబంలో భాగం అయ్యాయి. పాలద్వారా వచ్చిన ఆదాయాన్ని మహిళల ఖాతాలోనే జమచేయాలనేది మా ఆలోచన. మీకు ఇపుడు ఆదాయం వస్తోంది కదా ఇంట్లో మీరు దాదాగిరి చేస్తున్నారా, అయితే దీనివల్ల మీ ఇంట్లో ఏదైనా గొడవ జరిగితే మాత్రం మోడీ వల్లే అని అనకూడదు అంటూ సరదాగా అన్నారు. ఆవులతో సెల్ఫీ తీసుకున్నారా అని మోడీ అడిగితే ఆపని ఎప్పుడో చేసామని మహిళలు జవాబిచ్చారు. తన సోషల్‌మీడియా అకౌంట్‌లో వీటిని పోస్టుచేస్తూ మహిళా సాధికారతకు మా ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని, గిర్ ఆవులు వచ్చిన తర్వాత వారణాసి తల్లులు సోదరీమణుల జీవితాలు మారాయని తెలిసి ఎంతో సంతృప్తిగా ఉందని రాసుకొచ్చారు. ప్రస్తుతం ఈ దృశ్యాలు సామాజిక మాద్యమాల్లో వైరల్ అయ్యాయి. గుజరాత్‌కు చెందిన మేలుజాతి రకమైన గిర్ ఆవులు భారత్‌తోపాటు అమెరికా, మెక్సికో వంటి దేశాల్లో కూడా చాలా పాపులర్, రాష్ట్రీయ గోకుల్ మిషన్‌కింద కేంద్రం వీటిని దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన కొంతమంది మహిళలకు అందిస్తోంది. తాజాగాప్రధాని ముచ్చటించిన మహిళలు ఈ పథకం కింద గిర్ ఆవులను పోషిస్తున్నవారే.



## బాలరామునికి నేపాల్ నుంచి కానుకలు!

**కట్మాండు,ఫిబ్రవరి 24:** అయోధ్యలో నూతన రామాలయం ప్రారంభమైంది. మొదట బాలరాముని దర్శనం కోసం భక్తులు బారులు తీరుతున్నారు. దేశం నలుమూలల నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా బాలరాముని దర్శనం కోసం జనం తరలివస్తున్నారు. తాజాగా నేపాల్ విదేశాంగ మంత్రి ఎన్.పి.సాద్ అయోధ్యలో బాలరాముణ్ణి దర్శించుకునేందుకు వచ్చారు. ఆయన తనతో పాటు బాలరామునికి ఐదు కానుకలు తీసుకువచ్చారు. అయోధ్యలోని మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయంలో నేపాల్ విదేశాంగ మంత్రికి యూపీకి చెందని సీనియర్ అధికారులు స్వాగతం పలికారు. నేపాల్ విదేశాంగ మంత్రితో పాటు ఆయన భార్య జ్యోత్స్నా సౌద్ కూడా అయోధ్యకు వచ్చారు. ఈ దంపతులు రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నేపాల్ విదేశాంగ మంత్రి రామ్‌లల్లాకు ఐదు రకాల వెండి ఆభరణాలను సమర్పించారు. వీటిలో విల్లు, గద, కంఠహారం, చేతులు, కాళ్లకు ధరించే కంకణాలు మొదలైనవి ఉన్నాయి. విదేశాంగ మంత్రి సౌద్ అయోధ్యను సందర్శించడానికి వచ్చిన నేపాల్ ప్రభుత్వ తొలి మంత్రి. ఆయన సరయూనది ఒడ్డున సాయంత్రం జరిగే హారతిలో కార్యక్రమంలో పాల్గొంటారు. అలాగే హనుమాన్ గరి ఆలయాన్ని సందర్శిస్తారు.

## యుపి జోడోన్యాయ్‌యాత్రలో పాల్గొన్న ప్రియాంక



**లక్నో, ఫిబ్రవరి 24:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న భారత్‌జోడో న్యాయ్‌యాత్ర శనివారం రాష్ట్రంలోని మొరాదాబాద్‌నుంచే మళ్లీ ప్రారంభించారు. ఈసారి యాత్రలో యుపి ఇన్‌ఛార్జి ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ వాద్రా పాల్గొనడంతో యాత్రకు ప్రాధాన్యత పెరిగింది. అమ్రోహా, సంభల్, బులంద్‌శహర్, అలిఘర్, హత్రాస్, ఆగ్రాలమీదుగా వెళ్లే యాత్ర పొడవునా ఆమె పాల్గొంటున్నట్లు ప్రకటించారు. జోడోన్యాయ్ యాత్ర ఫతేపూర్‌సిక్రీవద్ద ఆదివారం ముగుస్తుంది. రాహుల్ జిందాబాద్; ప్రియాంక జిందాబాద్ అంటూ కార్యకర్తలు, ప్రజలనుంచి పెద్ద ఎత్తున ప్రశంసలు లభించాయి. కాంగ్రెస్ పార్టీ జిందాబాద్ అంటూ యాత్రపొడవునా కేడర్ నినాదాలతో ఆప్రాంతాలన్ని దద్దరిల్లిపోయాయి. మొరాదాబాద్‌నుంచి విభిన్నప్రాంతాల మీదుగా రాహుల్‌యాత్ర విజయవంతంగా సాగింది.

సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్‌కూడా ఆగ్రానుంచి రాహుల్ యాత్రలో పాల్గొంటానని ప్రకటించారు. అంతేకాకుండా లోక్‌సభ ఎన్నికల కోసం యుపిలో సీట్ల పంపకాలను కూడా చేపట్టాల్సి ఉంది. ఆదివారం రోజున యాత్ర రాజస్థాన్‌లోని ధోల్‌పూర్‌లో బ్రేక్ ఇస్తుంది. అలాగే ఈనెల 26నుంచి మార్చి ఒకటవ తేదీవరకూ యాత్రకు బ్రేక్‌ఇస్తున్నట్లు ప్రకటించారు. ఈలోపు కేంబ్రిడ్జి యూనివర్సిటీలో ఈనెల 27, 28 తేదీల్లో రాహుల్ ప్రసంగించాల్సి ఉంది. తిరిగి ధోల్‌పూర్‌నుంచి మార్చి 2వ తేదీ బయలుదేరుతుంది. మధ్యప్రదేశ్‌లోకి ప్రవేశించి మోరేనా, గ్వాలియర్, శివ్‌పురి, గుణ, షాజాపూర్; ఉజ్జయిన్ జిల్లాల్లో పర్యటిస్తుంది. మార్చి 5వ తేదీ ఉజ్జయిన్‌లోని మహాకాళేశ్వర్ దేవాలయంలో రాహుల్ ప్రార్థనలు నిర్వహిస్తారు. గతంలో భారత్‌జోడో యాత్రలో కూడా రాహుల్ మహాకాళేశ్వర్ దేవాలయంలో పూజలునిర్వహించారు.

## గాజాను డీమిలిటరైజేషన్ చేస్తాం

### ఇజ్రాయెల్ ప్రధాని సంచలన నిర్ణయం



**టెల్‌అవీవ్, ఫిబ్రవరి 24:** 2023 అక్టోబర్ 7వ తేదీ నుంచి హమాస్, ఇజ్రాయెల్ మధ్య భీకర యుద్ధం కొనసాగుతున్న విషయం అందరికీ తెలుసు. ఉగ్రవాద సంస్థ అయిన హమాస్ అంతం చేయడమే లక్ష్యంగా.. గాజాపై ఇజ్రాయెల్ విరుచుకుపడుతోంది. ఈ నేపథ్యంలో.. ఈ యుద్ధం తర్వాత గాజా పరిస్థితి ఏమిటి? ఇన్నాళ్లూ హమాస్ పాలించిన ఆ ప్రాంతాన్ని యుద్ధం తర్వాత ఎవరుపాలిస్తారు? అనే ప్రశ్నలు తలెత్తాయి. మొదట్లో ఇజ్రాయెల్ తీరు చూసి, ఆ దేశమే గాజాను తన అధీనంలోకి తీసుకోవచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఇప్పుడు అదే నిజమైంది. యుద్ధం ముగిశాక గాజాను ఎలా నియంత్రించాలన్న ప్రణాళికకు సంబంధించి .. ఓ కీలక పత్రాన్ని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు 'వార్ కేబినెట్' ముందు ఉంచారు. ఆ పత్రంలో.. గాజాను డీమిలిటరైజేషన్ చేస్తామని బెంజిమిన్ కుండబద్ధలు కొట్టారు. అంతే కాదు.. భద్రతతోపాటు పాలనా వ్యవహారాలను పూర్తిగా తమ చేతుల్లోకి తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ఇజ్రాయెల్ ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌తో పాటు గాజా, జోర్డాన్ పశ్చిమాన ఉన్న భూభాగాలపై భద్రతా నియంత్రణను ఇజ్రాయెల్ నిర్వహిస్తుందని చెప్పారు. అలాగే.. పాలస్తీనాను ప్రత్యేక ప్రాంతంగా గుర్తించడాన్ని ఆయన తిరస్కరించారు. గాజాలో శాంతిభద్రతలను కాపాడుతూ హమాస్ పాలనను భర్తీ చేసేందుకు స్థానిక ప్రతినిధులతో కలిసి చేస్తామని తెలిపిన నెతన్యాహు.. ఉగ్రవాద గ్రూపులతో సంబంధం లేనివారితో కలిసి నడుస్తామని స్పష్టం చేశారు. గాజా-ఈజిప్ట్ సరిహద్దులో ఇజ్రాయెల్ తన ఉనికిని కలిగి ఉందని.. రాఫా క్రాసింగ్‌తోపాటు స్థానికంగా స్మగ్లింగ్ ప్రయత్నాలను నిరోధించేందుకు తాము ఈజిప్టు, అమెరికా దేశాలకు సహకరిస్తామని వెల్లడించారు. ఐక్యరాజ్య సమితి నేతృత్వంలోని పాలస్తీనా శరణార్థి ఏజెన్సీని మూసివేయాలని ప్రతిపాదించారు. దానిస్థానంలో ఇతర అంతర్జాతీయ సహాయ బృందాలను కొనసాగించాలని చెప్పుకొచ్చారు.

## బడ్జెట్ జాప్యానికి కారణాలు తెలపాలి

### 19న కేంద్రం ఆమోదిస్తే ఎందుకు జాప్యం జరిగింది?

### ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు లెఫ్టినెంట్ గవర్నర్ ఘాటులేఖ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** మద్యం కుంభకోణంతో ఇరుకున పడిన ఢిల్లీలోని అరవింద్ కేజ్రీవాల్ ప్రభుత్వానికి లెఫ్టినెంట్ గవర్నర్‌నుంచి మరో చిక్కు వచ్చిపడింది. బడ్జెట్‌ను ప్రవేశపెట్టడంలో గల జాప్యానికి కారణం తెలియజేయాలంటూ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌కు లేఖరాసారు. లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా తనలేఖలో కావాలనే ఉద్దేశ్యపూర్వకంగా అకారణంగా బడ్జెట్‌ను జాప్యంచేసారని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ నిధులపై వివరణ కోరే హక్కు ఉంటుందని ఆయన అన్నారు. కాగ్ ఐదు నివేదికలను అనుసరించి కూడా ఆయన ప్రస్తావిస్తూ ఢిల్లీ ఆర్థికమంత్రి అతిషి వద్ద 2023 ఆగస్టు నుంచి పెండింగ్‌లో ఎందుకు ఉంచారని ప్రశ్నించారు. ఈనెల 15వ తేదీనే బడ్జెట్ సమావేశాలను మార్చి మొదటి వారం వరకూ పొడిగించామని, ఆర్థిక మంత్రి ప్రకటించారు. ఆర్థిక నివేదికలు ఖరారుచేయడంలో కొంత జాప్యం జరగడంవల్లనే బడ్జెట్ సమావేశాలు పొడిగించినట్లు తెలిపారు. గవర్నర్ తన లేఖలో బడ్జెట్ అంశాలనుప్రస్తావిస్తూ కేంద్రం నుంచి 19వ తేదీనే క్లియరెన్స్ వచ్చినట్లు తనవద్ద సమాచారంఉందని అయితే ఎందుకు బడ్జెట్ ప్రవేశపెట్టడం జాప్యం జరిగిందని వివరణ ఇవ్వాలనికోరారు. 19వ తేదీనే కేంద్రం బడ్జెట్‌ను ఆమోదించిందని, మూడు రోజుల తర్వాత ఢిల్లీప్రభుత్వం ఆ సమాచారం చెప్పిందని, ఆతర్వాతకూడా ఎలాంటి కారణం లేకుండానే బడ్జెట్‌ను స్తంభింపచేసారని తెలిపారు. ఢిల్లీప్రజల ప్రయోజనాలకోసం వార్షిక ఆర్థిక నివేదికను సాధ్యమైనంత త్వరగా ఆమోదించి అమలుకు తీసుకురావాల్సి ఉందని సక్సేనా అన్నారు. అలాగే కాగ్ ఇచ్చిన ఐదు నివేదికలను కూడా ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లోనే చర్చకు ప్రవేశపెట్టాలని కోరారు. ప్రభుత్వ పనితీరును అంచనావేసే రాజ్యాంగబద్ధమైన కాగ్ సంస్థ నివేదికలను పెండింగ్‌లో ఉంచడం చట్టవ్యతిరేకమని ఢిల్లీ ఎల్జీ తెలిపారు.

## యూపిలో ఘోర రోడ్డు ప్రమాదం 24 మంది దుర్మరణం

**ఉత్తరప్రదేశ్,ఫిబ్రవరి 24:** ఉత్తర ప్రదేశ్‌లోని కస్‌గంజ్ జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. నేటి ఉదయం 10గం.భక్తులతో నిండిన ఒక ట్రాక్టర్‌ట్రాలీ అదుపు తప్పి పటియాలీ- దరియావ్ గంజ్ రహదారిలోని చెరువులో బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఇప్పటికి 24 మంది మృతి చెందినట్లు తెలుస్తుంది. మృతుల్లో ఎనిమిది మంది మహిళలు, పలువురు చిన్నారులు ఉన్నారు. తీవ్రంగా గాయపడిన వారిని స్థానికులు జిల్లా ఆస్పత్రికి తరలించారు.

## ఛత్తీస్‌గఢ్ నటుడు రాజ్‌పుత్ అరెస్టు

**నయారాయ్‌పూర్, ఫిబ్రవరి 24:** తన సమీప బంధువుని గడచిన 13 ఏళ్లగా అత్యాచారంచేస్తున్నాడన్న అభియోగాలపై ఛత్తీస్‌ఘర్ నటుడు డైరెక్టర్ నిర్మాత మనోజ్ రాజ్‌పుత్‌ను పోలీసులు అరెస్టుచేసారు. తనను వివాహం చేసుకుంటానని నమ్మించి 13 ఏళ్లగా తనను శారీరకంగా వాడుకున్నా డని ఆమె పోలీసులకు ఫిర్యాదుచేసింది. దీనితో పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తుచేసారు. దుర్గ్‌జిల్లాలోని ఆయన కార్యాలయంలో ఉండగానే పోలీసులు మనోజ్ రాజ్‌పుత్‌ను అరెస్టుచేసారు. ఈనెల 22వ తేదీనే ఆమె రాజ్‌పుత్ సమీపబంధువు తన ఫిర్యాదులో రాజ్‌పుత్ 2011నుంచి తననున లైంగికంగా వేధించాడని, పెళ్లిచేసుకుంటానని నమ్మించి మరీ తనను శారీరకంగా వాడుకున్నాడని, ఆతర్వాత తాను ముఖం చాటేసాడని ఆరోపించింది. ఆమెచేసిన ఫిర్యాదును తీసుకున్నామని ఎస్‌హెచ్ఒ రాజ్‌కుమార్ బోర్జా తెలిపారు. పాతభిలాయి రైల్వేపోలీస్‌స్టేషన్‌లో ఆమెచేసిన ఫిర్యాదుపై కేసునమోదుచేసి దర్యాప్తు ప్రారంభించామని, ముందుగా ప్రాథమికంగా రాజ్‌పుత్‌ను అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నట్లు తెలిపారు. ఐపిసిలోని రేప్, అసహజ శృంగారం, భయకంపితులను చేయడం వంటి నేరాలతోపాటు పోక్సో చట్టాన్ని కూడాప్రయోగించినట్లు తెలిపారు.

## 100 సీట్లతో బిజెపి తొలిజాబితా సిద్ధం!



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** లోక్‌సభ ఎన్నికలకోసం మరికొన్ని రోజుల్లో నోటిఫికేషన్ వచ్చేస్తుందన్న ప్రచారంతోను రాజకీయ పార్టీల ముందస్తు అంచనాలతో తల్లకిందు లవుతుండగా కేంద్రంలోని ఎన్డీయే ప్రధాన పక్షం బిజెపి తొలివిడతగా 100 మంది అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తుందని వినిపిస్తోంది. ఈ జాబితాలోనేన ప్రధాని నరేంద్రమోడీ, హోంమంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ వంటివారిపేర్లు ఉంటాయని తెలుస్తోంది. బిజెపి కేంద్ర ఎన్నికల కమిటీ వచ్చే గురువారం ఇదే విషయమై సమావేశం అవుతుంది. ఆ తర్వాతనే మొదటి జాబితాను ఆరోజే ప్రకటిస్తారని అంచనావేస్తున్నారు. అధికారపార్టీకి ఈ సారి ఎన్నికల్లో మొత్తం 543 సీట్లలో 370స్థానాలుగెలుచుకోవాలన్న లక్ష్యంతో ఉంది. మిత్రపక్షాలతో కలిపి ఎన్డీయేకు 400 స్థానాలవరకూ రావాలన్న లక్ష్యంతో పనిచేస్తోంది. పార్లమెంటు ఉభయసభల్లో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే కార్యనక్రమంలోకూడా ప్రధానిమోడీ మాట్లాడుతూ దేశం మూడ్ ఎలా ఉందో తెలుస్తోందని, ఎన్డీయే పరంగా 400 స్థానాలు గెలుస్తుందని, బిజెపి ఒక్కపార్టీకే 370 స్థానాలు లభిస్తాయని ప్రకటిం చారు. అంతేకాకుండా పదేపదే ప్రస్తావిస్తూ అబ్‌కీబార్ 400 పార్ అన్న

## పాకిస్థాన్‌పై ఇరాన్ సర్జికల్ స్ట్రైక్

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 24:** బలూచిస్థాన్‌లోని ఉగ్రవాద గ్రూప్‌పై ఇరాన్ చేసిన దాడులకు ప్రతీకారంగా పాక్ జరిపిన దాడితో రెండు దేశాల మధ్య ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ తరుణంలో పాకిస్థాన్ భూభాగంలో ఇరాన్ మరోసారి మిలిటరీ ఆపరేషన్ చేపట్టింది. ఈ దాడిలో ఉగ్ర సంస్థ 'జైష్ అల్ అదిల్' కమాండర్ ఇస్మాయిల్ షాభక్ష్ హతమైనట్లు ఆ దేశ అధికారిక మీడియా వెల్లడించింది. అతడి అనుచరులు కొందరిని కూడా అంతమొందించినట్లు పేర్కొంది. గత నెల కూడా ఇరాన్ ఈ తరహా దాడులు చేసింది. బలూచిస్థాన్ ప్రాంతంలో ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా 'జైష్ అల్ అదిల్' ఉగ్రవాద సంస్థకు చెందిన రెండు ప్రధాన కార్యాలయాలపై డ్రోన్లు, క్షిపణులతో విరుచుకుపడింది. ఆ మరుసటిరోజే పాక్ ప్రతీకార దాడులుచేపట్టింది. ఇరాన్‌లోని సిస్థాన్-ఒ-బలూచిస్థాన్ ప్రావిన్స్‌లోని కొన్ని ప్రదేశాలను లక్ష్యంగా చేసుకొని వైమానిక దాడులు చేసినట్లు ఆ దేశ విదేశాంగ శాఖ ప్రకటించింది. 'జైష్ అల్ అదిల్' సున్నీ మిలిటెంట్ గ్రూపు పాకిస్థాన్ కేంద్రంగా పనిచేస్తూ ఇరాన్‌లోని సిస్థాన్-బలూచిస్థాన్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ఇప్పటికే పశ్చిమాసియాలో హమాస్-ఇజ్రాయెల్ ఘర్షణలతో ఉద్రికత్త వాతావరణం నెలకొంది. ఈ సమయంలో ఇరాన్-పాక్ ఘర్షణపై ఆందోళన వ్యక్తమవుతోంది.

## సింగిల్‌పంచ్ పద్ధతివల్లనే నవాల్ని మృతి

### రష్యాలో హక్కుల సంస్థ వెల్లడి



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** రష్యా ప్రతిపక్ష నాయకుడు అలెక్సీ నవాల్నిని ఆతని గుండెపై వేసిన సింగిల్‌పంచ్‌తోనే అంతమొందించారని, ఈ విధానాన్ని కెజిపి చిరకాలంగా వినియోగిస్తోందని హక్కుల కార్యకర్త ఒకరు ఆరోపించారు. రష్యా అధికారులు ఇప్పటికీ నవాల్ని మృతదేహాన్ని బంధువులకు అప్పగించలేదు. వారం రోజుల నరకితం ఆర్కిడిక్ పీనల్ కాలనీలో నవాల్ని అనుమానాస్పద స్థితిలో మృతి చెందినప్పటికీ అధికారులు వారి కుటుంబసభ్యులకు అందచేయలేదు. సమాచారంకూడా ఇవ్వలేదన్న ఆరోపణలున్నాయి. నవాల్నిపై వివిధ కేసులు నమోదుచేసి ఆయనకు 30 ఏళ్లపాటు జైలులోనే ఉండేవిధంగా రష్యా అధికారులు అక్రమ కేసులు బనాయించారని హక్కుల సంఘం కార్యకర్త ఆరోపించారు. కెజిబిలోని స్పెషల్ ఫోర్స్ డివిజన్ సిబ్బంది ఈ పాతపద్ధతిని ఎప్పటినుంచో వాడుతున్నారని హక్కుల గ్రూప్ గులాగు డాట్‌నెట్ ఆరోపించింది. తమకు పీనల్‌కాలనీనుంచే సమాచారం అందిందని పేర్కొంది. ఛాతిపై బలంగా వేసే ఒక్కగుద్దుతోనే ప్రాణం పోయే విధంగా వారుప్రత్యేక గ్రూప్‌కు శిక్షణ ఇస్తారని, కెజిబికి ఈ శిక్షణ హాల్‌మార్క్‌గా ఉంటుందని గులాగుడాట్‌నెట్ ప్రతినిధి ఓసెచ్‌కిన్ తెలిపారు. పాత సోవియట్ కాలంనాటి కెజిబి విధానాలు అత్యంత భయకంపితులను చేసేవిధంగా ఉంటాయి. 1991 డిసెంబరులో అధికారికంగానే కెజిబిని రద్దుచేసారు. ఆ తర్వాత రష్యా ఈ వ్యవస్థకు ఫారిన్ ఇంటెలిజెన్స్ సర్వీస్‌గా అమలుకు తెచ్చింది. ఆ తర్వాత ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ ఎఫ్ఎస్‌బిగా నామకరణంచేసింది. 47 ఏళ్ల నవాల్ని తలను బహిరంగప్రదేశంలో ఉంచారని, అత్యంత శీతల ఉష్ణోగ్రతల్లో ఉంచుతూ ఆతని మృతదేహాన్ని మరింత క్షీణించేవిధంగా చర్యలుచేపట్టారని ఆరోపించారు.

శీతల వ్యవస్థలో ఉంచడంద్వారానే ఆతని మృతదేహాన్ని ధ్వంసంచేయాలనిచూసారని, దీర్ఘకాలం ఉంచితే రక్తకప్రసరణ అత్యంత కనిష్టస్థాయికి చేరిపోతుందని ఒసెచికిన్ తెలిపారు. ఆ తర్వాత సెకన్లలోనే ఆ వ్యక్తిని చంపివేయవచ్చని జైలు నుంచే తమకు సమాచారం అందించారన్నారు. జైలులో చనిపోయినవారి మృతదేహాలను సహజంగా విదేశీ మెడిసిన్‌బ్యూరోకు తీసుకెళతారని, కానీ నవాల్ని మృతదేహాన్ని క్లినికల్ ఆసుపత్రికి తరలించారన్నారు. ఆతని మృతదేహంపై ఉన్న మచ్చలను తుడిచివేసేందుకే ఈ చర్యలు చేపట్టారని ఆరోపణలున్నాయి. ఆర్కిటిక్‌జైలులోనే నవాల్నిని ఖననంచేస్తామని నవాల్ని తల్లికి తెలిపారని కూడా హక్కులసంస్థ ప్రతినిధి తెలిపారు. నవాల్ని భార్య యూలియా ఒక విడియో విడుదలచేస్తూ తన భర్తమృతదేహం వెంటనే అప్పగించాలని, ఖననంచేసుకునేందుకు తమకు అందించాలని, పుతిన్ రాక్షసవైఖరితో కనీసం శవాన్ని కూడా మాయంచేస్తున్నారని ఆరోపించింది.

## 36 శాతం అభ్యర్థులపై క్రిమినల్ కేసులు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 24:** రాజ్యసభ ఎన్నికల్లో పోటీ పడుతున్న 58 మంది అభ్యర్థుల్లోన 21మంది (36శాతం)పై క్రిమినల్ కేసులు ఉన్నట్లు తెలుస్తోంది. రాజ్యసభ ఎన్నిలకు సంఘం సిద్ధమైంది. ఏప్రిల్‌లో ఖాళీ అయ్యే 56 స్థానాలకు ఫిబ్రవరి 27న పోలింగ్ నిర్వహించనున్నారు. 15 రాష్ట్రాల నుంచి పోటీలో ఉన్న మొత్తం 59 మంది అభ్యర్థుల్లో ఒకరి వివరాలు మినహా, మిగిలినవారిలో 21 మంది (36శాతం) పై క్రిమినల్ కేసులు ఉన్నట్లు తెలుస్తోంది.

'అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ ఫార్మ్స్, నేషనల్ ఎలక్షన్ వాచ్‌లు.. అభ్యర్థుల స్వీయ ప్రమాణ పత్రాలను విశ్లేషించి ఈ వివరాలు వెల్లడించాయి. పోటీదారుల సగటు ఆస్తులు రూ.127.81కోట్లుగా ఉన్నట్లు తెలిపాయి. డాక్యుమెంట్స్ సరిగా స్కాన్ చేయనందున కర్ణాటక నుంచి పోటీ చేస్తున్న జీసీ చంద్రశేఖర్ వివరాలను పరిగణలోకి తీసుకోలేదు. తమపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ప్రకటించిన 36శాతం మంది 17 శాతం అభ్యర్థులు తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్నారు. ఒకరిపై హత్యాయత్నానికి సంబంధించిన కేసు కూడా ఉంది,

### సగటు ఆస్తులు రూ.127కోట్లు

మొత్తం 58మందిలో 12 మంది (21శాతం) కోటీశ్వరులు, వారు రూ.100కోట్లకు పైగా ఆస్తులు కలిగి ఉన్నవారు. హిమాచల్ ప్రదేశ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి అభిషేక్ మను సింఘ్వి (రూ. 1,872కోట్లు), సమాజ్ వాదీ పార్టీ నేత జయా బచ్చన్(రూ. 1,578కోట్లు), కర్ణాటక జేడీఎస్‌కు చెందిన కుపేంద్ర రెడ్డి (రూ.871కోట్లు) మొదటి మూడు స్థానాల్లో ఉన్నారు. మధ్యప్రదేశ్ నుంచి బీజేపీ అభ్యర్థి బాలయోగి ఉమేశ్‌నాథ్ (రూ.47 లక్షలు) పశ్చిమ బెంగాల్ ఉత్తరప్రదేశ్ నుంచి పోటీ చేస్తున్న అదే పార్టీనేతలు సమిక్ భట్టాచార్య, సంగీతలు (రూ.కోటి) తక్కువ ఆస్తులు కలిగి ఉన్నారు. 17శాతం మంది 5వ తరగతి నుంచి 12 వరకు విద్యార్హత కలిగినవారు, 79శాతం మంది గ్రాడ్యుయేట్, ఆపై డిగ్రీలు పూర్తిచేశారు. మెజార్టీ పోటీదారులు (76శాతం) ..51-70 ఏళ్ల మధ్యవయస్కులే. 31-50 ఏళ్లలోపు వారు 16శాతం మంది ఉన్నారు. ఐదుగురు 70ఏళ్ల పై బడినవారు. మొత్తం 11 మంది మహిళా అభ్యర్థులు పోటీ పడుతున్నారు.

# నేడు జివి పూర్ణచంద్ సాహితీ స్వర్ణోత్సవం

## విజయవాడలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు

**విజయకుమార్ ఘంటా/ విజయవాడ**



డాక్టర్ జీవీ పూర్ణచంద్

ప్రపంచవ్యాప్తంగా తెలుగు విశిష్టతను నిలిపే దిశలో, భాషా పరిరక్షణ ఉద్యమంలోను కీలకంగా వ్యవహరిస్తున్న శక్తిలాంటి వ్యక్తి జీవీ పూర్ణచంద్, ఇప్పటికి ఆంధ్రప్రదేశ్‌లో అయిదు పర్యాయాలు ప్రపంచ తెలుగు మహాసభలను విజయవంతంగా నిర్వహించిన ఘనత ఆయనది. వ్యక్తిత్వ వికాసం, పాత్రికేయంతో పాటుగా ఆయుర్వేద వైద్యంలో ఆయన పట్టభద్రుడు, చిత్రకారుడు, తెలుగు భాషా మూలాల్ని తవ్వి తీసిన భాషోద్యమ ప్రముఖుడు, మన ఆహార సంస్కృతి గురించి అనేక విశేషాలన్ని వెలుగులోకి తీసుకుని వచ్చిన సత్యాన్వేషకుడు. తెలుగు వారి ఆహారచరిత్ర రాసిన తొలి గ్రంథకర్త, ఐదు పర్యాయాలు ప్రపంచ తెలుగు మహాసబల భాధ్యతలను, మద్దతుగా ఎందరో సహకారులు అండగా నిలిచినా ఒంటి భూజంపై మోసిన ఘనుడు, తెలుగునాట ప్రపంచ తెలుగు మహా సభలో కాదు, ఎన్నో భాషోద్యమ కార్యక్రమాలను ఆయన నిర్వహించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లోను, తెలుగు ఉనికి కాపాడుతున్న విదేశాల్లోను పూర్ణచంద్ పేరు తెలియని వారు లేరు. భిన్నమైన శైలిలో సృజనాత్మక రచనలు గణనీయంగా ఆయన చేసారు. 3000కు పైగా రచనలు చేసారు. రెడియో నాటికలతో పాటు. విమర్శనా వ్యాసాలు, పరిశోధనా వ్యాసాలు, జీవిత చరిత్రలు కుడా రాసారు. వైద్య విద్యార్థిగా ఉన్నప్పుడే 1979-82 వారపత్రికలో కాలమిస్టుగా. వారధి పక్షపత్రిక సంపాదుకుడిగా వ్యవహరించారు. పరిశోధనా వ్యాస సంకలనాలు, పాలన భాషగా తెలుగు ఔచిత్యంపై అక్షర ఉద్యమం. తెలుగుభాషా పరిరక్షణ పాదయాత్రలు నిర్వహించారు. కళారత్నతో పాటు ఎన్నో ప్రభుత్వ పురస్కారాలు ఆయన అందుకున్నారు, ప్రపంచ తెలుగు రచయితల సంఘం, ఏపీ తెలుగురచయితల సంఘం, కృష్ణా జిల్లా తెలుగు రచయితల సంఘానికి ఆయన ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఈ నెల25వ తేదిన పూర్ణచంద్ సాహితీ స్వర్ణోత్సవ కార్యక్రమం విజయవాడ ఠాగూర్ గ్రంథాలయంలో ఈ నెల 25వ తేదీ సాయంత్రం జరుగుతుంది. ఎందరో ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు.

# ఎన్నికల్లో వలంటీర్లే ప్రధాన పాత్ర: అభినందన సభలో పవిత్రారెడ్డి

**శ్రీకాళహస్తిరూరల్,పిబ్రవరి 24 ప్రభాతవార్త:** రాబోవు ఎన్నికల్లో వాలంటీర్లే రథసారధులని, ఎన్నికల్లో మీదే ప్రధాన పాత్ర అని మీరే ప్రభుత్వాన్ని గెలిపించాలని శ్రీకాళహస్తి నియోజకవర్గ వైకాపా నాయకురాలు బియ్యపు పవిత్రారెడ్డి పిలుపు నిచ్చారు. శనివారం ఆమె శ్రీకాళహస్తి మండల పరిషత్ కార్యాలయంలో వాలంటీర్ల అవార్డుల పంపిణి కార్యక్రమాలను ఏర్పాటు చేసారు. ఈ సభకు ఎంపిడిఓ రఫీఖాన్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిధిగా బియ్యపు పవిత్రారెడ్డి, ఆర్‌టిసి వైస్ చైర్మెన్ మిద్దెల హరి హాజరయ్యారు. ప్రభుత్వం వాలంటీర్ల సేవలను ప్రశంసిస్తూ సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులను అందించాలని ఆదేశించింది. ఈ నేపధ్యంలో శ్రీకాళహస్తిలో వాలంటీర్లకు అభినందన సభను ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా పవిత్రారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వానికి వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు రెండు కళ్ళు అన్నారు. ఈ నూతన వ్యవస్థను తెచ్చిన ఘనత జగనన్న ప్రభుత్వానిదే అన్నారు. వాలంటీర్ల వ్యవస్థను తీసు కొచ్చిన సందర్భంగా కొందరు అవహేళన చేసారు. అయితే ఆవ్యవస్తే కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించిసేవలందించారని పవిత్రారెడ్డి ప్రసంశించారు.



వలంటీర్ల అవార్డు ఉత్సవంలో పాల్గొన్న వైకాపా నాయకురాలు పవిత్రారెడ్డి

**సంక్షేమ పథకాలను సకాలంలో అందజేస్తున్నది వాలంటీర్లే:** నేడు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను నిరుపేదలకు సకాలంలో అందిస్తున్నది వాలంటీర్లే అన్నారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో కరోనా చుట్టుముట్టినపుడు భయపడకుండా సేవలందించింది వాలంటీర్లే అన్నారు. నేడు ప్రతి సంక్షేమ పథకాన్ని ముఖ్యంగా 1వ తేది సూర్యూడు పొడవకముందే అవ్వాతాతలకు పెన్షన్లు అందిస్తున్నది వాలంటీర్లే అన్నారు. ఇక నవరత్నాల పథకాలను అమలు చేయటంలో వారి సేవలు అభినందనీయం. సచివాలయాల్లో నిత్యం అందుబాటులో ఉంటూ సేవలందించటమే కాకుండా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే బాధను తప్పిస్తున్నది కూడా వాలంటీర్ల వ్యవస్తే అని పవిత్రరెడ్డి వివరించారు. ఇంతటి మహోన్నత వ్యవస్థకు రాబోవు రోజుల్లో జగనన్న అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని వాటిని ఉపయోగించుకుంటూ రాబోవు ఎన్నికల్లో మళ్ళీ జగనన్న ప్రభుత్వం రావటానికి కృషి చేయాలన్నారు. కరోనా సమయంలో జగనన్న ప్రవేశ పెట్టిన వాలంటీర్ల వ్యవస్థను ప్రధాని నరేంద్రమోదీ ప్రశంసించటం గమనిస్తే ఈ వ్యవస్థ ప్రాధాన్యత అర్థమౌతుందన్నారు.

ఈ కార్యక్రమాల్లో వయ్యాల కృష్ణారెడ్డి, మావిళ్ళపల్లి వెంకటేష్, ఈశ్వర్‌రెడ్డి, రవీంద్రరెడ్డి, బాలిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సద్యోముక్తితో భక్తులు పునీతం: శివరాత్రికి శ్రీకారం

**త్రిశూల స్నానంతో స్వర్ణముఖి కళ కళ**

**పండగలు సంప్రదాయాలకు నిలయాలు**

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ప్రతి ఒక ఉత్సవం మన పండగలకు నిలయంగా ఉన్నాయని శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి అన్నారు. వాన్ని సద్యోముక్తి వ్రతం అని, ఏటి ఉత్సవం, చక్రస్నానం అని చెబుతారు. ఈ సందర్భంగా త్రిశూలాన్ని స్నానమాచరిస్తారు కాబట్టి త్రిశూల స్నానం అని ప్రఖ్యాతి చెందింది.

**సువర్ణముఖి నదిలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు:** గతానుభవాలతో ఈ ఏడాది ఆలయ ఇంజనీరింగ్



సద్యోముక్తి ఉత్సవం త్రిశూలస్నానంలో పాల్గొన్న ఎంఎల్ఏ, చైర్మన్ తదితరులు

ఐదేళ్లుగా తాము త్రిశూల స్నానంలో పాల్గొంటున్నానని అయితే ఏ ఏడాది కాఏడాది మార్పులతో నిర్వహిస్తున్నట్లు వివరించారు. రెండేళ్లుగా యువకుడైన చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో ఆలయాలకు కొత్త కళ తెప్పించారని అలాగే ఉత్సవాలు భావి తరాలకు అర్థమయ్యే విధంగా తీర్చి దిద్ది అధికారులను పరుగులు తీయించి ఏర్పాట్లు చేసారని ఎంఎల్ఏ మధుసూధనరెడ్డి అన్నారు.

**సంప్రదాయ బద్దంగా సద్యోముక్తి వ్రతం:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే ఉత్సవాల్లో మాఘమాస పౌర్ణమి సందర్భంగా సద్యోముక్తి వ్రతం ఆచరించటం ఆనవాయితి. ఈ ఏడాది ఆలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందడి చోటు చేసుకుంది. శనివారం త్రిశూల స్నానంతో ఈ హడావిడి చోటు చేసుకుంది. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముందు మాఘ పౌర్ణమి సందర్భంగా నిర్వహించే ఉత్స అధికారులు ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు వారి సహచరులు సువర్ణముఖి నదిలో చక్కటి ఏర్పాట్లు చేశారు. ఇక్కడ ఏర్పాటు చేసిన శాశ్వతచలము ఏర్పాటు చేశారు. అలాగే వచ్చిన భక్తులకు ఇబ్బంది లేకుండా చలువపందిళ్ళు వేయించారు. ఏర్పాట్లను ఆలయ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన ఇఇ మురళీధర్‌రెడ్డి వారి సిబ్బంది పర్యవేక్షించారు. ఈ కార్యక్రమాల్లో ఇఓ ఎస్‌వి నాగేశ్వరరావు తో టెంపుల్ ఏసి మల్లికార్జున్ ప్రసాద్, డెప్యూటి ఇఓ ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎఇఓలు ఏకే ధనపాల్, సతీష్‌మాలిక్, లోకేష్‌రెడ్డి ఇన్స్పెక్టర్స్ సుదర్శనం, హరియాదవ్, నాగభూషణం, వేదపండితులు అర్ధగిరి, శ్రీనివాస శర్మ, ఆలయ అర్చకులు స్వామినాధన్, ప్రధానార్చకులు సంబంధం గురుకుల్, కరుణాకర్ గురుకుల్ తదితరులు పాల్గొన్నారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# పొత్తును ఆహ్వానించాం..అభ్యర్థిని అంగీకరించలేకపోతున్నాం

**పి.గన్నవరం టీడీపీ అభ్యర్థి నిర్ణయంపై జనసైనికులు ఆగ్రహం..**

**అంబాజీపేట,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** అభివృద్ధికి ఆటంకంగా మారిన వైసీపీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ఏర్పడిన అనివార్య పరిస్థితుల దృష్ట్యా రాష్ట్ర భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని తెలుగుదేశం, జనసేనపార్టీల ఉమ్మడి పొత్తును ఆహ్వానించామని, పొత్తులో బాగంగా పి.గన్నవరం నియోజకవర్గంనకు ప్రకటించిన టీడీపీ అభ్యర్థిని అంగీకరించలేకపోతున్నామని జనసేనపార్టీ ఉమ్మడి తూర్పు జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వేంకటేశ్వరరావు అన్నారు. రాష్ట్రంలో రాబోయే ఎన్నికలకు టీడీపీ, జేఎస్పీ ఉమ్మడి అభ్యర్థుల ప్రకటనతో పి.గన్నవరం నియోజకవర్గంలో జనసైనికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. టీడీపీ అభ్యర్థిగా స్థానికేతురుడైన సరిపెళ్ళ రాజేష్‌కుమార్ (మహాసేన రాజేష్)ను ప్రకటించడంతో జనసైనికుల అభ్యంతరం తెలిపారు. ఈ సందర్భంగా పి.గన్నవరంలోని జనసేన పార్టీ ఎన్నికల కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి విషయంలో పున: పరిశీలించుకోవాలని, లేకుంటే జనసేన పార్టీకే టికెట్‌ను కేటాయించాలన్నారు. వివాదాస్పదుడుగా పేరొందిన రాజేష్‌కుమార్‌ను నియోజకవర్గంలో త్రిప్పుతూ ఓటు అడిగే పరిస్థితి లేదన్నారు. కులాల కురుక్షేత్రంగా మారిన కోనసీమలో మరో కులాల కుంపటి పెట్టద్దని, సౌమ్యుడైన జనసేనపార్టీ ఇన్‌ఛార్జి గిడ్డి సత్యనారాయణనే ఉమ్మడి అభ్యర్థిగా పెట్టాలని కోరారు. దాదాపు నాలుగున్నరేళ్ళగా పార్టీకి ఇన్‌ఛార్జి లేకపోయినా పార్టీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ సహకారంతో 1 ఎంపీపీ, 17 ఎంపి టీసీలు, 14 గ్రామ సర్పంచ్‌లు, 26 ఉప సర్పంచ్‌లు, 220 వార్డు మెంబర్లను గెలిపించుకున్నామని, పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదులో రాష్ట్రంలో ప్రధమస్థానంలో నిలిచామని వెంకటేశ్వరరావు తెలిపారు. ఇంతటి ఘనకార్యాన్ని సాధించిన నియోజకవర్గ జనసైనికులను జనసేనాని



శనివారం పి.గన్నవరంలో మీడియాతో మాట్లాడుతున్న జనసైనికులు

పవన్‌కల్యాణ్ అభినందించారన్నారు. పొత్తులో బాగంగా తప్పదనుకుంటే మంచి అభ్యర్థిని నిలిపేందుకు టీడీపీ, జేఎస్పీలు పునరాలోచన చేయాలని కోరారు. లేకుంటే రాజకీమ భవిష్యత్ నిర్ణయాన్ని త్వరలోనే వెల్లడిచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అంబాజీపేట, మామిడికుదురు మండలశాఖల అద్యక్షులు దొమ్మేటి సాయికృష్ణ, జాలెం శ్రీనివాసరాజా, ఎంపీపీ గనిశెట్టినాగలక్ష్మి, యడ్లపల్లి ఏసు, కంకిపాటి నరసింహారావు, పి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మార్చిలో అభివృద్ధిపనులకు ప్రారంభోత్సవాలు

## 2024-25 సంవత్సరానికి 117 కోట్లుతో బడ్జెట్ ఆమోదం, ఉగ్యోగుల సమస్యల పరిష్కారానికి గ్రీవెన్‌సెల్ ఏర్పాటు: ఆలయ చైర్మన్, ఈఓల వెల్లడి



పాలకమండలి సమావేశంలో ప్రసంగిస్తున్న ఆలయ చైర్మన్ మోహాన్‌రెడ్డి,ఈఓ వెంకటేశులు

**కాణిపాకం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయక స్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం కోట్లాది రూపాయల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు మార్చి మొదటి వారంలో ప్రారంభోత్సవాలు చేసి భక్తులు అందుబాటులోకి తీసుకురావాలని పాలకమండలి తీర్మానించినట్లు ఆలయ చైర్మన్ ఎ.మోహాన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులు తెలిపారు. శనివారం పాలక మండలి చైర్మన్ మోహాన్‌రెడ్డి అధ్యక్షతన ఈఓ కార్యాలయం సమావేశ మందిరంలో పాలక మండలి సమావేశం జరిగింది. ఈసందర్భంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంభందించి బడ్జెట్ ప్రతిపాదనలు ఆమోదిండచడంతో పాటు ఆలయ అభివృద్ధికి సంభందించి పలు అంశాలపై పాలకమండలిలో సుదీర్ఘంగా చర్చించి కీలక నిర్ణయాలను తీసుకున్నట్లు ఛైర్మన్ మోహాన్‌రెడ్డి సమావేశం అనంతరం విలేకరులకు వివరించారు. ఈసందర్భంగా దేవస్థానంలో వినాయకసదన్ అదనపు గదులు, నూతన లడ్డూపోటు, వివిధ ప్రాంతాల్లో ఆర్చిలు, ప్రహరి గోడలు నిర్మాణం పూర్తయినందున ఎన్నికల నోటిఫికేషన్ ముందుగానే మార్చి మొదటివారంలో ప్రారంభోత్సవం చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకురావాలని పాలకమండలిలో నిర్ణయించినట్లు తెలిపారు. అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంభందించి 117 కోట్లుతో తయారు చేసిన బడ్జెట్ ప్రతిపాదనలను ఆమోదిస్తూ పాలకమండలి తీర్మానించినట్లు తెలిపారు. అలాగే 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేవస్థానంకు 93 కోట్లు రూపాయలు ఆదాయం రాగా 91 కోట్లు రూపాయలు ఖర్చు చేసినట్లు ఛైర్మన్ మోహాన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులు తెలిపారు. అలాగే ఈనెల 14న పలు లీజు హక్కులకు సంభందించి దేవస్థానం నిర్వహించిన టెండర్లపై చర్చించి ఆమోదించినట్లు తెలిపారు. అలాగే రానున్న వేసవి సెలవుల్లో భక్తుల రద్దీని దృష్టిలో వుంచుకుని అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు చేయాలని పాలకమండలి నిర్ణయించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా చలువపందిళ్ళు, కూలైన్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. దేవస్థానం వద్ద క్యూకాంప్లెక్స్ నిర్మాణానికి కమీషనర్ కార్యాలయంలో టెండర్లు నిర్వహించడం జరుగుతుందని వారు తెలిపారు. దేవస్థానంలో పనిచేసే ఉద్యోగులు, కాంటాక్ట్, అవుట్ సోర్సింగ్, దినసరి కూలీలకు ప్రభుత్వ నిబంధనల మేరకు జీతభత్యాలు చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక గ్రీవెన్ సెల్ కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వీటితోపాటు పలు అంశాలకు సంభందించి చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు ఛైర్మన్ మోహాన్‌రెడ్డి, ఈఓ వెంకటేశులు తెలిపారు. ఈ సమావేశంలో పాలకమండలి సభ్యులు గోపి, కాంతమ్మ, సుబ్బలక్ష్మమ్మ, జయశ్రీ, వెంకట రమణమ్మ, సుశీల, రామసుబ్బమ్మ, ప్రతిమ, ఎక్స్ అఫిషియో సభ్యులు సోమశేఖర్ గురుకుల్, ఈఈ వెంకట నారాయణ, ఏఈఓలు ఎస్వీ, కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, విద్యాసాగర్‌రెడ్డి, హరిమాధవరెడ్డి, సూపరెండెంట్‌లు శ్రీధర్‌బాబు, కోదండపాణి, అర్చకులు, వేదపండితులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతలపై రాష్ట్రపతికి ఫిర్యాదు

## ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్



**కుప్పం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వైఎస్సార్సీ పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయని ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్ శనివారం రాష్ట్రపతికి లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. మరో యాభై రోజుల్లో ఎన్నికలు రానున్న తరుణంలో వైకాపా పార్టీ ప్రభుత్వ ప్రేరేపిత దాడులకు పాల్పడుతోందని తద్వారా ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వంకు వ్యతిరేకంగా మాట్లాడే ప్రజలపై కూడా దాడులు చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ దాడులన్నీ ప్రభుత్వ ప్రోత్సాహంతోనే జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై వైఎస్సార్సీ గూండాలు దాడులు చేస్తున్నారని పేర్కొన్నారు. ఫిబ్రవరి 18న సిఎం జగన్ రాప్తాడు సభలో ఓ పత్రిక ఫోటోగ్రాఫర్‌పై విచక్షణారహితంగా వైకాపా గూండాలు దాడి చేశారని లేఖలో పేర్కొన్నారు. అలాగే ఈనెల 20వతేది కర్నూలు ఓ పత్రిక కార్యాలయంకు దాడులకు తెగబడ్డారన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా నాలుగో స్థంభం లాంటిదని అలాంటి మీడియాపైనే దాడులకు తెగబడడం దారుణమన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్ లేఖలో కోరారు.



కుప్పం సభలో ప్రసంగిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

# హామీలతో మోసగించిన చంద్రబాబు

## రాష్ట్ర అటవీ,గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

## బాబు చేయని అభివృద్ధి మేం చేస్తున్నాం..కుప్పంలో పాలారు ప్రాజెక్టుకు సిఎం జగన్ శంకుస్థాపన

## 3కోట్లతో గాండ్ల కమ్యూనిటీ భవనం నిర్మిస్తాం.. భరత్‌ను ఎమ్మెల్యేగా గెలిపించండి

**కుప్పం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** 2014 ఎన్నికల సమయంలో ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఆరువందలకు పైగా హామీలతో రైతులు, మహిళలు, యువతకు మోసం చేశాడని రాష్ట్ర అటవీ, గనులశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం కుప్పంలో గాండ్ల కమ్యూనిటీ భవన నిర్మాణంకు మంత్రి పెద్దిరెడ్డి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పం ప్రాంత రైతుల చిరకాల వాంఛ అయిన పాలారు ప్రాజెక్టుకు క్లియరెన్స్ వచ్చిందని కుప్పం పర్యటనలో ప్రాజెక్టు నిర్మాణంకు సిఎం జగన్ శంకుస్థాపన చేస్తారని వెల్లడించారు. హంద్రీ-నీవా కాలువల ద్వారా నీళ్ల వస్తుండడంతోనే ప్రారంభానికి సిఎం జగన్ వస్తున్నారని తప్పుడు కథనాలు రాయరాదని ఓ పత్రికకు (వార్తకాదు) చురకలు అంటించారు. చంద్రబాబు హయాంలో రెండు లక్షల కాంట్రాక్టు ఉద్యోగుల్ని తొలగించారన్నారు. అదే వైఎస్సార్సీ పాలనలో ఏకంగా 3లక్షల ఉద్యోగాలు కల్పించామన్నారు. సచివాలయాల్లో 1.28లక్షలు, వైద్యఆరోగ్య శాఖలో 53వేల ఉద్యోగాలు కల్పించినట్లు తెలిపారు. కుప్పంలో చంద్రబాబు చేయని అభివృద్ధి తాము పట్టుదలతో చేస్తున్నామన్నారు. రెస్కోఛైర్మన్ సెంధిల్ ద్వారా ఎమ్మెల్యేగా భరత్‌ను గెలిపించాలని భరత్ గెలుపు బాధ్యత సెంధిల్‌దేనన్నారు. గాండ్ల కమ్యూనిటీ భవనంను సెంధిల్ పట్టుబట్టి సాధించారన్నారు. భవన నిర్మాణం కోసం 3కోట్లు మంజూరు చేస్తామన్నారు. త్వరగా భవన నిర్మాణం పూర్తయ్యేలా చూస్తామన్నారు. డిప్యూటీ సిఎం నారాయణస్వామి మాట్లాడుతూ రానున్న యజ్ఞంలో మరలా జగన్‌ను సిఎం చేయాలని కోరారు. ప్రజల కోసం పోరాడే భరత్, ఎంపి రెడ్డెప్పలను గెలిపించాలన్నారు. సిఎం జగన్ ప్రతి కులాన్ని తన కులం అంటున్నారన్నారు. ఎన్టీఆర్‌కు వెన్నుపోటు పొడిచిన చంద్రబాబుకు 35 ఏళ్లగా కుప్పం ప్రజలు గెలిపిస్తున్నారని ఆయన ఏం చేశారని ప్రశ్నించారు. పేదల హృదయాలను సిఎం జగన్ మార్చారని మరోమారు జగన్‌ను ఆశీర్వదించాలని పాదాభివందనం చేస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమాల్లో ఎంపి రెడ్డెప్ప, రాష్ట్ర గాండ్ల కార్పోరేషన్ ఛైర్మన్ భవాని, గాండ్లకుల పీఠాధిపతి స్వామి శ్రీ వీరభద్ర చెన్నమల స్వామి, ఎమ్మెల్సీ భరత్, రెస్కో ఛైర్మన్ సెంధిల్‌కుమార్, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్, వన్నియకులక్షత్రియ కార్పోరేషన్ ఛైర్మన్ వనిత శ్రీను, పరిశీలకుడు రెడ్డెప్ప, రాష్ట్ర నేత కృష్ణమూర్తి పాల్గొన్నారు. ఈసందర్భంగా పలువురు రెస్కో ఛైర్మన్ సెంధిల్‌కుమార్ అధ్వర్యంలో మంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో వైఎస్సార్సీలో చేరారు.

# 10 కేజీల గంజాయి స్వాధీనం: నలుగురు అరెస్టు

**చిత్తూరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** చిత్తూరు టూ టౌన్ పోలీసులు శనివారం అక్రమగంజాయి సరఫరా చేసే ఓ ముఠాను పట్టుకొని వారి నుండి 4.5లక్షల రూపాయల విలువైన 10 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. శనివారం చిత్తూరు డిఎస్పీ రాజగోపాల్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ, తనతో పాటు ఎస్‌బిడిఎస్పీ సుధాకర్‌రెడ్డి పర్యవేక్షణలో చిత్తూరు టూటౌన్ సి.ఐ ఉలసయ్య, నగర శివారు ప్రాంతంలో దాడులు నిర్వహించగా ఈ దాడుల్లో చిత్తూరు సంతపేట ఓల్డ్ బ్రహ్మణవీధికి చెందిన జె.తులసీరామ్(26)' ఐరాల మండ లంమద్దిపట్లపల్లికి చెందిన జె.చరణ్‌కు మార్(22), తవణంపల్లిమండలం గాజులపల్లికి చెందిన ఎం.మాధవ (22), చిత్తూరు తెనెబండకు చెందిన కణ్ణ(36)లను పట్టుకొని వారి నుండి 4.5 లక్షల రూపాయల విలువైన 10 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ కేసులోమొదటి నిందితుడైన చిత్తూరుకు చెందిన పాండ్యా తప్పించుకుని పారిపోయాడన్నారు. చిత్తూరుకు చెందిన పాండ్యా విశాఖపట్నం నుండి అక్రమంగా గంజాయిని కొనుగోలు చేసి జె.తులసీరామ్, జె.చరణ్‌కుమార్, ఎం.మాధవ, కణ్ణల ద్వారా చిత్తూరు పరిసర ప్రాంతాల్లోని ప్రజలకు ఎక్కువ ధరలకు అమ్మేవారన్నారు. వీరు చిత్తూరుపరిసరాల్లో ఎక్కువ కాలంగా రహస్యంగా గంజాయి విక్రయిస్తున్నారన్నారు.

నిందితులను అరెస్టు చేసి వారి నుండి 10 కేజీల గంజాయితో పాటు ద్విచక్రవాహానం స్వాధీనం చేసుకున్నారన్నారు.



10 కేజీల గంజాయి పట్టుకొని నలుగురు నిందితులను అరెస్టు చేసిన టుటౌన్ పోలీసులు



# వైఎస్సార్సీకి షాకిచ్చిన 'సిమ్స్' భరత్‌రెడ్డి దంపతులు

## అనుచరులతో లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిక

**అమరావతి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** అధికార వైకాపాకు గుంటూరు జిల్లాలో భారీ షాక్ తగిలింది..గుంటూరుకు చెందిన సిమ్స్ విద్యాస్థంస్థల డైరెక్టర్ భీమనాధం భరత్‌రెడ్డి, కరస్పాండెంట్ శిరీష శనివారం టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఉండవల్లిలోని నివాసంలో భరత్‌రెడ్డి ఆయన సతీమణి శిరీషలకు లోకేష్ పసుపుకండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.. వైకాపా, కాంగ్రెస్ పార్టీల్లో వివిధ పదవుల్లో ఉన్న వారి అనుచరులు కూడ లోకేష్ సమక్షంలో పార్టీలో చేరారు..ఆయన అనుచరులు శంకర్‌రెడ్డి, సిద్ధార్ధ అరవింద్, ఫోయబ్, దినేష్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, హారీష్‌రెడ్డి, మన్సూర్, మన్సూర్ గయాజ్, బేగ్, కృష్ణ, బుజ్జి, వెంకటేశ్వరరావు, నరేష్, వెంకటేశ్వరరావు, బాలయ్య, సుబ్బారావుతోపాటు పలువురు పార్టీలో చేరారు.

# ఖాళీగా వున్న సీనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలి

## రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావుకు వినతి పత్రం అందచేసిన విఆర్‌ఓ సంఘం నేతలు

**విజయవాడ, జనవరి 24, ప్రభాతవార్త :** ఖాళీగా వున్న సీనియర్ అసిస్టెంట్ పోస్టులను అర్హులైన విఆర్‌ఓలతో అడ్‌హాక్ ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని, గ్రేడ్2 విఆర్‌ఓలకు ప్రొబెషన్ డిక్లేర్ చేసే విషయంలో తగిన చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం నేతలు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావును కోరారు.

ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం 2024రాష్ట్ర డైరీని మంత్రి ధర్మాన ప్రసాదరావు శనివారం ఆయన క్యాంప్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘ రాష్ట్ర అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం అప్పలనాయుడు లు మంత్రితో మాట్లాడుతూ సర్వేఎగ్జాంలో ఫెయిలయిన గ్రేడ్2 విఆర్‌ఓలకు, ప్రొబేషన్ డిక్లేర్ చేసేవిషయంలో చర్యలు తీసుకోవాలని కోరారు. వీటిపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ అందరికీ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మిర్యాల లక్ష్మీనారాయణ, వాడ్రేవు ప్రసన్న, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎం బాపూజీ, రాష్ట్ర కమిటీ సభ్యులు గోపాలకృష్ణ, విజయనగరం జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
వార్త
ఆదివారం, 25 ఫిబ్రవరి, 2024


# తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యువత మేలుకో కార్యక్రమం

తెలుగు యువత అధ్యక్షుడు పెంటకోట విజయ్




8లో

## పి.ఎం. సభా ప్రాంగణాన్ని పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్




8లో

# టీడీపీ-జనసేనల తొలి జాబితా



రాష్ట్ర భవిష్యత్తు కోసం జనసేన-టీడీపీ పొత్తు -ఐదు కోట్లు ప్రజలకోసం రెండు పార్టీలు కలిసి పనిచేయ్యాలి : నారా చంద్రబాబునాయుడు



8లో

## ఎంపీగా ఏకగ్రీవంగా ఎన్నికైన వై.వి.సుబ్బారెడ్డికి స్వాగతం పలికిన వారికి కృతజ్ఞతలు




8లో

వైఎస్సార్ సీపీ నాయకుల్లో జోష్ -రాజ్యసభలో టీడీపికి స్థానం లేకుండా చేసినట్టే -రానున్న ఎన్నికల్లో టీడీపీకి అవకాశం లేకుండా పోతుంది -గెలుపు ఖాయం అని ధీమా వ్యక్తం

## శిల్పారావం జాతరలో ఏపీ రాష్ట్ర చేనేత వస్త్రాలు ఎగ్జిబిషన్ ప్రారంభం

శ్రీ షిరిడీ సాయిబాబా ఘనంగా వార్షికోత్సవం -పలు కార్యక్రమాలలో పాల్గొన్న ముత్తంశెట్టి శ్రీనివాసరావు



8లో

## జివిఎంసి స్థలాలను పరిరక్షించండి

జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్‌వర్మ



8లో

## సామాజిక న్యాయాన్ని పట్టించుకోని టీడీపీ జనసేన

అభివృద్ధి మంత్రంతో మేము ముందుకు వెళ్తున్నాం -పొత్తులని నమ్ముకుని వారు వెళుతున్నారు -ప్యాకేజీ స్టార్ సీటుపై క్లారిటీ ఇవ్వని చంద్రబాబు -24సీట్లు తీసుకున్న పవన్ ఎలా సీఎం అవుతాడు? -మళ్ళీ అధికారంలోకి వచ్చేది జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం -రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాధ్ వెల్లడి



8లో

## రాజ్యసభ సభ్యులు వై.వి.సుబ్బారెడ్డికి ఘన స్వాగతం



8లో

## పౌర్ణమి స్నానాలకు పోటెత్తిన భక్తజనం



10లో

### గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్ వ్రాత పరీక్షకు పటిష్ట బందోబస్తు

12లో



## రాష్ట్రంలో ఐటీని అభివృద్ధి చేసిన చంద్రబాబుకే మొదటి ఓటు వేయాలి

టీడీపీ జిల్లా అధ్యక్షులు పల్లా పిలుపు



విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

రాష్ట్రంలోని ఐటీని అభివృద్ధి చేసిన చంద్రబాబుకే మొదటి ఓటు వేయండి అని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు అన్నారు. మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ అవగాహన కల్పించాలని కోరుతూ జిల్లా టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మిగతా 8లో

## సిద్ధార్థరాయ్ సినిమా సక్సెస్ మీట్

తొలిరోజే హిట్ టాక్ -థియేటర్స్‌లో చూడాల్సిన సినిమా -మూవీ టీమ్‌కి నగర మేయర్ అభినందనలు -యంగ్ హీరో దీపక్ సరోజ్



8లో

## నిర్మానుష్య ప్రాంతంలో వ్యాపారాలు చేసుకోండి

చిరువ్యాపారులపై చిందులేసిన పీతల మూర్తియాదవ్



8లో

## దివ్యాంగులకు ఉద్యోగ నియామకపత్రాలను అందించిన జీవీఎంసీ అదనపు కమీషనర్



8లో

## సిద్దార్ధరాయ్ సినిమా సక్సెస్ మీట్

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



శ్రీ రాదా దామోదర్ స్టూడియో బ్యానర్లో విహన్ విహిన్ క్రియేషన్స్ యంగ్ హీరో దీపక్ సరోజ్ హీరోగా తన్వి నెగీ హీరోయిన్‌గా ఏశస్వి దర్శకత్వంలో సిద్దార్థ్‌రాయ్ చిత్రం విడుదల సందర్భంగా చిత్ర యూనిట్ బీచ్ రోడ్‌లోగల ఒక రెస్టారెంట్ బీచ్ రోడ్డులో గల ఒక రెస్టారెంట్‌లో శనివారం సక్సెస్ మీట్‌లో బాగంగా మీడియా సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమంలో నిర్మాత ఫణి మాట్లాడుతూ చిన్న సినిమాగా విడుదల అయ్యింది తొలి రోజే హిట్ టాక్‌తో పెద్ద విజయం సాధించింది. మీడియా ద్వారా మంచి ప్రమోషన్ చేశారు అని ధన్యవాదాలు తెలిపారు. దర్శకుడు కథ కథనం దర్శకత్వం బాగా చేశారు. యూత్‌కి ఈసినిమా ద్వారా మంచి సందేశం ఇచ్చారు. అమెరికా నుంచి కూడా మంచి స్పందన వచ్చింది హీరో నటన హైలైట్‌గా నిలిచింది దీపక్ హీరో పాత్రలో ఒదిగిపోయారు. హీరోయిన్ పాత్ర బాగా చేశారు. చిత్రం విజయవంతం చేసిన ప్రేక్షకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈసందర్భంగా హీరో మాట్లాడుతూ ఈ సినిమా ద్వారా నిర్మాతకు సక్సెస్ వచ్చింది అని పేర్కొన్నారు. కథ, దర్శకుడుని నమ్మాను మా నమ్మకం నిజ మైంది. అర్జున్‌రెడ్డి యానిమల్ సినిమాలతో మా చిత్రాన్ని పిలుస్తున్నారు. కానీ వాటితో సంబంధంలేదన్నారు. క్లైమక్స్ సీన్ ప్రేక్షకులు బాగా రిసీవ్ చేసుకున్నారు. బాల నటుడిగా నటన ప్రారంభించారు. అని గుర్తు చేశారు. ఈ సినిమా సక్సెస్‌తో వరల్డ్ కప్ కొట్టినంత ఆనందంగా వుందన్నారు పైసా వసూల్ సినిమా ఇది అనిసంతోషం వ్యక్తం చేశారు. హీరోయిన్ తన్వి నెగీ మాట్లాడుతూ సినిమాలో తన పాత్రకు మంచి స్పందన వచ్చిందన్నారు. నిర్మాత ఫణి నమ్మకం ఈ రోజు నిజమైందన్నారు. తన పాత్ర బాగా మలిచారు అని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో వైసీపీ నాయకురాలు డా.బి ఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం పాకలమండలి సభ్యులు, రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు హీరో తల్లి పేడాడ రమణికుమారి మాట్లాడుతూ సిద్దార్ధ్ రాయ్ సినిమా తొలరోజే మంచి బజ్‌క్రియేట్ చేసిందన్నారు. చిత్ర కథ కథనం ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యింది. అనంతరం యూనిట్ సభ్యులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

## పి.ఎం. సభా ప్రాంగణాన్ని పరిశీలించిన జీవీఎంసీ కమిషనర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

దేశ ప్రధాని నరేంద్రమోదీ విశాఖ నగరానికి విచ్చేస్తున్న సందర్భంగా సభా వేదిక ఏర్పాట్లును త్వరితగతిన పూర్తి చేయాలని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన మూడవ జోన్ ఆంధ్రాయూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్లో ప్రధానమంత్రి సభా ప్రాంగణాన్ని జీవీఎంసీ అదనపు కమిషనర్ కె ఎస్ విశ్వనాధన్ విశాఖ.జాయింట్ పోలీస్ కమిషనర్ డాక్టర్ వి ఎన్ పకీరప్ప, హెచ్ పి సి ఎల్ సిజిఎం కిరణ్‌కుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆంధ్ర యూనివర్సిటీలో ప్రధానమంత్రి రాక సందర్భంగా సభా ప్రాంగణం సమీపంలో నున్న హెలిపాడ్, సభా ప్రాంగణం, వేదిక నిర్మాణం తదితర ప్రాంతాలను పరిశీలించారు. గ్రౌండ్‌లో గుంతలు లేకుండా చదును చేయించాలని గ్యాలరీ ప్రధాని వేదిక పార్కింగ్, మరుగుదొడ్లు, తాగునీరు, పారిశుధ్యం సంబంధిత సూచిక బోర్డులు రూట్ మ్యాప్, ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు తదితర అంశాలపై ఒక ప్రణాళికను సిద్ధం చేయాలని ఆయా సంబంధిత అధికారులను అదేశించారు. అనంతరం విశాఖ జాయింట్ పోలీస్ కమిషనర్‌తో సభా వేదిక వద్ద భద్రతా ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. హెచ్‌పిసిఎల్ సంబంధించి కార్యక్రమం వివరాను హెచ్‌పిసిఎల్ సిజిఎంను అడిగి తెలుసుకున్నారు. ఈ పర్యటనలో జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వి సన్యాసిరావు, జోనల్ కమిషనర్ విజయలక్ష్మీ, సిటీ ప్లానర్, దొర, కార్యనిర్వాహక ఇంజనీరు రత్నాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఐటీని అభివృద్ధి చేసిన చంద్రబాబుకే మొదటి ఓటు వేయాలి

7వ పేజీ తరువాయి..

మాట్లాడుతూ మొదటి సారి ఓటు వేసే యువత అవగాహన కార్యక్రమాన్ని చేపట్టాం మొదటి సారి ఓటు వేసే యువత ఈ రాష్ట్ర దిశను మలుస్తారని ప్రతి యువత అర్థం చేసుకుంటారు. అని ఆశిస్తున్నాను అని తెలిపారు. ఐటీ పరంగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసింది చంద్రబాబే అని అన్నారు. విశాఖలో ఐటీ ఎస్ ఈ జెడ్‌లో నగరంలో ఐటి కంపెనీలకు చంద్రబాబు ప్రోత్సహిస్తే జగన్‌రెడ్డి ఇంక్యుబేషన్ సెంటర్లు తీసివేసి పరిపాలన భవనాలుగా మార్చుకున్నారు. యువత భవిష్యత్‌కి విఘాతం కలిగించారు. అని అవేదన వ్యక్తం చేశారు. విశాఖలో హెచ్‌ఎస్ బి వి లులూ గ్రూప్ వెళ్లిపోయాయి ఐదు వేల మందికి ఉపాధి ఇచ్చే కంపెనీలు తన్ని తరిమేశారు. డిగ్రీ చదువుకున్న వారు ఆటోలు నడుపుకుని బ్రతుకుతున్నారు. యువతను గంజాయి బాట పట్టించారు. ఐటీ హబ్‌గా ఉండేది గంజాయి హబ్ చేశారు రైల్వే జోన్ వచ్చి ఉంటే ఉద్యోగాలు వచ్చి ఉండేవి అందుకే యువత ఒకసారి ఆలోచించాలి అని కోరుతున్నాను అని అన్నారు. దక్షిణ నియోజకవర్గం ఇన్చార్జి మాజీ శాసన సభ్యులు గండి బాబ్జి మాట్లాడుతూ మొదటిసారి ఓటరు జాగ్రత్తగా ఆలోచించాలి అని చెప్పారు. ఒక్కప్పుడు నిరుద్యోగం 18శాతం ఉంటే ఇప్పుడు 24శాతంకు తీసుకొచ్చారు. 99అగ్రిమెంట్లు 13లక్షలు ఉదోగ్యాలను అని చెప్పి ఇవ్వకుండా మాయ చేశారని పేర్కొన్నారు. ఒక్క నోటిఫికేసన్ విడుదల చేయ్యలేదు. నిరుద్యోగులు మీద వైసీపీప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు మద్యం ఇసుక ఆదాయం మీద ప్రభుత్వాన్ని నడుపుతున్నారు. యువత ఆర్ ఉద్యోగ చేసుకోని మొదటి సారి ఓటు వేసే విజన్ ఉన్న నాయకుడు చంద్రబాబుకే ఓటు వేయాలని కోరారు. భీమిలి నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి కోరాడ రాజబాబు మాట్లాడుతూ జగన్‌ది మోసపు పాలన మెగా డిఎస్సీ అని చెప్పి డిఎస్సీ ఇవ్వలేదని చెప్పారు. జగన్‌రెడ్డి వలన ఏపీ బీహార్‌లా తయారు అయ్యే ప్రమాదం ఉందని అన్నారు. విదేశీ విద్య ఇవ్వలేదని కేవలం సీఎం కుర్చీ కోసం నోటికి వచ్చినట్లు జగన్ హామీలు ఇచ్చారు. రాష్ట్రాన్ని అభివృద్ధిలో లాస్ట్ లు అవినీతిలో ఫస్ట్ చేసారు అనిపిస్తోంది చెప్పారు. ఈకార్యక్రమంలో అనుబంధసంఘ పదాధికారులు పలివెల్లి తాతాజి, సర్పంచ్ అనంతలక్ష్మి, కోట నరేష్, తమ్మిన విజయ్‌కుమార్, ఎస్.రత్న కాంత్, మొల్లి పెంటిరాజు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయాన్ని పట్టించుకోని టీడీపీ జనసేన

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

తెలుగుదేశం జనసేన పార్టీలు ప్రకటించిన తొలిజాబితాను పరిశీలిస్తే ఈ రెండు పార్టీలు సామాజిక న్యాయాన్ని పాటించ లేదన్న విషయం అర్థమవుతోందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. ఎండాడ వైసీపీ కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం ప్రకటించిన జాబితాలో ఎంతమంది బీసీ, ఎస్సీ, ఎస్టీ లకు స్థానం ఈ రెండు పార్టీలు ఇచ్చాయో పరిశీలన చేసుకోవాలని అన్నారు. గత ఐదేళ్లలో తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల ముందు ఉంచి ఓట్లు అడుగుతామని అదే జనసేన తెలుగుదేశం పార్టీలు ఆ రెండు పార్టీల మధ్య ఉన్న పొత్తే బలమని భావిస్తున్నాయని అన్నారు. తుప్పు పట్టిన సైకిల్ పగిలిపోయిన గ్లాసుకు గోల్డ్ కలర్ వేసుకుని తాము బలంగా ఉన్నామన్న భ్రమలో జనసేన, తెలుగుదేశం పార్టీలు ఉన్నాయని ఆయన ఎద్దేవా చేశారు. కేవలం 24సీట్లు మాత్రమే జనసేనకి ఇచ్చి చంద్రబాబునాయుడు చేతులు దులుపుకున్నారని జనం కోరితే తాను ముఖ్యమంత్రి అవుతానని చెబుతూ వచ్చిన పవన్ కళ్యాణ్ ఈ సీట్లతో ఏ విధంగా ముఖ్యమంత్రి అవుతారని ఆ పార్టీ కార్యకర్తలకు పవన్‌కళ్యాణ్ ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. గడిచిన ఐదేళ్లలో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఏ మేలు చేసిందో ప్రజలకు చెప్పి ఓటు అడుగుతారని 14ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా పనిచేసి ప్రజలకు తను ఫలానాది చేశానని చెప్పుకునే ధైర్యం లేదని అమర్నాథ్ విమర్శించారు. జనసేన టీడీపీ విడుదల చేసిన జాబితాను పరిశీలిస్తే కాపుల్ని కమ్మలు, కమ్మ కులస్తులను కాపులు నమ్మడం లేదనేది తేటతెల్లమవుతుందని అన్నారు. వంగవీటి మోహనరంగా నుంచి ముద్రగడ పద్మనాభం వరకు కాపులను హింసించిన వారిని ప్రజలు ఎలా నమ్ముతారని ఆయన ప్రశ్నించారు. జనసేన టీడీపీ ఉమ్మడి జాబితాలో సోషల్ ఇంజనీరింగ్ జరిగిందని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందని అక్కడ సోషల్ ఇంజనీరింగ్ కన్నా ప్యాకేజీ ఇంజనీరింగ్ కనిపించిందని వ్యాఖ్యానించారు. ఈ నేపధ్యంలో పవన్ కళ్యాణ్ ఎక్కడి నుంచి పోటీ చేయాలన్న విషయాన్ని స్పష్టత ఇవ్వలేదని అమర్నాథ్ అన్నారు. చంద్రబాబు నాయుడు పొత్తు ధర్మానికి విరుద్ధంగా రెండు సీట్లను ప్రకటిస్తే పవన్‌కళ్యాణ్ అందుకు ప్రతిగా రెండు సీట్లు ప్రకటించారని అప్పట్లో పవన్ కళ్యాణ్ తీరును అందరు అభినందించారని ఇప్పుడు చంద్రబాబునాయుడు 94సీట్లను ప్రకటించినప్పుడు పవన్‌కళ్యాణ్ సీట్లతోటి ఎందుకు సరిపెట్టుకున్నారని మంత్రి ప్రశ్నించారు. ఏది ఏమైనా ఎవరు ఎన్ని పొత్తులతో ఎన్నికల బరిలోకి దిగిన వైసీపీ ఈ ఎన్నికల్లో విజయం సాధిస్తుందని మంత్రి అమర్నాథ్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి తనకు ఏ బాద్యత అప్పగించిన చేస్తానని మంత్రి అమర్నాథ్ మరోసారి క్లారిటీ ఇచ్చారు.


### రిపోర్టర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

– 35 ఏళ్ళ లోపు వయస్సు
– స్థానికంగా నివాసం
– ఇంటర్ లేదా డిగ్రీ
– ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

ఎస్ రాయవరం, మాడుగుల, బుచ్చిపేట,
కె కోటపాడు, కోటవురట్ల

అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 26-02-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

**'వార్త' కార్యాలయము**

డోర్ నెం.50-1-16/10/ బి, దుర్గా గణపతి టెంపుల్ ప్రక్కన రోడ్డు, జీవీఎంసీ ప్రైమరీ స్కూల్ ఎదురుగా, సీతంపేట, విశాఖపట్నం-16, ఫోన్ నెం. 9848306312


## ఎంపీ గా ఏకగ్రీవంగా ఎన్నికైన వై.వి.సుబ్బారెడ్డికి స్వాగతం పలికిన వారికి కృతజ్ఞతలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



సీఎం జగన్మోహన్‌రెడ్డి ఆశీస్సులతో ఏక గ్రీవంగా ఎన్నికైన నన్ను స్వాగతం పలికిన ప్రతి వ్యక్తికి కృతజ్ఞతలు రాజ్యసభ సభ్యులు వై.వి.సుబ్బారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు రాజ్య సభలో టీడీపీకి స్థానం లేకుండా చేసినట్లే రానున్న ఎన్నికల్లో టీడీపీకి అవకాశం లేకుండా పోతుందన్నారు. 175సీట్లలో వైయస్సార్‌సీపీ ఆధిక్యత గెలుపు ఖాయం అని తెలిపారు. 70నుంచి 80శాతం ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించారు. సీఎం సిద్ధం ద్వారా నాలుగు ప్రాంతాల్లో కార్యకర్తలతో సీఎం మాట్లాడారు. భీమిలిలో మొదలైన జిల్లాలో సిద్ధం సభకు కార్యకర్తలు



సిద్ధం అవుతున్నారు. టీడీపీలిస్ట్ తయారు చేయడానికి కష్టపడుతోంది. ఇప్పటికీ 30-40సీట్లుకి టీడీపీ అభ్యర్థులు లేరు అని అన్నారు. మా ఎమ్మెల్యేలకు సీట్లతో పని లేదు ఇచ్చినా లేకున్నా సీఎం వెంటే వుంటారు. మా ఎమ్మెల్యేలు ఎంత నిజాయితీగా వున్నారో రాజ్యసభ ఎన్నికలలో కనిపించింది. పవన్‌కళ్యాణ్ బంగారు భవిష్యత్తు చంద్రబాబు కళ్ళల్లో చూడాలని అనుకుంటున్నారు. అందుకవే పవన్ కళ్యాణ్ 26సీట్లకు పరిమితం అయ్యారు. ప్రజలు అభివృద్ధి లక్ష్యంగా వైయస్సార్‌సీపీ మ్యానిఫెస్టో తయారు అవుతోంది

### నవరత్నాలు ఖచ్చితంగా కొనసాగుతాయి...

అధికారం కోసం చంద్రబాబు ఎలాంటి పనికైనా దిగజారుతారు ఎన్ని కూటములు చీలికలు వచ్చినా వైయస్సార్ సీపీ విజయం ఖాయం అన్నారు. మీ కుటుంబాలకు మేలు జరిగితేనే ఓటు వేయండని జగన్‌మెహన్‌రెడ్డి ధైర్యంగా అడుగుతున్నారు. జగన్మోహన్‌రెడ్డి మాదిరిగా ధైర్యంగా టీడీపీ ఓటు అడగ గలదా అని ప్రశ్నించారు. ఎన్నికలు అయిన తర్వాత చంద్రబాబుకు మ్యానిఫెస్టో గుర్తుండదు ఎన్నికలప్పుడు చంద్రబాబు సూపర్ సిక్స్ సెవెన్‌లు గుర్తుకు వస్తాయి కాంగ్రెస్ పార్టీకి ఏపీలో స్థానం లేదు అందుకే ఆళ్ళ రామకృష్ణరెడ్డి వెనక్కి వచ్చినట్లు చెప్పారు. షర్మిల ముందు చెప్పినట్లు అక్కడ పార్టీలో పరిస్థితి లేదు అని ఈనేపధ్యంలో వై.వి.సుబ్బారెడ్డి మాట్లాడుతూ మార్చిలో సిద్ధం సభ పూర్తియిన తర్వాత వైయస్సార్‌సీపీ అభ్యర్థుల ప్రకటన వుంటుంది. సమన్వయకర్తలు ఎమ్మెల్యేలు సీట్లు ప్రకటించిన తర్వాతే అభ్యర్థులు అవుతారు టీడీపీ జనసేన జాబితాలో బలం కంటే బలహీనత కనిపించింది. తుప్పు పట్టిన సైకిల్ పగిలిన గ్లాస్ స్పష్టంగా కనిపించింది. బీసీల పార్టీ అని చెప్పే టీడీపీ ఎంత మంది బీసీలకు టికెట్ ఇచ్చిందో చెప్పాలిమీ పార్టీ బలం ఏంటో అంటే పొత్తు అని చెప్పుకునే పార్టీలు జనసేన టీడీపీలు అని,జనానికి సమాధానం చెప్పక పోయినా జనసైనికులకు సమాధానం చెప్పాలి అని అన్నారు. కాపులను కమ్మవారిని కమ్మ వారిని కాపులు నమ్మరన్న విషయం ఈరోజు కనిపించింది. ఓట్లు ట్రాన్స్పర్ అన్నది జరగదన్న విషయం కనిపిస్తోంది, రంగా హత్య ముద్రగడ కుటుంబాన్ని హింసించిన విషయం జనం మర్చిపోరు మరోసారి వైయస్సార్ సీపీ అధికారంలోకి రావడం ఖాయం అని అన్నారు. టీడీపీ జనసేన టికెట్‌ల కేటాయింపులో సోషల్ ఇంజనీరింగ్ కంటే ప్యాకేజీ ఇంజనీరింగ కనిపించింది పవన్ ఎక్కడ నుంచి పోటీ చేయాలన్న విషయంపై చంద్రబాబుఇంకా క్లారిటీ ఇచ్చి వుండరు అని 94సీట్లు టీడీపీ ప్రకటించడం జనసేన 4సీట్లు ప్రకటించడంలో అసలు బండారం బయటపడుతుంది. అనకాపల్లిలో ఎవరికి టికెట్ ఇచ్చారన్నాది ఆ పార్టీ నిర్ణయం గతంలో టీడీపీ ప్రకటించడం జనసేన 4సీట్లు ప్రకటించడంలో అసలు బండారం బయటపడుతుంది అనకాపల్లి లో ఎవరికి టికెట్ ఇచ్చారన్నది ఆ పార్టీ నిర్ణయం గతంలో టీడీపీ రెండు టెకెట్లను ప్రకటిస్తే జనసేన రెండు టికెట్ల ప్రకటిస్తే పోటీ వుందని అనుకున్నాం కానీ ప్యాకేజీలో అది కనిపించదు పొత్తులు అంటారే కానీ మేం ఏం చేశామో చెప్పలేమని పరిస్థితి టీడీపీ జనసేనది అని అన్నారు.

## నిర్మాణుష్యప్రాంతంలో వ్యాపారాలు చేసుకోండి

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ 22వ వార్డులోని చిరువ్యాపారులపై చిందులేశారు. వార్డులోని తమ సమస్యలను పరిష్కరిస్తాడని భావించామని, ఇలా తలనొప్పిగా మారతారని అనుకోలేదని చిరువ్యాపారులు గగ్గోలు పెడుతున్నారు. ఇటీవ కార్పొరేటర్ పీతలమూర్తియాదవ్ పితాపురం కాలనీలోని కళాభారతి రోడ్డులో సంత నిర్వహించడానికి వీల్లేదని చిరువర్తకులపై వీరంగం ఆడిన విషయం తెల్సిందే. గత 20 ఏళ్ళుగా వ్యాపారాఉల చేస్తున్నతతమపై దౌర్జన్యం చేసి వ్యాపారాలు మూసేయాలని మూర్తియాదవ్ అంటున్నారని పేర్కొంటు మీడియా సమావేశాలతో ఊదరగొట్టే పీతలమూర్తియాదవ్ సామాన్య చిరువ్యాపారులపై విరుచుకుపడ్డాన్ని సిఐటియు నేతలు ఖండించిన సంగతి విదితమే. ఇదిలా ఉండగా తోపుడు బండ్ల వ్యాపారులను, చిరువ్యాపారులను శనివరం మూర్తియాదవ్ కార్యాలయం రోడ్డు నిర్మానుష్యంగా ఖాళీగా ఉంటుందని, అక్కడ వ్యాపారంచేసుకోండని మూర్తియాదవ్ సూచించడం విశేషం. జనసాంద్రతలేని ప్రదేశంలో తాము వ్యాపారంచేసుకునేది ఎలాగని వారంతా వాపోతూ చేసుకునేది ఎలా అని వారంతా ఎంపి ఎంవివి సత్యనారాయణ, జనసేన నాయకులు వంశీకృష్ణ నాయకులు వంశీకృష్ణ ముందు వారంతా గోడు వెల్లబుచ్చుకున్నారు. రెండు నెలల్లో టిడిపి,జనసేన అధికారంలోకి వస్తుందని, సమస్య పరిష్కరిస్తానని వంశీకృష్ణ వారికి హామీ ఇవ్వడం విశేషం. సాధారణంగా అధికార పార్టీ నేతల తాలుకా వారు ఈ విధంగా వ్యవహరిస్తూ ఉంటారని ప్రతిపక్ష నేత పార్టీకి చెందిన వారై ఉండి మూర్తియాదవ్ ఇలా వ్యవహరించడంపై సొంత పార్టీవారే మండిపడుతున్నారు.

## దివ్యాంగులకు ఉద్యోగ నియామక పత్రాలను అందించిన జీవీఎంసీ అదనపు కమీషనర్

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

వివిధ ప్రతిభావంతులకు విశాఖ జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లికార్జున ఉత్తర్వుల మేరకు జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఆదేశాలతో ఐదు మందికి పబ్లిక్ హెల్త్ వర్కర్లుగా నియామక ఉత్తర్వులను అందించామని జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ వై. శ్రీనివాసరావు తెలిపారు. శనివారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన చాంబర్‌లో ఐదుగురికి పబ్లిక్ హెల్త్ వర్కర్లుగా ఉద్యోగ నియామక ఉత్తర్వులు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులైన ఐదు మందికి జివిఎంసీ నందు పబ్లిక్ హెల్త్ వర్కర్లుగా ఉద్యోగ నియామక ఉత్తుర్వులను టి లక్ష్మమ్మ వై. నిర్మల వి గంగు నాయుడు, ఎల్ శివనారాయణ ఎం రాజేశ్‌లకు అందించడం జరిగిందని తెలిపారు. ఉద్యోగం పొందిన వారు వారికి కేటాయించిన వీధుల్లో చేరి ఎటువంటి రిమార్కు లేకుండా చిత్తశుద్ధితో తమ ఉద్యోగ విధులను నిర్వర్తించాలని తెలిపారు.

## జివిఎంసి స్థలాలను పరిరక్షించబండి

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మహా విశాఖ నగర పాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలాలను గుర్తించి పరిరక్షించాలని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్‌వర్మ జివిఎంసి అధికారులను ఆదేశించారు.శనివారం ఆయన 2వజోన్ ముడసర్లోవ నర్సరీతోపాటు ముడసర్లోవ పరిసరప్రాంతాల్లో పరిశీలించారు. ఈ సంధ్బంగా జివిఎంసి కమిషనర్ ముందుగా ముడసర్లోవ నర్సరీని పరిశీలించి స్థల విస్తీర్ణం అక్కడ ఉన్న మొక్కల వివరాలను డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం.దామోదరరావును అడిగి తెల్సుకున్నారు. ముడసర్లోవలో ఆకర్షనీయమైన చిల్డ్రన్ పార్కు ఏర్పాటుకోసం ఇక్కడున్న నర్సరీని తరలించేందుకు స్థల పరిశీల చేయాలని అధికారులకు ఆదేశించారు. ముడసర్లో పరిసరప్రాంతాల్లో నిరుపయోగంగా ఉన్న జివిఎంసి ఖాళీస్థలాలను గుర్తించి వాటిని సర్వే జరిపి నివేదిక అందించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు.అనంతరం 13వ వార్డులో ఆరిలోవ ఎంఎస్ఎఫ్ నుండి ఆరిలోవ ఆఖరి బస్‌స్టాప్ వరకు ఉన్న డబుల్‌రోడ్డులో వ్యర్థాలు చెత్తతో నిండి ఉండడాన్ని గమనించి డబుల్‌రోడ్డు, పరిసర ప్రాంతాలు నిత్యం పరిశు భ్రంగా ఉండేవిధంగా చర్యలు చేపట్టాలని జోనల్‌కమిషనర్ జి.శైలజవల్లి, ఎఎంఒహెచ్ కిషోర్‌ను ఆదేశించారు. ఈ పర్యటనలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం.దామోదరరావు, పర్యవేక్షకు ఇంజనీర్ శాంసన్ రాజు, కార్యనిర్వాహక ఇంజినీర్ శాంతిరాజు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారావం జాతరలో ఏపీ రాష్ట్ర చేనేత వస్త్రములు ఎగ్జిబిషన్ను ప్రారంభం

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

భీమిలి నియోజవర్గం 6వ వార్డు మాజీ మంత్రి భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మధురవాడ శిల్పారామం జాతరలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చేనేత వస్త్రములు ఎగ్జిబిషన్ను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన కళాకారులు చేసిన చేనేత వస్త్రాలు స్టాల్స్ న దర్శించి వారి కళ నైపుణ్యాన్ని కొనియాడారు. ఈకార్యక్రమంలో వైసీపీ కుటుంబ సభ్యులు శిల్పారామం అధికారులు పాల్గొన్నారు.శ్రీ షిరిడి సాయిబాబా సేవ ట్రస్ట్ కొమ్మాది పదా మ్రవతి కాలనీ గాయిత్రి ఇంజనీరింగ్ కాలేజీ రోడ్లులో గల షిరిడీ సాయిబాబా 16వ వార్షికోత్సవం మహోత్సవాల్లో భీమిలి నియోజకవర్గం ఎమ్మెల్యే ముత్తంశెట్టి షిరిడీ సాయిబాబాను దర్శించుకున్నారు. భక్తులకు ఏర్పాటు చేసిన అన్నసమారాధన సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆధ్యాత్మిక గురువు అంబుల సాంబశివరావు గురూజీని కలిసి ఆశీస్సులు పొందారు.

## రాజ్యసభ సభ్యులు వై.వి.సుబ్బారెడ్డికి ఘన స్వాగతం

విశాఖసిటీ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

వైసీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కో ఆర్డినేటర్ వై.వీ.సుబ్బారెడ్డి నగరానికి వచ్చారు. శనివారం ఉదయం ఆయన విమానాశ్రయానికి చేరుకున్నారు. రాజ్యసభ సభ్యులుగా నియమకం అయిన తరువాత మొదటిసారిగా రావడంతో ఆయనకు వైసీపీ క్యాడర్ స్వాగతం పలికేందుకు ఎయిర్‌పోర్టుకు చేరు కున్నారు. అక్కడ నుండి రోడ్డు మార్గాన భారీ ర్యాలీతో నగరంలోకి తీసుకొని వచ్చారు. ఈ సందర్భంగా విశాఖజిల్లా ఉపాధ్యక్షులు దామా సుబ్బారావు, ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు ,మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ,ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ , మాజీ మంత్రి అవంతి శ్రీనివాస్, విశాఖ జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు, మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి తోపాటు మాజీ ఎమ్మెలు పాల్గోన్నారు.

## తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యువత మేలుకో కార్యక్రమం

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

ఎలమంచిలి నియోజకవర్గంలో మునగపాక మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్ ఆధ్యక్షతన యువత మేలుకో అను కార్యక్రమంలో భాగంగా నా మొదటి ఓటు చంద్రబాబునాయుడుకి అను నినాదంతో కార్యక్రమంఎలమంచిలి నియోజకవర్గంలో చేపడుతున్న సందర్భంగా ప్రతిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ మునగపాక మండల అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి కర్రీ సాయికృష్ణ హాజరయ్యారు ఈకార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి దంచేందుకు ప్రతి ఒక్క యువత నడుంబిగించి ముందుకు సాగాలని రాబోవు ఎన్నికలలో ప్రతి గ్రామంలో యువతను జాగృతం చేసి మొదటి ఓటును చంద్రబాబునాయుడుకి వేసే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేసి ముఖ్యమంత్రిగా చూసే విధంగా టీడీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడం కోసం పనిచేయాలని కోరారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం యువతీ యువకులను మోసం చేసిందని చదువుకున్న విద్యార్థులకు మరో చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమైందని చదువుకున్నప్రతి విద్యార్థులకు అన్యాయం చేశారని అన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన వెంటనే 20లక్షలు ఉద్యోగాలు కల్పిస్తారని నిరుద్యోగులకు 3వేలు నిరుద్యోగ భృతి అందిస్తారని ఈ యువత మేలుకో కార్యక్రమం ప్రతి కళాశాలలకు తీసుకెళ్ళితి విద్యార్థికి వివరించి వారి మొదటి ఓటును టీడీపీ, జనసేన పార్టీ కూటమికి వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సాయికృష్ణ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో ప్రతి కళాశాలలో నా మొదటి ఓటు చంద్రబాబునాయుడుకి అనుకార్యక్రమం ప్రతిరోజు కొనసాగుతుంది అని తెలుగు యువత సభ్యులు ఐటీడీపీ సభ్యులు టిఎన్ఎస్ఎఫ్ సభ్యుల కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈకార్యక్రమంలో తెలుగు యువత జిల్లా ఉపాధ్య క్షులు గోన్నాబత్తుల శేషు, నియోజకవర్గం ఐటీడీపీ ఇంచార్జి పతివాడ చిన్నమనాయుడు, ఎలమంచిలి పట్టణ కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, మండల తెలుగుయువత అధ్యక్షులు ఉల్లింగల సంతోష, ఏరిపిల్లి అజయ్ మండల ఐటీడీపీ ఇంచార్జి శరగడం యోగి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ-జనసేనల తొలి జాబితా

విశాఖసిటీ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికలల్లో పోటీచేసేందుకు ప్రధాన పార్టీలు తమ ఎమ్మెల్యే జాబితాను ప్రకటించడం ప్రారంభించారు. ముందుగా వైసీపీ ప్రకటిచిన తరువాత శనివారం మాఘపౌర్ణమి సందర్భంగా ఉదయం 11.40 గంటలకు టీడీపీ- జనసేన సంయుక్తంగా అమరావతిలో టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ ఇద్దరూ ఒకే వేదికపై సమావేశం నిర్వహించి ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. జనసేనకు 24 ఎమ్మెల్యే స్థానాలు, 3 ఎంపీ స్థానాలలో పోటీ చేసేందుకు నిర్ణయించారు. టీడీపీ నుండి 94 మంది అభ్యర్థులలో 23 మందికి కొత్త వారికి స్థానం దక్కింది. యుతకు ప్రధాన్యత ఇచ్చారు. తిలిసారి టికెట్లు దక్కించుకున్నావారు అందరూ విద్యావంతులు కాగా ఎమ్మెల్యే అభ్యర్ధులను జనసేన నుండి 5 గురు అభ్యర్థులను ప్రకటించారు. ఇందులో 25-35 ఏళ్ళు వయస్సు కలిగిన వారు 2, 36-45 సంత్సరాలు ఉన్న వారు 22, 46-60 ఏళ్ళు వయస్సు కలిగిన వారు 55, 61-75 సంత్సరాలు వయస్సు కలిగినవారు 20 మంది ఉన్నారు. పురుషులు 86 మంది కాగా మహిళలు 13 మంది ఉన్నారు. ఐఎస్ -1, పిహెచ్‌డి-2, పోస్టుగ్రేడ్యూట్ చేసినవారు-30, ఎమ్‌బిబిఎస్ -3, గ్రాడ్యూట్ -63 మంది ఉన్నారు. విద్యారహత కలిగిన వారికి ఎమ్మెల్యే సీట్లు ఇవ్వడం గొప్ప విషయమని పలువురు అనుకుంటున్నారు. బీసీ,ఎస్సీలకు -20, ఎస్టీలకు-3, కాపులకు-10, కమ్మ-21, రెడ్డి-17, వైశ్య-2, క్షత్రియ-04, వెలమ ,మైనార్టీలకు కూడా ఎమ్మెల్యే లు ప్రకటించారు. విశాఖ పశ్చిమ గణబాబు,విశాఖ తూర్పు వెలగపూడి రామకృష్ణబాబును, అనకాపల్లి కొణతాల రామకృష్ణ, నర్సీపట్నం అయ్యన్న పాత్రుడు ,అరకు సియ్యరి దొన్ను దొర, పాయకరావుపేట వంగలపూడి అనిత తదితరులను ప్రకటించారు.

## ఓటు ద్వారా సమర్ధవంతంగా నాయకుడిని ఎన్నుకోవాలి

### టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్

నర్సీపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



ఓటు హక్కు ద్వారా సమర్ధ వంతమైన నాయకుడ్ని ఎన్నుకోవాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ కోరారు. శనివారం నర్సీపట్నం మదర్ నర్సింగ్ కళాశాలలో మై ఫస్ట్ ఓట్ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం విజయ్ మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గంలో కొత్త ఓట్లు అధికంగా నమోదయ్యా యన్నారు. రానున్న ఎన్నికల్లో తొలిసారిగా ఓటు హక్కు వినియోగించుకోనున్న ఓటర్లకు ఓటు ప్రాధాన్య తపై పూర్తి అవగాహన కల్పించే బాధ్యతను నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ సూచించారు. అనంతరం సామాజిక సమానత్వానికి నా ఫస్ట్ ఓట్, మహిళా సాధికారతేకే నా ఫస్ట్ ఓట్, బెస్ట్ ఎడ్యుకేషన్ కే నా ఫస్ట్ ఓట్, మౌలిక సదుపాయాల కల్పనకే నా ఫస్ట్ ఓట్, గుంతలు లేని రోడ్లకే నా ఫస్ట్ ఓట్, పేదరిక నిర్మూలకే నాకు ఫస్ట్ ఓట్, ఉద్యోగ అవకా శాలకే నా ఫస్ట్ ఓట్, స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ కే నా ఫస్ట్ ఓట్ అని విద్యార్థిని చేత ప్రతిజ్ఞ చేయించారు. మార్పు కోసం రాష్ట్ర భవిష్యత్ కోసం చంద్రబాబు నాయుడును గెలిపించాలని కోరారు. కౌన్సిలర్ చింతకాయల రాజేష్, జెడ్పిటిసి సుకల రమణమ్మ, టీడీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గవిరెడ్డి వెంకటరమణ, కళాశాల ప్రిన్సిపల్ డా.మద్దు వెంకటరమణ పాల్గొన్నారు.

## నక్కపల్లి ఉప తహశీల్దారుగా ఆనంద్...

నక్కపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

నక్కపల్లి ఉప తహశీల్దార్‌గా గొలుగొండ మండలానికి చెందిన జి.ఆనంద్ రావును ఇక్కడకు నియమించారు. ఇప్పటివరకు ఉప తహశీల్దార్‌గా పనిచేసిన ఎంవీఎస్ నీరజను అచ్యుతపురం మండలానికి బదిలీ చేశారు. ఎన్నికల డిటీగా ఉన్న తాతాచార్యులను అనకాపల్లి ఆర్డీవో కార్యాలయానికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో నాతవరంలో ఉన్న సివి చిన్నారులను నియమించారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.

## కామ్రేడ్ నాగన్న దొరకు ఘన నివాళులు

నక్కపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



నక్కపల్లికు చెందిన కార్మిక ఉద్యమ నేత సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ కొప్పిశెట్టి నాగన్న దొర 6వ వర్ధంతి సందర్భంగా శనివారం నక్కపల్లిలో వారి కుటుంబ సభ్యులు హాకీ క్రీడాకా రుల సమక్షంలో ఆయన వర్ధంతి నిర్వహించారు. ముందుగా కామ్రేడ్ నాగన్నదొర చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నాయకులు కె.తాతాజీ, నాగన్న దొర కుమారుడు కె.వీరబాబులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం హాకీ క్రీడాకారులకు పాలు, గుడ్డు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో వారు కుటుంబ సభ్యులు కుమారుడు కొప్పిశెట్టి వీరబాబు, కుమార్తెలు ఎం.వెంకట లక్ష్మీ, డి.నాగేంద్రకుమారి, అల్లుడు బి.రమణ, మాజీ సర్పంచ్ ఎం.బాబులు, ఏ.లోవరాజు, ఏ.తాతారావు,డి.లోవరాజు,బి.రాము, ఎస్.అప్పారావు, ఎన్.రమణ, ఎల్.నాని, ఎల్.సుజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యామ్నాయ పంటలు, పాడి అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించాలి

### జిల్లా కలెక్టరు రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



ప్రత్యామ్నాయ పంటల సాగు, పాడి అభివృద్ధి గూర్చి రైతులకు తగిన సహాయ సహకారాలు అందజేయాలని జిల్లా కలెక్టరు రవిపట్టన్ శెట్టి వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారును ఆదేశించారు. శుక్రవారం కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ధాన్యం సేకరణ ఇప్పటివరకు 55శాతం చెల్లించగా మిగిలిన మొత్తాన్ని వేగంగా చెల్లించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా మామిడి, జీడిమామిడి పంటలకు అధిక దిగుబడి వచ్చేందుకు అవసరమైన సాగు పద్దతులను రైతులకు తెలియజేయాలన్నారు. నకిలీ మందులు, ఎరువులు, విత్తనాలను గుర్తించడం పట్ల అవగాహన కలిగించాలన్నారు. బ్యాంకుల ద్వారా తగిన రుణాలు లభించేలా చూడాలన్నారు. వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ తృణధాన్యాలు ఎక్కువగా సాగుచేసేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఆధునిక వ్యవసాయ పద్దతులను గూర్చి తెలియజేయాలన్నారు. వేసవిలో పశుగ్రాసం కొరత లేకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం చిరు ధాన్యాలతో వంద రకాల వంటలు అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయాధికారి బి.మోహనరావు, ఉద్యానవన శాఖాధికారి ప్రభాకర రావు, పశు సంవర్ధక శాఖాధికారి డాక్టర్ ప్రసాదరావు, ఎపిఎంఐపి అధికారి జి.వి.లక్ష్మీ, డి.ఆర్.డి.ఎ. ఏపిడి జి.డైజీ, శాస్త్రవేత్తి డాక్టర్ ఉమామహేశ్వరరావు, ఇరిగేషన్ శాఖ ఈఈ ఎ.త్రినాధం, ఎస్.ఈ. ఎపిఈపిడిసిఎల్ రాజశేఖర్, లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ, వ్యవసాయ సలహా మండలి సభ్యులుఆర్ గంగునాయుడు, ఆదారి సూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానం లో మన్యూసూక్త హోమం

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



విశాఖ నగర మెయిన్‌రోడ్డు లో పూర్ణమార్కెట్ దరి శ్రీ ఆంజనేయస్వామి వారి దేవస్థానంలో శనివారం మన్యూసూక్త హోమం ఘనంగా నిర్వహించారు. మాఘ పౌర్ణమి నాడు ఉదయం 9గంటలకు మాను స్యసూక్త హోమం జరిగింది ఈ పూజా రుసుము 516/-రూపాయలు గాను హోమం ప్రతినెల పౌర్ణమి తిధినాడు జరుగును ఈ హోమం ఫలితం నరగోషా, శత్రుగోషా, ఋణబాధ, గ్రహదోషా నివారణ కార్యసిద్ధి, కలుగును అని ఈ పూజా హోమం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారని దేవాలయ కార్యనిర్వాహణాధికారి అల్లు జగన్నాధరావు తెలిపారు.

## కార్పొరేట్ తరహాలో విమ్స్ సేవలు

### రోగులకు అందుబాటులోకి క్యాన్సర్, బ్రయిన్ స్ట్రసోక్ సేవలు నూతన విభాగాలను ప్రారంభించిన డైరెక్టర్ కె. రాంబాబు




ఆరిలోవ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

అత్యాధునిక వైద్య సేవలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుసున్న విశాఖ ఇన్సిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్(విమ్స్)లో మరో మూడు అత్యాదునిక చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి. ప్రపంచాన్ని పట్టి పీడిస్తున్నటువంటి క్యాన్సర్ వైద్యానికి సంబంధించిన సేవలను, మానసిక ఒత్తిడికి లోనవటం ద్వారా వచ్చే బ్రెయిన్ స్ట్రోక్ వైద్యానికి సంబంధించిన సేవలను విమ్స్ ఆసుపత్రిలో అందుబాటులోకి వచ్చాయి. ఈ మేరకు శనివారం మెడికల్ అంకాలజీ, న్యూరాలజీ విభాగాలను విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోవిడ్ అనంతరం గడిచిన మూడేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో విమ్స్ ఆసుపత్రి అభివృద్ధి శరవేగంగా కొనసాగుతుందన్నారు.



విమ్స్ ఆస్పత్రికి అవసరమైన వైద్యులు ఇతర సిబ్బందులు నియమికం విషయంలో ప్రభుత్వం చాలా చిత్త శుద్ధితో వ్యవహరిస్తుందన్నారు. ఎన్నో ఏళ్లుగా సరైన జీతాలు లేక భర్తీ కానీ వైద్యుల పోస్టులను కూడా రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేసిందన్నారు. దీనితో నూతనంగా క్యాన్సర్, తలకు సంబంధించిన విభాగాలను ప్రారంభించడం జరిగిందన్నారు. కోవిడ్ అనంతరం 70,80 ఉన్న ఇన్ పేషంట్ సంఖ్యను క్రమంగా 200 మంది ఇన్ పేషెంట్లు ఉంటున్నారని ఇందుకు వైద్యులు ఇతర సిబ్బంది అందించిన సేవలో కారణమన్నారు.క్యాన్సర్ సేవలు...క్యాన్సర్ రోగులకు వైద్య సేవలు అందించేందుకు గాను సర్జికల్ అంకాలజీఇద్దరు వైద్యులను, మెడికల్ ఆంకాలజీ మరో ఇద్దరు వైద్యులను ప్రభుత్వం నియమించటం జరిగిందన్నారు. మెడికల్ అంకాలజీ ద్వారా కీమోథెరఫీ రోగులకు అందించడం జరుగుతుందన్నారు.అలాగే గర్భాశయ క్యాన్సర్,నోటి క్యాన్సర్,రొమ్ము క్యాన్సర్, క్యాన్సర్ కాయలను సర్జికల్ అంకాలజీ వైద్యులు సర్జీరీల ద్వారా తొలగించనున్నట్లు పేర్కొన్నారు. బ్రయిన్ స్ట్రోక్ వైద్యం ... అధిక ఒత్తిడి కారణంగా వచ్చే బ్రెయిన్ స్ట్రోక్ నుంచి రోగులకు వేగంగా కోలుకునందుకు వేల రూపాయలు విలువ చేసే ఇంజక్షన్లను అందించేందుకు న్యూరాలజీ వైద్యులు సిద్ధంగా ఉన్నారన్నారు.ఇప్పటికే న్యూరో సర్జరీ సేవలు విజయవంతంగా రోగులకు పూర్తిస్థాయిలో అందించడం జరుగుతుందని గుర్తు చేశారు. బ్రెయిన్ స్ట్రోక్ యూనిట్ ద్వారా రూ.50 వేల విలువ చేసే ఇంజక్షన్ ఉచితం... బ్రెయిన్ స్ట్రోక్ యూనిట్ను ప్రత్యేకంగా విమ్స్ ఆస్పత్రి నందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఈ యూనిట్ ద్వారా హార్ట్ ఎటాక్, బ్రెయిన్ స్ట్రోక్ సమయంలోఅత్యవసరంగా అందించే రూ.50 వేలు విలువ చేసే టెనెక్టెప్లేస్ ఇంజక్షన్ ను ఉచితంగా అందించటం జరుగుతుందన్నారు. స్ట్రోక్ గాని, హార్ట్ ఎటాక్ గాని వచ్చిన వారు 3 నుంచి 4 గంటల వ్యవధిలో ఈ ఇంజక్షన్ గాని రోగు కు అందిస్తే లేచి నడుచుకుంటూ తిరుగుతారన్నారు. స్ట్రోక్ వచ్చిన వారు గంటల వ్యవధిలో ఆసుపత్రి చేరుకుంటే ఉచితంగా ఇంజక్షన్ ఇవ్వబడుతుందని తెలిపారు. అతి త్వరలో మరిన్ని విభాగాలు...అతి త్వరలో విమ్స్ ఆసుపత్రి నందు మరిన్ని విభాగాలు అందుటులోకి రానున్నాయనిడైరెక్టర్ తెలిపారు. అడ్వాన్సుడ్ ఎక్విప్మెంట్ ద్వారా గ్యాస్ట్రో ఎంటరాలజీ సంబంధించిన సేవలు, ఒబిసిటీకి సంబంధించిన సేవలు,బర్న్స్ వార్డును అందుబాటులోకి తీసుకొనిరానున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయని త్వరలో,వీటిని పూర్తి చేసి రోగులకు అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే గొల్ల బాబురావుకు అభినందనలు



ఆరిలోవ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన గొల్ల బాబురావును శనివారం రాష్ట్ర మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ పేర్ల విజయ చందర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, ఎస్సీ విభాగం జోనల్ ఇంచార్జ అల్లంపల్లి రాజబాబు, తూర్పు ఎస్సీ విభాగం ఇంచార్జ్ గూడపాటి విక్టర్, జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు వానపల్లి ఈశ్వరరావు, పార్టీ సీనియర్ నాయకులుపారిపల్లి రామారావు, రాష్ట్ర క్రిష్టియన్ మైనార్టీ కార్యదర్శి రమేష్ కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.

## మాజీ డిజిపి పూర్ణచంద్రరావుకు అభినందనలు

జగదాంబ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



దేశానికి,తెలుగు రాష్ట్రాలకు విశేష సేవలందించిన విశ్రాంత ఐపిఎస్ అధికారి డిజిపి జె.పూర్ణచంద్రరావును బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ,విశాఖ దక్షిణ నియోజకవర్గం బిఎస్పి ఎమ్మెల్యే అభ్యర్థి కదిరిరాము అభినందించారు.విజయవాడలోని బహుజన్‌సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యాలయాన్ని రాష్ట్ర కో ఆర్డినేటర్ జె.పూర్ణచంరదరావు సందర్శించారు. ఈ సందర్భంగా కదిరిరాము అభినందనలు తెలిపారు.ప్రతిష్టాత్మక బిఎస్పీలో పూర్ణచంద్రరావు చేరికతో బహుజన వాదం మరింత పటిష్టమయ్యిందన్నారు.ఆయన సేవలు బిఎస్పీకి ఎంతో అవసరమని కదిరిరాము పేర్కొన్నారు.ఏపి రాష్ట్ర అధ్యక్షుడు బి.పరంజ్యోయితో కలిసి రాష్ట్ర కో-ఆర్డినేటర్ పూర్ణచంద్రరావు జిల్లాలోని నియోజకవర్గాల పనితీరుపై సమీక్షించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కరణం తిరుపతిరావు ,బహుజనన్యాయవాదుల ఫోరం కన్వీనర్,విశ్రాంత జడ్జి పెలుమురు గుర్రప్పతోపాటు బహుజన నాయకులు పెదపెంకి శివప్రసాదరావు,బోని కృష్ణ,దివకాల గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

## దత్తత గ్రామంలో స్వచ్ఛభారత్




విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

డాక్టర విఎస్ కృష్ణాప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో భాగంగా రెండవ రోజు ఉదయం దత్తత తీసుకున్న పరిసరాలను పరిశుభ్రం చేసి ప్రజలను చైతన్యపరిచారు పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే ఆరోగ్యంగా ఉంటామని తెలియజేశారు. మధ్యాహ్నం డాక్టర్ వి రత్నభారతి యన్ ఎస్ ఎస్ పి ఓ ,ప్రభుత్వ డిగ్రీ కళాశాల చోడవరం నుంచి వచ్చి విద్యార్థులకు జాతీయ సేవా పథకం ప్రయోజనాలు వాటిలోవచ్చే అవార్డులుయ తదుపరి విషయాలు గురించి విద్యార్థలకు తెలయజేశారు తదుపరి కార్యక్రమం డాక్టర్క్ష జి వి ప్రతాప్ డాక్టర్ విఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ అధికారి పర్యావరణం విషయంపై వివరించారు. ప్లాస్టిక్ కవర్లు వడకం తదితర అంశాల గురించి విద్యార్థులకు తెలిపారు తదుపరి డాక్టర్ పోలా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ వక్తలు చెప్పిన విసయాలను విద్యార్థులు గుర్తించి మెలగాలని ఆకాంక్షించారు.

## దానబోయినపాలెంలో బ్రహ్మకుమారి పాఠశాల ప్రారంభం

అగనంపూడి, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త



దానబొయిన పాలెంలో బ్రహ్మకుమారి పాఠశాల ప్రారంభించిన రాజయోగి బికె దిల్‌రెడ్డి ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ కలియుగ సమాజంలో శరీర ఆరోగ్యంతోపాటు మానసిక ఆరోగ్యం కూడా ఎంతో అవసరమని నేటి సమాజంలో ప్రతి మనిషి ఉద్యోగ వ్యాపార చదువులతో నిత్యం ఎంతో ఆందోళనలతో జీవిస్తున్నారని, ప్రతివారు ఆధ్యాత్మికంగా ప్రశాంతంగా ఉండడానికి శివపార్వతుని ఆశీస్సులతో ఉదయాన్నే ఒక గంటపాటు యోగ చేయాలన్నారు. విశాఖ జిల్లా బ్రహ్మకుమారి సంస్థ అధ్యక్షురాలు బికె సోమేశ్వర అక్కయ్య సభాధ్యక్షత వహించిన కార్యక్రమంలో ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, విజ్డన్ బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ కె.సత్యనారాయణ, బి.కే.రామకోటి అన్నయ్యరాజు దానబాల కృష్ణకుమారి,స్థానిక బ్రహ్మకుమారి పరివారం పాల్గొన్నారు.

## వెలగపూడికి ఎమ్మెల్యే టిక్కెట్ కేటాయింపుతో సంబరాలు

జగదాంబ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



టిడిపి జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబు నాయుడు,జనసేన అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ శనివారం ప్రకటించిన జాబితాలో విశాఖ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబుని ప్రకటించిన తరుణంలో ఎంవిపి కాలనీలో రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి చోడేవెంకటపట్టాభిరామ్ ఆధ్వర్యంలో కార్యకర్తలుసంబరాలు జరుపుకొని మిఠాయిలు తినిపిం చుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగవసారి ఎమ్మెల్యేగా వెలగపూడి అత్యధిక మెజారిటీతో గెలుస్తారని మళ్ళీ సంబరాఉ చేసుకుందాం అన్నారు.ఈ కార్యక్రమంలో జోన్1 మీడియా కోఆర్డినేటర్ బైరెడ్డి పోతన్నరెడ్డి,రామచంరదరావు,రాజు,నరేంద్ర,వాసు,దేముదుబాబు,ఈశ్వర్ పాల్గొన్నారు.

## డిమాండ్ల సాధనకోసం రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి న్యాయవాదులు సిద్ధం




విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

తమ డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమానికి న్యాయవాదులు సిద్ధమవుతున్నారు .ఇందులో భాగంగా విశాఖ నగరం లోని పౌరగ్రంధాలయంలో ఇండియన్ లాయర్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమా వేశం నిర్వహించారు .ఈసందర్భంగా ఇండియన్ లాయ ర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శాంతకుమారి మాట్లాడుతూ అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ డెత్ బెనిఫిట్ ఫండ్ 10లక్షల రూపాయలకు పెంచాలనీ 35సంవత్సరాల నుంచి బార్ కౌన్సిల్ లో నమోదు చేసుకున్న న్యాయవాదులకు అడ్వకేట్ వెల్ఫేర్ ఫండ్ సౌకర్యం కల్పించాలని మరణించిన న్యాయవాదులకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మ్యాచింగ్ గ్రాంట్ నాలుగు లక్షల రూపాయలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా గవర్నమెంట్ ఫీడర్లు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు స్టాండింగ్ కౌన్సిల్స్ ,అన్ని ప్రభుత్వరంగ సంస్థలలోబీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ న్యాయవాదులకు రిజర్వేషన్లు ప్రాతిపదికమైన నియామకం చేయాలని ,న్యాయవాదులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం పక్కదారి పట్టడంపై అధికారులు చర్యలు తీసుకోవాలి

జగదాంబ, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త

స్థానిక 22వ వార్డు పెంటవీధి వద్ద గల అంగన్వాడీలో బాలింతలకు ఇవ్వాల్సిన పౌష్టికాహారసరుకులు గుడ్లు పక్కదారి పడుతు న్నాయని, ఈ అంగన్వాడీలో టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న సంధ్యశ్రీ సహాయంతో అయాగా పనిచేస్తున్న పుక్కిళ్ళ కనకమహాలక్ష్మి,స్థానిక వాలంటీర్ పుక్కిళ్ళ కళ్యాణి ఇరువురు కలిసి అంగన్వాడీలో ఉన్న గుడ్లు పక్కదారి మళ్ళిస్తుండగా అదేసమయానికి అక్కడికి వచ్చిన మహిళా పోలీస్ దీప్తికి అడ్డంగా దొరికిపోయారు. ఆమెను చూడగానే ఆ గ్రుడ్లు పడవేసి పాడయ్యాయని బుకాయించడం మొదలుపెట్టారు.ఈ విషయాన్ని తెల్సుకున్న స్థానికులు ఆశ్చర్యానికి గరయ్యారు.బాలింతలకు చేరాల్సిన గుడ్లు,పౌష్టికాహారం ఇలా పక్కదారిపట్టడంపై చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరారు.

## సచివాలయంలో ఆధార్ సేవలు

### సచివాయాల ఇన్‌చార్జి అధికారి

అనకాపల్లి ప్రభాతవార్త, ఫిబ్రవరి 24

గ్రామవార్డుసచివాలయంలో ఆధార్‌కార్డు మార్పులు సేవలను అందించాలని సచివాలయ ఇన్‌చార్జి ఎస్.మంజులవాని ఆదేశించారు. అనకాపల్లి మండల పరిషత్ కార్యాలయం జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రప్రభుత్వం సంక్షేమ పథకాలకు ఆధార్ తప్పనిసరి కావున రాష్ట్రప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయంలో తప్పనిసరిగా ఆదరణ సరిచేయాలని ఆదేశాలు జారిఅయ్యాయన్నారు. ఈప్రక్రియఅంతా డిజిటల్ అసిస్టెంట్లు నిర్వహించాలని తెలిపారు. వారికి ఒకరోజు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం డివిజనల్ అధికారిఉదయశ్రీ, ఎండిఒ మోహన్‌కుమార్, జిల్లా అసిస్టెంట్ కో ఆర్డినేటర్ సునీత, జిల్లా ఆధార్ కో ఆర్డినేటర్ పివిఆర రాజేష్, సందేవాల స్టేట్ కో ఆర్డినేటర్ సుందరం తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఇద్దరు సీనియర్స్‌కి సీటు కేటాయింపు...

### అనకాపల్లి జనసేన కేటాయించడంతో నిరాశపడ్డ టిడిపి



అనకాపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త


తెలుగుదేశంపార్టీ జనసేన ఉమ్మడి అభ్యర్థులను ప్రకటించారు. మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు నర్సీపట్నం నుండి, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి నిత పాయకరావుపేట నుండి మొదటి లిస్టులో చోటు లభించింది.అనకాపల్లి నుండి మాజీ మంత్రి కొణతాలరామకృష్ణకు సీటు కేటాయించడంతో ఐదేళ్ళపాటు నియోజకవర్గం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న పీలా గోవింద్ సత్యనారాయణకు సీటు కేటాయించకపోవడం పట్లతెలుగు తమ్ముల్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పదేళ్ళపాటు ఇంట్లో కూర్చున్న వ్యక్తికి సీటు కేటాయించడంపట్ల తెలుగుతమ్ముల ఆవేదనకు గురయ్యారు. బుద్ధనాగజగదీష్ ఇటీవల కాలంలో పార్టీలోకి వచ్చిన దాడి రత్నాకర్, జనసేన సమన్వయకర్తగా ఉన్న పరుచూనరి బాస్కర్లను కాదని, పదేళ్ళు ఎక్కడా కనపడని వ్యక్తిని నేడు సీటు కేటాయించడం ప్రజల్లోని కార్యకర్తల్లోను ఆందోళకు గురిచేసారు. ఐదు సంవత్సరాల నుండి అనేక పార్టీ కార్యక్రమాలు చేసిన వ్యక్తులు కాదని హఠాత్తుగా పార్టీలో చేరిన వ్యక్తులకు సీట్లు కేటాయించడం అన్యాయం అన్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన అనకాపల్లి సీటును ప్రజలు మర్చిపోయిన వ్యక్తికి కేటాయించడం సిగ్గుచేటుగా శ్రేణులు వాపోతున్నారు. రానున్న రోజుల్లో కార్యాచరణ ప్రకటిస్తామని తెలుగు తమ్ముళ్ళు తెలిపారు.

## శాంసంగ్ నుంచి గెలాక్సీ ఫిట్ 3

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

భారతదేశంలోని అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ శాంసంగ్ ఈరోజు గెలాక్సీ ఫిట్ 3 ని విడుదల చేయబోతున్నట్లు వెల్లడించింది. ఇది శాంసంగ్ యొక్క ఆదునాతన ఆరోగ్యపర్యవేక్షణ సాంకేతికతను ప్రజాస్వామి కరించే దాని సరికొత్త ఫిట్‌నెట్ ట్రాకర్ ప్రతి ఒక్కరూ తమ ఉత్తమ అనుభూతిని పొందేలా ఆరోగ్యకరమైన జీవనశైలిని అవలంబించేలా చేస్తుంది. గెలాక్సీ ఫిట్ 3 అనేది శాంసంగ్ తాజా వెరబుల్ డివైజ్ ఇది విస్తృత స్థాయి డిస్‌ప్లేతో అల్యూమినియం బాడీని కలిగి ఉంది. వినియోగదారులు తమ ఆరోగ్యం సంరక్షణ డేటాను రోజువారీ వ్యాయామాల నుంచి ప్రశాంతమైన నిద్ర వరకు నేరుగా వారిమణికట్టు నుంచి రోజంతా ట్రాక్ చేయడానికి అనుమతిస్తుంది. సమగ్రమైన అవగాహనను కోరుకుంటున్నారనీ వారి వెల్నెస్ ప్రయాణంలో వారికి సహాయపడటానికి ఆధునాతన ఆరోగ్య పర్యవేక్షణ సాధనాలను అందించడానికి శాంసంగ్ కట్టుబడి ఉంది అని ఎం ఎక్స్ బిజినెస్ సీనియర్ డైరెక్టర్ ఆదిత్య బబ్బర్ అన్నారు.

## 49వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కె కె రాజు




విశాఖపట్నం ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 49వ వార్డులో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పార్టీ మండల అధ్యక్షులు అల్లు శంకరరావు, ఆధ్వర్యంలో 2కోట్ల 50లక్షల 79వేలు రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం జరిగింది ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని కొబ్బరికాయకొట్టి శంకుస్థాపన చేశారు. ఎల్‌బి నగర్ నందు 61లక్షల 79వేలు రూపాయల వ్యయంతో నూతన సామాజిక భజనం నిర్మాణం కు శంకుస్థాపన చాకలిగెడ్డ నందు 1కోటి 89లక్షల రూపాయల వ్యయంతో ఎస్‌డబ్ల్యు డ్రైన్ రిటైనింగ్ వాల్ గెడ్డ బొటమ్ వర్క్ నిర్మాణం కు శంకుస్థాపన చేశారు. అనంతరం వార్డులో పర్యటించి స్థానికంగా ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకొని వాటిని కూడా వెంటనే పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో ఏఈ సాయినాథ్ యన్ రవికుమార్ , సీనియర్ నాయకులు కర్రి రామారెడ్డి డిల్లీరావు వెంకటరావు, రామక్రిష్ణ నాగరాజు, మహేష్, హేమంత్ భూలోక సరస్వతి శకుంతల మంగ సుధాకర్ చైతన్య, కనక భూలక్ష్మి వెంకటర్ బాబ్జి, శంకర తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన సహకార సంస్థ సేల్స్ మెన్ క్యాడర్లో వున్నవారికి పదోన్నతలు

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



గిరిజన సహకార సంస్థ ప్రధాన కార్యాయలంలో విశాఖ నందు 20నుంచి 30సంవత్సరాల పైబడి రాష్ట్రవ్యాప్తంగా మారుమూల గిరిజన ప్రాంతాలలో సేల్స్ మెన్ క్యాడర్లో పని చేయుచున్న 41మందికి జూనియర్ అసిస్టెంట్లుగా పదోన్నతలు కల్పించి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేశారు. ఈకార్యక్రమంలో జీసీసీ చైర్‌పర్సన్ శోభాస్వాతి రాణి, బీసీసీ వైస్ ఛైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ బి సురేష్‌కుమార్, విశాఖ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభ్రద పాడేరు నియోజకవర్గం శాసనసభ్యులు కొత్తగుల్లి భాగ్యలక్ష్మి జనరల్ మేనేజర్ (పరిపాలన) జె యూస్టస్ డివిజనల్ మేనేజర్ రంపచోడవరం జి పార్వతీశ్వరావు, సంబంధిత జీసీసీ అధికారులు పాల్గొన్నారు. ఈ పదోన్నతలు పొందిన 41మందిలో 39మంది షెడ్యూల్ తెగలుకు చెందిన వారు ఉన్నారు. ఈ పదోన్నతి పొందిన ఉద్యోగులు అందరు తమ అర్హతలు సేవలు గుర్తించి పదోన్నతులు కల్పించినందుకు గాను మేనేజిమెంట్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## 24వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కె కె రాజు

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 24వ వార్డు రేసపువానిపాలెం శ్రీ శాంతిస్వరూపిణి అమ్మ వారు ఆలయం వద్ద 16లక్షల 50వేలు రూపాయల వ్యయంతో నూతన షెడ్డు నిర్మాణం కు సంబంధించి శంకుస్థాపన కార్యక్రమం 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి ఆధ్వర్యంఒ జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు ముందుగా ఆలయంలోకి వెల్లి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో 24వ వార్డు గ్రామ పెద్దలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అలరించిన శ్రీశివసాయి సినీ సంగీత విభావరి

జగదాంబ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



శ్రీశివసాయి సాంస్కృతిక సంగీత సంస్థ వ్యవస్థాపకుడు, గాయకుడు వి.ఎం.గోపాలరావు ఆధ్వర్యంలో 20వ సినీ సంగీత విభావరిని ద్వారకానగర్ పౌరగ్రంధాలయంలో గురువారం నిర్వహించింది.ముందుగా గాయకుడు విఎం గోపాలరావు,పి.శ్యామ్‌సుందర్,భయ్యాశ్రీనివాస్ ,మంజుల,కె.వి.సత్యనారాయ ణప్రభృతులు జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సంగీత విభావరిలో బంగారాజు, వాసంతి ఆలపించిన ఎంత హాయి ఈరేయి ఎంత మధురమీరేయి,ఎం.ఎన్ మూర్తి, సాత్విక ఆకాశం దించాలా,శ్యామ్‌సుందర్, శ్రీదేవి నువ్వు నా ముందుంటే, రమేష్, లక్ష్మీస్వరూప, అచ్చా అచ్చా, శివనారాయణ అందాలొలికే సుందరీ.. విఎం గోపాలరావు నిన్న లేని అందమేదో నిదురలేచెనెందుకో... దుర్గ మసక మసక చీకటిలో,గౌరి మాటే మంత్రము తదితర సినీ గీతాలో సంగీతప్రియులను అలరించారు.చిరంజీవిట్రాక్స్‌ను,బాల సౌండ్ షిస్టమ్‌తో సహకరించారు.

## 47వ వార్డులో పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం చేసిన కె కె రాజు

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



విశాఖ ఉత్తర నియోజకవర్గం 47వ వార్డు స్టాండింగ్ కమిటీ మెంబర్ కంటిపాము కామేశ్వరి ఆధ్వర్యంలో ఈ1కోటి 43లక్షల 85వేలు రూపాయల వ్యయంతో చేపట్టిన పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవం కార్యక్రమం జరిగింది ఈకార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పాల్గొని కొబ్బరి కాయ కొట్టి రిబ్బను కట్ చేసి ప్రారంభోత స్సవం చేశారు. అరుంధతి నగర్ నందు 47లక్షల 45వేల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన సామాజిక భవనం ప్రారంబోత్సవం జయప్రకాష్ నగర్లో 96లక్షల 4వేలు రూపాయలు వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్లు డ్రైనేజీ గెడ్డ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈ చాణుక్య కోఆప్షన్ సభ్యులు సేనపతి అప్పారావు జెసిఎస్ మండల కన్వీనర్ వసంతల అప్పారావు, 47వ వార్డు నాయకులు కొరిబల్లి విజయ్, సుకుమార్, గరువోజి, కృప , రాఘవులు జగజీవన్ సురేష్, లక్ష్మణ్, రమేష్, చందు, నర్సింగ్ కనకరాజు, భోగి, జయ కుమార్, భోగి రమణ, సాయి దమయంతి తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి లో వైశ్యరాజు జ్యూయలర్స్ నూతన షోరూం ప్రారంభం

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



వైశ్యరాజు జ్యూయలర్స్ శనివారం అనకాపల్లి లో నూతన షోరూము ను గుంపిన రమేష్ ప్రారంభించి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా కొణతాల రాజేంద్ర,వి ఎస్ నూకరాజు, కోరుకొండ బుచ్చి రాజు పాల్గొన్నారు. ఎంవివి బిల్డర్స్ ఎస్టేట్స్ జామి భోజరాజు మొదటి కొనుగోలు చేశారు. విభిన్నమైన జ్యూయలరీ డిజైన్లు, విస్తృత శ్రేణి కలెక్షన్లలో ఉన్న అన్ని రకాల బంగారు ఆభరణాలకు ప్రారంభోత్సవ ఆఫర్ గా ఫ్లాట్ 6శాతం తరుగుకే బంగారం ఎక్స్ఛేంజ్‌పై అన్ని రకాల బంగారు ఆభరణాలను పొందవచ్చును అలాగే సిల్వర్ ఆర్టికల్స్ కొనుగోలు పై కిలోకి రూ. 10వేల రూపాయలు తగ్గింపు ఆ ఆఫర్ తొమ్మిది గ్రాముల పైబడిన బంగారు ఆభరణాలపై వర్తించును, కావున ప్రతి ఒక్కరూ ఈ ప్రారంభోత్సవ ఆఫర్‌ని వినియోగించుకోవాలని వైశ్యరాజు జ్యూయలర్స్ డైరెక్టర్ వైశ్యరాజు నరేష్ రాజు తెలియజేశారు. ఈకార్యక్రమంలో వైశ్యరాజు జ్యూయలర్స్ చైర్మన్ వైశ్యరాజు ఫాల్గుణరాజు, డైరెక్టర్లు వైశ్యరాజు భద్రగిరిరాజు, వైశ్యరాజు కిరన్‌కుమార్‌రాజు, పాల్గొన్నారు. కస్టమర్లతో షోరూం అంతా సందడిగా ఉందని తెలిపారు.

## పెర్నాడ్ రికార్డు ఇండియా మాల్ట్ స్పిరిట్ డిస్టిలరీ ఏర్పాటు

విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

పెర్నాడ్ రికార్డ్ ఇండియా మహారాష్ట్రంలోని నాగ్‌పూర్‌లో మాల్ట్ స్పిరిట్స్ డిస్టిలరీని ఏర్పాటు చేయడానికి మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసింది. పారిశ్రామిక ప్రాంతంలోని బుటిబోరిలో ఉన్న ఈ డిస్టిలరీ భారతదేశంలోని అతిపెద్ద మాల్ట్ స్పిరిట్ డిస్టిలరీలలో ఒకటిగా ఉంటుంది. మేక్ ఇన్ ఇండియా విజన్ కు మద్దతుగా పెర్నాడ్ రికార్డు ఇండియా మాల్ట్ స్పిరిట్ డిస్టిలరీ ఏర్పాటు వరకు పెట్టుబడి పెట్టబడుతుంది దీనికి సంబంధించి ఏంఒయూలై సంతకాలు జరిగాయి.ఈకార్యక్రమంలో పెర్నాడ్ రికార్డ్ ఇండియా సీఈవో జీన్ టౌబౌల్, నేషనల్ కార్పొరేట్ ఆఫైర్స్ హెడ్ ప్రసన్న మొహిలే ఇంటిగ్రేటెడ్ ఆపరేషన్స సీనియర్ పీవీ గగన్‌దీప్ సేథి తదితరులు పాల్గొన్నారు. ఈ డిస్టిలరీ లో 700 నుంచి 800మందికి ఉపాధి కల్పించనుంది.

## జీవియంసీ స్థలాలను పరిరక్షించండి

### ముడసర్లోవ నర్సరీతో పాటు పరిసర ప్రాంతాలను పరిశీలించిన జీవియంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ

ఆరిలోవ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



మహా విశాఖ నగర పాలక సంస్థకు చెందిన ఖాళీ స్థలాలను గుర్తించి పరిరక్షించాలని జీవీయంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మ అధికారులను ఆదేశించారు.ఈ మేరకు శనివారం ఆయన జోన్ 2 ముడసర్లోవ నర్సరీతో పాటు ముడసర్లోవ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ముందుగాముడసర్లోవ నర్సరీ ని పరిశీలించి స్థల విస్తీర్ణం అక్కడ ఉన్నడ ఉన్న మొక్కల వివరాలను డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్ ఎం.దామోదరరావును అడిగి తెలుసుకున్నారు. ముడసర్లోవ లో ఆకర్షణీయమైన చిల్డ్రన్ పార్కు ఏర్పాటు కొరకు ఇక్కడ ఉన్న నర్సరీని తరలించేందుకు స్థల పరిశీలన చేయాలని అధికారులకు ఆదేశించారు.ముడసర్లోవ పరిసర ప్రాంతాలలో నిరుపయోగంగాఉన్న జీవీయంసీ ఖాళీ స్థలాలను గుర్తించి వాటిని సర్వే జరిపి నివేదిక అందించాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు.అనంతరం 13వ వార్డు నందు ఆరిలోవ ఎం.ఎస్.ఎఫ్ నుండి ఆరిలోవ ఆఖరి బస్‌స్టాప్ వరకు ఉన్న డబల్ రోడ్డు నందు వ్యర్థాలు చెత్తలో నిండి ఉండడాన్ని గమనించి డబల్ రోడ్డు, పరిసరప్రాంతాలు నిత్యం పరిశుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ జి.శైలజ వల్లి, ఏం.ఎం.ఓహెచ్ కిషోర్ ను ఆదేశించారు.ఈ పర్యటనలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ హార్టికల్చర్


యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ఆర్‌కె మిషన్ బ్రాంచ్, విశాఖపట్నం. ✆ 9372510471

**బంగారు నగల వేలం ప్రకటన**

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారుడు మా బ్యాంకు నందు బంగారు నగలు తనఖా పెట్టి అప్పు తీసుకొని తిరిగి చెల్లించమని నోటీసులు పంపించినసూ, తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం **తేది. 29.02.2024 గురువారం ఉ. 11.00 గం||లకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్‌కె మిషన్ బ్రాంచ్** ఆవరణలో బహిరంగ వేలం వేయబడును. వేలము వేసినా బకాయి సొమ్ముకు సరిపోనియెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును.ఈ దిగువ ఖాతాదారు మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది. ఖాతాదారునికి ఎవరికైనను బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరిసారిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| ఖాతా నెంబరు | ఖాతాదారుని పేరు | బకాయి మొత్తం | స్థూల బరువు |
|---|---|---|---|
| 104716630000902 | వానుపల్లి రెయ్యుడు | రూ. 1,81,259/- | 51 గ్రాములు |

**షరతులు:** (1) వేలంలో పాల్గొనువారు 29.02.2024 తేదీన ఉదయం 10.00 గంటలోపు ఆధార్ కార్డు, పాన్ కార్డు మరియు ఒక ఫోటో ఇచ్చి రూ.10,000/- ధరావత్తు సొమ్మును "ఆర్‌కె మిషన్ బ్రాంచ్", యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి నగదు రూపంలో బ్యాంక్‌నందు చెల్లించవలెను. (2) వేలంలో ఆభరణములు పొందినవారు ధరావత్తు సొమ్ము మినహా మిగిలిన సొమ్మును వెంటనే చెల్లించి వెంటనే ఆభరణములను పొందవలెను. వేలంలో ఆభరణములు పొందని వారికి ధరావత్తు సొమ్ము వేలం అనంతరం తిరిగి చెల్లించబడును. (3) ఏ స్థితిలోనైనా వేలం నిలుపదల చేయుటకు గాని, నియమ నిబంధనలు మార్చుటకు గాని, బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. (4) వేలంలో పాడిన సొమ్మును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు.

తేది: 22.02.2024 సం/- బ్రాంచ్ మేనేజర్

## ఘనంగా శ్రీసత్యసాయి ఆలయం ప్రారంభోత్సవం



హుకుంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

సేవాగుణం దైవ భక్తితో నిత్యం ప్రజలు ఆధ్యాత్మికతను పొందాలని శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జె రత్నాకర్ పేర్కొన్నారు. మండలంలో గడుగుపల్లి గ్రామంలో శ్రీ సత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో భగవాన్ శ్రీ ప్రేమామృత సేవా నిలయం శనివారం ప్రారంభించి విగ్రహాల ప్రతిష్ఠ ప్రత్యేక పూజలు, గిరిసంప్రాదాయ నృత్యాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలోపలు గిరిజన గ్రామాల నుంచి సాయిబాబు భక్తులు, మైదాన ప్రాంతాలైన పలు నగరాల నుంచి సత్య సాయిబాబు సేవ సమితి సభ్యులు అధిక సంఘలో పాల్గొని ప్రారంభోత్సవం నిర్వహించి భక్తులు ప్రసాదాలు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆర్‌జె రత్నాకర్ మట్లాడుతూ గిరిజ న ప్రాంతాల్లో శ్రీ సత్యసాయి మందిరాలు ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. భక్తులు గిరి ప్రజలు నిత్యం సుఖ సంతోషాలతో ఉండాలి అంటే సేవ గుణం కలగి నిత్యం దైవ భక్తితో దైవారాధన కార్యక్రమాల్లో పాల్గొంటూ ముక్తి సాధించాలని కోరారు. సత్యసాయి ఆధ్వర్యంలో అనేక సేవ కార్యక్రమాలు ముఖ్యంగా గ్రామాల్లో తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేశామని వాటిని సద్వినియోగం చేసుకొని మరమ్మత్తులకు గురికాకుండా చూడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీసత్యసాయి సేవా సంస్థల సుభ్యులు నిమీష్ పాండ్యా, సంస్థ సభ్యులు కోటేశ్వరరావు, ఆర్ లక్ష్మణరావు, గణేష్ పలువురు భక్తులు పాల్గొన్నారు.

## అయ్యన్నకే సీటు ప్రకటించడంపై టిడిపి శ్రేణులు హర్షం

### 1982 నుంచి 2024 వరకు పార్టీలో ఉన్నత స్థానం

గొలుగొండ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరపున నర్సీపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే సీటు ప్రకటించడంపై మండల తెలుగుదేశం నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, సీనియర్ నాయకులు చిటికెల సాంబమూర్తి ఈ సందర్భంగా మాట్లాడుతూ 1982లో అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగు దేశం పార్టీలో నర్సీపట్నం నుండి అయ్యన్నపాత్రుడు సీటు కేటాయించారని అన్నారు. అప్పటినుండి నేటి దాకా 9సార్లు ఎమ్మెల్యేగా, రెండుసార్లు ఎంపీగా సీటు కేటాయిస్తూ తెలుగుదేశం పార్టీ అయ్యన్న సేవలకు గుర్తింపునిచ్చిందన్నారు. అలాగే నర్సీపట్నం నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి పట్టణానికే ప్రాధాన్యత కల్పించిన ఘనత అయ్యన్నదే అన్నారు. నాటునుండి 2019 వరకు పలు సార్లు మంత్రిగా పనిచేశారని అన్నారు. రాబోవు ఎన్నికల్లో పార్టీ శ్రేణులు మరింత ఉత్సాహంగా పనిచేసే అయ్యన్నపాత్రుని నర్సీపట్నంలో అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడుకు, అయ్యన్నకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు వీరు తెలిపారు.

## వైవీ సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి

పాడేరు,ఫిబ్రవరి24,ప్రభాతవార్త



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికై తొలిసారిగా విశాఖపట్నం విచ్చేసిన వైవి సుబ్బారెడ్డికి పాడేరు శాసన సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయకర్త కొట్టగుల్లి భాగ్యలక్ష్మి శనివారం శుభాకాంక్షలు తెలిపారు. విశాఖపట్నం ఎయిర్ పోర్టులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి విశాఖకు స్వాగతం పలికారు. సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ, జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర, జిసిసి చైర్‌పర్సన్ స్వాతి రాణి తెలిపారు.

## ఓటు హక్కు వినియోగంపై అవగాహన



పాడేరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

గడుగుపల్లిలో మాట్లాడుతున్న ఎస్ఐ మనోజ్ కుమార్ మండలంలో మారుమూల కిముడుపల్లి పంచాయితీలో శనివారం స్థానిక ఎస్ఐ పులి మనోజ్‌కుమార్ ఓటు హక్కు వినియోగంపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముందస్తు ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి అవంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేదేందుకు మీరంతా సహకరించాలన్నారు. గుర్తు తెలియని వ్యక్తులు గ్రామంలో సంచరిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజలు ఆన్‌లైన్ మోసాలకు జాగ్రత్త పడాలన్నారు. వాహనదారులు డ్రైవింగ్‌లో అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామంలో ఏమైనా సమస్యలుంటే తమకు నేరుగా ఫిర్యాదు చేస్తే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరిస్తామన్నారు.

## 26న ఏఎస్సార్ జిల్లాలో పర్యటించనున్న రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్

పాడేరు,ఫిబ్రవరి24,ప్రభాతవార్త

ఈ నెల 26 సోమవారం ఏఎస్సార్ జిల్లాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ కేసలి అప్పారావు, సభ్యులు గొండు సీతారాంలు పర్యటించనున్నారు. ఈ పర్యటన వివరాలను గుంటూరు, మంగళగిరి నుండి అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్‌కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కార్యదర్శి పేర్కొన్నారు. సోమవారం ఉదయం 8గం.కు రోడ్ మార్గాన పాడేరు చేరుకొనున్న వీరు 9గం.కు మోదకొండమ్మ అమ్మ వారిని దర్శించుకోనున్నారు. 10గం.కు కాఫీ హౌస్ మీటింగ్ హాలులో జిల్లాలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బందితో బాల్యవివాహాలు నిర్మూలనపై అవగాహన కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం భోజన విరామానంతరం 2.30గం.లకు గిరిజన సంక్షేమ శాఖకు చెందిన వివిధ పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లను ఆకస్మిక సందర్శన చేయనున్నారు. సాయంత్రం 5గం.లకు రోడ్ మార్గాన మంగళగిరికి తిరిగి పయనమౌతారని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## గొల్ల బాబురావుకు ఘన స్వాగతం

నక్కపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

రాజ్యసభ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికై విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న పాయకరావుపేట శాసనసభ్యులు, ఎస్సీ ఎస్టీ అసెంబ్లీ వెల్ఫేర్ కమిటీ చైర్మన్, ప్రస్తుత రాజ్యసభ సభ్యులు గొల్ల బాబురావుకు విశాఖ ఎయిర్‌పోర్ట్‌లో నుంచి ఘన స్వాగతం పలికిన కార్యకర్తలు, నాయకులు మద్దిలపాలెం వరకు ర్యాలీగా నువ్వు వెళ్లారు. టాప్ లేని జీపుపై అభివాదం చేస్తూ బాబురావు ఇంటి వరకు ర్యాలీగా వెళ్లారు.

## సిద్ధం సభకు స్థల పరిశీలన..

నక్కపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో రానున్న ఎన్నికలకు మేము సిద్ధమని చెప్పే సిద్ధం సభకు కార్యకర్తలను సిద్ధమవుతున్న తరుణంలో పాయకరావుపేట నియోజకవర్గంలో సిద్ధం సభ నిర్వహించేందుకు ఏర్పాటు చేస్తున్నారు. ప్రస్తుత రాజ్యసభ సభ్యులు పాయకరావుపేట శాసనసభ్యులు గొల్ల బాబురావు పాయకరావుపేట నియోజకవర్గం సమన్వయకర్త రాజం శాసనసభ్యులు కంబాల జోగులు నాయకత్వంలో జరిగే సిద్ధం సభకు సంబంధించిన సభా వేదిక స్థలాన్ని రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షులు బొలిశెట్టి గోవింద, కొణతాల శ్రీను, సర్పంచ్ కర్రి సత్యనారాయణలు కలిసి శుక్రవారం పరిశీలించారు. ఈ నెల 26న అడ్డరోడ్డు కేంద్రంగా సిద్ధం సభ జరగనున్నదని ఈ సభకు ఉత్తరాంధ్ర రీజినల్ కో-ఆర్డినేటర్, రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి హాజరుకానున్నారని రామకృష్ణ తెలిపారు. ఈ సిద్ధం సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ముగిసిన వృత్తి నైపుణ్య విద్య ప్రాక్టికల్ పరీక్షలు



నక్కపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మండలం గొడిచెర్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు వృత్తి విద్య ప్రాక్టికల్ పరీక్షలు శుక్రవారం ముగిశాయి. కంప్యూటర్ విభాగంలో ప్రాక్టికల్ పరీక్షలు పాఠశాలలోనే నిర్వహించామని ప్రధాన ఉపాధ్యాయులు ఎస్.రామప్రతాప్‌రావు తెలిపారు. పరీక్షలకు 92 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వృత్తి విద్యా ఉపాధ్యాయులు పుప్పాల విష్ణు, తదితరులు పాల్గొన్నారు. ప్రాక్టికల్ పరీక్షల అనంతరం విద్యార్థులతో గ్రూప్ ఫోటోలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు కలిసి దిగటం జరిగింది.

## ఉపమాక వెంకన్నకు పెండ్లిరాట ఉత్సవం



నక్కపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లా భక్తుల కొంగుబంగారం అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వెలసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి వార్షిక తిరు కళ్యాణ మహోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం 10గం.ల 14ని.కు స్వామి వారి ఆలయంలో పెండ్లిరాట ఉత్సవం నిర్వహించడం జరుగుతుందని ఆలయ ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు తెలిపారు. వచ్చే నెల మార్చి 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహించబడే శ్రీ స్వామివారి వార్షిక కళ్యాణోత్సవాలకు సంబంధించిన మాఘ బహుళ పాడ్యమి పుబ్బ నక్షత్ర యుక్త మేష లగ్నమందు ముహూర్తమును అనుసరించి ఉదయం 10గంటల 14ని.కు స్వామివారి ఆలయంలో పెండ్లిరాట ఉత్సవం నిర్వహించబడుతుందని ఆయన చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న శ్రీ స్వామి వారి ఉత్సవాలలో భక్తులందరూ పాల్గొని శ్రీ స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించవలసిందిగా కోరారు.

## పౌర్ణమి స్నానాలకు పోటెత్తిన భక్తజనం

ఎస్.రాయవరం, ఫిబ్రవరి24, ప్రభాతవార్త

మాఘపౌర్ణమి శుభదినాన్ని పురస్కరించుకుని భక్తులు సముద్రస్నానానికి పోటెత్తారు. శనివారం తెల్లవారు ఝూము నుండి మండలంలోని తీరప్రాంత గ్రామమైన రేవుపోలవరంనకు భక్తులు పోటెత్తారు. నక్కపల్లి, యలమంచిలి, చోడవరం, నర్సీపట్నం, మాకవరపాలెం మండలాల నుండే కాక ఏజెన్సీ ప్రాంతాల నుండి భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి లక్ష్మీ మాధవస్వామిని దర్శించుకున్నారు. శనివారం తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల సమయం నుండి లక్ష్మీ మాధవ స్వామి దర్శనం మొదలుకాగా భక్తులు క్యూ లైనులో వేచి ఉండి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు, పర్యాటకులకు స్థానిక వాలంటీర్లు, సత్య సాయి సేవా సమితి తదితరులు మంచినీళ్లు, ప్రసాదం అందించారు. సముద్ర తీరం వద్ద నర్సీపట్నం డిఎస్పీ వెంకటరామయ్య ఆధ్వర్యంలో నక్కపల్లి సర్కిల్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ జి.అప్పన్న పటిష్టబందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీస్, మెరైన్ సిబ్బంది, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ఎప్పటికప్పుడు గస్తీ నిర్వహించారు. ప్రయాణీకుల సౌకర్యార్థం నర్సీపట్నం ఆర్టీసి అధికారులు బస్సులను ఏర్పాటు చేశారు. రెవెన్యూ, వైద్యఆరోగ్యశాఖ తమవంతు సహకారాన్ని అందించగా, పలు స్వచ్ఛంద సేవాసంస్థలు, భక్తులకు అడ్డురోడ్డు నుండి పోలవరం వరకు, మంచినీళ్లు, మజ్జిగ ప్రసాదం, పులిహోర పొట్లాలు పంచిపెడుతూ పలు సేవాకార్యక్రమాలు చేపట్టారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ఎస్.రాయవరం ఎస్ఐ విభూషణరావు ఇతర సిబ్బంది పర్యవేక్షించారు.

## మతమార్పిడులు మంచిది కాదు

### భక్తి భావం వల్ల సత్వగుణం -నిత్య విద్యానంద భారతీస్వామి

నక్కపల్లి, ఫిబ్రవరి 23, ప్రభాతవార్త

హిందూ అనేది ఒక మతం కాదని, అది సనాతన ధర్మమని, విదేశీయులు కూడా ఇప్పుడు మన ధర్మాన్ని, సంప్రదాయాలను ఆచరిస్తున్నారని ఆదిపరాశక్తి క్షేత్ర పీఠాధిపతి నిత్య విద్యానంద భారతీస్వామి చెప్పారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం ఆయన రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తు ఉన్నారు. శుక్రవారం సాయంత్రం నక్కపల్లిలో స్థానిక విలేఖర్లతో మాట్లాడారు. గణపవరం సమీపాన దక్షిణ భారతదేశంలో ఎక్కడా లేని విధంగా ఆదిపరాశక్తి క్షేత్ర నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు. ఎవరేమతంలో జన్మించారో వారు అదేమతంలో వుండాలని, మతమార్పిడులు మంచిది కాదని చెప్పారు. హిందూ ధర్మం, ఆచారాలు వెనుక ఎన్నో నిగూఢ రహస్యాలు, ఆరోగ్యసూత్రాలు దాగి వున్నాయని చెప్పారు. రాజకీయాలకీతంగా పలు ఆలయాలు, పలువురు నాయకులు, అధికారులను కలుస్తూ హిందూ ధర్మ పరిరక్షణ, ఆదిపరాశక్తి క్షేత్ర నిర్మాణం కోసం మహాభిక్షాటన చేస్తున్నామని చెప్పారు. గో సంరక్షణ జరిగే ప్రాంతాలు సుభిక్షంగా వుంటాయన్నారు. జీర్ణావస్థకు చేరిన ఆలయాలను పునరుద్ధరించేవిధంగా అన్ని ప్రాంతాల్లో వున్న హిందువులంతా స్థానికంగా వున్న నాయకుల సహకారం తీసుకోవాలన్నారు. భక్తిభావం వల్ల తమో, రజోగుణం నుంచి బయటపడవచ్చునని, సత్వగుణానికి ఆధ్యాత్మిక భావన ఒక మార్గం అన్నారు. తదుపరి ఆత్మజ్ఞానాన్ని తెలుసుకునే విధంగా సాధన చేయాలన్నారు. నక్కపల్లిలో నిత్య విద్యానంద భారతీ స్వామికి ఉపమాక గురుభవానీ దవరసింగి రాంబాబు ఘనస్వాగతం పలికారు.

## తల్లి అనితకు టీడీపీ టికెట్... కూతురు ఆనందం



నక్కపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనితకు అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట నియోజకవర్గం నుంచి టీడీపీ జనసేన ఉమ్మడి అభ్యర్థిగా శనివారం టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు టికెట్ ప్రకటించడంతో టీడీపీ క్యాడర్‌తోపాటు, అనిత కూతురు ఆనందంతో ఉరకలు వేసింది. టికెట్ ప్రకటించిన విషయం టీవీలో చూసిన కూతురు ఆనందంతో తల్లిని పట్టుకుని కౌగిలించుకుని ముద్దు పెట్టుకుని తన ఆనందాన్ని వ్యక్తపరచింది.

## భక్తిశ్రద్ధలతో సముద్ర స్నానాలు..



నక్కపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మాఘ పౌర్ణమి సందర్భంగా మండలంలోని సముద్ర తీర ప్రాంతాల్లో భక్తులు భక్తిశ్రద్ధలతో సముద్ర స్నానాలను కుటుంబ సభ్యులతో కలిసి ఆచరించారు. మాఘ పౌర్ణమి ముందు రోజు ఉపవాసం ఉండి తెల్లవారుజామున సముద్ర స్నానాలు ఆచరించి మొక్కుబడులు చెల్లించుకుంటారు. ఈ మేరకు రాజయ్యపేట శివారు బోయపాడు ప్రాంతంలో పెద్ద ఎత్తున తీర్థం సాగింది. వచ్చిన వేలాది మంది భక్తులకు పలు సేవా సంఘాలు ప్రసాదాలు మంచి నీటి సౌకర్యం పంపిణీ చేశారు. ఇదిలా ఉండగా మండలంలోని డిఎల్ పురం, బంగారమ్మ పేట, రాజయ్యపేట తీరాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్నానాలు ఆచరించారు. సముద్ర తీరంలో ఎటువంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా సీఐ అంబటి విజయకుమార్ ఆధ్వర్యంలో ఎస్సై గఫూర్, సిబ్బంది ఏర్పాటు చేశారు.

## 3న పల్స్ పోలియో విజయవంతం చేయాలి : కలెక్టరు రవిపట్టన్ శెట్టి

అనకాపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



మార్చి 3వ తేదీ ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టరు అధికారులను ఆదేశించారు. శనివారం ఈ విషయమై నిర్వహించిన వెబ్-ఎక్స్‌లో ఆయన మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో జిల్లాలో వున్న 0 నుండి 5సం.ల వయస్సు గల బాలలందరికీ పోలియో చుక్కలను వేయాలన్నారు. ముఖ్యంగా కొత్తగా నిర్మించే కాలనీలలో పని చేసేవారి పిల్లలు, పట్టణాల గ్రామాల శివారు ప్రాంతాలలో వుంటున్న కుటుంబాలు, సంచార జాతులు మొదలైన వారి పిల్లలపై దృష్టి పెట్టాలన్నారు. జిల్లా పంచాయితీ అధికారి, మున్సిపల్ కమిషనర్లు మౌళిక వసతులు కల్పించాలన్నారు. అంగన్‌వాడీలు, ఆశా వర్కర్లు వైద్యశాఖకు సహాయ పడాలని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.ఏ.హేమంత్ మాట్లాడుతూ జిల్లాలో 1409 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశామన్నారు. వాటిలో113 బూత్‌లు, గ్రామీణ ప్రాంతంలో 1296 బూత్లు వుండగా 35 ట్రాన్సిట్ బూత్‌లు, 54వ మొబైల్ బూత్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2004 ఇంటింటి సర్వేబృందాలను ఏర్పాటు చేశారు. 3న పల్స్ పోలియో జరి గిన తరువాత 4న పిల్లలందరికీ చుక్కలు వేసిందీ లేనిదీ సర్వే చేస్తారని చెప్పారు. డిపివో ఆర్.శిరీషారాణి, డిఆర్‌డిఏ పి.డి.శచీదేవి, స్త్రీ శిశు సంక్షేమశాఖ పి.డి. బి.అనంతలక్ష్మి, డిసిహెచ్ఎస్ డా.శ్రీనివాస్, జివిఎంసి జోనల్ కమిషనర్, నర్సీపట్నం, యలమంచిలి మున్సిపల్ కమిషనర్లు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

## అనితమ్మకు టికెట్... పేటలో ఆనందాలు

### ఉప్మాక వెంకన్న దర్శించుకున్న అనిత

నక్కపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



రాష్ట్ర తెలుగు మహిళా అధ్యక్షురాలు పోలిట్ బ్యూరో సభ్యురాలు, పాయకరావుపేట నియోజక వర్గ సమన్వయకర్త వంగలపూడి అనిత తెలుగు దేశం- జనసేన పార్టీల ఉమ్మడి అభ్యర్థిగా చంద్ర బాబు నాయుడు, పవన్ కళ్యాణ్‌లు సంయుక్తంగా శనివారం ప్రకటించిన జాబితాలో పేరు ఉండడంతో అటు అనిత కుటుం బంలోని ఇటు పాయకరావుపేట నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తల్లోని ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. పోటీ చేసిన సందర్భంలో ఎన్నికల ఫలితాల కోసం ఏ విధంగా ఎదురు చూశారో ఆ విధంగా సీటు కోసం ఉదయం నుంచే టీవీలు వద్ద పార్టీ కార్యకర్తలతో సహా అతుక్కుపోయారు. ఒక్కసారిగా అని తమ్మకు టికెట్టు ఉందని తెలియడంతో బాణాసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. అటు పాయక రావుపేట మొదలుకొని ఇటు కోటఉరట్ల వరకు పార్టీ క్యాడర్ సంబరాలు మునిగి పోయారు. టికెట్ రావడంతో క్రిష్ లే-ఔట్ వద్ద ఉన్న అనితమ్మ ఇంటికి వందలాదిగా పార్టీ కార్యకర్తలు, నాయకులు కదలి వచ్చి కేకులు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనితమ్మ నాయకత్వం వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు.



అనంతరం మండల పార్టీ అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేష్, పార్టీ జిల్లా నాయకులు కొప్పిశెట్టి కొండబాబు, బుజ్జి, లాలంకాశి నాయుడు, పెద్దిరెడ్డి, చిట్టిబాబు, కురుందాసు నూక రాజు, గింజల లక్ష్మణ రావు, గొర్ల రాజబాబు, మద్దూరి నారాయణరావు, దేవర సత్యనారాయణ, అయినం పూడి అప్పలరాజు, మీగడ సత్యనారాయణమూర్తి, కర్రి వెంకట సత్యనారాయణ, వైబోయిన వెంకట రమణ, నానేపల్లి రాఘవులు, ప్రగడ వీరబాబు, అల్లాడ తాతారావు, పిక్కి గంగరాజు, కోదండరావు, కర్రీ ఆంజనేయులు, పల్ల రాంబాబు ఆధ్వర్యంలో ఉపమాక వెంకటేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి సంబరాలు చేసుకున్నారు. గుర్రం రామకృష్ణ, అమలకంటి అబద్ధం, జానక శ్రీను, కోన అప్పలరాజు, పిక్కి సత్తయ్య, శివాజీ పూజారి, పిక్కి దేముడు, మైలపిల్లి ప్రసాద్, మడదా రాంబాబు, జనసేనపార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు పిక్కి కోదండరావు,(బుజ్జి) వంగలపూడి గోవిందు ఉన్నారు.

## బకాయి జీతాలు చెల్లించండి.. జీతాలు లేక ఇబ్బందులు పడుతున్న హెల్త్ అసిస్టెంట్లు

పాడేరు,ఫిబ్రవరి24,ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న కాంటాక్ట్ బేసిక్ హెల్త్ అసిస్టెంట్లకు జనవరి నెల జీతం చెల్లించకపోవడంతో ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గిరిజన ప్రాంత వైద్య ఆరోగ్య ఉద్యోగుల సంఘం నాయకులు శెట్టి నాగరాజు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. జనవరి నెల జీతాలు తక్షణమే చెల్లించాలని ప్రభుత్వాన్ని పత్రికముకంగా ఆయన కోరుచున్నారు. జనవరి నెలలో చెల్లించాల్సిన జీతం ఫిబ్రవరి 23 తారీకు వచ్చిన చెల్లించకపోవడంతో పాఠశాలల్లో చదువుతున్న పిల్లలు ఫీజులు కట్టడానికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఫీజులు చెల్లించక పోవడంతో స్కూల్లో జరుగుతున్న ఎగ్జామ్స్‌లో పిల్లలకు రాసే అవకాశం కల్పించడం లేదని, దీని మూలంగా పిల్లలు తీవ్రమైన మానసిక వేదనకు గురి అవుతున్నారని, సంవత్సరం చివరాంతం కావడంతో స్కూల్ యాజమాన్యాలు ఫీజులు చెల్లించాలని పిల్లలపై ఒత్తిడి చేస్తున్నారని, నెలకు వచ్చే జీతం రాకపోవడంతో పీజులు చెల్లించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, కావున తక్షణమే అధికారులు- ప్రభుత్వం చొరవ తీసుకొని రావలసిన జీతాన్ని వెంటనే చెల్లించేలాగా చర్యలు తీసుకోవాలని కోరుచున్నామని గిరిజన ప్రాంత వైశాలిగా ఉద్యోగుల సంఘం నాయకులు శెట్టి నాగరాజు పత్రిక ముఖంగా తెలియజేశారు.

## త్వరలో జరగబోయే ఎన్నికలకు ముందస్తు చర్యలు..

రంపచోడవరం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



ఏజెన్సీ పరిధిలో 11 మండలాలలో త్వరలో జరగబోయే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన పోలింగ్ బూతులలో సమస్యలు పరిష్కారం కొరకు, అన్ని పోలింగ్ బూతులకు సెక్టార్ అధికారులను నియమించడం జరిగిందని రంపచోడవరం సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక సబ్ కలెక్టర్ వారి కార్యాలయ ఛాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ సవరణ ప్రక్రియ మార్పులు చేర్పులు గురించి సబ్ కలెక్టర్ సమావేశ నిర్వహించారు. ఈ సందర్భంగా రంపచోడవరం సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ 53 రంపచోడవరం నియోజకవర్గ పరిధిలో 11 మండలాలలో ఎన్నికల సంఘం నిబంధన మేరకు బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్ల పేర్లలో తప్పులు ఉన్న వాటిని సరి చేయుటకు బూత్ స్థాయి అధికారులు సర్వే చేయడం జరిగిందని ఆయన తెలిపారు. రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గంలో 399 పోలింగ్ బూతులకు కలవని ఆయన తెలిపారు. 18సం.లు నిండిన యువతి యువకులు ఓటర్ కార్డ్ నమోదుకు దరఖాస్తులు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈనెల 17వ తేదీ నుండి 23వ తారీకు వరకు కొత్తగా ఫారం 6 ద్వారా ఓటర్ల నమోదు కొరకు 157 దరఖాస్తులు, ఫారం7 ద్వారా చనిపోయిన వారి పేర్లు తొలగించుటకు 227 దరఖాస్తులు, ఫారం 8 ద్వారా ఓటర్ పేర్లలో తప్పులు ఫోటోలు సరిగ్గా లేనియెడల సరి చేయుటకు 222 దరఖాస్తులు రావడం జరిగిందని ఆయన తెలిపారు. 53 రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గంలో 2 లక్షల 75 వేల 650 మంది ఓటర్లు ప్రస్తుతం కలరని ఆయన తెలిపారు. ఈనియోజకవర్గంలో కొన్ని ఇండ్లకు డోర్ నెంబర్ లేని వాటిని గుర్తించి కొత్త డోర్ నెంబర్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. కొంతమందికి ఓటర్ లిస్టలలో డబల్ ఎంట్రీలున్న వాటిని పూర్తిస్థాయిలో పరిశీలించడం జరుగుతుందని ఆయన అన్నారు, వివిధ రాజకీయ పార్టీలకు సంబంధించిన ప్రతినిధులకు ఈవీఎంలపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ముందు రోజు వరకు ఓటర్ల జాబితాలో ఏమైనా సమస్యలు ఉన్నాయెడల సంబంధిత ఫారములు ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రజలను ఆయన తెలిపారు. ఆవిధంగా ఎన్నికల బూతులలో ఓటర్ కార్డులో తప్పులకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉన్న ఎడల తెలియజేయాలని వివిధ పార్టీలకు సంబంధించిన ప్రతినిధులను సబ్ కలెక్టర్ కోరారు. ఓటర్ సవరణకు సంబంధించిన వివరాలు ప్రజాప్రతినిధులకు ఎప్పటికప్పుడు సర్క్యూట్ చేయడంజరుగుతుందని ఆయన తెలిపారు. ఎన్నికల బూతులకు సంబంధించిన సెక్టార్ల అధికారులను నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. రంపచోడవరం నియోజవర్గానికి సంబంధించిన వివరాలు సిఇఓ ఆంధ్ర వెబ్‌సైట్‌లో పొందుపరచడం జరిగిందని ఆయన తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గం పరిధిలో చనిపోయిన వారి పేర్లు పూర్తిస్థాయిలో పరిశీలించిన తర్వాతే ఓటరు జాబితా నుండి తొలగించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో కె.బాలకృష్ణ, పి.శ్రీనివాసరావు, చుక్క సంతోష్ కుమార్, ఎం.వాణిశ్రీ, సిద్ధ వెంకన్నబాబు, పి.అనంత మోహన్, తహశీల్దార్ ఎ.కృష్ణ జ్యోతి, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్లు ఎన్.వి.వి.సత్యనారాయణ, సుబ్బారావు, బి.రాజు సీనియర్ అసిస్టెంట్లు టి.లక్ష్మణ్, ఇందిరా బాయ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది బీజేపి కూటమే



### గాజువాక బీజేపి కన్వీనర్ కేఎన్ఆర్

గాజువాక, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త

బీజేపి ప్రజా పోరు యాత్ర ద్వారా ప్రజల సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని గాజువాక నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు అన్నారు. శనివారం పాతగాజువాక హైవే ఎస్ఆర్ ఎంటి వద్ద ప్రజా పోరుయాత్ర కోకన్వీనర్ గూటూరు శంకరరావు ఆధ్వర్యంలో వీధి చివర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గాజువాక బీజేపీ సమన్వయకర్త కెఎన్ఆర్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బీజేపి కూటమేనని అన్నారు. పలువురు ప్రజలు టిడ్కో ఇళ్లకు డబ్బులు కట్టామని వైసీపి ప్రభుత్వం ఇల్లు కేటాయించలేదని, కనీసం తమ డబ్బలు తిరిగి ఇవ్వడం లేదని వాపోయారని చెప్పారు. గాజువాక ట్రాఫిక్ సమస్యపై పలువురు లేవనెత్తగా, సంబంధిత అధికారులతో మాట్లాడతానని, అవసరమైతే కేంద్ర రహదారుల శాఖ మంత్రి దృష్టికి తీసుకొని వెల్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బాటా శ్రీను, ప్రజాపోరు కన్వీనర్ బొండా యల్లాజీరావు, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి.రోహిణి, రాజశేఖర్, రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థినులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

గాజువాక, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మానవ ప్రవర్తనను క్రమబద్ధం చేసే చట్టాలను గురించి విద్యార్థి దశ నుండి అవగాహన పెంచు కోవాలని గాజువాక మూడవ అడిషనల్ చీఫ్ మెట్రో పాలిటన్ జడ్జి వి.పల్లవి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో శనివారం జరిగిన న్యాయవిజ్ఞాన అవగాహన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థినులు ముఖ్యంగా మహిళలు చట్టాలను, తమకున్న హక్కులను తెలుసుకోవాలని అన్నారు. వరకట్న నిషేధ చట్టం, వారసత్వపు చట్టం, హిందూ వివాహపు చట్టం, నిర్భయ చట్టం తదితర అంశాలపై ప్రసంగించారు. ఏ మహిళ తన జీవితాన్ని కన్నీటిమయం చేసుకోరా దని, ప్రతి మహిళ జీవితంలో విజయం సాధించాలని ఆమె ఆకాంక్షించారు. సదస్సుకు కళాశాల ప్రిన్సి పాల్ డా.సిస్టర్ ప్రేమకుమారి అధ్యక్షత వహించారు. సదస్సులో అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## హెచ్‌డబ్ల్యుఓపై విధించిన సస్పెండ్ ఎత్తివేయాలి : ఏఐఎస్‌టి ఈఏ డిమాండ్

అరకులోయ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



అరకులోయ కంఠంభాంసుగుడ ప్రభుత్వ గిరిజన సంక్షేమ (బాలికల) ఆశ్రమ పాఠశాలలో హెచ్‌డబ్ల్యుఓగా పనిచేస్తున్న ఎల్.మాధవిని అక్రమంగా సస్పెండ్ చేశారని, దీనిని గిరిజన ఉద్యోగుల సంఘం, ఇతర ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయా సంఘాల నాయకులు తెలిపారు. శుక్రవారం విలేకరులతో ఏఐఎస్‌టి ఈఏ మండల అధ్యక్ష, కార్యదర్శులు జన్ని సింహాచలం, జె.సాంబశివరావు, ఉపాధ్యక్షులు జి.మాధవ్, డి.మత్స్యరాజు, నిర్వాహక కార్యదర్శి ఎస్.నారాయణ, కార్యదర్శి బి.ప్రసాద్, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం అరకు జోన్ ఉపాధ్యక్షులు పి.నందోలు మాట్లాడుతూ ఇటీవల ఆశ్రమ బాలికల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని కిల్లో వసంత ఆత్మహత్య సంఘటనలో హెచ్‌డబ్ల్యుఓ నిర్లక్ష్యం లేదన్నారు. ఈ సంఘటనపై నిజ నిజాలు పరిశీలించకుండా, ప్రాథమిక దర్యాప్తు లేకుండా ఏటిడబ్ల్యుఓ ఏకపక్షంగా, కక్షపూరితంగా హెచ్‌డబ్ల్యుఓపై తప్పుడు నివేదికను పై అధికారులకు సమర్పించారని వారు ఆరోపించారు. దీనివలన హెచ్‌డబ్ల్యుఓ మాధవిని సస్పెండ్ చేశారని, దీనిని గిరిజన ఉద్యోగుల సంఘం ఇతర ఉపాధ్యాయ సంఘాలు ముక్త కంఠంతో తీవ్రంగా ఖండిస్తున్నాయన్నారు. ఇది కేవలం కక్షపూరిత చర్యగా భావిస్తున్నామని, భవిష్యత్తులో ఇటువంటి తప్పుడు నివేదిక ఇచ్చే అధికారులపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని, లేని యెడల ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి కూడా వెనుకాడబోమని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ ధనుంజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నంబర్ ప్లేట్లు తప్పనిసరి : ఉప రవాణా కమిషనర్ జిసి రాజరత్నం

మాధవధార, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



హై సెక్యూరిటీ నంబర్ ప్లేట్లు కలిగి లేని కొత్త, పాత వాహనాలపై కేసులు నమోదు చేయబడతాయని ఈ సందర్భంగా తెలిపారు. దేశ అత్యున్నత న్యాయ స్థానం, రాష్ట్ర రవాణా కమిషనరు వారి ఆదేశాల మేరకు హెచ్.ఎస్.ఆర్.పి. నంబర్ ప్లేట్లు లేని రవాణా, రవాణేతర వాహనాలకు ఇకపై ఫిట్నెస్, రెన్యూవల్ చేయబడవన్నారు. కొత్త వాహనాలకు డీలర్ల వద్దనే నంబరు ప్లేట్లు బిగిస్తుండగా, పాత వాహనాలకు మార్చి ఒకటవ తేది నుంచి ఎస్ఐఏయం (511 పోర్టల్ నందు నమోదు చేసుకోవాల్సిందిగా తెలిపారు. ఈ విధానంలో రెండు వెసులుబాట్లు కలిపిస్తున్నాము, ఒకటి డీలర్ వద్ద కాగా మరొకటి వాహన యజమాని ఇంటి వద్దనే నంబరు ప్లేట్లు బిగించే విధానం అందుబాటులో తీసుకురావడం జరిగింది. వాహనదారులు, ఇంకను ఏదైన సమాచారం కొరకు సంబంధిత రవాణా శాఖ కార్యాలయాన్ని సంప్రదించవచ్చునని తెలిపారు.





పాయకరావుపేట నియోజకవర్గానికి సంబంధించి టిడిపి అభ్యర్థిగా వంగలపూడి అనితకు టికెట్ రావడంతో శుభాకాంక్షలు తెలిపిన సంబరాలు చేసుకున్న టిడిపి కార్యకర్తలు (నక్కపల్లి, ప్రభాతవార్త)

# పేదలకి ,ప్రభుత్వానికి మధ్య వారధులు వలంటీర్లు

## ప్రజల్లో మనోధైర్యాన్ని నింపినదే వలంటీర్లు ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌భాస్కర్,ఎమ్మెల్యే ధనలక్ష్మి



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

పేదవానికి ప్రభుత్వానికి మధ్య వారధులుగా వలంటీర్లు విశిష్ట సేవలను అందిస్తున్నారని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఎమ్మెల్సీ అనంత సత్యఉదయ్ భాస్కర్ అన్నారు. శనివారం అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి సచివాలయం వద్ద వలంటీర్లకు ప్రతిభా పురస్కారాలన్నానాలు కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్సీ అనంత సత్య ఉదయ్‌భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వానికి వలంటీర్లు ముఖ్య స్తంభాలు అని అన్నారు. ప్రతీ కుటుంబంలో మనోధైర్యాన్ని నింపడంలో కీలకంగా పనిచేస్తున్నారని అన్నారు. వైసిపి ప్రభుత్వంలో పాలన పేదవాని వద్దకు తీసుకురావడం జరిగిందన్నారు. వలంటీర్లు చేసిన మానిసిని మాత్రమే ప్రజలకు చెప్పాలన్నారు. అవినీతి ఆస్కారం లేకుండా ప్రజలకు నేరుగా పథకాలను అందించడంలో వలంటీర్లు విశేషంగా పనిచేసారని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు.



అనంతరం సేవా వజ్రాజమితి రాజబాబు, జర్రా బంగారాజు, సేవా రత్నగా లోసుల రాజశేఖర్, కోటం క్రాంతికుమార్, మాడెం అనిల్‌కుమార్, నైని శ్రీనుబాబు, ఈశా రామలక్ష్మిలు. 260 మందికి సేవా మిత్రలుగా ప్రశంసాపత్రాలను అందించి శాలువాలను కప్పి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు సత్కరించారు. బదవనాంపల్లికి చెందినరంజెట్టి చినకాపు పనిపోవడంతో అతని భార్య ఆదిలక్ష్మికి రూ. 4లక్షలు, రాజవొమ్మంగికి చెందిన పాపాని వీరబాబుకు ప్రమాదంలో కాలుపోతే రూ.2లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అందించారు. సామర్లకోటలో జరిగిన ప్రమాదంలోవైద్యసేవలు పొందుతూ మరణించిన కొండలింగంపర్తి గ్రామానికి చెందిన కొక్కెం అమ్మాజీ కుటుంబానికి రూ.5లక్షల ఎమ్మెల్సీ చొరవతో వచ్చిన సహాయాన్ని ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే అందించారు. వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు తక్షణం పోస్టల్ శాఖలో చిన్నారులు పేరున ఫిక్సిడ్ డిపాజిట్‌ను అక్కడే చేయించారు. ఈకార్యక్రమంలో మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, ఎంపిపి గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, దాట్ల వెంకటేష్‌రాజు, వైస్ఎంపిపి జర్రా రాజేశ్వరి, తహశీల్దార్ డి.వి.సత్యనారాయణ, యంపిడిఓ యల్.యాదగిరీశ్వరరావు, ఏపిఓ సురేష్‌కుమార్, సర్పంచులు దాసరి నాగేశ్వరరావు, తొంటా ఆదిరాజు, భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, కూండు కాంతం, కించు వెంకటలక్ష్మి, సవిరాల చంద్రుడు, ఆగూరి సుబ్బలక్ష్మి, చీడి శివ, మిరియాల గణిలక్ష్మి, మిరియాల సత్యవతి, బుసరి సత్యనారాయణ, యంపిటిసీలు కనిగిరి గంగమ్మ, సెంట అన్నపూర్ణమ్మ, వైసిపి నాయకులు జర్రా జాన్‌బాబు, శింగిరెడ్డి రవి, అర్జునబాబు, దూలిపల్లి రత్నాకర్, రాజేమోహన్, నాగులపల్లి కుశరాజు, బొడ్డు వెంకటరమణ, కనిగిరి దుర్గాప్రసాద్, చింతలపూడి వెంకటరమణ, కనిగిరి రాజబాబు, బదిరెడ్డి శ్రీధర్, కనిగిరి వీరబాబు సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శులు, హౌసింగ్ ఏఇ వెంకటరావు, రాజవొమ్మంగి సిఐ సన్యాసినాయుడు, జెడ్డంగి ఎస్ఐ టి.రఘునాథరావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు.

# జిసిసి సేల్స్‌ఉమెన్ నుండి జూనియర్ అసిస్టెంట్ పదోన్నతి



రాజవొమ్మంగి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి జిసిసి బ్రాంచ్ పరిధిలో గల జెడ్డంగి సేల్స్ ఉమెన్‌గా పనిచేస్తున్న దళే మాతయ్యమ్మకు జూనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతిని పొందారు. శనివారం విశాఖపట్టణం జిసిసి ప్రధాన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో జిసిసి చైర్మన్ శోభాస్వాతి రాణి, యండి జి.సురేష్ కుమార్ చేతుల మీదుగా ప్రమోషన్ కాపీని మాతయ్యమ్మ అందుకున్నారు.1990సం.లో మొట్టమొదటిగా సేల్స్ ఉమెన్‌గా విధుల్లోకి చేరిన మాతయ్యమ్మ మునురుమిల్లి,దేవీపట్నం,వెలగలపల్లి, రంపచోడవరం,అడ్డతీగల,ఎల్లవరం ,రాజవొమ్మంగి, దూసరపాముల్లో పనిచేసారు. ప్రస్తుతం జెడ్డంగిలో పనిచేస్తున్నారు.34సం.లు సేల్స్ ఉమెన్‌గా మాతయ్యమ్మ పనిచేస్తున్నారు. రాజవొమ్మంగి బ్రాంచ్ పరిధిలో కొమర సేల్స్‌ఉమెన్ ప్రమీలారాణి, శరభవరం సేల్స్‌మెన్ కె.వి.రమణలకు జూనియర్ అసిస్టెంట్లుగా ప్రమోషన్లు పొందారు. ఈకార్యక్రమంలో జిసిసి డైరెక్టర్ డా.శోభ స్వాతిరాణి,యం.డి.జి.సురేష్‌కుమార్, పాడేరు ఎమ్మెల్యే కొత్తగుళ్లి భాగ్యలక్ష్మి, జెడ్‌పి చైర్మన్ సుభద్ర, రంపచోడవరం జిసిసి డియం పార్వతీశం, రాజవొమ్మంగి బ్రాంచ్ మేనేజర్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

# వాతంగి ఫ్యామిలీ డాక్టరులో 43 మందికి వైద్యసేవలు

రాజవొమ్మంగి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా రాజవొమ్మంగి మండలం వాతంగి గ్రామ సచివాలయం వద్ద శనివారం ఫ్యామిలీ డాక్టరు కార్యక్రమం జరిగింది. జెడ్డంగి పిహెచ్‌సి డా.యామిని ప్రియ 43 మంది రోగులకు వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ఎండతీవ్రత పట్ల ప్రతీ ఒక్కరూ జాగ్రత్తలుపాటించాలని డా.యామిని ప్రియ,యం.యల్.హెచ్‌పి లక్ష్మి, యంపిహెచ్ఇఓ లక్ష్మణరావు, హెల్త్‌అసిస్టెంట్ పద్దరాజు, ఎఎన్ఎమ్ లీలావతి, 104 డిఇఓ యం.శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, ఆశవర్కర్ చిలకమ్మ పాల్గొన్నారు.

# నేడు అనకాపల్లిలో వైసీపీ విస్తృతస్థాయి సమావేశం

కశింకోట,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

నేడు అనకాపల్లిలో రావుగోపాలరావు కళా మందిరంలో ఉదయం 9.30 గంటలకు వైసిపీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిపీ కలగాలక్ష్మిగున్నయ్యనాయుడు తెలిపారు.ఈ సమావేశం అనకాపల్లి సమన్వయకర్త అధ్యక్షత జరుగును సమావేశానికి ముఖ్య అతిథులుగా రాజ్యసభ్యులు వై వి సుబ్బారెడ్డి, మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీ బీవి.సత్యవతి,ఆడారి ఆనందకుమార్ పాల్గొంటారని తెలిపారు.ఈ సమావేశానికి కార్యకర్తలు,వాలంటీర్లు,ఎంపీటీసి సభ్యులు,సర్పంచులు గృహ సారథులు,మార్కెట్ సభ్యులు,అభిమానులు పాల్గొనాలని ఎంపీపీ లక్ష్మిగున్నయ్యనాయుడు తెలిపారు.

# ఈ నెల 27న మండల సర్వసభ్య సమావేశం

కశింకోట,ఫిబ్రవరి 24, ప్రభాతవ

ఈ నెల 27న ఉదయం 10.30 గంటలకు కశింకోట మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ కె.శేషుబాబు తెలిపారు.ఈ సమావేశం ఎంపీపీ కలగా లక్ష్మిగున్నయ్యనాయుడు అధ్యక్షతన జరుగుతుందని తెలిపారు.ఈ సమావేశానికి వివిధ శాఖల అధికారులు,సర్పంచ్‌లు,ఎంపీటీసిలు,ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

# 'ఫుడ్'బాగుంది,'బ్లడ్'బాగుంది..ఆ పాఠశాలకేమైంది?

## 'గురుకులం'లో జ్వరాలతీవ్రత-వైద్యశిబిరం ఏర్పాటు,డిడి సందర్శన

కొయ్యూరు, ఫిబ్రవరి24, ప్రభాతవార్త



ఫుడ్ బాగుంది,విద్యార్థులకు బ్లడ్ బాగుంది, పడుకునే బెడ్ బాగుంది, తాగే నీరుబాగుంది, మరింకేమైంది? తెలియడంలేదు ఆ పాఠశాలలో జ్వరాలతీవ్రత ఎక్కువైంది. ఇదీ ప్రస్తుతం కొయ్యూరు గిరిజనసంక్షేమ గురుకులపాఠశాల తాజా పరిస్థితి. గతకొన్నిరోజులుగా పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు అకారణంగా జ్వరాలబారిన పడుతున్నారు. ఇప్పటికే పాఠశాలకు చెందిన కొర్రాప్రవీణ్, కొర్రాప్రశాంత్, జానీబాబు, జస్వంత్, బన్నీ తదితరులు ప్రస్తుతం జ్వరాల తీవ్రతతో విశాఖపట్నం కెజిహెచ్‌కు తరలించటడి అక్కడ చికిత్స పొందుతున్నారు. పాఠశాలలో అకారణంగా పెరుగుతున్న జ్వరాలతీవ్రతపై స్పందించిన ప్రిన్సిపాల్ మోహన్, సిబ్బంది పాఠశాలలో వినియోగిస్తున్న తాగునీటిని పరీక్షలించగా ఆ నీటిలో ఎటువంటి లోపంలేదని నిర్ధారణైంది. ఇక పాఠశాలలో నిత్యంపెడుతున్న ఫుడ్‌లో ఎటువంటి నాణ్యతాలోపంలేదని తేలింది. ఇక విద్యార్థులు పడుకుంటున్న డార్మెంటరీలు దోమలకు తావులేకుండా సక్రమంగానే ఉన్నాయి. అయినప్పటికీ అలాగే విద్యార్థులు బయటనుండి తినుబండారాలు తెచ్చుకోకుండా నియంత్రించారు. అయినా విద్యార్థులు జ్వరాల బారిన పడుతుండటంతో ఉన్నతాధికారులకు సమాచాకమిచ్చారు. అంతేగాక శనివారం పాటశాలలో ఏర్పాటుచేసిన ప్రత్యేకవైద్యశిబిరాన్ని పాడేరు టిడబ్ల్యుడిడి కొండలరావు పర్యవేక్షించారు. వైద్యాధికారిణి డా.మనోజ్ఞ, సిబ్బందితో మాట్లాడారు. 309మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా, ఇద్దరికి సాధారణ జ్వరాలు ఉన్నట్టు గుర్తించినట్టు వైద్యాధికారిణి తెలియజేస్తూ, ఎటువంటి ఆందోళన చెందాల్సిన పనిలేదని అన్నారు. అయితే పాఠశాలలో ముందుచూపుగా చిన్నపిల్లల వైద్యనిపుణులతో పరీక్షలు నిర్వహించనున్నట్టు, మరో రెండు,మూడురోజులు వైద్యశిబిరం కొనసాగించనున్నట్టు డిడి కొండలరావు తెలిపారు. చికిత్సకోసం తరలించిన విద్యార్థులకు అకస్మాత్తుగా ప్లేట్‌లెట్స్ తగ్గిపోతున్నట్టు తెలిపారు. అయితే ఐటిడిఎపిఒ ఆదేశాలమేరకు ఆ విద్యార్థులకు ఆరోగ్యశ్రీలో భాగంగా కార్పోరేట్ ఆసుపత్రులకు తరలించే ప్రయత్నాలు సాగుతున్నాయని, తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరంలేదని తెలిపారు. అయితే పాఠశాలలో జ్వరాలతీవ్రతకు కారణమేమిటో? తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రిన్సిపాల్ మోహన్, సిబ్బంది, వైద్యసిబ్బందికి తగుసూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో పలువురు పాఠశాల,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

# పదోతరగతిలో శతశాతం ఉత్తీర్ణతకు కృషి!

## బాలికలఆశ్రమపాఠశాలల్లో సిసికెమేరాలు-టిడబ్ల్యుడిడి కొండలరావు



కొయ్యూరు, ఫిబ్రవరి24, ప్రభాతవార్త

జరగనున్న పదోతరగతి పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణతసాధించే దిశగా చర్యలు చేపట్టినట్టు టిడబ్ల్యుడిడి కొండలరావు తెలిపారు. శనివారం మండలానికి విచ్చేసిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ -ఇప్పటికే ఆశ్రమపాఠశాలల్లో పదోతరగతి విద్యార్థులకు ప్రత్యేక యాక్షన్‌ప్లాన్ అమలుచేస్తూ ,ప్రత్యేకతరగతులు నిర్వహిస్తున్నట్టు వివరించారు. జిల్లాలోని 49 బాలికల గిరిజనసంక్షేమపాఠశాలల్లో సిసికెమేరాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించామని, ఈమేరకు ఇప్పటికే 80శాతం మెటీరియల్ వచ్చేసిందన్నారు. రేపోమాపో పాఠశాలల్లో ఏర్పాటుచేయడమే తరువాయన్నారు.రానున్న విద్యాసంవత్సరం నుండి సిబిఎస్ఇ సిల్‌బస్‌తో కేంద్రబోర్డు పరిధిలోనికి కొన్ని పాఠశాలలు వెళ్లనున్నాయన్నారు. భవిష్యత్‌లో విద్యార్థులు ఆంగ్లంలోనే మాట్లాడే పరిస్తితి ఉందని, బోధనకై ప్రత్యకంగా ఉపాధ్యాయులకు శిక్షణనివ్వనున్నట్టు తెలిపారు.52మంది ఎస్‌జిటిలకు పదోన్నతి :జిల్లాలోని వివిధ ఆశ్రమపాఠశాలల్లో ఎస్‌జిటిలుగా పనిచేయుచున్న 52మందికి స్కూల్‌అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించడానికి చర్యలు సాగుతున్నాయన్నారు.ఈమేరకు ఇప్పటికే అర్హులైన వివిధ పాఠశాలల్లోని 52మంది ఎస్‌జిటిలను గుర్తించి, నివేదిక తయారుచేసినట్టు టిడబ్ల్యుడిడి కొండలరావు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

# 'మెనూ'పై సంతృప్తి..విద్యాబోధనపై అసంతృప్తి!

## డైరెక్టర్ ఆఫ్ ట్రైబల్‌వెల్ఫేర్ పర్యటన-డౌనూరు ఉపాధ్యాయుడు సస్పెన్షన్

కొయ్యూరు, ఫిబ్రవరి24, ప్రభాతవార్త



శనివారం మండలంలోని ఆకస్మికంగా పర్యటించిన డైరెక్టర్ ఆఫ్ ట్రైబల్‌వెల్ఫేర్ జె.వెంకటమురళి మండలంలోని డౌనూరు గిరిజనసంక్షేమ ఆశ్రమపాఠశాలను పాడేరు ఐటిడిఎపిఒ అభిషేక్,టిడబ్ల్యుడిడి కొండలరావుతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యాబోధనపై ప్రత్యేకంగా ఆరాతీసారు.పదోతరగతి విద్యార్థులచే హిందీ చదివించి,వ్రాయించారు.అటుపై విద్యార్థులకు సోషల్‌సబ్జెక్టుపై ప్రశ్నలువేసారు. అయితే విద్యార్థులు సరిగ్గా సమాధానాలు చెప్పకపోవడంపై సోషల్ ఉపాధ్యాయుడు దేశగిరి రాజుబాబును పిలిచి, ఇండియామ్యాప్ వేసి విద్యార్థులకు పాఠంచెప్పమని ఆదేశించారు. అయితే ఉపాధ్యాయుడు రాజుబాబు బోధనాతీరుపై అసంతృప్తి వ్యక్తంచేసి ముందుగా షోకాజ్‌నోటీసు ఇవ్వాలని డిడి కొండలరావును ఆదేశించి, అటుపై సస్పెన్షన్ చేసినట్టు తెలియపర్చారు.అటుపై వంటశాలను సందర్శించి ఆహారపదార్థాలను పరిశీలించి, మెనూ తీరుపై సంతృప్తి వ్యక్తంచేసారు. అటుపై పాఠశాలల్లో నాడునేడులో నిర్మిస్తున్న అదనపుతరగతి భవన నిర్మాణతీరును ఇంజనీరింగుఅధికారులు చూపించగా, నిర్మాణంపై ఆయన సంతృప్తి వ్యక్తంచేసారు. కార్యక్రమంలో ఎటిడబ్ల్యుఒ క్రాంతికుమార్, పాఠశాల హెచ్‌ఎం ప్రభుదాస్, హెచ్‌డబ్ల్యుఒ కొక్కుల హరి, పలువురు ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణాపై సర్పానదిలో మండల టిడిపి నిరసన



మాకవరపాలెం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

అక్రమ ఇసుక రవాణా అరికట్టి పేదల ఇళ్లకు ఉచితంగా ఇసుక అందజేయాలంటూ మండల టిడిపి అధ్వర్యంలో నిరసన చేపట్టారు.ఈమేరకు శనివారం మండలంలోని పి.పి. అగ్రహా రం సమీప సర్పానదిలో మండల తెలుగుదేశంపార్టీ అధ్య క్షులు అర్.వై.పాత్రుడు టిడిపి సీనియర్ నాయకులు అల్లు రామునాయుడు అధ్వరంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈసందర్భంగా సర్పానది మధ్యలో పార్టీ జెండాలో ఇసుక అక్రమ రవాణాపై ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేసారు.ఈసందర్భంగా పార్టీఅధ్యక్షులు అర్.వై.పాత్రుడు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ఇళ్లనిర్మాణానికి ఉచితంగా ఇసుక అందజేసేవారిని,ప్రస్తుత ప్రభుత్వంలో ఇసుక అధిఖరీదైన వస్తువుగా మారిందన్నారు. అక్రమార్కులు ఇసుక దందాతో సర్పానదిపై నిర్మించిన వంతెనలు శిధిలమయ్యే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. వంతెనలు సమీపంలో ఇసుకను తవ్వడం వలన అక్కడ ఉన్న గ్రోయిన్‌తోపాటు చప్టాలుసైతం కొట్టుకు పోయేందుకు సిద్దంగా ఉన్నాయన్నారు.కార్యక్రమంలో అల్లు రామునాయుడు మాట్లాడుతూ వైసిపి నాయకులు ఇసుక అక్రమ రవాణాతో సర్పానది లోతుగా మారిందని దీని వలన చుట్టు ప్రక్కల పంటభూముల్లో నీరు నిల్వఉండక రైతులు నానా అవస్థతలు పడే స్థితి ఏర్పడిందన్నారు.సర్పానదిపై నిర్మించిన కొండల అగ్రహారం వంతెన పి.పి.అగ్రహారం వంతెలు ప్రమాదంలో ఉన్నప్పటికి అధికారులు కనీసం స్పందించక పోవడం విచారకరమన్నారు. అదే విధంగా మండలంలోని తూటిపాల జాజిగెడ్డ వంతెన సమీపంలో అక్రమంగా ఇసుక తవ్విన భారీ గోతులను టిడిపి మండల ప్రదాన కార్యదర్శి వబ్బలిరెడ్డి గోవింద అధ్వర్యంలో టిడిపి నాయకులు అక్రమ ఇసుక తవ్వకాలను పరిశీలించారు.కార్యక్రమంలో టిపిపి నాయకులు లాలం రాము యూత్ అధ్యక్షులు పాసెపు సురేష్ పైలశ్రీను బాబూరావు జోగిపాత్రుడు దుబాసి గిరి శింగంపల్లి రమణ కేతిరెడ్డి చిరంజీవి గనిశెట్టి స్వామి శీరంరెడ్డి రమణ నూకరాజు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మాకవరపాలెం సంతపాట రూ,2లక్షల77వేలకు ఖరారు

మాకవరపాలెం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మండల కేంద్రం మాకవరపాలెం వారపు సంత వేలంపాట రూ,2లక్షల77వేల 5వందలు ఖారు అయినట్లు ఎంపిడిఓ జాన్‌లింకన్ తెలిపారు.ఈమేరకు శనివారం మండలపరిషత్ సమావేశ మందిరంలో జరిగిన వేలంపాటలో పలువురు సభ్యులు వేలంపాటలో పాల్గొన్నారు.వీరిలో తాళ్ళపాలెం చెందిన గల్లా సన్యాసినాయుడుకు పాట ఖరాయినట్లు ప్రకటించారు.

# హత్య-అత్యాచారం కేసులో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు విధించిన కోర్టు

## చట్టానికి అందరు అతీతులే-చట్టం తన పని తాను చేస్తుంది చింతూరు ఎయస్‌పి రాహుల్ మీనా

చింతూరు డిశంబర్ 24 ప్రభాతవార్త




శ్యామల స్వప్న అనే 16సం॥ల మైనర్ బాలికలను అత్యాచారం చేసి,హత్య చేసిన కేసులో మిడియం రమేష్,ముచ్చిక లక్ష్మణ్ అనే ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ కాకినాడ ఫోక్సో ప్రత్యేక కోర్టు ప్రధాన న్యాయమూర్తి వెంకటేశ్వరరావు తీర్పును వెలువరించారు .దాంతో చింతూరు ఐయస్‌పి రాహుల్‌మీనా శనివారం ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశం ఏర్పాటుచేసి కేసు యొక్క పూర్వపరాలను మీడియాకు వివరించారు.చట్టం ఎవరికి చుట్టం కాదని,చట్టం తన పని తాను చేసుకొని పోతుందని,తప్పు చేస్తె శిక్ష తప్పదని,చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాలుపడి జీవితాలను జైలుపాలు చేసుకోవద్దని,శ్యామల స్వప్న కేసులో నిందితులకు జీవిత ఖైదు పడ్డ తీరు చూసి తప్పు చేసేవారికి వెన్నులో వణుకురావాలని ఆయన అన్నారు.ఇక కేసు పూర్వ పరాల్లోకి వెళ్ళితె చింతూరు మండలం కుమ్మూరు పంచాయితీ పరిధిలోని మామిళ్ళగూడెం గ్రామములో శ్యామల స్వప్న(16) అనే మైనర్ బాలికను 2019 జూలై 11న అదే గ్రామానికి చెందిన మిడియం రమేష్,ముచ్చిక లక్ష్మణ్ అనే ఇద్దరు యువకులు అత్యాచారం చేసి పూరి గుడిసెలో ఉరివేసి ఆత్మహత్యగా చిత్రికరించే ప్రయత్నం చేయటంతో పాటు విషయం బయటకు పొక్కకుండా కుటుంబ సభ్యులను సైతం బెదిరించారు.దాంతో కేసు ఆలస్యంగా 2019ఆగస్టు19 స్టేషన్‌కు చేరటంతో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితులను అరెస్టు చేశారు.అప్పటి చింతూరు ఎయస్‌పి ఖాధర్‌బాషా కేసును విచారణను చేపట్టి నిందితులకు కటకటాల వెనక్కు నెట్టారు.కోర్టులో విచారణ అనంతరం ఈనెల 16న తీర్పు వెలువడింది.కేసులో నిందితుడు ఎ1 మిడియం రమేష్‌కు జీవిత ఖైదుతో పాటు మొత్తం 36సం॥శిక్ష పడింది.రెండవ ముద్దాయి ముచ్చిక లక్ష్మణ్‌కు జీవిత ఖైదుతో పాటు మొత్తం 33సం॥శిక్ష విధించారు.అన్ని సెక్షణ శిక్షలన్ని ఎకకాలంలో అమలు జరిపేలా తీర్పు వెలువడినట్టు ఎయస్‌పి తెలిపారు.ఈ సమావేశంలో చింతూరు సిఐ గజేంద్రకుమార్,యస్.ఐ.శ్రీనివాస్ పాల్గొన్నారు.




విశాఖ జిల్లా పార్టీ కార్యాలయంలో తెలుగు ప్రొఫెసనల్స్ వింగ్ ఆధ్వర్యంలో టౌన్ హాల్ మీటింగ్ విత్ ప్రొఫెషనల్ లీడర్స్ కార్యక్రమం జరిగింది. పాల్గొన్న టీడీపీ నేతలు పల్లా శ్రీనివాసరావు, ఎం శ్రీభరత్ గండిబాబ్జీ కోళ్ల లలిత కుమారి కోరాడ రాజబాబు, తెలుగు ప్రొఫెసనల్ వింగ్ రాష్ట్ర అధ్యక్షులు పొద్దు పాటి తేజస్విని టైటిల్ పాల్గొన్నారు. వర్తమాన , సామాజిక రాజకీయ అంశాలపై పౌరుల ప్రశ్నలకు రాబోయే ప్రజాప్రతినిధులు జవాబులు పాల్గొన్నారు. -విశాఖపట్నం, ప్రభాతవార్త

# జాతీయ స్థాయిలో బ్రోంజ్ పథకం సాధించిన చందనను సన్మానించిన పివో

చింతూరు డిశంబర్ 24 ప్రభాతవార్త



చింతూరుకు చెందిన మధు చందన ఇటీవల జాతీయ స్థాయిలో జరిగిన 81కేజీల విభాగం లో బ్రోంజ్ మెడల్ సాధించింది .విఝయం తెల్సుకున్న చింతూరు ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కావూరి చైతన్య ఆయన కార్యాలయం లో శనివారం మధుచందనను,ఆమె కోచ్ గంగాధర్‌ను సన్మానించి యువతి,యువకులు చందనను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.

# వైసిపి సమన్వయ కర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు

## ఆధ్వర్యంలో పాడేరులో పార్టీకార్యాలయం ప్రారంభం పట్టణంలో వైసిపి బైక్ ర్యాలీ

పాడేరు,ఫిబ్రవరి24,ప్రభాతవార్త



అల్లూరి జిల్లా పాడేరు అసెంబ్లీ నియోజకవర్గం కేంద్రం పాడేరు పట్టణంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యాలయాన్ని పాడేరు సమన్వయ కర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయాన్ని అల్లూరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు,అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా పాడేరు పట్టణం గొందూరు నుంచి బైక్ ర్యాలీని ప్రారంభించి అంబేద్కర్ జంక్షన్ మీదుగా సినిమాహాలు సెంటర్,కాంప్లెక్సు,తలారిసింగి,చింతలవీధి వరకూ అక్కడ నుంచి సినిమా హాలు నుంచి సుంద్రుపుట్టు,మెయిన్ రోడ్డు మీదుగా ఈ ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాడేరు సమన్వయ కర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు బుల్లెట్ నడపగా అల్లూరి జిల్లా వైసిపి అధ్యక్షులు ,అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ బుల్లెట్ పై కూర్చోని ర్యాలీ నిర్వహించగా వివిద ప్రాంతాల నుంచి వచ్చిన పార్టీ నాయకులు,శ్రేణులు ద్వీఛక్రవానాలతో బారీ ర్యాలీ నిర్వహించారు .ఈ ర్యాలీలో



జికె వీధి జెడ్పీటిసి శివరత్నం,పాడేరు మండల పార్టీ అధ్యక్షులు సీదరి రాంబాబు,మాజీ ఎంపిపిలు సీదరి మంగ్లన్నదొర,మాజీ ఎంపిపి ఎస్‌వివి రమణమూర్తి,మార్కెట్ కమిటీ చైర్మన్ కైతంగి సూరిబాబు,సర్పంచ్ రాంబాబు,జోనల్ ఇన్‌చార్జి విశ్వ,ఎస్టీసెల్ సంయుక్త కార్యదర్శి కూడా సరేష్‌కుమార్,గబ్బాడ చిట్టిబాబు,సన్యాసిరావు,సీనియర్ నాయకులు కిల్లు కోటిబాబు ,ప్రకాశ్‌నాయుడు వైసిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాడేరు శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి ఆలయంలో..

## వైభవంగా శ్రీవెంకటేశ్వరస్వామి విగ్రహా అవిష్కరణ

పాడేరు,ఫిబ్రవరి24,ప్రభాతవాం



వైభవంగా శ్రీ లక్ష్మిపద్మావతి సమేతావైభవ శ్రీవెంకటేశ్వరస్వామి విగ్రహా అవిష్కరణ కార్యక్రమం అతిపురాతన శ్రీ ఉమానీలకంఠేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింహాచలం నాయుడు ఆధ్వర్యంలో భక్తుల సమక్షంలో ఘనంగా శనివారం ఉదయం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీవెంకటేశ్వర స్వామి వారి విగ్రహం అవిష్కరణ ముందు ఎపి మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ తమర్భ నరసింగరావు,ఆలయ ధర్మకర్త కొట్టగుల్లి సింమాచలంనాయుడు,రమాదేవి దంపతులు,విగ్రహం దాతలు ఉప్పల వెంకటరత్నం,వైదేహి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి డాక్టర్ నరసింగరావు చేతుల మీదుగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విగ్రహాన్ని అవిష్కరింపజేసారు.స్వామి వారిని దర్శించుకోవ డానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రామం,శ్రీ మోదకొండమ్మఅమ్మవారి ఆలయం ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ విగ్రహ అవిష్కరణ కు సంబందించిన ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాడేరు పంచాయితీ ఉప సర్పంచ్ బూరెడ్డి రామునాయుడు,వైస్ ఎంపిపి గంగపూజారి శివకుమార్,ఆధ్యాత్మిక సేవా బృంధం సభ్యులు కొట్టగుల్లి రామారావు,కొట్టగుల్లి పోతురాజు,సిద్దినాతి కొండలరావు,కొట్టగుల్లి రమేష్‌నాయుడు ,బాలన్నమాస్టార్,నాగు,శివ,దేసేరి బాబురావు,అప్పన్నదొర,రాజుబాబు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.అనంతరం ఆలయం ఆవరణలో ఈ కార్యక్రమానికి హాజరైన భక్తులకుఅన్నసమరాధన కార్యక్రమం నిర్వహించి ప్రసాదాన్ని అందజేసారు.



# జనసేన పార్టీలో పలు చేరికలు



విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

శివాజీపాలెం జనసేన క్యాంప్ కార్యాలయంలో 23వ వార్డు నుంచి పలువురు యువకులు జనసేన పార్టీలో చేరారు. జనసేన నగర అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయ సాధన కు ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కనలక మురళి మోహన్, బైలపుడి హారి, మల్లేపూడి వెంకటేశ్, దడ్డ రము, పేడాడ లక్ష్మణ్, ఈసు పార్టీ లో చేరారు. ఈకార్యక్రమంలో జనసేన పెద్దలు సునీల్ నాయకులు వికాష్ రెడ్డి శ్రీధర్ ప్రసాద్ రఘు దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.విశాఖ నగర జనసేన అధ్యక్షులు వంశీకృష్ణ యాదవ్ ముఖ్య అనుచరుడు జనసేన నాయకులు శ్రీవికాస్ రెడ్డి జన్మదినోత్సవం సందర్భంగా వంశీకృష్ణ చేతుల మీదుగా కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

# 47వ వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన కె కె రాజు



విశాఖపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

విశాఖ ఉత్తర నియోజకవర్గం 47వ వార్డులో స్టాండింగ్ కమిటీ మెంబర్ కంటిపాము కామేశ్వరి ఆధ్వర్యంలో 1కోటి 25లోల 4వేలు రూపాయల వ్యయంతో పలు అభివృది పనులకు శంకుస్ధాపన చేసారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె రాజు పాల్గొని కొబ్బరికాయ కొట్టి శంకుస్ధాపన చేశారు సంజీవయ్య కాలనీ 2 లో 30లక్షల రూపయాల వ్యయంతో సామాజిక భవనం నిర్మాణంకు శంకుస్ధాపన చేశారు. సంజీవయ్య కోలాలని 2లో 30లక్షల రూపాయల వ్యయంతో సామాజిక భవనం నిర్మాణంకు శంకుస్ధాపన 18లక్షల 90వేలు రూపాయల వ్యయంతో యువ జన సంక్షేమ సేవా సంఘం సామాజిక భవనంపై ముదటి అంతస్తు నిర్మాణంకు, అంబేద్కర్ ఎస్టేట్ నుంచి పెద్ద కొత్తూరు గెడ్డ వరకు 18లక్షల 72వేలు రూపాయల వ్యయంతో జిఐ వాటర్ పైప్ లైన్ మార్చడం కోసం శంకుస్ధాపన బాపూజీ నగర్ నుంచి అరుంధతి నగర్ వరకు 67లక్షల 97వేల రూపాయలతో సీసీ రోడ్లు డ్రైన్లు నిర్మాణంకు శంకుస్ధాపన చేశారు. అనంతరం వార్డులో పర్యటించి స్థానికంగా ప్రజలను అడిగి సమస్యలు తెలుసుకొని వాటిని కూడా వెంటనే పరిస్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈకార్యక్రమంలో ఏఈ చాణుక్య కోఆప్షన్ సభ్యులు సేనాపతి అప్పారావు, జెసిఎస్ మండల కన్వీనర్ వసంతల అప్పారావు, 47వ వార్డు నాయకులు కోరిబల్లి విజయ్ సుకుమార్, గురువోజి,కృప రాఘవులు జగజీవన్, సురేష్, లక్ష్మణ్ రమేష్ చందు, నర్సింగ్, కనకరాజు,భోగి జయ,కుమార్ పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, Raju Lakshmi Kona W/O Aravind Dalaye R/O 5-24-2, Relli Colony, Mangalapalem, Kothavalasa, Vizianagaram, changing my name from Raju Lakshmi Kona to Leelavathi Dalaye W/O Aravind Dalaye henceforth being called as Leelavathi Dalaye for all purposes.

(Ro.No. 51221)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## దబ్బాపుట్టులో జనసెన పార్టీలో పలువురు చేరిక



పాడేరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

పాడేరు మండలం దబ్బాపుట్టు గ్రామస్తుల పిలుపు మేరకు ఆ గ్రామంలో సమావేశమైన జనసేనపార్టీ ఇన్‌చార్జ్ డా.వంపూరు గంగులయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో డా.గంగులయ్య మాట్లాడుతూ ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్నది మన గ్రామాల పరిస్థితి అస్తవ్యస్తంగా ఉన్నది. పాలక ప్రభుత్వ నాయకులు మీ గ్రామాల్లో ఓట్లకోసం వస్తే సగటు సామాన్య గిరిజనుడుగా ప్రశ్నించేతత్వం కలిగి ఉండాలన్నారు. దశాబ్దాల తరబడి మోసపుచ్చే విధానాలతో ఇవాళ గిరిజన ప్రాంతమంతట తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుందన్నారు. వైసీపీ ఇన్‌చార్జ్ మత్యరాస విశేశ్వర్రాజు ఎస్టీ కమిషన్‌లో సభ్యులుగా ఉన్నప్పుడే బోయవాల్మీకి తీర్మానం అసెంబ్లీలో లో ముఖ్యమంత్రి చేశారు. డిఎస్సీ కోసం గిరిజన నిరుద్యోగ యువత జీవో నెం.3ని కూడా ఇదే ప్రభుత్వ హయాంలో కోల్పోయాం మన నాయకులు అధికారంలో ఉన్నప్పుడే గిరిజన హక్కులు, చట్టాలు కోల్పోతుంటే రాబోవు ఎన్నికలకు ఏ నైతిక విలువలతో మళ్ళీ ఓటువేయండని అడుగుతారు. పదవుల కోసం ఎంతకైనా దిగజారతారు మన గిరిజన వైసీపీ నాయకులు వారి స్వలాభం కోసం గిరిజన జాతి నాశనం గిరిజనుల చేత తెలివిగా చేయించడం వైసీపీ కుతంత్ర రాజకీయాలకు నిదర్శనమన్నారు. ఇది కేవలం గిరిజన ప్రజలకు రాజకీయ చైతన్యం లేకపోవడమే వారి మోసాలకు ప్రధాన కారణమన్నారు. డబ్బపుట్టు గ్రామస్తులు జనసేనపార్టీ సిద్ధాంతాలు లక్ష్యాలు నచ్చి పార్టీలో చేరారు వారికి డా.గంగులయ్య పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సమావేశానికి చేరికలకు కృషి చేసిన పాడేరు జనసేన మండల నాయకులైన ముదిలి సుబ్బారావు, సుర్ల సుమన్ ప్రత్యేకంగా అభినందించారు. మజ్జి సత్యనారాయణ, సాలేబు అశోక్, జంగిడే రాజ్ కుమార్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## నేటి నుంచి విఘ్నేశ్వర ఆలయ ప్రతిష్ట కార్యక్రమాలు...

### అంగరంగ వైభవంగా ఏర్పాట్లు -తరలివస్తున్న భక్తులు -ముస్తాబైన ఆలయం



నక్కపల్లి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

అత్యంత ప్రతిష్టాత్మకంగా నక్కపల్లి పట్టణంలోని జాతీయ రహదారిని ఆనుకొని ఉన్న చేనేత కాలనీ వద్ద అందంగా తీర్చిదిద్దిన విఘ్నేశ్వర స్వామి ఆలయ ప్రతిష్ట ఘనంగా నిర్వహించేందుకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఆదివారం ప్రత్యేక పూజలు కార్యక్రమాలు మొదలుకొని 28వ తేదీ ఆలయ ప్రతిష్ట ధ్వజస్తంభ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో ప్రసిద్ధి చెందిన శిల్పకారులచే చెక్కించబడిన విగ్రహాలను ఆలయంలో ఏర్పాటు చేయనున్నారు. 25న ప్రత్యేక పూజలు మొదలుకొని ఉత్సవ మూర్తులు ఊరేగింపు అనంతరం ఈ ప్రతిష్ట కార్యక్రమం జరగనున్నది. ఇంత వైభవంగా తీర్చిదిద్దిన ఆలయాన్ని ప్రతిష్ట సందర్భంగా అంగరంగ వైభవంగా విద్యుత్ అలంకరణలతో ముస్తాబు చేశారు. ఇప్పటికే ప్రసిద్ధి చెందిన పురోహితులు ఆలయానికి చేరుకుంటున్నారు. చివరి రోజు 28న భారీ అన్న సమారాధన కార్యక్రమం ఆలయ కమిటీ ఏర్పాటు చేసింది. ఈ ప్రసిద్ధి చెందిన ఆలయ ప్రతిష్ట కార్యక్రమానికి రాష్ట్ర నలుమూలల నుంచి చేనేత కార్మికులకు చెందిన భక్తులు హాజరవుతున్నారు.

## గిరిజనేతరుల కబ్జాను అడ్డుకున్న గిరిజన ప్రజలు, ఉద్యోగులు

హుకుంపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



పేట మండల కేంద్రంలో అక్రమంగా రెండు అంతస్థుల బిల్డింగ్ కట్టుకున్న గిరిజనేతరాలు బుద్దిగా కొండమ్మ, వెలుగు కార్యాలయం భూమిని దర్జాగా కబ్జాలకు పాల్పడిందని వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావు తెలిపారు. శనివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గిరిజన నేతలు అయిన కొండమ్మ ఆగడాలు అడ్డు అదుపు లేకుండా గతంలో అధికారులను తప్పుదోవ పట్టించి తన మాయ మాటలతో భూకబ్జాలకు పాల్పడుతుండని ఇప్పుడు కూడా వెలుగు ఆఫీస్ పక్కన ఒక గిరిజనుని భూమిని లాక్కోవాలని ప్రయత్నిస్తుందని తెలిపారు. దీనితో ఆగ్రహించిన వెలుగు సిబ్బంది, గిరిజన సంఘం, ఆదివాసీ సేన నాయకులతో కలిసి కబ్జాలకు పాల్పడిన భూమిని రెవెన్యూశాఖ డిప్యూటీ తహశీల్దార్ కృష్ణా రావు, వీఆర్ఓ దనిసెని కొండబాబు, వెలుగు ఏపీఎం చిన్నారావులతో స్వాధీనం చేసుకుని వెలుగు డిపార్ట్ మెంటకు అప్పజెప్పారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి తాపలా కృష్ణారావు మాట్లాడుతూ బుద్ధిగా కొండమ్మ అక్రమణలను స్వాధీనం చేసుకుని వెలుగు డిపార్ట్మెంట్‌కు భూమిని అప్పజెప్పిన డిప్యూటీ తహశీల్దార్ కృష్ణా రావు, ఏపీ ఎం.జంపరంగి చిన్నారావు, వీఆర్ఓ దనిసెని కొండబాబులకు ధన్యవాదాలు తెలిపారు. మెరకచింత మాజీ సర్పంచ్ లక్ష్మణ్ రావు మాట్లాడుతూ బుద్ధిగా కొండమ్మ, 1/70 చట్టం, పీసా చట్టాలకు వ్యతిరేకంగా అక్రమంగా 20సెంట్లలో ఇల్లు, షాపులు కట్టుకుందని, ప్రభుత్వం ఆ ఇల్లు కూల్చాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గిరిజన హక్కులు చట్టాలు అమలుకు త్వరలో అక్రమ కట్టడం ఉన్న చోటనే టెంట్ వేసి దీక్షలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు, తడిగిరి వైస్ సర్పంచ్ కిల్లో రామారావు, ఆదివాసీ సేన నాయకులు చుంచు రాజు, రాజు, కొండబాబు, విజయ్, కోటిబాబు, అరుణ, నాగలక్ష్మి, కళావతి, వెలుగు, రెవెన్యూశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

### ఎగువ సోలాములు, దిగువ సోలాములు, బోదపుట్టు,

## సంపలు గ్రామాలలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ

పాడేరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం జాడపల్లి పంచాయితీలో తెలుగు దేశం పార్టీ ఉమ్మడి విశాఖ అధికార ప్రతినిధి కొట్టగుళ్ళి సుబ్బారావు ఆధ్వర్యంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ రాష్ట్ర నియోజక వర్గ అభివృద్ధి మన టీడీపీ, జనసేన గెలుపుతోనే సాధ్యం అవుతుంది అన్నారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం పాలనల్లో నిత్యావసర సరుకుల ధరలు పెంచి సామాన్యుడి పై భారం మోపిన ముఖ్యమంత్రి వైస్ జగన్ రెడ్డి అని కొట్టగుళ్లి సుబ్బారావు ఆవేదన వ్యక్తం చేశారు. క్రిస్టన్, సంక్షేమ కనులు, రంజాన్ తోఫా రద్దు చేసి సామాన్యులకి అందుబాటులో లేకుండా చేసిన పార్టీ వైసీపీ పార్టీని తామ ఓటుతో తగిన బుద్ది చెప్పి తెలుగుదేశం జనసేన ప్రభుత్వాని గెలిపించుకోవాలన్నారు. పాడేరు మండల మాజీ ఎంపీపీ వర్తన పిన్నయ్య దొర, టీడీపీ సీనియర్ నాయకులు కించె బాలయ్య దొర, బోయిని ఈశ్వర్ రావు, టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకుడు వినోద్ నాయుడు, పాంగి భాస్కర్, పాంగి శ్రీనివాస్, కించె సూర్యనారాయణ, కించె రమణ, పాంగి పార్వతికి మాడు బల్లు, పెద్దఒల్లు మహిళలు గ్రామ యువతి యువకులు పాల్గొన్నారు.

## గణబాబును మరోసారి గెలిపించుకుంటాం..



గాజువాక, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థుల జాబితా ఈరోజు విడుదల చేసిన సందర్భంగా తొలి జాబితాలోనే పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గణబాబు పేరుని మరోసారి ప్రకటించిన సందర్భంగా 62వ వార్డు తెదేపా అధ్యక్షులు మజ్జి మాలి నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలతో భారీ ఎత్తున గణబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. జరగబోయే సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజార్టీతో గణబాబును మరోసారి గెలిపించుకుంటామని మనోభావాన్ని పార్టీ నాయకులు వ్యక్తం చేశారు.

## అమృత్ భారత్ రైల్వే స్కీం కింద 554 స్టేషన్లు 1500 వంతెనలు

### అండర్ పాస్ రైల్వే బ్రిడ్జ్‌లు 26న అరుకు రైల్వే స్టేషన్ వర్చువల్‌గా ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభోత్సవం

పాడేరు, ఫిబ్రవరి24, ప్రభాతవార్త

పునర్నిర్మాణం అభివృద్ధి దేశానికి పునాదిరాయి, ప్రారంభోత్సవం, అంకితం వర్చువల్‌గా ప్రధానమంత్రి ప్రారబోత్సవం ఈ నెల 26 తేది సోమవారం చేయనున్నారని అరకు రైల్వే స్టేషన్ క్యాన్సల్టీటీవ్ కమిట్ సభ్యుడు రవికుమార్ పెనుమాక తెలిపారు. దేశ రాజధాని నుండి ప్రధానమంత్రి నరేంద్రమోదీ 554 రైల్వే స్టేషన్లు అమృత్ భారత్ స్టేషన్ స్కీం కింద 1500 వంతెనలు, అండర్‌పాస్‌పై రోడ్డు ద్వారా నరేంద్ర మోదీ ప్రధాన మంత్రి సమక్షంలో సమక్షంలో అశ్విని వైష్ణవ్ కేంద్ర రైల్వే మంత్రి కమ్యూనికేషన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రావుసాహెబ్ పాటిల్ దాన్వే ఎం.దర్శన జర్దోషా కేంద్ర రైల్వేలు అండ్ జౌళి శాఖ సహాయ మంత్రి కేంద్ర రైల్వే, బొగ్గు, గనుల శాఖ సహాయ మంత్రి ఈ నెల 26న సోమవారం ఉదయం 10.45గం.లు జరగనుందన్నారు.అరకు రైల్‌స్టేషన్‌లో వర్చువల్‌గా ప్రారంభిస్తారని రవికుమార్ పెనుమాక తెలిపారు. ఈ మేరకు తనకు ఆహ్వానం అందించారని తెలిపారు.

## గిరి ప్రదర్శనను ప్రారంభించిన ఎమ్మెల్యే గణేష్

నర్సీపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



నర్సీపట్నం మున్సిపాలిటీలో బలిఘట్టం శ్రీబ్రహ్మ లింగేశ్వర స్వామి దేవాలయం వద్ద శనివారం గిరి ప్రర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గణేష్ దంపతులు శివుడికి పూజలు చేసి గిరిప్రదక్షిణ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తుల కోరిక మేరకు గిరి ప్రదక్షిణ ఏర్పాటు చేశామన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ప్రసాదము పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోనేటి రామకృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ శెట్టి చిన్న, బలిఘట్టం 18వ వార్డు కౌన్సిలర్ గవిరెడ్డి స్వామి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ నాయకుల విగ్రహావిష్కరణలు



నర్సీపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

నర్సీపట్నం మున్సిపాలిటీలోని పెదబొడ్డేపల్లి సబ్ స్టేషన్ నుంచి నర్సీపట్నం వెంకటేశ్వరస్వామి ఆలయం వరకు నూతనంగా నిర్మించిన సుమారు 3కిలో మీటర్ల బైపాస్ రోడ్డును శనివారం నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇక్కడ ఏర్పాటు చేసిన వివిధ జాతీయ నాయకులను విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణంతో ట్రాఫిక్ సమస్య కొంత మేరకు తీరుతుందన్నారు. అహ్లాదకరమైన వాతావరణంలో ఈ రోడ్డు నిర్మాణం జరిగిందన్నారు. 13 మంది దేశ నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రోడ్డు విస్తరణలో అవాంతరాలను పరిష్కరించిన వార్డు కౌన్సిలర్ భేతిరెడ్డి రత్నం, విజయలను అభినందించారు. అనంతరం వారిని సన్మానించారు. ఈ సందర్భంగా చిన్నారులు ఆయా విగ్రహాల వేషధారణలో అలరించారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ తమరాన అప్పలనాయుడు, సచివాలయ కన్వీనర్ తమరాన శ్రీను, వైసిపి టౌన్ అధ్యక్షులు ఏకా శివ, సినీనటులు జోగినాయుడు, ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## మార్చి 9న లోక్ అదాలత్



నర్సీపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

మార్చి 9న జరిగే లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని నర్సిపటం సీనియర్ సివిల్ జడ్జి ఫట్టాన్ షియాజ్ ఖాన్ తెలిపారు. శనివారం పోలీస్ అధికారులు, న్యాయవాదులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. దీని వలన వారి విలువైన సమయం, డబ్బు అదా అవుతుందని చెప్పారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి మధుసూదనరావు మాట్లాడుతూ రాజీపడదగిన కేసుల్లో పోలీస్ అధికారులు, న్యాయవాదులు కక్షిదారులకు అవగాహన కలిపించాలన్నారు.

## రవీంద్ర భారతిలో సైన్స్ ఎక్స్‌పో కార్యక్రమం



నర్సీపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

నర్సీపట్నం రవీంద్రభారతి పాఠశాలలో సైన్స్ ఎక్స్‌పో సంబరాలు అంబరాన్ని అంటాయి. ముఖ్య అతిథిగా విచ్చేసిన మండల విద్యాశాఖ అధికారులు సిహెచ్. తలుపులు, జివిఎస్. నాగేంద్రలు మాట్లాడుతూ విజ్ఞాన శాస్త్రంలోని వివిధ అంశాలను నమూనాల, నివేదికల రూపంలో ప్రదర్శించడానికి ఒక వేదికను రవీంద్ర భారతి విద్యాసంస్థలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులలోని సృజనాత్మక శక్తిని వాక్పటిమను పరిశోధనలోని పదార్థాలు, సాధనాలు నమూనాల నేపథ్యంలో ద్వారా విజ్ఞాన శాస్త్ర పరిధిని అధ్యయనం చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. నర్సీపట్నం రూరల్ ఎస్సై సిహెచ్. భీమరాజు మాట్లాడుతూ ప్రాజెక్టుల పనిని ఇతరులతో పంచుకోవడం వల్ల ఆ భావనలపై అవగాహన పెరిగి తద్వారా మిగిలిన విద్యార్థులకు కూడా భాగస్వాములు కావాలన్న భావన కలుగుతుందన్నారు. పాఠశాలల చైర్మన్ ఎంఎస్. మణి మాట్లాడుతూ శోధన, ప్రయోగాలు, ప్రతి ఆకృతీకరణ విశ్లేషణ ద్వారా మరింతగా విజ్ఞాన శాస్త్రంలోని మెళకువలను తెలుసుకోవడం ద్వారా విద్యార్థుల అభివృద్ధి జరుగుతుందని, భవిషత్ కాలంలో విజ్ఞానశాస్త్రముదే అంతిమ విజయంగా ఉండే తరుణములో విద్యార్థులు మరింతగా రాణించి దేశ ప్రఖ్యాతిని ఇనుమడింపజేయాలనీ, విద్యార్థులను అభినందిస్తూ ఆశీర్వదిస్తున్నానని అన్నారు. నార్తాంధ్ర జోనల్ ఇంచార్జ్ ఎన్. వెంకటేష్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థి దశ నుండే విజ్ఞాన శాస్త్రంలోని మెలకువలను తెలుసుకుని రాణించడం ద్వారా భవిష్యత్తు అద్భుతంగా, అమోఘముగా ఉంటుందని తద్వారా దేశానికి కీర్తి ప్రతిష్టలు లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం జివిఎస్ఎన్. మూర్తి, సిహెచ్ ఆనందరావు, సతీష్, పాఠశాల ప్రిన్సిపల్ ఎ.అనిత, డిఐ చప్పా గోవిందు. ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు, నమూనాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

## ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా వాలంటీర్లు



అడ్డతీగల, ఫిబ్రవరి24, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలకు పారదర్శకంగా సేవలందిస్తూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా వాలంటీర్లు నిలుస్తున్నారని ఎమ్మెల్సీ అనంత బాబు ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. స్థానిక మండలం ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం నిర్వహించిన మండల స్థాయి వాలంటీర్లకు వందనం కార్యక్రమంలో సేవా మిత్ర, సేవ రత్న సేవా వజ్ర పురస్కారాలు పొందిన వాలంటీర్లకు సాలువా, సర్టిఫికెట్స్ మెడల్స్‌ను బహుకరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అనంతబాబు ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి వారి ఉద్దేశించి మాట్లాడుతూ పేదవాడికి కష్టం వస్తే వారి కుటుంబ సభ్యుల కన్నా ముందుగా వాలంటీర్లకు ఫోన్ చేస్తున్నారన్నారు. ఆ సమయంలో పేద కుటుంబాలను సొంత మనుషుల్లా భావిస్తూ అలుపెరగని సేవలు అందిస్తూ ఆ కుటుంబాలతో మమేకమవుతూ వారితో కుటుంబ సభ్యులుగా కలిసిపోతున్నారన్నారు. కోవిడ్ వంటి విపత్కర పరిస్థితులలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రతి ఇంటికి వెళ్లి సేవలందించారని కొనియాడారు. కోవిడ్ సమయంలో వారు అందించిన సేవలు వెలకట్ట లేనివన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న ప్రతి పథకాన్ని ప్రతి కుటుంబానికి అందేలా పనిచేస్తున్నారని ఇంతటి అంకితభావంతో పనిచేస్తున్న వాలంటీర్లను అవార్డులతో గౌరవించి సన్మానించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొడ్డపాటి రాఘవ, జడ్పిటిసి మద్దాల వీర్రాజు, అడ్డతీగల పంచాయతీ సర్పంచ్ పప్పుల చిట్టెమ్మ, అడ్డతీగల ఎంపీడీవో ఎం.విజయ రంగారావు, వైస్ ఎంపీపీ ఫకీరయ్య, అడ్డతీగల పంచాయితీ వైస్ ప్రెసిడెంట్ ముప్పనశెట్టి శ్రీనివాస్, కోటి కోటేశ్వరరావు, దాకమూరి శ్రీను, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే యువతకు బంగారు భవిష్యత్

### -టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే 20 లక్షల ఉద్యోగాలు -యువతకు నెలకు 3000 నిరుద్యోగ భృతి -రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్

మునగపాక, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో యువతకు బంగారు భవిష్యత్తు ఉంటుందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్య దర్శి చింతకాయల విజయ్ అన్నారు. మునగపాక మండల తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నియోజక వర్గ తెలుగు యువత అధ్యక్షులు పెంటకోట విజయ్ అధ్యక్షతన యువత మేలుకో అను కార్యక్రమంలో భాగంగా నా మొదటి ఓటు చంద్రబాబు నాయుడుకి అనునినాదంతో కార్యక్రమం యలమంచిలి నియోజకవర్గంలో చేపడుతున్న సందర్భంగా పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చింతకాయలు విజయ్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి దించేందుకు ప్రతి ఒక్క యువత నడుంబిగించి ముందుకు సాగాలని, రాబోయే ఎన్నికలలో ప్రతి గ్రామంలో యువతను జాగ్రత్తలు చేసి మొదటి ఓటును చంద్రబాబునాయుడుకే వేసే విధంగా ప్రతి ఒక్కరు కృషిచేసి, చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా చూసే విధంగా మరియు తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడం కోసం పనిచేయాలని కోరారు. జగన్‌మోహన్ రెడ్డి ప్రభుత్వం యువతీ యువకులను మోసం చేసిందని, చదువుతున్న విద్యార్థులకు మరో చదువుకున్న విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమైందని, చదువుకున్న ప్రతి విద్యార్థికి అమ్మఒడి అని చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత చాలా ఆంక్షలు విధించి విద్యార్థులకు అన్యాయం చేశారని అన్నారు. నిరుద్యోగ క్యాలెండర్‌ను ప్రతి సంవత్సరం విడుదల చేస్తానని చెప్పి, ఇప్పుడు కల్లులపల్లి కబుర్లు చెబుతున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్లో ఉన్న రోడ్లపై వెళ్లాలంటే ప్రాణాలకి తెగించి వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు.టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే యువతకు 20 లక్షలు ఉద్యోగాలు కల్పిస్తారని, నిరుద్యోగులకు 3000 నిరుద్యోగ భృతి అందిస్తారని, ఈ యువత మేలుకో కార్యక్రమం ప్రతీ కళాశాలలకు తీసుకెళ్లి ప్రతి విద్యార్థికి వివరించి వారి మొదటి ఓటును తెలుగుదేశం పార్టీ,జనసేన పార్టీ కూటమికి వచ్చే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి సాయికృష్ణ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో ప్రతి కళాశాలలో నా మొదటి ఓటు చంద్రబాబునాయుడుకు అను కార్యక్రమం ప్రతిరోజు కొనసాగుతుంది



అని,తెలుగు యువత సభ్యులు, ఐటీడీపీ సభ్యులు, టిఎన్ఎస్ఎఫ్ సభ్యులు కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాసరావు, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు గోన్నాబత్తుల శేషు, నియోజవర్గ ఐటీడీపీ ఇన్‌చార్జ్ పతివాడ చిన్నమనాయుడు, యలమంచిలి పట్టణ కౌన్సిలర్ మజ్జి రామకృష్ణ, మండల తెలుగు యువత అధ్యక్షులు ఉల్లింగల సంతోష్, మండల ఐటిడిపి ఇంఛార్జి శరగడం యోగి నాగేశ్వరరావు, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు పుర్రె రాజు, మునగపాక గ్రామ శాఖ అధ్యక్షులు దాడి శివ,దొడ్డి రమేష్, కాండ్రేగుల పరదేశిరావు, ధూళి నూకరాజు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, తెలుగు యువత సభ్యులు, ఐటిడిపి సభ్యులు, టీఎన్ఎస్ఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తడి పొడి చెత్త బకెట్లను సద్వినియోగం చేసుకోవాలి

### పంచాయితీ సర్పంచ్ ఉషశ్రీ ప్రసాద్ -పేట పంచాయితీ వాసులకు తడి పొడి చెత్త బకెట్ల పంపిణీ

పాయకరావుపేట, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



ఇంట్లో అస్తవ్యస్తంగా పేరుకుపోయిన చెత్తను ఒక చోట భద్రపరుచుకునేందుకు వీలుగా అందజేసే తడి, పొడి చెత్త బకెట్ల సదుపాయాన్ని పట్టణ వాసులు సద్వినియోగం చేసుకోవాలని పంచాయితీ సర్పంచ్ గారా ఉషశ్రీ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పంచాయితీ కార్య నిర్వహణ అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ ఉషశ్రీ ప్రసాద్, ఉప సర్పంచ్ జనతా శ్రీనివాసరావు సహా పంచాయితీ పాలకవర్గ సభ్యులు పట్టణ వాసులకు తడి, పొడి చెత్త బకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ వార్డు సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్ వ్రాత పరీక్షకు పటిష్ట బందోబస్తు

### విశాఖ నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

ఏపీపీఎస్సీ ఆధ్వర్యంలో నేడు జరిగే గ్రూప్-2 స్క్రీనింగ్ టెస్ట్ వ్రాత పరీక్షకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్టు అడిషనల్ డిజిపి, విశాఖ నగర పోలీస్ఏ కమిషనర్ రవిశంకర్ ప్రకటనలో పేర్కొన్నారు. గ్రూప్-2 పరీక్ష నేపథ్యంలో 400 మంది పోలీస్ అధికారులు, సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. నగర వ్యాప్తంగా ఉన్న 105 పరీక్ష కేంద్రాల పర్యవేక్షణకు రూట్ మొబైళ్ళు, స్ట్రాంగ్ రూమ్ వద్దా, కలెక్టరేట్ వద్ద ఆర్ముడ్ సిబ్బందితో గార్డులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వ్రాత పరీక్ష రాసే అభ్యర్థులు ఉదయం 9గం.కు పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలన్నారు. పరీక్ష పూర్తయ్యేంతవరకు పరీక్షా కేంద్రం నుండి అభ్యర్థులు బయటకు వెళ్ళుటకు అనుమతించరని పేర్కొన్నారు. ఇది గమనించి అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకొని ముందుగా రావలెనని స్పష్టం చేశారు. అభ్యర్థులు వెంట తెచ్చుకునే విలువైన సామాన్లు వారే సొంతంగా భద్రపరచుకోవాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్‌లో సూచించే నియమ నిబంధనలు పాటించాలన్నారు.సెల్‌ఫోన్‌లు, క్యాలిక్యులేటర్లు, బ్లూటూత్, స్మార్ట్ వాచీలు మొదలైన ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు పరీక్షా కేంద్రాలలోకి అనుమతించబడవని పేర్కొన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద జిరాక్స్, ఇంటర్నెట్ షాపులు మూసి వేయవలెను. 144 సెక్షన్ అమల్లో ఉన్నందున, పరీక్షా కేంద్రాల వద్ద ప్రజలు గుమిగూడడం నిషేధమని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి సమస్యలు ఉన్నా డయల్ 112 లేదా 9493336633 పోలీస్ వాట్సప్ ఫోన్ నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు.

### అభ్యర్థులకు ముఖ్య గమనిక....

పరీక్షా కేంద్రానికి హాల్ టికెట్, ఒరిజినల్ గవర్నమెంట్ అప్రూవ్డ్ ఐడి కార్డ్‌తో మాత్రమే అనుమతించబడునని కే.ఫక్కీరప్ప కాగినెల్లి పేర్కొన్నారు. మంచినీటి సదుపాయం ఆయా పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేయడం జరిగిందనీ, బ్యాగులు, మొబైల్ ఫోన్స్, ఇతర ఏ ఎలక్ట్రానిక్ పరికరాలు, క్యాలిక్యులేటర్లు కానీ పరీక్షా కేంద్రాల్లోనికి అనుమతించబడవని తెలిపారు. వాటికి పూర్తి బాధ్యత అభ్యర్థులదని తెలియజేయుచున్నామన్నారు. అభ్యర్థులు ఎటువంటి మాల్ ప్రాక్టీసెస్‌కి, చెడు ప్రవర్తనకు పాల్పడితే, ఏపీ పబ్లిక్ ఎగ్జామినేషన్స్ (ప్రివెన్షన్ ఆఫ్ మాల్ ప్రాక్టీస్ అండ్ అన్ ఫెయిర్ మీన్స్) యాక్ట్, 1997 చట్టం ప్రకారం కఠినమైన చర్యలు తీసుకోబడతాయని సీపీ ఆదేశాలతో జాయింట్ సీపీ కే.ఫక్కీరప్ప కాగినెల్లి తెలిపారు.

## అవగాహనతో బ్రెస్ట్ క్యాన్సర్‌ను పూర్తిగా నియంత్రించవచ్చు

### కంప్లీట్ గైడ్ టు బ్రెస్ట్ హెల్త్ పుస్తకావిష్కరణలో సీపీ రవిశంకర్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్, మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమని నగర పోలీస్ కమిషనర్ డా.ఏ.రవిశంకర్ అన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ వాల్తేర్ సహకారంతో శుక్రవారం బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సుమారు 300 మందికి పైగా సిటీపోలీస్ మహిళా సిబ్బంది వారి మహిళా కుటుంబ సభ్యులు ఉత్సంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ రవిశంకర్ మాట్లాడుతూ గతంలో ఆరోగ్య భద్రతలో పనిచేసిన అనుభవం వలన పోలీసుశాఖలో కానిస్టేబుల్స్, సబ్ ఇన్స్పెక్టర్స్‌తో పాటు అనేక మంది క్యాన్సర్ల బారిన పడుతున్నారని, అలాగే తన దగ్గర విధులు నిర్వహించే పలువురకు, వారి బంధువులు సరైన సమయంలో క్యాన్సర్లను గుర్తించక వాటి భారిన పడడం జరిగిందన్నారు. పోలీసు శాఖలో అందరూ విద్యావంతులు అయి ఉండి కూడా ఈ క్యాన్సర్లను పూర్తిగా నివారించలేకపోతున్నామన్నారు. కాబట్టి వీటిపై క్రమం తప్పకుండా అవగాహన కలిగిస్తే వాటిని పూర్తిగా నియంత్రించవచ్చు అనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం రోటరీ క్లబ్ ఆఫ్ వాల్తేర్ సహకారం తో చేపట్టడం జరిగిందన్నారు. ప్లాస్టిక్ సర్జన్ డా.సుమిత శంకర్, ప్రత్యేక చొరవతో ప్రత్యేకంగా బ్రెస్ట్ క్యాన్సర్ స్క్రీనింగ్, మానసిక ఆరోగ్యం ఎంతో ముఖ్యమని గుర్తించి మెంటల్ హెల్త్ అవేర్నేస్ కూడా నిపుణులైన వైద్యులచే ఇవ్వడం జరుగుతున్నదని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా.సుమిత శంకర్ ప్రముఖ ప్లాస్టిక్, మైక్రోసర్జన్, అమేజ్ మెడ్‌స్పా ఎండి తన ప్రసంగంతో ప్రేక్షకులకు పూర్తి అవగాహన కల్పించారు. డాక్టర్ సుమిత శంకర్ బ్రెస్ట్ క్యాన్సర్‌ను ఎదుర్కోవడంలో ముందస్తు స్క్రీనింగ్, నివారణ ఆవశ్యకతను తెలిపారు. ఈ బ్రెస్ట్ క్యాన్సర్‌ను ముందుగా గుర్తించడం అనగా స్టేజ్ వన్, స్టేజ్ టు సమయంలో గుర్తించిన వారిలో సుమారుగా 90శాతం మనుగడ రేటు ఉంటుందని అదేవిధంగా స్టేజ్ ఫోర్లో గుర్తించడం వలన కేవలం 21 శాతం మాత్రమే మనుగడ రేటు ఉంటుందని తెలిపారు. డా.సుమిత శంకర్ తన అపారమైన అనుభవం ద్వారా బ్రెస్ట్ క్యాన్సర్ ముందుగా గుర్తించి దానిని అరికట్టి ప్రతి మహిళ ఆనందమైన జీవితం గడపాలని ప్రేక్షకులందరికీ అవగాహన కల్పించారు. కొన్ని యధార్థ ఘటనలను ప్రేక్షకుల ముందు ఉంచడం ద్వారా ఆమె స్పీచ్ ఆద్యంతం అందరినీ మంత్రముగ్ధులను చేసింది. పోలీసులలో ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఈ స్క్రీన్ టెస్ట్‌ను చేసుకోవాలని దానికి ప్రభుత్వం పోలీస్ అధికారులు ఆరోగ్యశ్రీ, ఆరోగ్య భద్రత ద్వారా అవకాశం కల్పించాలని తెలిపారు. ఈ విషయంపై మరింత అవగాహన కల్పించడం కొరకు డా.సుమిత శంకర్ తన అపారమైన అనుభవం తన వృత్తిలో తనకు ఎదురైన అన్ని రకాల కేసులను దృష్టిలో ఉంచుకొని ఒక పుస్తకాన్ని కంప్లీట్ గైడ్ టు బ్రెస్ట్ హెల్త్ ఇంగ్లీషులో రిలీజ్ చేశారు. సీపీ రవిశంకర్ ఈ పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాల పోలీసులుకు తెలుగులోకి అనువదించి, పంపిణీ చేయడానికి ప్రయ్నిస్తున్నారని ప్రకటించారు. శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డా.సునీతా శంకర్, పలు వైద్యులు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు. ప్రేక్షకులని ఉద్దేశించి డా.రజినీప్రియ బ్రెస్ట్ క్యాన్సర్ నివారణలో తీసుకోవాల్సిన ముందస్తు చర్యలు సూచించారు. అలాగే డా.లేనోరా ప్రేక్షకులకు స్ట్రెస్ మేనేజ్‌మెంట్ మీద తగు సూచనలు సలహాలు అందించారు.

## 3 నుంచి పల్స్ పోలియో కార్యక్రమం



పీఎం పాలెం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త

వైల్డ్ పోలియో వైరస్ చివరి కేసు 2011లో నివేదించబడినప్పటి నుండి భారతదేశం 12సం.కు పైగా ఒక్క పోలియో కేసు కూడా లేకుండా పూర్తి చేసిందని 27 మార్చి 2014 న భారతదేశం పోలియో రహిత దేశంగా ధృవీకరణ పత్రాన్ని అందుకుందని అయితే మన పొరుగు దేశాలలో ఉన్న పోలియో కేసులు దేశానికీ దిగుమతి అయ్యే ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకొని పోలియో రహిత స్థితిని కొనసాగించడానికి, భారత ప్రభుత్వ సిఫార్సు ప్రకారం, 2024 సంవత్సరానికి 3వ మార్చి 2024న 0 నుండి 5సం.ల వయస్సు వరకు బై-వాలెంట్ పోలియో వ్యాక్సిన్‌తో జాతీయ రోగనిరోధకత దినోత్సవాన్ని నిర్వహించాలని సూచించబడింది. విశాఖపట్నం జిల్లాలో 0-5సం. పిల్లలు మొత్తం 2,08,163 లక్ష్యంగా నిర్దేశించబడినది. వీరికి 3న ఉదయం 7గం.ల నుండి సాయంత్రం 5గం.ల వరకు జిల్లా మొత్తంగా 1002 బూత్‌లు ద్వారా పోలియో చుక్కలు అందించేటట్టు ఏర్పాటు చేయబడినాయి. ఈ బూత్‌లు కాకుండా, 74 మొబైల్ బృందాలు, 32 ట్రాన్సిట్ బృందాలు ద్వారా కూడా ప్రయాణాలలో వున్న చిన్నారులకు కూడా పోలియో చుక్కలు అందించేందుకు ఏర్పాటు చేయబడ్డాయి. జిల్లాలో గల సుమారు 6,51,702 గృహాలను 4, 5న 2004 బృందాలుగా ఏర్పడి ప్రతి గృహమును దర్శించి అప్పటి వరకు ఏ కారణం చేతనయినా పోలియో చుక్కలు తీసుకొని చిన్నారులకు అక్కడే పోలియో చుక్కలు అందజేస్తారు. మన జిల్లా కొరకు 2,65,820 డోసుల పోలియో టీకాలు అందుబాటులో వున్నాయి. ప్రతి ఒక్క చిన్నారి తలిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలియో రహిత సమాజాన్ని భావితరాలకు అందించాలని విశాఖ కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ డా.ఏ. మల్లిఖార్జున పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భాగంగా 24న సంబంధిత జిల్లా ప్రభుత్వ విభాగ అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో అంతరాయం లేని విద్యుత్ సరఫరా జిల్లాలో కొనసాగేట్టు తగిన ముందస్తు చర్యలు చేపట్టాలని విద్యుత్ శాఖకు, ప్రయాణాలలో ఉన్న చిన్నారులకు పోలియో చుక్కలు అందేట్టు తగిన ఏర్పాట్లు, అందుబాటులో ఉన్న ప్రసార సాధనాల ద్వారా సమాచారం ప్రయాణికులకు చేరేట్టు తగిన చర్యలు చేపట్టాలని రైల్వే, రోడ్డు రవాణా శాఖ అధికారులను కోరారు. విశాఖ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.పి.జగదీశ్వరరావు, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి డా.ఎస్.జీవనరాణి, డా.బి. ఉమావతి, ఎంపిహెచ్ఇఓ బి.నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

## బిఎస్పీ నర్సీపట్నం నియోజకవర్గ మేనిఫెస్టో విడుదల

నర్సీపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త



నర్సీపట్నం నియోజకవర్గ బీఎస్పీ మేనిఫెస్టోను ఆ పార్టీ అభ్యర్థి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొట్టా నాగరాజు శనివారం పార్టీ కార్యాలయంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నర్సీపట్నం నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ఏరియా ఆసుపత్రిను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిగా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఎస్సీ ఎస్టీల పంచాయితీలు ఏర్పాటు నాన్ షెడ్యూల్ ఏరియాను షెడ్యూల్ ఏరియాలో చేర్చటం, నిరుద్యోగ సమస్య తీర్చడం, పేదల సాగులో ఉన్న భూములకు రక్షణ రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు. నర్సీపట్నంలో పారిశ్రామిక కేంద్రం, మహిళా డిగ్రీ కళాశాల, అంబేద్కర్ భవనం నిర్మాణం తదితర అభివృద్ధి కార్యక్రమాలు చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వాడపల్లి సంజీవ్, కన్వీనర్ కొల్లి గంగాధర, నియోజవర్గం ఉపాధ్యక్షులు సిహెచ్. అప్పలనాయుడు. యువ నాయకుడు సూరిబాబు, సూకరాజు గంగరాజు జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

emtpy file:Layout 1 1/1/02 6:54 AM Page 1



# హైస్కూల్‌లో ఆకస్మికంగా తనిఖీ చేసిన రాష్ట్రష నోడల్ అధికారి



వీరఘట్టం, పిబ్రవరి 24 ప్రభాతవార్త

స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌ను రాష్ట్ర ఎల్ఐపి నోడల్ అధికారిణి కల్పన శైల శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆమె తనిఖీలలో భాగంగా పాఠశాలలో చదువుతున్న 6, 7, 8 తరగతుల విద్యార్థులతో ముచ్చటించి వారి యొక్క ఎల్ఐపి నోటు పుస్తకాలను మరియు ఉపాధ్యాయుల యొక్క ఎల్ఐపి లెసన్ ప్లాన్‌లను స్వయంగా తనిఖీ చేసారు. ఇందులో భాగంగా ఎల్ఐపి రికార్డులను పరిశీలించారు. ఈ పరిశీలనలో ఉపాధ్యాయులకు మరియు విద్యార్థులకు తగు సూచనలు, సలహాలు వ్యక్తపర్చి పాఠశాల పనితీరును చూసి సంతృప్తివ్యక్తం చేశారు. ఎల్ఐపి కార్యరకమంలో భాగంగా ఈలక్ష అనే యాప్‌ను ఉపాధ్యాయ మిత్రులందరికీ కూడా ఇన్‌స్టాల్ చేసి దానిని ఉపయోగించవల్సిందిగా సూచించారు. ఉపాధ్యాయులు మరియు పాఠశాల పనితీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సొంబుర తదితరులు ఉన్నారు.

# రవీంద్రభారతిలో ఘనంగా సైన్స్ ఎక్స్‌పో

ఆముదాలవలస, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



స్థానిక రవీంద్రభారతి పాఠశాలలో సైన్స్ ఎక్స్‌పో సంబరాలు అంబరాన్ని తాకిన రీతిలో యాజమాన్యం నిర్వహించింది. విజ్ఞాన శాస్త్రంలోని వివిధ అంశాలను నమూనాలను, నివేదికల రూపంలో ప్రదర్శించడానికి ఒక వేదికను రవీంద్ర భారతి విద్యాసంస్థలు ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులలోని సృజనాత్మక శక్తిని వాక్పటిమను పరిశోధనలోని పదార్థాలు, సాధనాలు నమూనాల నేపథ్యంలో ద్వారా విజ్ఞానశాస్త్ర పరిధిని అధ్యయనం చేయడానికి అవకాశం ఉంటుందని ముఖ్యఅతిథిగా విచ్చేసిన కె.విజయలక్ష్మి అన్నారు. ప్రాజెక్టుల పనిని ఇతరులతో పంచుకోవడం వల్ల ఆ భావనలపై అవగాహన పెరిగి తద్వారా మిగిలిన విద్యార్థులకు కూడా భాగస్వాములు కావాలన్న భావన కలుగుతుందని గౌరవ అతిథిగా విచ్చేసిన కె.అప్పలనాయుడు, కె.లలిత అన్నారు. శోధన, ప్రయోగాలు, ప్రతి ఆకృతీకరణ విశ్లేషణ ద్వారా మరింతగా విజ్ఞాన శాస్త్రంలోని మెళకువలను తెలుసుకోవడం ద్వారా విద్యార్థుల అభివృద్ధి జరుగుతుందని, భవిష్యత్తు కాలంలో విజ్ఞాన శాస్త్రందే అంతిమ విజయంగా ఉండే తరుణంలో విద్యార్థులు మరింతగా రాణించి దేశ ప్రఖ్యాతిని ఇనుమడింపజేయాలని, విద్యార్థులను అభినందిస్తూ ఆశీర్వదిస్తున్నానని పాఠశాలల చైర్మన్ ఎంఎస్ మణి అన్నారు. నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థి దశ నుండే విజ్ఞాన శాస్త్రంలోని మెలకువలను తెలుసుకుని రాణించడం ద్వారా భవిష్యత్తు అద్భుతంగా, అమోఘంగా ఉంటుందని తద్వారా దేశానికి కీర్తిప్రతిష్టలు లభిస్తాయని ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జ్ ఎస్.వెంకటేష్ అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం.టినేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యారుథల తల్లిదండ్రులు పాల్గొన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టులు, నమూనాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి.

# చెక్కును అందజేసిన ఎమ్మెల్యే కళావతి



వీరఘట్టం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

వీరఘట్టం మండలంలోని బిటివాడ గ్రామానికి చెందిన సొంటేన రామినాయుడు కుమారుడు నరసింహారావుకు ఎమ్మెల్యే విశ్వాస రాయి కళావతి శనివారం వండువ గ్రామంలోని తన క్యాంపు కార్యాలయంలో చెక్కును అందజేశారు. నరసింహారావు జరిగిన ప్రమాదంలో తలకు బలమైన దెబ్బ తగలడంతో వైద్యం పొందుతూ మృతి చెందాడు. సొంటేన నరసింహారావు తల్లి సొటేన చిన్నమ్మి వారి పేరున ముఖ్యమంత్రి వారి సహాయనిధి నుంచి వైద్యం నిమిత్తం ఖర్చు అయిన 40వేల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సొంటేన చిన్నమ్మి వారి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కళావతికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు వైశ్యరాజు గోవిందరావు, ఇతర గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సర్కారీ వైద్యం సామాన్యులకు అందుబాటులోకి...

## స్వర్గీయ కిల్లి వెంకట అప్పలనాయుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవంలో పాల్గొన్న స్పీకర్ తమ్మినేని సీతారాం

ఆముదాలవలస(సరుబుజ్జిలి), ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



సామాన్య ప్రజానీకానికి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు రావడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ధృడ సంకల్పమని ఆంధ్రపదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. శనివారం సరుబుజ్జిలి మండలం పురుషోత్తపురం గ్రామంలో సుమారు 2 కోట్ల 30 లక్షల నిధులతో స్వర్గీయ కిల్లి వెంకట అప్పలనాయుడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ ఆసుపత్రి భవనానికి ఎకరం భూమిని సరుబుజ్జిలి ఎంపీపీ కెవిజి సత్యన్నారాయణ వితరణ చేశారు. కనుక స్థలదాత తండ్రి పేరుతో ఆసుపత్రి భవనాన్ని నిర్మించారు. సరుబుజ్జిలి మండలానికి సంబంధించి ప్రస్తుతం ఒక ఆరోగ్య కేంద్రం ఉంది. జనాభా రీత్యా మరొక ఆరోగ్య కేంద్రం అవసరం ఉందని గుర్తించి స్పీకర్ తమ్మినేని సీతారాం చొరవతో పురుషోత్తపురంలో శంకుస్థాపన చేసి త్వరితగతిన పనులు పూర్తి చేసి నేడు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య, వైద్య, రాష్ట్ర ప్రభుత్వానికి రెండు కళ్ల లాంటివని స్పష్టం చేశారు. సర్కారీ వైద్య సేవలు సామాన్య ప్రజానీకానికి విరివిగా అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందడుగు వేస్తుందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆలోచనలకు, ఆశయాలకు అనుగుణంగా వైద్య సిబ్బంది ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ వైపు అడుగులు వేయాల్సిందేనని అన్నారు. ఆముదాలవలస నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి ప్రభుత్వ వైద్య సేవలు అందుబాటులోకి తీసుకు రావడమే తన సంకల్పం అన్నారు. ఇప్పటికి దాదాపుగా ప్రతి గ్రామంలోనూ వైఎస్సార్ హెల్త్ విలేజ్ క్లీనిక్‌లు ఏర్పాటు చేశామన్నారు. ఆరోగ్య ఆముదాలవలస నిర్మాణమే తన అభిమతమన్నారు. విద్యపరంగా పలు విద్యా సంస్థలను ఇప్పటికే ఆముదాలవలసలో ఏర్పాటయ్యాయన్నారు. ప్రభుత్వ వైద్యరంగం అముదాలవలస నియోజకవర్గంలో విస్తృతమైన సేవలు అందుబాటులోకి తీసుకు వచ్చేందుకు సాయశక్తులా కృషి చేస్తానని స్పీకర్ తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. ముందుగా సుమారు 75 లక్షల నిధులతో జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి మంచినీటి కొళాయి కార్యక్రమంలో భాగంగా మంచినీటి ట్యాంక్‌ని స్పీకర్ తమ్మినేని సీతారాం చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన విభాగ ప్రధానతమ్మినేని చిరంజీవినాగ్, స్థానిక నాయకులు ఎంపీపీ కెవిజి సత్యన్నారాయణ, జెడ్పీటీసీ సురవరపు నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ శివానందబాబు, పిఎసిఎస్ అధ్యక్షులు కొవిలాపు చంద్రశేఖర్, జిల్లా బిసి సెల్ డైరెక్టర్ మూడడ్ల రమణ, మండల మహిళా అధ్యక్షురాలు బొడ్డేపల్లి చామంతమ్మ, స్థానిక నాయకులు కిల్లి రామ్మోహన్‌రావు, కిల్లి వెంకటేష్, గున్న నరసింహమూర్తి, ఉపసర్పంచ్ పైడి నరసింహప్పారావు, వైఎస్సార్ పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు మోటివేషన్ తరగతులు

## పరీక్ష సామాగ్రి అందజేత

పాతపట్నం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

పాతపట్నం మండలం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల లాబర ప్రధానోపాధ్యాయులు పి.సూర్యనారాయణ అధ్యక్షతన పాతపట్నంకు చెందిన రామరాజు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా జరిగింది. 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన పరీక్షా సామాగ్రి ట్రస్ట్ తరపున అందజేశారు. ముఖ్యఅతిథిగా బందన శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పరీక్ష భయం వీడి మనో నిర్బరంతో చదివితే ఉన్నత శిఖరాల అధిరోహించవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం.వెంకటరావు, పి.నారాయణరావు, టి.ప్రసాదరావు, ఓ.ఆనందరావు, కైలాసరావు, సిహెచ్.నందీశ్వరరావు, వి.భాస్కరరావు, పి.కన్నయ్య, సిహెచ్.సింహాచలం, విద్యార్థులు పాల్గొన్నారు.

# సూర్యనారాయణస్వామిని దర్శించుకున్న డాక్టర్ బొత్స ఝాన్సీలక్ష్మి

అరసవిల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



అరసవిల్లి శ్రీశ్రీశ్రీ సూర్యనారాయణస్వామి వారి దేవస్థానంలో మాఘపౌర్ణమి సందర్భంగా ప్రత్యక్ష దైవం, ఆరోగ్య ప్రదాత సూర్యనారాయణస్వామిని విజయనగరం పూర్వ లోక్‌సభ సభ్యులు, విశాఖ వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ సమన్వయకర్త డాక్టర్ బొత్స ఝాన్సీలక్ష్మి, బొత్స హేమలతమ్మలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ అర్చకులు, దేవస్థానం కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు.

# ఎట్టకేలకు విడుదలైన తెలుగుదేశం-జనసేన కూటమి జాబితా



శ్రీకాకుళం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి

ఎట్టకేలకు తెలుగుదేశం-జనసేన కూటమి జాబితా విడుదలైంది. ఆ యా పార్టీల సారథులు చంద్రబాబు నాయుడు-పవన్ కళ్యాణ్ శనివారం సంయుక్తంగా అభ్యర్థుల జాబితాను ప్రకటించారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో పది శాసనసభా నియోజకవర్గాలుండగా తొలి జాబితాలో కేవలం నాలుగు నియోజకవర్గాల అభ్యర్థులను మాత్రమే ప్రకటించి మిగిలిన ఆరు నియోజకవర్గాల్లో అభ్యర్థుల పేర్లను పెండింగ్‌లో ఉంచారు. ఇచ్ఛాపురం నియోజకవర్గం నుంచి బెందాళం అశోక్ (టీడీపీ), టెక్కలి నియోజకవర్గం నుంచి కింజరాపు అచ్చెన్నాయుడు (టీడీపీ), ఆమదాలవలస నియోజకవర్గం నుంచి కూన రవికుమార్ (టీడీపీ), రాజాం నియోజకవర్గం నుంచి కోండ్రు మురళి (టీడీపీ) పేర్లను ఖరారు చేశారు. ఇక మిగిలిన ఆరు నియోజకవర్గాలు పాతపట్నం, పాలకొండ, నరసన్నపేట, శ్రీకాకుళం, పలాస, ఎచ్చెర్ల అభ్యర్థులను మలి జాబితాలో ప్రకటించే అవకాశం ఉంది. కాగా తొలి జాబితాలో ప్రకటించిన అభ్యర్థులు టీడీపీకి చెందిన వారే అవడం, జనసేనకు ఇంకా ఏ నియోజకవర్గం కేటాయించకపోవడం గమనార్హం.

## మలి జాబితాలో ఎవరి పేర్లు ఉంటాయో..!

తెలుగుదేశం-జనసేన కూటమి శనివారం అధికారికంగా ప్రకటించిన తర్వాత సర్వత్రా ఆసక్తి నెలకొంది. రాజకీయ వర్గాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. మలి జాబితాలో జనసేనకు స్థానం లభిస్తుందా లేదా అని, ఒకవేళ లభిస్తే ఏ నియోజకవర్గం నుంచి అభ్యర్థి ఎవరవుతారనే దానిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. శనివారం ప్రకటించిన తొలి జాబితాపై ఇప్పటి వరకూ ఎక్కడా ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తమవలేదు..అయితే, పాతపట్నం నియోజకవర్గంలో కలమట వెంకటరావు-మామిడి గోవిందరావుల మధ్య, పాలకొండ నియోజకవర్గంలో నిమ్మక జయకృష్ణ-పడాల భూదేవి మధ్య, నరసన్నపేట నియోజకవర్గంలో బగ్గు రమణమూర్తి-బగ్గు శ్రీనివాసరావుల మధ్య, శ్రీకాకుళం నియోజకవర్గంలో గుండ లక్ష్మీదేవి-గొండు శంకర్‌ల మధ్య, ఎచ్చెర్లలో కిమిడి కళా వెంకట్రావు-కలిశెట్టి అప్పలనాయుడు మధ్య అభ్యర్థిత్వంపై తీవ్ర పోటీ నెలకొంది. ఈ నియోజకవర్గాలో అభ్యర్థిత్వం కోటీ పోటీ పడుతున్నదీ, తీవ్రంగా లాబీయింగ్ చేస్తున్న నేతలంతా టీడీపీకి చెందిన వారే కావడం విశేషం..పలాస నియోజకవర్గంలో గౌతు శిరీష (టీడీపీ) తనకే టిక్కెట్ వస్తుందని గంపెడాశతో ఉండగా దానేటి శ్రీధర్ (జనసేన) కూడా ఇక్కడి నుంచి అభ్యర్థిత్వాన్ని ఆశిస్తున్నారని ప్రచారం జరుగుతోంది. రేపో, మాపో ప్రకటించబోయే మలి జాబితాలో ఎవరి పేర్లుంటాయోనని, పలాస టిక్కెట్ ఎవరికి దక్కుతుందోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది. కొసమెరుపు ఏంటంటే...,మిగిలిన ఆరు నియోజకవర్గాల్లో టీడీపీ నేతల మధ్య సాక్షాత్తూ ఆ పార్టీకే చెందిన రాష్ట్ర స్థాయి నాయకుడొకరు నిప్పు రాజేసి కీచులాడుకునేలా చేస్తున్నారని స్వయంగా తెలుగు అన్నయ్యలు-తమ్ముళ్ళే గుసగుసలాడుకోవడం..కాబట్టే పక్కనున్న విజయనగరం జిల్లాలో కేవలం రెంటిని మాత్రమే పెండింగ్‌లో ఉంచి, మిగిలిన వాటన్నింటినీ ఖరారు చేశారని, ఇక్కడ సదరు నేత తాంబూలాలిచ్చాం-తన్నుకుచావండనే ధోరణిలో వ్యవహరిస్తుండం వల్లే ఇలా కేవలం నాలుగింటిని మాత్రమే ప్రకటించి మిగిలిన ఆరింటిని పెండింగ్‌లో ఉంచారని ముక్తాయింపునివ్వడం... ఈ నేపథ్యంలో రేపో మాపో విడుదల కాబోయే మలి జాబితా ఎలా ఉంటుందో, ఎన్ని ఆసక్తికరమైన సంఘటనలు, మరెన్ని ఘాటు సన్నివేశాలూ ఉంటాయో వేచి చూడాలి..!.

# రాష్ట్రషంలో తెదేపా ప్రభంజనం సృష్టించనుంది : మాజీ మంత్రి, తెదేపా అభ్యర్థి కోండ్రు

## రాబోయే ఎన్నికల శంఖారావంలో వైసీపీ కొట్టుకుపోవడం ఖాయం తెదేపాతోనే రాష్ట్రషానికి స్వర్ణయుగం



రాజాం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాజీ మంత్రి కోండ్రు మురళీమోహన్‌ను రాజాం నియోజకవర్గం తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం పట్ల రాజాం తెదేపా కార్యాలయం వద్ద తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ మందుగుండు సామాగ్రి కాల్చి కేక్‌ను కట్ చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించడం పట్ల కోండ్రు హర్షం వ్యక్తం చేస్తూ ముందుగా పాలకొండలో గల శ్రీకోటదుర్గ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేకపూజా కార్యక్రమాలు నాయకులతో కలిసి చేశారు. అనంతరం రాజాం తెదేపా కార్యాలయం వద్దకు వచ్చి కేక్‌ను కట్ చేశారు. కోండ్రు మురళీమోహన్ మీడియాతో మాట్లాడుతూ నారా చంద్రబాబునాయుడికి కృతజ్ఞతలు తెలుపుతూ రాజాం నియోజకవర్గంలో తెదేపాకు రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో నియోజక వర్గం గెలుపునకు చంద్రబాబుకు, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు బహుమతిగా ఇస్తానని హామీ ఇచ్చారు. చంద్రబాబునాయుడు నాయకత్వంతో రాష్ట్రానికి స్వర్ణయుగం రాబోతుందని అనాన్రు. ఈ నియంత సీఎం జగన్మోహన్‌రెడ్డిని రాష్ట్ర ప్రజలు సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. చంద్రబాబు నాయుడు రూపకల్పన చేసిన మినీ మేనిఫెస్టోలో ఉన్న సూపర్ సిక్స్ పథకాలు ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయన్నారు. ఇప్పటికే ప్రజా క్షేత్రంలో ఉంటున్న తనకు నియోజకవర్గం ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. రాజాం నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా అలుపెరగని కృషి చేస్తానని నియోజకవర్గం ప్రజలకు మీడియా ముఖంగా హామీ ఇచ్చారు. తెదేపా పార్టీ బడుగు, బలహీన వర్గాల పార్టీ అని రాష్ట్రంలో యువతీ యువకులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు తెదేపాతోనే సాధ్యమని అన్నారు. రాబోయే ఎన్నికల శంఖారావంలో రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ ప్రభంజనం సృష్టించబోతుందన్నారు. వైసీపీ ప్రభుత్వంకు రాబోయే ఎన్నికల్లో ప్రజలు గట్టిగా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ నాలుగు సంవత్సరాల పది మాసాల్లో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో విధ్వంసం తప్ప అభివృద్ధి ఏం చేసిందని కోండ్రు ప్రశ్నించారు. రాష్ట్ర సంక్షేమం అభివృద్ధి పూర్తిగా కనుమరుగు అయ్యిందన్నారు. రాష్ట్రానికి మరికొద్ది రోజుల్లో తెలుగుదేశం పార్టీ జనసేనతో రాష్ట్రంలో స్వర్ణయుగం ఆవిష్కృతం అవుతుందని అన్నారు. రాబోయే రోజుల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన ఐదేళ్లలో దేశం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపే చూసే విధంగా రాష్ట్ర రూపురేఖలు మారనున్నాయని అన్నారు. పారిశ్రామికంగా రాష్ట్రం అభివృద్ధిపథంలో దూసుకెల్లబోతుందన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నికల కోసం ఎదురు చూడడం లేదు రాష్ట్ర ప్రజలు ఎన్నికల కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు. ఈ కార్యరకమంలో రాజాం నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# బెందాళం అశోక్‌కు టికెట్ కేటాయించడంతో హర్షం

కంచిలి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

ఇచ్ఛాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ జనసేన అభ్యర్థి టిక్కెట్‌ను బెందాళం అశోక్ కేటాయించడంతో కంచిలి మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శనివారం కవిటిలో ఆయన స్వగృహంలో ఎమ్మెల్యే అశోక్‌ని శ్రీరాంపురం మాజీ సర్పంచ్ మాదిన రామారావు, బంగారు కురయ్య, మద్దిల ఆనంద్, మద్దిల భాస్కరరావు, మురళీమోహన్ పట్నాయక్, కురయ్య, బొడ్డు మాదిన ప్రదీప్ తదితరులు అభినందనలు తెలిపారు.

# ట్రాక్టర్ యూనియన్ ఆందోళన

కంచిలి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



కంచిలి మండల పరిధి గ్రావెల్, మట్టి కంకర తరలిస్తున్న ట్రాక్టర్లపై విశ్వసముద్ర యాజమాన్యం నిబంధనల పేరిట వేధింపులకు పాల్పడుతుందని ట్రాక్టర్ యూనియన్ సభ్యులు ఆందోళన చేపట్టారు. శనివారం మండలానికి చెందిన ట్రాక్టర్స్ యూనియన్ సభ్యులు తమ ట్రాక్టర్‌లు నిలుపుదల చేసి విశ్వసముద్ర కార్యాలయం జలంత్రకోట వద్ద ఆందోళన చేశారు. ట్రాక్టర్లు నడుపుకుంటూ జీవనోపాధి సాగిస్తున్నామని కానీ సంస్థ ప్రతినిధులు తీవ్ర ఒత్తిడికి గురి చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై సంబంధిత అధికారులు సంస్థ యాజమాన్యం స్పందించి చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కంచిలి సోంపేట ట్రాక్టర్స్ యూనియన్ సభ్యులు బి.కామేష్‌రెడ్డి, పైల రామారావు, జెర్రి లక్ష్మినారాయణ, బద్రి సుబ్బా రావు, పిట్ట గజేంద్ర సిపిఐ నాయకులు సాలిన నారాయణస్వామి, ట్రాక్టర్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



అఖిలభారత బీసీ సమాఖ్య బడుగు బలహీన వర్గాల పోరాట వేదిక కార్యక్రమాలలో భాగంగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం సీనియర్ నాయకులు, మాజీ ఎంపీపీ సలాన మోహనరావును నేషనల్ సెక్రటరీగా నియమించడం జరిగింది.

-ప్రభాతవార్త-పాతపట్నం:

శ్రీకాకుళం వార్త 25 Glorious years

# రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పాలనకు చరమగీతం

## బిజేపీ విజయనగరం జిల్లా అధ్యక్షులు ఎన్ఇఆర్



రణస్థలం, ఫిబ్రవరి 24ప్రభాతవార్త

రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ పాలనకు రాష్ట్ర ప్రజలు చరమగీతం పాడనున్నారని బిజేపీ విజయనగరం జిల్లా అధ్యక్షులునడుకుదిటి ఈశ్వరరావు విమర్శించారు. ప్రజాపోరు యాత్ర లో భాగంగా శనివారం మండలంలోని నారువ పంచాయతీలో ఆపార్టీ మండల ప్రధాన కార్యదర్శి జీరు గురునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాన్ని అభివృద్ధి పథంలో నిలిపేందకు మోదీ నిరంతరం శ్రమిస్తుంటే ఆంధ్రాలో మాత్రం దారుణమైన పరిస్థితులుకనిపిస్తున్నాయని దుయ్యబట్టారు. కేంద్ర నిధులను దారిమళ్లిస్తూ అసమర్ధ ప్రభుత్వంగా వైసీపీ నిలిచిందన్నారు. బిజేపీకి ఒక్కసారిఅవకాశమిస్తే అభివృద్ధి బాటలోకి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. మోదీ అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్నారని ఆయన పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-కన్వీనర్ పివి రత్నం, అసెంబ్లీ ప్రోగ్రాం కన్వీనర్ గొర్లె శ్రీహరి, జిల్లా అధికార ప్రతినిధి పతివాడ పైడి నాయుడు, జిల్లా కార్యదర్శి మన్నే సురేష్‌కుమార్, జిల్లా మత్స్యకార సెల్ కన్వీనర్ కొమర లక్ష్మణ్ బిజేవైఎం జిల్లా ప్రధానకార్యదర్శి మన్నే శ్యామ్‌కుమార్, బూత్ అధ్యక్షులు జీరు సూరప్పన్న పాల్గొన్నారు.

# రాష్ట్ర షెడ్యూల్ కులాల కమీషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ రాక

రణస్థలం ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మండలంలోని ముక్తుంపురం పరిధిలో కొత్త పెట్రోల్ బంకు వెనుక ఆదివారం జరుగనున్న అంబేద్కర్ సామాజిక భవన నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమం రాష్ట్ర షెడ్యూల్ కులాల కమీషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ హాజరుకానున్నట్లు అంబేద్కర్ సామాజిక భవన కమిటీ అధ్యక్షులు దువ్వాన అప్పలసూరి (టీచర్) తెలిపారు. అనంతరం నిర్వహించే బహిరంగ సభలో ఆయన పాల్గొనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎచ్చెర్ల నియోజకవర్గంలోని దళితులు, బడుగు బలహీన వర్గాలు, అంబేద్కర్ వాదులు, విద్యార్థులు, ఉద్యోగులు, కార్మిక, కర్షకులు భారీ సంఖ్యలో హాజరై కార్య క్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

# నియోజకవర్గంలో పలు పరామర్శల్లో పాల్గొన్న సిరిపురం

పాతపట్నం, ఫిబ్రవరి 24 ప్రభాతవారత

హిరమండలం మండలం తంప గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ బెజ్జిపల్లి వాసుదేవు మాతృమూర్తి బెజ్జిపల్లి బుద్ధమ్మ ఇటీవల స్వర్గస్తులయ్యారు. విషయం తెలుసుకున్న పాతపట్నం నియోజకవర్గ నాయకులు సిరిపురం తేజేశ్వరరావు శనివారం ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కార్యక్రమంలో బెజ్జిపల్లి శివాజీ, బెజ్జిపల్లి చిన్నమ్మనాయుడు, మామిడి చిరంజీవి, మామిడి చినబాబు, మామిడి తిరుపతిరావు, కోరాడ లింగరాజు, సరాలి సర్పంచ్ పడాల షన్ముఖరావు, లింగాల వెంకటకృష్ణ, చంద్రయ్య, దారపు గోవిందనాయుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాతపట్నం మండలం చిన్నలోగిడి గ్రామానికి చెందిన జనినవలస ఉషారాణి ప్రమాదవశాత్తు ఇటీవల మరణించారు. ఆ కుటుంబాన్ని శనివారం సిరిపురం తేజేశ్వరరావు పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు జన్నివలస కృష్ణారావు, జన్నివలస జగన్నాయకులు, జన్నివలస వాసు, గురండి ఢిల్లీశ్వరరావు, జన్నివలస శ్రావణి, జన్ని జగదీశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డివాడ సత్యన్నారాయణ స్వామి ఆలయంలో గీతాయజ్ఞం

సంతబొమ్మాళి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం వడ్డివాడ గ్రామంలో వేంచేసియున్న శ్రీరమా సమేత శ్రీవీరవెంకట సత్యన్నారాయణ ఆలయం ప్రాంగణంలో లోక హితం కోసం లోక కళ్యాణం కోసం శనివారం గీతా యజ్ఞం చేశారు. ఈ కార్యరకమంలో పుణ్యదంపతులు ఆలయ పీఠాధిపతులు బోడాల శ్రీను షన్ముఖ రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో యజ్ఞం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా చిన్న హరిశ్చంద్రపురం పూర్ణా నందస్వామి రామారావు స్వామి వెంకటరావు స్వామి ఆధ్వర్యంలో 701 శ్లోకం పారాయణం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గూట్ల మల్లేశ్వరరావు, మాజీ సర్పంచ్ పొన్నాన కామేశ్వరరావు, విశ్వహిందు పరిషత్ అధ్యక్షులు బాడాన రాజశేఖర్, అలాగే వెంకటరావు దంపతులు, అప్పలస్వామి దంపతులు, ఎన్ని విశ్వనాథం, వేణుగోపాలస్వామి దేవాలయం ప్రధాన అర్చకులు గణపతిస్వామి పాల్గొన్నారు.

# తెలుగుదేశం శ్రేణుల్లో ఆనందోత్సవాలు

## విజయమే లక్ష్యంగా పనిచేస్తాం హాట్రిక్ సాదిస్తాం ఎమ్మెల్యే అశోక్‌కు భరోసా నిచ్చిన అభిమానులు



కవిటి, పిబ్రవరి 24ప్రభాతవార్త

మండలం కవిటిపంచాయితీ రామయ్యపుట్టుగ గ్రామములో శనివారంనాడు తెలుగుదేశం నేతలు, కార్యకర్తలు, అభిమానులు ఆనందోత్సవాల మధ్య తేలియాడారు. శనివారంనాడు మధ్యాహ్నం తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌లు సంయుక్తంగా ప్రకటించిన టికెట్లు పేరుల్లో ముందుగా ఇచ్ఛాపురం నియోజకవర్గంనుంచి ముచ్చటగా మూడోసారి డాక్టరు బెందాళం అశోక్ పేరును ప్రకటిచండంతో ఒక్కరిగా అభిమానులు కేరింతలు చేసారు. ఈ సందర్భముగా ఇచ్ఛాపురంనియోజకవర్గానికి చెందిన కవిటి, కంచిలి, ఇచ్ఛాపురం, సోంపేట మండలాలకు చెందిన వందలాదిమంది అభిమానులు ఎమ్మెల్యే అశోక్ ఇంటికి చేరి అభినందనలు ఆపై ఆశీర్వాదంలు తెలుపుతూ మీ విజయం తథ్యం అంటూ ఆనందోత్సవాల మధ్య సంబరాలు చేసుకున్నారు. అంతేకాక రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీ అభ్యర్థి బెందాళం అశోక్ హాట్రిక్ సాదించడం ఖాయం అంటూ ఎగిరి గెంతులు వేసారు. ఎమ్మెల్యే అశోక్‌కు చిన్నపెద్ద తారతమ్య లేకుండా హత్తుకొని మీ విజయమే మా లక్ష్యం అంటూ ఘంటాపథం చెప్పడం మరింత విశేషం. నేటినుంచి మీ విజయానికి సైనికుల్లా శ్రమిస్తామంటూ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమములో మాజీ జెడ్‌పిటిసిలు బెందాళం రమేష్, పొందల క్రిష్ణారావు, కంచిలి తెలుగుదేశంనేతలు సంతోష్‌పట్నాయక్, ఇచ్ఛాపురం మాజీ ఎంపిపి దక్కత డిల్లీరావు, బిసినేత కొర్రాయి వాసుదేవరావు, మాజీ జిల్లా కోప్సన్ సదానందరౌళో, కవిటి, కంచిలి మండలాల అధ్యక్షులు మణిచంద్రప్రకాష్, బంగారు కురయ్యలతోపాటు వందలాదిమంది తెలుగుదేశం అభిమానులు, కార్యకర్తలు. నాయకులు పాల్గొన్నారు.

# మహిళలను గౌరవించాలి



కోటబొమ్మాళి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మహిళలు ఇంట బయట సమన్వయం చేసుకుంటూ వారి విధులను నిర్వహిస్తారని అందుకు వీలుగా ముందుగా వారి కుటుంబ సభ్యుల నుంచి మహిళలను గౌరవించే విధంగా ఆలోచన సరళి ఉండాలని అధ్యక్షులు మండల న్యాయ సేవాసంఘం, స్థానిక కోర్టు జూనియర్ సివిల్ జడ్జి బి.ఎం.ఆర్.ప్రసన్నలత అన్నారు. శనివారం స్థానిక వైఎస్సార్ క్రాంతిపథం కార్యాలయంలో మండల న్యాయ సేవా సంఘం కోటబొమ్మాళి ద్వారా మహిళల రక్షణ, లింగ వివక్ష అంశాలపై ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల శారీరక, మానసిక ఆరోగ్యం ముఖ్యమన్నారు. పిల్లలను మంచి పౌరులుగా తీర్చిదిద్దేది తల్లులుగా స్త్రీలేనని అన్నారు. అన్ని కార్యక్రమాల్లో మహిళలకు పురుషులు, కుటుంబం పూర్తి సహకారం అందించడం ద్వారా చక్కటి సమాజం నిర్మించవచ్చన్నారు. ముఖ్యంగా పని చేసే కార్యాలయాల్లో మహిళలు వేధింపులకు గురైతే అక్కడ ఉన్న అధికారులకు ముందుగా సమాచారం ఇవ్వాలని వారు చర్యలు చేపడతారని లేని యెడల దగ్గరలో ఉన్న న్యాయస్థానాలకు లేదా న్యాయసేవాసంస్థలకు సమాచారం ఇచ్చిన యెడల చర్యలు తీసుకుంటారని తెలిపారు. పని చేసే చోట వేధింపులకు గురి చేస్తే తీవ్రమైన జైలు శిక్ష మరియు జరిమానా విధించబడతాయని ఆమె అన్నారు. మండల న్యాయసేవా సంఘం కోటబొమ్మాళిలో న్యాయసేవల నెంబరు 08942-238322 అన్ని పనిదినాల్లో అందుబాటులో ఉంటుందన్నారు. ఈ సదస్సులో తహాశీల్దార్ లచ్చుపాత్రుడు, న్యాయవాదుల సంఘం కార్యదర్శి వెలమల అప్పలనాయుడు, ఏసి శ్రీరాములు, ఏపిఎం కె.రాము, ఎంఎంఎస్ అధ్యక్షురాలు బి.లక్ష్మి, గ్రామీణ సంఘం కోఆర్డినేటర్లు గ్రామీణ మహిళా పోలీసులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సత్యప్రియ, తదితరులు ఉన్నారు.

## సస్పెన్స్ థ్రిల్లర్ డ్రామా 'బహుముఖం'

హర్షివ్ కారీనతక్ ప్రధాన పాత్రలో నటించటంతోపాటు రచన, నిర్మాణం, దర్శకత్వం వహించిన చిత్రం బహుముఖం. సస్పెన్స్ డ్రామాగా రూపొందింది.. అట్లాంటా, మాకాన్, కాంటన్, జార్జియా, యుఎస్ఎ ప్రాంతాల్లో అనేక ప్రదేశాల్లో చిత్రీకరించారు.. ఈసినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేయటం ద్వారా మేకర్స్ ఇటీవల ప్రచార కార్యక్రమాలను ప్రారంబించారు. దీనికి అద్భుతమైనస్పందన వచ్చింది.. శనివారం టీజర్‌ను విడుదలచేశారు. నిర్బంధ కేంద్రంలో కొన్నేళ్లు గడిపిన తర్వాత తస్వీర్ తన కౌన్సెలింగ్ సెషన్‌లో భాగంగా ప్రతినెలా సైకోథెరపిస్ట్ దిశను



కలుస్తాడు.. నటుడిగా తన, తన తల్లి కలలను కొనసాగించటానికి ఆమె నుంచి సహాయం కోరతాడు.. అయినప్పటికీ తన చుట్టూ ఉన్న వ్యక్తులకు ముప్పు కల్గించే టెర్రిఫిక్ సీక్రెట్స్ తనకి తెలుసు... థ్రిల్లింగ్ రివీల్‌లు, కథలో ఊహించని మలుపులతో ఈ ఉత్కంఠభరితమైన డ్రామాలో కథ ప్రేక్షకులను అందులో లీనం చేస్తుందని మేకర్స్ తెలిపారు. ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ప్రముఖ దర్శకుడు శశికిరణ్ తిక్క మాట్లాడుతూ, టీజర్ చాలా ప్రామిసింగ్‌గాఉందన్నారు. చాలా బాగా నచ్చిందనానన్నరు. విజువల్స్ బాగున్నాయని తెలిపారు..సినిమా కోసం రిలీజ్‌కోసం ఎదురు చూస్తున్నా నని తెలిపారు. సంగీత దర్శకుడు శ్రీచరణ్ పాకాల, హర్షివ్ కార్తీక్, చిత్ర సంగీత దర్శకుడు ఫణికళ్యాణ్ తదితరులు మాట్లాడారు.తప్పకుండా ప్రేక్షకులను అలరిస్తుందని అన్నారు.

**మళ్లీమొదలైంది.. సినిమాతో దర్శకుడిగా పరిచయం అయిన టీజీ కీర్తికుమార్.. ఆ తర్వాత తీసిని సినిమా చారి 111. వెన్నెల కిశోర్ టైటిల్ రోల్ చేశారు.. ఆయన సరసన సంయుక్తా విశ్వనాధన్ నటించారు.. బర్కత్ స్టూడియోస్ పతాకంపై అదితి సోనీ నిర్మించారు. ఈసినిమా మార్చి 1న థియేటర్లలో విడుదల కానుంది.. ఈసందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఆయన మాటల్లోనే...**

## వెన్నెల కిశోర్‌ను మైండ్‌లో పెట్టుకునే 'చారి 111' రాశా

నేను సహాయ దర్శకుడిగా ఎవరి వద్ద పనిచేయలేదు.. ఎడిటర్‌గా నా కెరీర్‌స్టార్ట్ చేశా.. విజువల్ కమ్యూనికేషన్ కోర్సు చేశా.. టీవి, కమర్షియల్, కార్పొరేట్ ఫిలిమ్స్ , ఎడిట్ చేశా.. కాలేజీ రోజుల్లో పాకెట్ మనీ కోసం టివి సీరియల్స్ ఎడిటింగ్ కూడా చేశా... తర్వాత బెంగళూరు వచ్చి యాడ్ ఫిల్మ్స్, ఎడిటింగ్ చేశా.. కొన్ని యాడ్ ఫిల్మ్స్‌కు డైరెక్టు చేశా.. సుమారు ఐదేళ్లు యాడ్ ఫిల్మ్ ఇండస్ట్రీలో ఉన్నా.. ఆ తర్వాత హైదరాబాద్‌కు వచ్చా. దర్శకుడిగా నా తొలి చిత్రం మళ్లీ మొదలైంది. నేను దర్శకత్వం వహించిన మళ్లీ మొదలైంది చిత్రంతో వెన్నెల కిశోర్ కమెడియన్ రోల్ చేశారు.. ఆ సినిమా చేసేటపుడు చారి 111 ఐడియా చెప్పాను.. ఆయనతో చాలా రోజుల నుంచి ఇలాంటి సినిమాచేయాలని



అనుకుంటున్నాను.. ఆయన స్క్రిప్టు సెండ్ చేయమని అడిగారు. నేరేషన్ ఇవ్వమనలేదు.. స్క్రిప్టు చదివిన తర్వాత ఓకే చెప్పారు.. చారి 111కు ఇన్‌స్పిరేషన్ పింక్ పాంథర్.. జానీ ఇంగ్లీషు వంటి హాలీవుడ్ ఫిలిమ్స్.. నాకు అటువంటి సినిమాలు ఇష్టం.. నేను వెన్నెల కిశోర్ ఫ్యాన్‌ని.. జానీ ఇంగ్లీష్ ఫిల్మ్ చూసినపుడు నేను ఇండస్ట్రీలోకి ఎంటరైతే ఆయనతో అలాంటి సినిమా తప్పకుండా చేయడాలని అనుకున్నా... నా మొదటిసినిమాలో ఆయన కమెడియన్ రోల్ చేశారు. తర్వాత ఆయనతో సినిమా చేశా.. ఇలాంటి సినిమాలకు కాస్టింగ్ రచాలా ఇంపార్టెంట్. కిశోర్, మురళీ శర్మగారిని మనసులో పెట్టుకుని ఈ సినిమా స్క్రిప్టును రాశా.. తర్వాత విలన్, కాన్‌ఫ్లిక్ట్ ఇష్యూ వచ్చాయి..ఇందులో వెన్నెల కిశోర్‌గారు బాస్‌ను ఇరిటేట్ చేసానతరు.. ఆ పాత్రను ఆన్‌స్క్రీన్ సీరియస్‌గా కన్పించే యాక్టర్ కావాలని అనుకున్నా. ఎంత సీరియస్‌గా ఉంటే కామెడీ అంత పండు తుంది.. అందుకని మురళీశర్మగారిని అప్రోచ్ అయ్యాం. వెన్నెల కిశోర్‌గారు ఎన్నో సినిమాల్లో కామెడీ అద్భుతంగా చేశారు. నాకు ఆయనలో నటుడు ఇష్టం.. కామెడీ అవసరం అయినపుడు కామెడీని బాగా చేస్తారు. గూఢచారిలో కూడా సీరియస్ సీన్స్ బాగా చేశారు. భవిష్యత్‌లో స్టార్ హీరోలతోతప్పకుండా సినిమాలు చేయాలని ఉందఇ.. యాక్షన్ ఎంటర్‌టైనర్స్ చేయాలని ఉందఇ.. దానికి ముందు నన్ను నేను ప్రూవ్ చేసుకోవాలి కదా.. రచయితగా, దర్శకుడిగా, ప్రేక్షకుడిగా ఈ సినిమా చేయటం నాకుచాలా సంతోషంగా అన్పించింది...

## 'ముఖ్య గమనిక'ను ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు

శివిన్ ప్రొడక్షన్స్ పతాకంపై రాజశేఖర్, సాయికృష్ణ సంయుక్తంగా నిర్మించిన చిత్రం ముఖ్య గమనిక.. వేణుమురళీధర్.వి. దర్శకత్వం వహించారు.. ఈచిత్రంలో అల్లు అర్జున్ కజిన్ విరాన్ ముత్తంశెట్టి, లావణ్య సాముకార జంటగా నటించారు. మిగతా పాత్రాల్లో చిత్రం బాషా, ఆర్యన్ కృష్ణన్ నటించారు. ఈచిత్రం సక్సెస్‌మీట్‌ను శనివారం జరిపారు. దర్శకుడు వేణు మురళీధర్



మాట్లాడుతూ, సినిమా విడుదలై మంచిస్పందన అందుకుంటోందన్నారు. కొత్త కాన్సెప్ట్‌తో తెరకెక్కిం దన్నారు. కంటెంట్ బాగుంటే తెలుగు ప్రేక్షకులు ఆదరిస్తారని మరోసారి రుజువైందన్నారు. అందుకే సీడెడ్ లాంటి చోట్ల థియేటర్స్‌ను పెంచుతున్నామని తెలిపారు. ఇది నాడెబ్యు మూవీ అని, గతంలో ఈగ అసిస్టెంట్ కెమెరామెన్, బాహుబలికి సెంథిల్ వద్ద చీఫ్ అసోసియేట్‌గా పనిచేశానని తెలిపారు. గత 16 ఏళ్లుగా సినీ పరిశ్రమలో వివిధ సినిమాలకు సినిమాటోగ్రాఫర్‌గా పనిచేశానని తెలిపారు. ఈచిత్ర హీరో విరాన్‌ఎంతో సహకరించారని తెలిపారు. తొలి చిత్రం అయినా బాగా నటించారని అన్నారు.. కార్యక్రమంలో నిర్మాతలు రాజశేఖర్, సాయికృష్ణ మాట్లాడుతూ, మా ప్రొడక్షన్‌లోన వచ్చిన తొలి చిత్రమన్నారు. కార్యక్రమంలో నటి ఆర్యన్ కృష్ణన్, సంగీత దర్శకుడు కిరణ్ వెన్న, ఎడిటర్ శివ తదితరులు మాట్లాడారు.




## 'సరిపోదా శనివారం' టీజర్ రిలీజ్

నాచురల్‌స్టార్ నాని, దర్శకుడు వివేక్ ఆత్రేయ సెకండ్ కొలాబరేషన్‌లో రాబోతున్న పాన్ ఇండియా మూవీ సరిపోదా శనివారం.. అంటే సుందరానికి చిత్రంలో నాని సాఫ్ట్ పాత్రలో కన్పించగా, ఈచిత్రంలో మునుపెన్నడూ లేని యానక్షన్ ప్యాక్డ్ క్యారెక్టర్‌లో ఆశ్చ ర్య పరచబోతున్నారు.. డివివి ఎంటర్ టైన్‌మెంట్స్‌పై డివివి దానయ్య ,. కళ్యాణ్ దాసరి నిర్మిస్తున్నారు. నానికి బర్త్‌డే విషెస్ చెబుతూ, మేకర్స్ టీజర్ ను విడుదల చేశారు.. నాని పాత్ర ప్రత్యేక స్వభావాన్ని సూచించే ఎస్‌జె సూర్య వాయిస్‌ఓవర్‌తో టీజర్ ప్రారం భమైంది. ఆయన పాత్ర పేరు సూర్య. ప్రతి మనిషిలాగే, హీరోకి కూడ కోపం వస్తుందఇ... కానీ అతను దాన్ని ప్రతిరోజు చూపించడు. నాని క్యారెక్టర్ డిజైన్ చాలా ఫ్రెష్‌గా ఉంది.. ఆయన రగ్గడ్,స్టైలిష్ లుక్‌లో కన్పించారు. టీజర్ లో డైలాగులు లేకపోయినా, ఆయన స్క్రీన్ ప్రజెన్స్ అద్భు తంగా ఉంది.. నానిలోని మాస్ ఎనర్జీని అం దరినీ ఉర్రూతలూగిస్తుంది... ఆయన సిగరెట్ తాగే విధానం, పాత్రకు డైన మిజాన్ని తీసుకొచ్చింది. ఈచిత్రంలో ప్రియాంకా అరుల్‌మోహన్ హీరోయిన్‌గా నటించింది.. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్‌గా పనిచేశారు.. ఈపాన్‌ఇండియా మూవీ ఆగస్టు 29న తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.



## 'గామి' నుంచి క్వెస్ట్ సాంగ్ రిలీజ్

మాస్ కా దాస్ విశ్వక్‌సేన్ చిత్రం 'గామి' ప్రచార కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి.. ఇప్పటికే ఫస్ట్‌లుక్, క్యారెక్టర్ పోస్టర్లతో పాటు చిన్న టీజర్‌ను కూడ విడుదల చేశారు. ఇపుడు మ్యూజికల్ జర్నీ టైం నుస్టార్ట్ చేశారు. మేకర్స్ ఫస్ట్ సింగిల్ 'గమ్యాన్నే.. పాటను విడుదల చేశారు.. స్వీకర్ అగస్తీ స్కోర్ చేసిన గమ్యాన్నే.. అఘోరా పాత్రలో నటించిన విశ్వక్‌సేన్ తన



వ్యాధికి మందు వెతకాలనే తపనతో కూడిన అన్వేషణకు సంబంధించిన పాట. అతని వద్ద రూట్‌మ్యాప్ ఉంది. నివారణను కనుగొనటానికి ఇది సాహసోపేతమైన ప్రయాణం... తనికి మానవ స్పర్శను అనుభవించలేని అరుదైన వ్యాధి ఉంది.. సనాపతి భరద్వాజ్ సాహిత్యం ఆకట్టుకుంది.. ఈ పాట వాస్తవానికి వ్యాధి కారణంగా అతన పడే బాధనుచూపుతుంది.. ఇందులో విశ్వక్‌సేన్ భావోద్వేగాలను అద్భుతంగా పండించారు. హాంటింగ్ ఎఫెక్ట్ ఉన్న ఈ పాటను థియేటర్లలో చూసినపుడు మరింత ఎఫెక్టివ్‌గా ఉంటుందని మేకర్స్ తెలిపారు. విదాధర్ కాగిత దర్శకత్వం వహించారు.. కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ నిర్మించారు. చాందినీ చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది. మార్చి 8న ఈచిత్రం ప్రేక్షకులముందుకు రాబోతోంది.

## గోపీచంద్ 'భీమా' పవర్ ప్యాక్డ్ ట్రైలర్

మాచో స్టార్ గోపీచంద్ యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భీమా.... ఈసీజన్‌లో చాలా మంది ఎదురుచూస్తున్న సినిమాల్లో ఇదొకటి.. ఈ సినిమాకు ఎ.హర్ష దర్శకత్వం వహించారు.. శ్రీసత్యసాయి ఆర్ట్స్ పతాకంపై కెకె రాధామోహన్ లావిష్‌గానిర్మించారు.. టీజర్ నుంచి పాటల వరకు సినిమాకు సంబంధించిన ప్రతి ప్రోమోను అన్నివైపులా నుంచి చాలా మంచి స్పందన వచ్చింది.. రిలీజ్ డేట్ ఎంతో దూరంలో లేకపోవటంతో మేకర్స్ ప్రమోషన్స్ డోస్ పెంచేశారు.. సినిమా ట్రైలర్‌ను గ్రాండ్‌గా విడుదల చేశారు. ఈసందర్భంగా హీరో గోపీచంద్ మాట్లాడారు.. అభిమానులతో కలిసి ట్రైలర్‌ను చూడటం చాలా ఆనందంగా ఉందన్నారు. నేను ప్రేక్షకులతోపాటే ట్రైలర్‌నుచూశానని తెలిపారు. చాలా అద్భుతంగా అన్పించిందన్నారు. దర్శకుడు హర్ష కథచెప్పినపుడే



ఎంత బాగా చెప్పాడో అంత బాగా తీశాడని, హర్ష కన్నడలో చాలా మంచి దర్శకుడు అని తెలిపారు. ఈసినిమాతో తెలుగులో కూడ మంచి పేరు తెచ్చుకుంటాడని అన్నారు. ఈ కథను ఇంత అద్భుతంగా నిర్మించటానికి కారణం నిర్మాత రాధామోహన్‌గారే అని అన్నారు.. ఈచిత్రం మార్చి 8న మహాశివరాత్రి రోజున విడుదల అవుతుందని తెలిపారు.. నరేష్‌గారితో చాలా రోజుల తర్వాత వర్క్‌చేశానని తెలిపారు. చాలా మంచి సినిమా అని, ప్రేక్షకులు తప్పకుండా ఎంజాయ్ చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో దర్శకుడు ఎ.హర్ష, హీరోయిన్ ప్రియా భవానీ, హీరోయిన్ మాళవిక శర్మ, నిర్మాత కెకె రాధామోహన్, నటుడు డాక్టర్ నరేష్ విజయ్ కృష్ణ తదితరులు మాట్లాడారు.

## 'సుందరం మాస్టర్' విజయం ప్రేక్షకుల విజయం

### -సక్సెస్‌మీట్‌లో హీరో హర్ష చెముడు

ఆర్‌టీ టీం వర్క్స్, గోల్డెన్ మీడియా పతాకాలపై మాస్ మహారాజా రవితేజ, సుధీర్‌కుమార్ కుర్రు నిర్మించినచిత్రం సుందరం మాస్టర్.. ఈచిత్రంలో హర్ష చెముడు , దివ్య శ్రీపాద ప్రధానపాత్రల్లో నటించారు. కళ్యాణ్ సంతోష్ దర్శకత్వం వహించారు.. ఈచిత్రం ఫిబ్రవరి 23న విడుదలైంది. ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకుంది.. పెద్ద విజయం సాధించింది. ఈసందర్భంగా శనివారం యూనిట్ సక్సెస్‌మీట్ నిర్వహించింది. హర్ష చెముడు మాట్లాడుతూ, ఈ



కథనువిని మాకు సపోర్టచేసిన రవితేజగారికి థాంక్స్ అనానరు. ఈచిత్రాన్ని నిర్మించిన సుధీర్ అన్నయ్యకు ధన్యవాదాలు అని తెలిపారు.. సంధనయలో సినిమాను చూసి శ్రీచరణ్ పాకాల ఇచ్చిన ఆర్ఆర్‌కు ఎమోషనల్ అయ్యానని తెలిపారు. ఈచిత్రం కోసం ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేశాం న్నారు. అందరూ హ్యాపీగా ఎంజాయ్ చేశారన్నారు. దర్శకుడు కళ్యాణ్ సంతోష్ మాట్లాడుతూ, థియేటర్‌లో ప్రేక్షకుల స్పందన చూసి ఆనందంగా ఉన్నామని అన్నారు.. ఫ్యామిలీ మొత్తం కలిసి చూసేలా ఉందని అందరూ కాల్స్, మెసేజ్‌లుచేసి చెబుతున్నారని అన్నారు. అన్నివర్గాల వారిని ఆకట్టుకుంటోందని తెలిపారు.. ఫిలాసఫీని ఇంతసింపుల్‌గా చెప్పటం బాగుందని ప్రశంసిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో నిర్మాత సుధీర్‌కుమార్ మాట్లాడుతూ, రేపటి నుంచి సక్సెస్‌టూర్స్ పెట్టిప్రతి ఊరుకి వెళ్లాలని అనుకుంటున్నామని తెలిపారు. కార్యక్రమంలో దివ్య శ్రీపాద, శ్రీచరణ్ పాకాల తదితరులు మాట్లాడారు.

## 'మార్కెట్ మహాలక్ష్మి' టీజర్ బాగుంది : శ్రీవిష్ణు

కేరింత మూవీ ఫేమ్ హీరో పార్వతీశం..నూతన పరిచయ హీరోయిన్ ప్రణీకాన్వికా జంటగా నటిస్తున్న చిత్రం మార్కెట్ మహాలక్ష్మి... వివిఎస్ ముఖేష్ యువ దర్శకత్వంలో , ప్రొడ్యూసర్ అఖిలేష్ కలారు నిర్మించారు.. బి2పి స్టూడియోస్ ద్వారా తెరకెక్కిన ఈ చిత్రంలో హర్షవర్ధన్, మహబూబ్ బాషా, ముక్కు అవినాష్ ప్రధాన పాత్రల్లో నటించనున్నారు.. ఈమూవీ టీజర్ ను



టాలీవుడ్ హీరో శ్రీ విష్ణు విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. మార్కెట్ మహాలక్ష్మి మూవీ టీజర్ చూశానని, చాలా ఫన్నీగా ఉంటూనే, హీరో, హీరోయిన్స్ క్యారెక్టరైజేషన్ బాగుం దన్నారు. హీరో పార్వతీశం నాకు ఇష్టమైన వ్యక్తి అని అన్నారు. అయన కామెడీ టైమింగ్ బాగుం దని తెలిపారు.. ఈసినిమా ప్రతి ఒక్కరికీ మంచి పేఉ తీసుకురావాలని కోరుకుంటున్నానని అన్నా రు.టీమ్‌కు ఆల్‌దిబెస్ట్ విషెస్ అని తెలిపారు.. హీరో పార్వతీశం, కమెడియన్ మహబూబ్ బాషా తదితరులుమాట్లాడారు.

## గౌరవ డాక్టరేట్ అందుకున్న దర్శకుడు విఎన్ ఆదిత్య

మనసంతా నువ్వే, నేనున్నాను. వంటి చిత్రాలకు దర్శకత్వం వహించి టాలీవుడ్‌లో ప్రముఖ దర్శకుడిగా పేరొందిన విఎన్ ఆదిత్య దాదాపు పాతికేళ్లుగా ఇండ్రస్టీలో తన ప్రస్థానాన్ని సాగిస్తున్నారు. తాజా ఆయన అమెరికాలోని జార్జ్ వాష్టింగన్ యూనివర్సిటీ ఆఫ్ పీస్ నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. బెంగ ళూరులో జరిగిన అంత ర్జాతీ య పీస్ కాన్ఫరెన్స్‌లో అమె రికా జార్జ్ వాష్టింగన్ యూని వర్సిటీ ఆఫ్ పీస్ వివిధ రంగా ల్లో ప్రముఖులకు గౌరవ డాక్టరేట్‌లను ప్రదానం చేసిం ది.. అందులో సినిమా రంగం నుంచి దర్శకు డు విఎన్ ఆదత్య డాక్టరేట్ అందుకు న్నారు. నీతి అయోగ్ ఐఈఎస్ సలహా దారు శివప్ప, సెక్రటరీ జనరల్ డాక్టర్ శ్రీనివాస్ ఏలూరి, జార్జ్ వాష్టింగన్ యూనివర్సిటీ ఆఫ్ పీస్ డైరెక్టర్ నీలమణి, నేషనల్ ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యుడు దినేష్ గురూజీ తదితరులు పాల్గొన్నారు.



emtpy file:Layout 1 1/1/02 6:55 AM Page 1



# కూడిన కూటమి









విజయనగరం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి

ఎట్టకేలకు తెలుగుదేశం-జనసేన కూటమి జాబితా విడుదలైంది. ఆ పార్టీల సారధులు చంద్రబాబు నాయుడు-పవన్ కళ్యాణ్ సంయుక్తంగా శనివారం ఈ జాబితాను విడుదల చేశారు. ఉమ్మడి విజయనగరం జిల్లాలో తొమ్మిది శాసనసభా నియోజకవర్గాలుండగా వీటిలో ఏడు నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించారు. కురుపాం, సాలూరు, పార్వతీపురం, బొబ్బిలి, గజపతి నగరం, నెల్లిమర్ల, విజయనగరం నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించి ఎస్.కోట, చీపురుపల్లి నియోజకవర్గాల్లో అభ్యర్థుల పేర్లను పెండింగ్‌లో ఉంచారు. ప్రకటించిన ఏడు నియోజకవర్గాల్లో ఆరు నియోజకవర్గాల్లో తెలుగుదేశం అభ్యర్థులను, ఒక నియోజకవర్గంలో జనసేన అభ్యర్థిని ఖరారు చేస్తూ అధికారికంగా జాబితాను విడుదల చేశారు. కురుపాం నియోజకవర్గానికి తోయక జగదీశ్వరి(టీడీపీ), సాలూరు నియోజకవర్గానికి గుమ్మిడి సంధ్యారాణి (టీడీపీ), పార్వతీపురం నియోజకవర్గానికి బోనెల విజయ చంద్ర (టీడీపీ), బొబ్బిలి నియోజకవర్గానికి బేబీనాయన (టీడీపీ), గజపతినగరం నియోజకవర్గానికి కొండపల్లి శ్రీనివాసరావు (టీడీపీ), విజయనగరం నియోజకవర్గానికి పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు (టీడీపీ), నెల్లిమర్ల నియోజకవర్గానికి లోకం మాధవి (జనసేన) అభ్యర్థిత్వాలను అధికారికంగా ప్రకటించారు. చీపురుపల్లి, ఎస్.కోట నియోజకవర్గాల అభ్యర్థుల పేర్లను మలి జాబితాలో ప్రకటించే అవకాశం ఉంది.

## కొందరికి మోదం..మరికొందరికి ఖేదం..!.

### బొంకులదిబ్బ-బాతాఖాని

విజయనగరం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి

తెలుగుదేశం-జనసేన కూటమి ప్రకటించిన అభ్యర్థుల జాబితా ఆ యా పార్టీల్లో అభ్యర్థిత్వాన్ని ఆశించిన వారిలో కొందరికి మోదాన్ని, మరికొందరికి ఖేదాన్ని కలిగించింది. కురుపాం నియోజకవర్గంలో టీడీపీ నుంచి జగదీశ్వరి, వీరేష్‌దేవ్, నిర్మల, పద్మావతి అభ్యర్థిత్వాన్ని ఆశించారు. కానీ చివరికి అభ్యర్థిత్వం జగదీశ్వరికే దక్కింది. దీంతో సహజంగానే మిగిలిన ముగ్గురూ నిరుత్సాహానికి గురయ్యారు, సాలూరు నియోజకవర్గంలో గుమ్మిడి సంధ్యారాణికి టిక్కెట్ లభించడంతో ఎప్పటిలాగానే భంజ్ వర్గం అసంతృప్తికి లోనయ్యింది. అలాగే, పార్వతీపురం అభ్యర్థిత్వం బోనెల విజయచంద్రకు దక్కడంతో మాజీలు ద్వారపురెడ్డి జగదీష్, బొబ్బిలి చిరంజీవులు నోటితో నవ్వుతూ నొసటితో వెక్కిరించిన చందంగా వ్యవహరిస్తున్నారు. బొబ్బిలి నియోజకవర్గంలో బేబీ నాయన అభ్యర్థిత్వంపై ఎవరికీ ఎలాంటి అభ్యంతరం లేకపోవడంతో అక్కడ ఎలాంటి వాదనలూ వినిపించడం లేదు. గజపతినగరం నియోజకవర్గంలో ఇన్‌చార్జ్ కేఏ నాయుడికి కాకుండా అభ్యర్థిత్వం ఆయన సోదరుడి కుమారుడైన కొండపల్లి శ్రీనివాసరావుకి దక్కింది. దీంతో కేఏ నాయుడు వర్గం భగ్గుమంది..తీవ్ర అసంతృప్తికి లోనై రాజీనామాల పర్వం వరకూ వెళ్ళింది. నాయుడు తన ఇన్‌చార్జ్ పదవి నుంచి తప్పుకుని సామాన్య కార్యకర్తగా ఉంటానని ప్రకటించారు. బొత్స కుటుంబానికి వీర విధేయుడైన తన సోదరుడు కొండపల్లి కొండలరావు కుమారుడిని అభ్యర్థిగా ప్రకటించడమేంటని ఆయన ప్రశ్నించారు. గత నాలుగున్నరేళ్ళుగా వైసీపీలో ఉంటూ తమపైనే పెత్తనం చెలాయించిన కొండబాబు కుమారుడికి అభ్యర్థిత్వం ఎలా ఇస్తారంటూ కూడా ఆయన నిలదీశారు. అయితే, తన సోదరుడు కొండబాబుని, ఆయన కుమారుడు శ్రీనివాసరావునీ చంద్రబాబు దగ్గరకు స్వయంగా తీసుకెళ్ళిందీ, పరిచయం చేసి పార్టీలో చేర్పిందీ సాక్షాత్తూ కేఏ నాయుడే...బొత్స కుటుంబానికి కొండబాబు, ఆయన కుమారుడు శ్రీనివాసరావు వీర విధేయులంటున్న కేఏ నాయుడు అప్పుడలా స్వయంగా తనే తీసుకెళ్ళి ఎందుకు చేర్పారని, ఇప్పుడిలా అనడంలో ఆంతర్యం ఏమిటనే వాదన కూడా వినవస్తోంది..పరిచయం చేసినంత మాత్రాన పాతకాపుని పక్కనబెట్టి ఏకంగా టిక్కెట్టే ఇచ్చేయడం ఏంటనే వాదన కూడా లేకపోలేదు...ఒకవేళ చంద్రబాబు తనకి టిక్కెట్ ఇవ్వకపోయినా ఎందుకైనా మంచిదనే ఆలోచనతోటే తన కుటుంబంలోనే ఉంటుంది కాబట్టి కేఏ నాయుడు అప్పుడలా చేసి ఇప్పుడిలా అంటున్నారనే అభిప్రాయం కూడా వ్యక్తమవుతోంది. ఇక కేఏ నాయుడికి పోటీగా అభ్యర్థిత్వం ఆశిస్తూ నానా హడావుడి చేయడంతో పాటు చేతి చమురు కూడా వదిలించుకున్న కరణం శివరాం ఖిన్నుడైపోయారు...కొద్ది క్షణాలు కన్నీటి పర్యంతమయ్యారు...బంగ్లాలో ఇవేళ కనిపించినా ఎవరితోనూ ఏమీ అనకుండా తన వర్గంతో నిరాశగా వెళ్ళిపోయారు. విజయనగరం నియోజకవర్గంలో అదితి గజపతి రాజుకి మళ్ళీ ఛాన్స్ లభించింది. చివరి క్షణంలోనైనా ఏదో ఒక అద్భుతం జరిగి తనకి అవకాశం రాకపోదా అని ఇన్నాళ్ళూ ఓపిక పట్టి, కళ్ళల్లో వత్తులు వేసుకుని నిరీక్షించిన మీసాల గీతకు నిరాశ ఎదురైంది. అదితి అభ్యర్థిత్వంపై ఆమె ఎలాంటి కామెంట్ చేయకపోయినా హర్షం వ్యక్తం చేయలేదు..ఎలాంటి ప్రకటనా చేయలేదు..శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ ఆమె కార్యాలయం వద్ద కొంతమంది నాయకులు, కార్యకర్తల హడావుడి కనిపించినా జాబితా విడుదలైన తర్వాత వాళ్ళంతా కథ కంచికి..మనమింటికి అనే ట్రైపులో వెనుదిరిగారు. ఇక జనసేన నాయకుడు గురాన అయ్యలు స్పందిస్తూ అభ్యర్థిత్వం ఎవరికి దక్కినా సమిష్టిగా గెలుపు కోసం పనిచేద్దామని, విడివిడిగా కాకుండా కలివిడిగా పనిచేసి వైసీపీని సాగనంపుదామని పిలుపునిచ్చారు. ఇతర నాయకులెవరూ పెద్దగా స్పందించలేదు..ఎలాంటి కామెంటూ లేదు...నెల్లిమర్ల నియోజకవర్గం నుంచి టీడీపీ ఇన్‌ఛార్జ్ కర్రోతు బంగార్రాజుకే అభ్యర్థిత్వం దక్కుతుందని, ఖచ్చితంగా గెలిచే సీటు కూడా అదేనని టీడీపీ వర్గాలు ప్రగాఢంగా విశ్వసించాయి. కానీ జనసేన నాయకురాలు లోకం మాధవికి అభ్యర్థిత్వం దక్కింది. దీంతో కర్రోతు బంగార్రాజు ఒక్కసారిగా సైలెంట్ మోడ్‌లోకి వెళ్ళిపోయారు. అధైర్యపడొద్దని, ఎవరూ తన ఇంటికి రావద్దని కూడా ఆయన క్యాడర్‌కి చెప్పారు.తన రాజకీయ భవితవ్యం ఏంటో అర్థం గాక ఆయన మల్లగుల్లాలు పడుతున్నారు.

### పాత కాపులను పక్కనబెట్టిన టీడీపీ..!.

కాగా పార్టీలోని పాత కాపులను టీడీపీ ఏకంగా పక్కనబెట్టేసిందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. కారణాలేవైనా గజపతినగరంలో కేఏ నాయుడిని, కరణం శివరామ్‌ని, నెల్లిమర్లలో బంగార్రాజుని, విజయనగరంలో గీతని పట్టించుకోకపోవడంలో అధిష్టానం ఆంతర్యం ఏమై ఉంటుందని పార్టీలోనే విస్తృతంగా చర్చ జరుగుతోంది. అలాగే, చీపురుపల్లి, ఎస్.కోట నియోజకవర్గాల్లో అభ్యర్థులను ప్రకటించకపోవడంపై కూడా ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. అభ్యర్థిత్వాలను ప్రకటించక ముందు నుంచి ఇప్పటి వరకూ రెక్కలు ముక్కలు చేసుకోవడంతో పాటు చేతి చమురు బాగా వదిలించుకున్న కిమిడి నాగార్జునకి కిచిడీ పెట్టారని, బంగార్రాజుకి బొ..ట్టారనే సెటైర్లు కూడా సాక్షాత్తూ పార్టీ వర్గాల నుంచే వినవస్తోంది. ముందొచ్చిన చెవుల కంటే వెనకొచ్చిన కొమ్ములు వాడి అనే నానుడిని అనుసరిస్తూ పాతకాపులు కేఏ నాయుడు, బంగార్రాజు లాంటి వాళ్ళను పక్కనబెట్టి లేట్‌గా లేటెస్ట్‌గా వచ్చిన కొండపల్లి శ్రీనివాసరావు, లోకం మాధవికి అభ్యర్థిత్వం కట్టబెట్టారంటూ తెలుగు తమ్ముళ్ళు నసుగుతున్నారు..ఇక ఎస్.కోటలో కోళ్ళ లలిత కుమారి-గొంప కృష్ణ విషయంలోను, చీపురుపల్లిలో నాగార్జున విషయంలోనూ ఇంకేం చేస్తారోనని అంతర్మథనానికి గురవుతున్నారు.

### ముగ్గురు ఓసీలు..ఇద్దరు ఎస్టీలు..ఒక ఎస్సీ..ఒక కాపు..!.

శనివారం ఏడుగురితో ప్రకటించిన జాబితాలో ముగ్గురు ఓసీలకు (అదితి గజపతి రాజు, బేబీ నాయన, లోకం మాధవి), ఇద్దరు ఎస్టీలకు (గుమ్మిడి సంధ్యారాణి, జగదీశ్వరి), ఒక ఎస్సీ (బోనెల విజయచంద్ర), ఒక కాపు ( కొండపల్లి శ్రీనివాసరావు)కి అవకాశం కల్పించారు. కొప్పలవెలమ సామాజిక వర్గానికి చెందిన ఒక్కరికి కూడా తొలి జాబితాలో స్థానం లభించలేదు. తొలి జాబితాలో ఇన్ని విశేషాలుండగా మలి జాబితాలో ఇంకెన్ని వింతలూ విడ్డూరాలు ఉంటాయో వేచి చూడాలి..!.

## సీనియర్ సిటిజన్ సభను జయప్రదం చేయాలి : డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



పట్టణంలో బాష్యం స్కూల్ పక్కన ఉన్న మైదానంలో నిర్వహించనున్న సీనియర్ సిటిజన్ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేయాలని వైసిపి శ్రేణులు పిలుపునిచ్చాయి. ఈ మేరకు శనివారం మైదానంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డాక్టర్ వి.ఎస్. ప్రసాద్, పిన్నింటి సూర్య నారాయణ, లక్ష్మణ మూర్తి మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజలకు బాసటగా నిలుస్తున్నారన్నారు. స్థానిక శాసనసభ్యులు డెప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి నగరాభివృద్ధే ధ్యేయంగా ఐదేళ్ళపాటు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దారని తెలిపారు. రానున్న ఎన్నికల్లో సీనియర్ సిటిజన్ ఆశీర్వాదాన్ని కోరుతూ భారీ ఎత్తున ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆదివారం చేపడుతున్న సీనియర్ సిటిజన్ ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్ర స్వామి, జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తదితరులు హాజరవుతారన్నారు .ఈ మేరకు మైదానంలో అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ

విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



బాబుష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలో 11వ డివిజన్‌లో గల అశోక్‌నగర్, షాదీఖాన్ తదితర ప్రాంతాల్లో నియోజకవర్గ ఇన్‌చార్జి పూసపాటి అదితిగజపతిరాజు ఇంటింట ప్రచారాన్ని నిర్వహించి నారా చంద్రబాబునాయుడు ప్రకటించి సూపర్ సిక్స్ హామీలను ప్రజలకు వివరించారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం, జనసేన ప్రభుత్వం ఏర్పడాలని ప్రజలందరికీ తెలియజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి పూసపాటి అదితి గజపతిరాజు మాట్లాడతూ వైకాపా ప్రభుత్వం అరాచక పాలనకు చమర గీతం పాడేందుకు ఎన్నికలు ఎప్పుడెప్పుడా చూస్తున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం హాయాంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయని, తాగునీరు, రహదారుల విస్తరణ, నూతన రహదారులు, విద్య, వైద్య సదుపాయాల కల్పన, పేదలకు పక్కా గృహాల వంటి ఎన్నో కార్యక్రమాలు ఇవ్వడం జరిగిందన్నారు. యవత మత్తుపదార్థాలకు బానిసై భవిష్యత్ కోల్పోతున్నారన్నారు. అందుచే తెలుగుదేశం, జనసేన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఎంతో ఉత్తమన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అదితి గజపతిరాజుకు టిక్కెట్ రావడంతో బంగ్లాలో సంబరాలు



విజయనగరం అర్బన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు, జనేసేన పార్టీ అధినేత పవన్ కల్యాన్ శనివారం తెలుగుదేశం, జనసేన ఉమ్మడి అభ్యర్థుల జాబితా విడుదల చేసిన సందర్భంగా విజయనగరం అభ్యర్థిగా పూసపాటి అదితిగజపతిరాజు ప్రకటించడంతో ఒక్కసారిగా ఆనందోత్సవాలు జరుపుకున్నారు. పార్టీ శ్రేణులు అదితి గజపతిరాజుకు శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా అదితి గజపతిరాజు తల్లిదండ్రులు పూసపాటి అశోక్‌గజపతిరాజు, సునీల్‌గజపతిరాజుకు స్వీట్స్ తినిపించి వారి ఆశీర్వదం తీసుకున్నారు.

## జిందాల్ భూ నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలి : ఎమ్మెల్సీ

శృంగవరపుకోట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

మండలంలోని బొడ్డవర ప్రాంతంలో అల్యూమినియం పరిశ్రమ ఏర్పాటుకై జిందాల్ సంస్థకు భూములు ఇచ్చిన రైతులకు న్యాయం చేయాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. భూ నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలని కోరుతూ బొడ్డవర ప్రాంతంలో నవోదయ సమీపంలో ఉన్న జిందాల్ కార్యాలయం వద్ద గత అయిదు రోజులుగా నిర్వహిస్తున్న నిరాహారదీక్షను శనివారం ఎమ్మెల్సీ రఘురాజు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిందాల్ యాజమాన్యం పరిశ్రమను ఏర్పాటు చేయకుండా భూ నిర్వాసిత రైతులను మోసం చేశారని తెలిపారు. జిందాల్ సంస్థకు భూ నిర్వాసిత రైతులకు అండగా ఉంటామని వారికి న్యాయం జరిగేవరకు పోరాటం సాగిస్తామని ఎమ్మెల్సీ తెలిపారు.

## నాగావళి నదిలో శ్రీస్వామివారికి చక్రస్నానాలు

గరుగుబిల్లి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



శ్రీ వెంకటేశ్వరస్వామి వార్షిక దివ్య కల్యాణ మహోత్సవాలు శనివారం చక్రస్నానంతో ఘనంగా ముగిసింది. ముందుగా ఆలయ అర్చకులు వి.వి. అప్పల చార్యులు, వి.వి. శశిధర్, ఎం.గోవర్ధన్ ఆధ్వర్యంలో శ్రీ స్వామి వారికి నిత్య ఆరాధన, వి.వి.శశిధర్, ఎం.గోవ ర్ధన్ ఆధ్వర్యంలో శ్రీ స్వామి వారికి నిత్య ఆరాధనలు, విశేష్ హోమాలు జరిగాయి. తరువాత స్వామి తిరువీధి కార్యక్రమం జరిగింది. అనంతరం పవిత్ర నాగావళి నది శ్రీ స్వామి వారికి శ్రీ చూర్ణోత్సవం తరువాత శ్రీ స్వామి వారితో చక్రస్నారం అత్యంత ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. శ్రీ స్వామి వారికి దర్శనానికి కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే పాముల పుష్పశ్రీవాణి, పరీక్షత్‌రాజు దంపతులు హాజరయ్యారు. వారికి ఆలయ దర్మకర్తల మండలి ఛైర్మన్ ఆలయ కార్యనిర్వహణాధికారి దర్మకర్తల మండలి సభ్యులు సాదరంగా ఆహ్వానించారు. స్వామి వారి శేషవస్త్రాలు, స్వామి వారి ప్రసాదం అందజేశారు. అపంతనం అన్నదానం దాతలు సహయంతో ఘనంగా జరిగింది.

## కష్టాలో ఉననవారిని ఆదుకోవడమే సీఎం లక్ష్యం

దత్తిరాజేరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



పేదవారికి ఏ కష్టం రాకుండా ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బొత్స అప్పలనర్సయ్య అన్నారు. మండలంలోని చినకాద గ్రామానికి చెందిన దంతులూరి శివ వెంకట సత్యనారాయణరాజుకు సీఎం సహాయ నిధి నుంచి వైద్యు ఖర్చుల కోసం మూడు లక్షల రూపాయలు చెక్కును ఎమ్మెల్యే చేతుల మీదుగా మరడాం రైతు భరోసా కేంద్రంలో శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకతీతంగా కుల మతాలని బేదం లేకుండా సమానంగా చూసే పార్టీ వైఎస్సార్‌పార్టీని సీఎం జగన్మోహన్‌రెడ్డి అని అన్నారు. ఇటువంటి నాయకుకుడుని సీఎంగా గెలిపించకుంటే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందుతాయని పేదరికం లేని రాష్ట్రంగా తయారు చేస్తారన్నారు. గ్రామాల్లో నాయకులు మధ్య చిన్న చిన్న పొరపాట్లు సరిదిద్ద పార్టీ కోసం కష్టపడి రాజేశ్వరి వైస్ ఎంపిపి బమ్మిడి అప్పలనాయుడు, జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు మంత్రి అప్పలనాయుడు, పార్టీ కన్వీనర్ రాపాక కృష్ణార్జున, ఎమ్మెల్యే కుమారుడు గురునాయుడు, సర్పంచ్ రామలక్ష్మి, వైసిపి నాయకులు శంకరరావు మురార్జీ పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
25 Glorious years
వార్త

## పల్స్‌పోలియోను విజయవంతం చేయండి

కొత్తవలస, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



వచ్చే నెల 3న మొదటి ఆదివారం జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ గోపాలకృష్ణ అన్నారు. పిహెచ్‌సి పరిధిలో 19 బూతుల్లో అప్పుడే పుట్టిన పిల్లలు నుంచి ఐదు సంవత్సరాలు పిల్లలుకి 1710 మందికి పోలియో చుక్కలు వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఒ నరసింహరావు, పి.హెచ్ ఎస్.జగదాం, హెచ్.వి పద్మావతి, హెచ్.ఎస్ ఈశ్వరరావు, పార్మసిస్ట్ ఆశజ్యోతి, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, పాల్గొన్నారు.

## విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులు సమస్యలు పరిష్కరిస్తాం :మంత్రి



లక్కవరపుకోట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

రాష్ట్రంలో విద్యుత్ సంస్థలో కాంట్రాక్ట్ విధానంలో ఎన్నో ఏళ్ళుగా పని చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులను విద్యుత్ సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని కోరుతూ శనివారం విద్యుత్ శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డిని విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సంఘం జి.3045 యూనియన్ స్టేట్ నాయకులు కాశీ మధుబాబు, సుధాకర్ ఇతర జిల్లా నాయకులు కలిసి వినతి పత్రం మంత్రి పెద్ది రెడ్డి ఇచ్చారని జి.3045 సంగం జిల్లా నాయకులు బి.గోవిందరావు తెలిపారు. విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్య త్వరగా పరిష్కరించేలా మంత్రి చూస్తానన్నారని గోవిందరావు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రికి జిల్లా కార్మికుల తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## వైసిపి అండ్‌కో దమ్ముంటే కాస్కోండి- టీడీపీ తమ్ముళ్లు

సాలూరు, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థుల ఎంపికలో గుమ్మడి సంధ్యారాణికి ఎమ్మెల్యే టిక్కెట్ దక్కడంతో ఉత్కంఠతకు తెరబడింది. శనివారం ఉదయం అధినేత చంద్రబాబునాయుడు ఆమె పేరును ఖరారు చేయడంతో తెలుగుదేశం పార్టీ శ్రేణుల్లో సంబరాలు జరుపుకున్నారు. అందులో భాగంగా సంద్యారాణి నివాసం వద్దకు పార్టీ నాయకులు కార్యకర్తలు చేరుకుని ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. స్వీట్లు తినిపించారు. ఇదిలా ఉండగా సంద్యారాణికి కాకుండా వేరొక అభ్యర్థిని బరిలో దింపేందుకు ఆమె వ్యతిరేక వర్గం ప్రయత్నాలు కొనసాగించిన చివరకు ఆమెనే అదృష్టం వరించింది. వైసిపి ప్రభుత్వంలో వ్యతిరేక విదానాల పట్ల నిరంతరం పోరాటం చేస్తూ డైనమిక్ లాంటి మాటలతో వారు చేస్తన్న నిరంకుశ అన్యాయమైన పాలన ఎండ గడుతూ ర్యాలీ నిరసన దీక్షలు తన సొంత సమస్యలా పోరాటం సంద్యారాణి కొనసాగించారు. టీడీపీ పార్టీ తమ్ముళ్ల ఎంతో నమ్మకంతో వైసిపి అండ్‌ఖో దమ్ముంటే కాస్కోండని ఎంతో కాన్ఫిడెంట్‌గా చెబుతున్నారు.

## కురుపాం టిక్కెట్ తోయక జగదీశ్వరికే



కురుపాం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :

కురుపాం ఇన్‌చార్జి తోయక జగదీశ్వరికి తెలుగుదేశంపార్టీ అసెంబ్లీ టిక్కెట్ ఖరారు చేసింది. శనివారం జాతీయ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు ప్రకటించారు. దీంతో తెలుగుదేశం నాయకుల్లో ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. టిక్కెట్ కోసం ఎందరో ఆశావహులు ఆశించారు. ఎవరికి పార్టీ టిక్కెట్ ఎవరికొస్తుందో అని శుక్రవారం వరకు ఉత్కంఠగా కార్యకర్తలలో ఉండేది. చివరకు జగదీశ్వరే పార్టీ టిక్కెట్ ఇవ్వడంతో కార్యకర్తలు ఊపిరిపీల్చుకున్నారు. ఎట్టకేలకు చిక్కుముడి వీడింది. అయితే ఆశావాహులు మాత్రం అసంతృప్తితో ఉన్నారు. వారి ప్రయాణం ఎటు వెళుతుందో అనేది సందిగ్దంగా మారింది.

## రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులకు శంఖుస్థాపన



పార్వతీపురం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

స్థానిక రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులకు ప్రదానమంత్రి నరేంద్రమోడీ వర్చువల్‌గా శంకుస్థాపన చేయనున్నట్లు సిసిఐ ఎం. రవికిరణ్ తెలిపారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లా కలెక్టర్ నిశాంత్‌కుమార్‌ను కలిసి ఆహ్వానపత్రిక అందజేశారు. అమృత్ భారత్‌స్టేషన్ స్కీంలో భాగంగా దేశవ్యాప్తంగా ఆధునీకరించిన 554 రైల్వేస్టేషన్లు, 1500 రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు, అండర్ పాస్‌లును ప్రదానమంత్రి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ ఆధునీకరణ పథకంలో భాగంగా ఈస్ట్‌కోస్టు రైల్వేలో 22 స్టేషన్లకు శంకుస్థాపనలు జరుగుతునానయి. వీటిలో 12 స్టేషన్లు వాల్తేరు డివిజన్‌కు చెందినవని, పార్వతీపురం, సింహచలం, కొత్తవలస, చీపురుపల్లి, శ్రీకాకుళం, నౌపడ, పర్లాకిమిడి, బొబ్బిలి, రాయగడ, కోరాటప్, అరుకు జైపూర్ ఉన్నాయని, ఈ స్టేషన్లు రూ.500 కోట్ల పెట్టుబడతో ఆధునీకరించినున్నట్లు తెలిపారు. రూ.170 కోట్ల అంచనా వ్యయంతో నాలుగు రోడ్ల ఓవర్ బ్రిడ ఇజల పనుల కోసం కూడా శంఖుస్థాపన చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రైల్వే సిబ్బంది ఎ.సతీష్, పి.త్రివిక్రమ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఎన్నికల్లో బిఎల్‌ఒలు అన్ని పార్లీను కలుపుకొనిపోవాలి...

కొత్తవలస, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త



ఎన్నికల్లో బిఎల్‌ఒలు అన్ని పార్లీను కలుపుకొని పోవాలంటూ తహశీల్దార్ సి. చంద్రశేఖర్‌రావు అన్నారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో జరిగిన జామి, వేపాడ, కొత్తవలస మండలాలకు చెందిన అందరు బిఎల్‌ఒలకి నియోజకవర్గ మాస్టర్ ట్రైనీ అయిన ఆకుల శ్రీనివాసరావు వారి ద్వారా ఎన్నికల్లో బిఎల్‌ఒల విధి విధానాలు అదే విధంగా ఈవిఎం నిర్వహణపై ప్రత్యక్షంగా అందరికీ డెమో ద్వారా తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నియోజకవర్గ ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ నారాయణమ్మ, కొత్తవలస మండల డిప్యూటీ తహశీల్దార్ టి.రమేష్, కొత్తవలస మండల రెవెన్యూ పరిశీలకులు సి.హెచ్.రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## చీపురుపల్లి రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులపై సమావేశం

గరివిడి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త

చీపురుపల్లి రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులను భారత్ ప్రదాని నరేంద్రమోడీ సోమవారం వర్చువల్‌గా ప్రారంభించనున్న నేపథ్యంలో ఆదివారం చీపురుపల్లిలో ప్రత్యేక సమావేశం జరగనుంది. ఆధునీకరణ పనుకులకు సంబంధించి అమృత్ భారత్ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం 14 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఈ మేరకు అభివృద్ధి పనులు శంకు సాథపన అంశమై ఆదివారం చీపు రుపల్లి రైల్వే స్టేషన్‌లో నిర్వహించే సమావేశంలో రైల్వే ఉన్నతాధికారులు బిజెపి నాయులు, చీపురుపల్లి స్టేషన్ అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన వైశ్యవర్తక సంఘ ప్రతినిధులు వివిధ పార్టీల ప్రతినిధులు హాజరవ్వాలని భారతీయ జనతాపార్టీ నాయకులు కోరారు.

**పబ్లిక్ నోటీసు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యావరణ ప్రభావ మదింపు అథారిటీ (SEIAA), విజయనగరం జిల్లా, మెరకముడిదాం మండలం, గరుగుబిల్లి గ్రామములోని సర్వే నెం.1పి లో ఆంధ్రా క్వార్జైట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ప్రతిపాదిత క్వార్ట్‌జైట్ క్వారీ ఏర్పాటు కొరకు తేదీ 21.02.2024 న మంజూరు చేసినది. సదరు అనుమతులు ఈ.సి.ఐడి EC24B001AP182571 ఎన్విరాన్మెంటల్ క్లియరెన్స్ వెబ్సైట్ లో అందుబాటులో ఉంది.

25-2pg10.qxd:25-2pg10.qxd 1/1/02 6:07 AM Page 1





# పారాక్రికెటర్ అమీర్‌ను కలిసిన సచిన్

**శ్రీనగర్:** రెండుచేతులు లేకపోయినా క్రికెట్ ఆడుతూ అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తున్న జమ్ముకాశ్మీర్ పారాక్రికెటర్ అమీర్ హుస్సేన్‌లోనేను సచిన్ టెండూల్కర్ కలిసాడు. ప్రస్తుతం కశ్మీర్ పర్యటనలో ఉన్నసచిన్ పారాక్రికెటర్ ఇంటికి వెళ్లారు. ఆతడిని అభినందించి తాను సంతకంచేసిన బ్యాట్‌ను బహుమతిగా ఇచ్చారు. ఇందుకు సంబంధించిన విడియోను సచిన్ సోషల మీడియాలో పోస్టుచేస్తూ ఈ అమీర్‌రియల్‌హీరో. నిన్నుకలవడం చాలా అనందంగా ఉంది. నువ్వు ఇలాగే ఎంతోమందిలో స్ఫూర్తి నింపుతూ ఉండాలి అని రాసారు. ప్రస్తుతం ఈవిడియో నెట్టింట వైరల్ అవుతోంది. అమీర్‌జీవితం ఎంతోమందికి ప్రేరణ ఇస్తుందని చెపుతున్నారు. ఎనిమిదేళ్ల వయసులోనే తండ్రి మిల్లులో జరిగిన ఓ ప్రమాదంలో ఆమీర్ తన రెండుచేతులూ కోల్పోయాడు. అయి నాకుంగిపోలేదు. ఆతడిలోని ప్రతిభనున గుర్తించిన ఓ ఉపాధ్యాయుడు క్రికెట్ ఆటవైపుప్రోత్సహించారు. అలా పారా క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు. మెడ, భుజం సాయంతో బ్యాట్ పట్టుకుని బ్యాటింగ్‌చేస్తున్నాడు. షాట్లు కొడుతున్నాడు. చేతిని తిప్పి వేసినట్లుగానే కుడికాలివేళ్లమధ్య బంతిని ఇరికించుకుని కాలిని తిప్పి బౌలింగ్‌చేస్తున్నాడు. 2013నుంచి ప్రొఫెషనల్‌క్రికెట్ ఆడుతున్న 34 ఏళ్ల అమీర్ ఇపుడు జమ్ముకాశ్మీర్ పారా క్రికెట్ జట్టుకు కెప్టెన్‌గా ఉన్నాడు.




# పట్టుపెంచిన ఇంగ్లండ్

## రెండోరోజు 219పరుగులకే ముగించిన భారత్

## ఇంగ్లండ్‌తో 134 పరుగులు వెనుకంజ

**రాంచి:** ఇంగ్లండ్ భారత్ జట్లమధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో రెండో రోజు టీమిండియా పోరాటం చేసింది. రెండోరోజు ఆటముగిసే సమయానికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో ఏడు వికెట్ల నష్టానికి 219 పరుగులుచేసింది. క్రీజ్‌లో కుల్‌దీప్ యాదవ్ 17, ధ్రువ్‌జురెల్ 30 పరుగులతో ఉన్నారు. వీరిద్దరూ ఎనిమిదో వికెట్‌కు ఇప్పటికే 106 బంతుల్లో 42 పరుగులుజోడించారు. ఓపెనర్ యశస్విజైస్వాల్ 73 పరుగులచేసి మరోసారి తన ఫామ్ చూపించాడు. శుభ్‌మన్‌గిల్ 38 పరుగులతో పర్వాలేదనిపించాడు. రోహిత్‌శర్మ రెండు, రజత్‌పటీదార్ 17, రవీంద్ర జడేజా12, సర్ఫరాజ్‌ఖాన్ 14,రవిచంద్రన్ అశ్విన్ ఒకే ఒక్క పరుగుచేసి విఫలం అయ్యారు. ఇంగ్లండ్ బౌలర్లలో బషీర్ నాలుగు,టామ్ హార్ట్‌లీ రెండు ఆండర్సన్ ఒక వికెట్ తీసారు. అంతకుముందు తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 353 పరుగులకు ఆలౌట్‌అయింది. దీనితోభారత్ ఇంకా 134 పరుగులు వెనుకంజలో ఉంది. గత టెస్టులో తమ బ్యాటర్ జాక్‌క్రాలే అంపైర్స్ కాల్‌వల్ల ఔట్ కావడంపై అసహనం వ్యక్తంచేసిన ఇంగ్లండ్‌కు ఈమ్యాచ్ కలిసొచ్చింది. టీమిండియా ముగ్గురు బ్యాటర్లు ఇలాగే పెవిలియన్‌కు చేరాల్సి వచ్చింది. స్పిన్నర్ రషీద్ ధాటికి భారత్‌ఒదశలో 177పరుగులకే ఏడు వికెట్లు నష్టపోయింది. 219వద్దనే ఆటను ముగించింది. దీనితో భారత్ ఇంగ్లండ్‌కంటే 134 పరుగులు వెనకబడింది. 302/7తో రెండో రోజు ఆటప్రారంభించిన ఇంగ్లండ్ తొలిసెషన్‌లో మరో 51 పరుగులుజోడించి చివరిమూడు వికెట్లు నష్టపోయింది. తొలిరోజు ఆటలోసెంచరీచేసిన జోరూట్ 122పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. ఓలిరాబిన్సన్58, బెన్‌ఫోక్స్ 47 పరుగులతోరాణించారు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా నాలుగు వికెట్లు పడగొట్టాడు. ఆకాశ్‌దీప్ మూడు, మహ్మద్ సిరాజ్ రెండు, రవిచంద్రన్ అశ్విన్ ఒక వికెట్ తీసారు. తర్వాత బ్యాటింగ్‌ప్రారంభించిన భారత్ నాలుగుపరుగులవద్దే రోహిత్‌శర్మ వికెట్ నష్టపోయింది. భారత్‌ఒకదశలో 177 పరుగులకే ఏడు వికెట్లు నష్టపోయింది. ఈపరిస్థితుల్లో కెరీర్‌లో రెండో టెస్టు ఆడుతున్న ధ్రువ్ జురెల్ 58 బంతుల్లో 30 పరుగులుచేసాడు. కుల్దీప్ యాదవ్ 72 బంతుల్లో 17 పరుగులుచేసి ఆదుకున్నారు. అభేద్యమైన ఎనిమిదో వికెట్‌కు 42పరుగులుజోడించారు. రెండోరోజు చివరిసెషన్‌లోభారత్ మరో వికెట్‌కోల్పోకుండా 217 పరుగులుచేసింది. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ పరుగులను ఛేదించేందుకు భారత్ ఇంకా 134 పరుగులు సాధించాలి. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్ బషీర్ నాలుగు వికెట్లు తీస్తే టామ్ హార్ట్‌లీరెండు, జేమ్స్ ఆండర్సన్ ఒకవికెట్ ఛేదించారు.

# హాకీ చీఫ్‌కోచ్ పదవికి స్కాప్‌మన్ రాజీనామా

**న్యూఢిల్లీ:** భారత మహిళల హాకీ జట్టుకు అనూహ్యవిధంగా షాక్ తగిలింది. చీఫ్‌కోచ్‌గా ఉన్న జెన్నెకె స్కాప్‌మన్ తన పదవికి రాజీనామాచేసింది. భారత్‌లో మహిళలకు తగిన గౌరవం లేదంటూ సంచలన వ్యాఖ్యలు చేసిన రెండురోజులకే ఆమె పదవినుంచి వైదొలిగింది. భారత మహిళల సీనియర్ హాకీ జట్టు చీఫ్‌కోచ్‌పదవినుంచి తప్పుకుంటున్నా. హాకీ ఇండియా,సాయ్‌లకు ఒకనెల ముందస్తు నోటీస్ పంపిస్తున్నా.మార్చి 23వ తేదీన నాపదవి ముగుస్తుంద.ఇ నాకు రావాల్సిన బకాయిలను త్వరగా చెల్లించాలనికోరుతున్నా. భారత జట్టుతో తాను కొనసాగిన సమయం ఎప్పటికీ గుర్తుండిపోతుంది అని స్కాప్‌మన్ వెల్లడించింది. ఈ ఏడాది ఆగస్టువరకూ హాకీ ఇండియాతో కాంట్రాక్టు ఉంది. ప్యారిస్ ఒలింపిక్స్ తర్వాత 46 ఏళ్ల స్కాప్‌మాన్ జట్టును వీడాల్సి ఉంది. కానీ అనూహ్యంగా ఐదునెలల ముందే ఆమెరాజీనామా చేసింది. నెదర్లాండ్స్‌కు చెందిన స్కాప్‌మన్ 2020 జనవరిలో అనలిటికల్ కోచ్‌గా భారత జట్టులోచేరింది. టోక్యో ఒలింపిక్స్ తర్వాత ఆమె చీఫ్‌కోచ్‌గా బాధ్యతలుచేపట్టింది. స్కాప్‌మన్ ఆధ్వర్యంలో భారత జట్టు అద్భుత విజయాలుసాధించింది. 2022 ఆసియాకప్, కామన్‌వెల్త్‌గేమ్స్‌లో కాంస్యపతకం సాధించినజట్టు ఆసియా ఛాంపియన్స్‌ట్రోఫీలో స్వర్ణం సాధించింది.

# రంజీలో ముషీర్‌ఖాన్ డబుల్ సెంచరీ!



**నాగ్‌పూర్:** టీమిండియా క్రికెటర్ సర్ఫరాజ్‌ఖాన్ సోదరుడు ముషీర్‌ఖాన్ రంజీట్రోఫీలో అదరగొడుతున్నాడు. ముంబయి తరఫున బరిలోకి దిగిన ముషీర్‌ఖాన్ బరోడాతో జరిగిన క్వార్టర్‌ఫైనల్ మ్యాచ్‌లో విశ్వరూపంచూపించాడు. అజేయ డబుల్‌సెంచరీతో వీరవిహారం చేసాడు. 128 పరుగుల వ్యక్తిగత స్కోరుతో రెండోరోజు బ్యాటింగ్‌ప్రారంభించిన ముషీర్‌ఖాన్ డబుల్‌సెంచరీపూర్తిచేసాడు. ఫస్ట్‌క్లాస్ క్రికెట్‌లో తొలిసెంచరీనే ముషీర్‌ఖాన్ డబుల్ సెంచరీగా మలతిచాడు. ఒకానొక దశలో 90 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయి కష్టాల్లో ఉన్న ముంబయిని ముషీర్ ఆదుకున్నాడు. అంతేకాకుండా డబుల్‌సెంచరీకొట్టి జట్టుకు భారీ స్కోరుసాధించాడు. ముఖనయంగా హార్దిక్ తమోర్57 పరుగులతోకలిసి ఆరోవికెట్‌కు 181 పరుగులుజోడించాడు. అర్ధసెంచరీ చేసిన హార్దిక్ ముషీర్‌ఖాన్‌కు చక్కటి సహకారం ఇచ్చాడు. మొత్తంగా 357 బంతులు ఎదుర్కొన్నముషీర్‌ఖాన్ 18 ఫోర్లతో 203 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. కాగా ఇటీవలముగిసిన అండర్19 ప్రపంచకప్‌లోకూడా ముషీర్‌ఖాన్ సత్తాచాటాడు. రెండు సెంచరీలతో చెలరేగాడు. ముషీర్ డబుల్‌సెంచరీతో తొలి ఇన్నింగ్స్‌లో ముంబయి 384 పరుగులకు ఆలౌట్ అయింది. మిగిలినముంబయి బ్యాటర్లలో పృథ్వీషా 33, సూర్యాంశు షెడ్జె 20 పరుగులుచేసారు. టీమిండియా సీనియర్ ఆటగాళ్లు శార్దూల్‌ఠాకూర్ 17, రహానె మూడు పరుగులుమాత్రమేచేసారు. బరోడా బౌలర్లలో భార్గవ్‌భట్ ఏడు వికెట్లతో చెలరేగాడు. నినాద్‌రథ్వ మూడు వికెట్లుతీసాడు. ఇక రెండోరోజు ఆటముగిసే సమయానికి బరోడాజట్టు రెండు వికెట్ల నష్టానికి 127 పరుగులుచేసింది.





## ఇంగ్లండ్ క్రికెటర్ల తీరుపై

# ఫ్యాన్స్ ఫైర్!

**రాంచి:** ఇంగ్లండ్ వర్సెస్ భారత్‌తో జరిగిన రాంచి టెస్టులో ఇంగ్లండ్ ఆటగాళ్ల తీరుపై టీమిండియా ఫ్యాన్స్ ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. చకనీస క్రీడాస్ఫూర్తికూడా ప్రదర్శించడం చేతకాదా అని ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ప్రత్యర్థి బ్యాటర్‌ను గందరగోళంలో పడేయాలనే తలంపుతో ఇంతకు దిగజారాలా అంటూ ట్రోల్‌చేస్తున్నారు. నాలుగో టెస్టు రెండోరోజు ఆటలో ఇంగ్లండ్ 353 పరుగులవద్ద ఆలౌట్ అయి ఇన్నింగ్స్ ముగించింది.

బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా ఆదిలోనే ఓపెనర్ కెప్టెన్ రోహిత్‌శర్మ వికెట్‌నష్టపోయింది. వన్‌డౌన్ బ్యాటర్ శుభ్‌మన్‌గిల్ 38తో కలిసి మరో ఓపెనర్ యశస్విజైస్వాల్ మంచి భాగస్వామ్యంకోసంయత్నించాడు. 20 వ ఓవర్‌లో ఇంగ్లండ్‌పేసర్ ఓలీ రాబిన్‌సన్ ఆరోబంతిని తప్పుగా అంచనావేసిన జైస్వాల్‌షాట్ ఆడటంలో విఫలం అయ్యాడు. ఈక్రమంలో బంతి బ్యాట్ ఎడ్జ్‌తీసుకుని వికెట్‌కీపర్ బెన్ ఫోక్స్ చేతిలోప డినట్లు కనిపించింది. దీనితో జైస్వాల్ ఔటైనట్లే అంటూ ఇంగ్లండ్ ఆటగాళ్లు కేరింతలు కొట్టారు. అయితే తొలి రీప్లేలో ఫలితం తేలకపోయినాకూడా అలాగేసంబరాలుచేసుకున్నారు. థర్డ్ అంపైర్ ఒకటికి రెండుసార్లు బాల్‌ట్రాకింగ్‌చేసాడు. బాల్ తొలుత నేను తాకి తర్వాత వికెట్‌కీపర్‌చేతుల్లో పడింది. దీనితో జైస్వాల్‌నాటౌట్‌గా తేలగా ఇంగ్లండ్ ఆటగాళ్లు ముఖ్యంగా కెప్టెన్ బెన్‌స్టోక్స్ తలపట్టుకుని అసహనంతో ఊగిపోయాడు. ఈతీరునే టీమిండియా ఫ్యాన్స్ తప్పుపడుతూ ఇంగ్లండ్‌ఆటగాళ్లు ఓవరాక్షన్‌చేస్తున్నారని, అతిగా సెల్‌బ్రేట్‌చేసుకుంటున్నారంటూ సోషల్‌మీడియా పోస్టులు హోరెత్తించారు.




# జైస్వాల్ హిట్టింగ్‌కు రికార్డులన్నీ బ్రేక్!

**రాంచి:** ఇంగ్లండ్ భారత్ జట్లమధ్య జరుగుతున్న నాలుగో టెస్టులో భారత్‌పై ఇంగ్లండ్ పైచేయి సాధిస్తోంది. తొలతి ఇన్నింగ్స్‌లో 353 పరుగులు సాధించిన ఇంగ్లండ్ బంతితోనూ సత్తాచాటుతోంది. ప్రస్తుతం కొనసాగుతున్న భారత్ ఇంగ్లండ్ టెస్టు సిరీస్‌లో అరుదైన రికార్డు నమోదయింది. టెస్టు క్రికెట్ చరిత్రలో అత్యధిక సిక్సర్లు నమోదయని సిరీస్‌గా ఇంగ్లండ్ వర్సెస్ ఆస్ట్రేలియా యాషెస్‌సిరీస్‌తో సమంగా నిలిచింది. 2023లో జరిగిన యాషెస్ సిరీస్‌లో ఇంగ్లండ్, ఆసీస్‌జట్లు కలిపి 74 సిక్సర్లు సాధించాయి. ఇపుడు అదే రికార్డును ప్రస్తుత టీమిండియా ఇంగ్లండ్ టెస్టు సిరీస్ సమంచేసింది. అయితే 74 సిక్సర్లలో యశస్విజైస్వాల్‌దే సింహభాగం, ఆతడు ఒక్కడే 23 సిక్స్‌లు బాదడం విశేషం.యశస్వి తర్వాత రెండోస్థానంలో రవీంద్రజడేజా కేవలం ఆరుసిక్సర్లేసాధించాడు మూడునాలుగుస్థానాల్లో ఇంగ్లండ్ బ్యాటర్లు జాక్‌క్రాలే5, టామ్ హార్ట్‌గలీలున్నారు. రాంచీ టెస్టులోమరో 3రోజుల ఆటమిగిలి ఉంది. ఈనేపథ్యంలో యాషెస్ షిరీస్‌తరహా సిక్సర్ల రికార్డుబ్రేక్ కావడం కూడా ఖాయమే. అత్యధికసిక్సర్లు నమోదయిన సిరీస్‌లతో 74 సిక్సర్లతో నేడు భారత్ వర్సెస్ ఇంగ్లండ్‌నిలిచింది. అలాగే 2023లో ఇంగ్లండ్ వర్సెస్ ఆసీస్ 74 సిక్సర్లు సాధించారు. 2013/14లో ఆస్ట్రేలియా వర్సెస్‌ఇంగ్లండ్‌తో 65సిక్సర్లు, 2019లో భారత్‌వర్సెస్ దక్షిణాఫ్రికా 65 సిక్సర్లు, 2014లో పాకిస్థాన్ వర్సెస్ న్యూజిలాండ్‌మధ్య 59 సిక్సర్లు సాధించారు.

# గోఫస్ట్ కోసం రెండు తాజా బిడ్లు


## స్పైస్‌జెట్, బిజీబీ జాయింట్ ప్రక్రియ

**ముంబయి, ఫిబ్రవరి 24:** నిధుల కొరతతో సతమతం అవుతున్న గోఫస్ట్ ఎయిర్‌లైన్స్ కొనుగోలుకోసం స్పైస్‌జెట్ సీఎండి అజయ్‌సింగ్ బిజీబీ ఎయిర్‌వేస్ కన్సార్టియం 1600 కోట్ల ప్రణాళికను ప్రకటించింది. గోఫస్ట్ ఎయిర్‌లైన్స్‌ను వెయ్యికోట్లకు కొనుగోలు చేయాలని, మిగిలిన మొత్తానికి కార్పొరేట్ గ్యారంటీ ఇవ్వాలని నిర్ణయించింది. వీటితోపాటు సింగ్, ఈజ్‌మైట్రిప్ సిఇఒ నిషాంత్ పిట్టిలు కూడా అదనంగా 600 కోట్లు గోఫస్ట్‌లో పెట్టుబడులు పెట్టాలని నిర్ణయించారు. దీనితో ఎయిర్‌లైన్స్ ఆపరేషన్స్ షురూ చేయవచ్చని భావిస్తున్నారు. బ్యాంకర్లు తమ రుణరికవరీ కోసం బిడ్డర్లను సత్వరమే తమ ప్రతిపాదనలను అందించాలని కోరాయి. దీనితో తమ రికవరీలను సాధ్యమైనంతగా పెంచుకోవచ్చని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ బిడ్లు నచ్చని పక్షంలో బ్యాంకర్లు దివాలా ప్రక్రియకు వెళ్లే అవకాశం ఉంటుంది. ఈ రెండు బిడ్లను రెండురోజులక్రితమే తెరిచారు. పరిష్కార ప్రక్రియ నిపుణులు శైలేంద్ర అజ్మేరా వీటిని పరిశీలించి ఐబిసికి అనుగుణంగా ఉన్నాయా లేవా అన్నది తెలుస్తారు. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా రెండూ కూడా ఈ ఎయిర్‌లైన్స్‌కు ఎక్కువ మొత్తం రుణాలిచ్చారు. గోఫస్ట్ బ్యాంకులకు సుమారు 6521 కోట్లరుణాలు చెల్లించాల్సి ఉంటుంది. ఈమొత్తంలో 1300 కోట్లు ప్రభుత్వం ఎమర్జెనీ క్రెడిట్ లైన్ గ్యారంటీ స్కీం కింద డ్రా చేసింది. గోఫస్ట్ మొత్తం రుణాలు విక్రేతల క్లెయిమ్స్, లీజు దారుల మొత్తం 11,643 కోట్లకు పేరుకున్నాయి. పరిష్కార ప్రక్రియలో 7040 వరకూ క్లెయిమ్‌లు ఉన్నాయని, వాటిలో 4257 కోట్లు ఆర్థిక రుణదాతలయిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకే చెల్లించాల్సి ఉంది.




# బైజూస్ సిఇఒకు పదవీ గండం!

**ముంబై, ఫిబ్రవరి 24:** దేశీయస్టార్టప్ కంపెనీలకు ప్రస్తుతం అత్యంత గడ్డు కాలం కొనసాగుతోంది. వాస్తవానికి రిజర్వ్ బ్యాంకు ఆంక్షల తర్వాత పేటిఎం కంపెనీ భారీగా నష్టపోయిన విషయం మరచిపోక ముందే బైజూస్ సంక్షోభం మొదలైంది. కరోనా కాలంలో అత్యంత ఆదరణ పొందిన ఎడ్‌టెక్ స్టార్టప్ కంపెనీ బైజూస్ సంక్షోభంలోకి జారుకుంది. ఈ క్రమంలో కంపెనీ సిఇఒ బైజూస్ రవీంద్రన్ గడ్డు కాలం నుంచి గట్టెంకేందుకు అతని కుటుంబం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. అయితే వీరిని కంపెనీ నుంచి తొలగించడానికి దాదాపు 60 శాతం మంది వాటాదారులు ఓటు వేసినట్లు వెల్లడైంది. బైజూస్ రవీంద్రన్ కుటుంబం తప్పు నిర్వహణ, వైఫల్యాలకు కారణంగా చాలా మంది ఆరోపించారు. కంపెనీ నిర్వహణలో వారి ఆధిపత్యాన్ని తగ్గించాలని ఓటింగ్ ద్వారా వెల్లడైంది. ఈ అసాధారణ సాధారణ సమావేశం చెల్లదని ఆయన పేర్కొన్నారు. ఇజిఎం శుక్రవారం ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కావాల్సి ఉండగా, దాదాపు 200 మంది ఆన్‌లైన్‌లో హాజరు కావాలనుకుంటున్నందున సుమారు గంట ఆలస్యంగా జరిగింది. దీనిపై నలుగురు పెట్టుబడిదారులు గురువారం సాయంత్రం ఎన్‌సిఎల్‌టి బెంగళూరు బెంచ్‌ను ఆశ్రయించారు. కంపెనీ నిర్వహణపై ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాజ్యం కంపెనీని నడపకుండా సిఇఒ బైజూస్ రవీంద్రన్‌తో సహా వ్యవస్థాపకులను అనర్హులుగా ప్రకటించాలని, కొత్త డైరెక్టర్ల బోర్డును నియమించాలని పెట్టుబడిదారులు ఎన్‌సిఎల్‌టిలో దాఖలు చేసిన వ్యాజ్యంలో కోరారు. పిటిషన్ ఫోరెన్సిక్ ఆడిట్, పెట్టుబడిదారులతో సమాచారాన్ని పంచుకునేలా మేనేజ్‌మెంట్‌ను ఆదేశించాలని కూడా కోరారు. ఈ పిటిషన్‌పై టైగర్ అండ్ ఔల్ వెంచర్స్‌తో సహా ఇతర వాటాదారుల మద్దతుతో పాటు నలుగురు పెట్టుబడిదారులు ప్రోసస్, జిఎ, సోఫినా మరియు పీక్15 సంతకంచేశారు. ఈక్రమంలో రవీంద్రన్‌కు మార్చి 13 వరకు ఉపశమనం అందించబడింది.




# జెట్ గోయల్‌ను పీడిస్తున్న కేన్సర్!

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** ప్రముఖ జెట్ ఎయిర్ వేస్ వ్యవస్థాపకుడు నరేష్ గోయల్ స్పెషల్ కోర్టును ఆశ్రయించారు. అనారోగ్య కారణాల రీత్యా మరో ఆరు నెలల పటు బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ముంబైకి చెందిన జెజె హాస్పిటల్ మెడికల్ రిపోర్ట్ ఆధారంగా తన శరీరంలో కేన్సర్ కారకమయ్యే మాలిగ్నెన్సీ అనే కణతి పెరిగిపోతుందని, వైద్యం కోసం మధ్యంతర బెయిల్ కోరినట్లు పలు నివేదికలు వెలుగులోకి వచ్చాయి. గోయల్ తరపు న్యాయవాది అబద్ పోండా కూడా మెడికల్ రిపోర్టులను కోర్టుకి అందచేశారు. గోయల్ అనారోగ్యానికి చికిత్స తీసుకునేందుకు జైలులో సరైన వసతులు లేవు. ప్రైవేట్ ఆసుపత్రిలో ట్రీట్మెంట్ పొందే హక్కు ఉందని అన్నారు. కీమోథెరపీ తర్వాత కోలుకోవడానికి వైద్య చికిత్స, పరిశుభ్రమైన వాతావరణం అవసరం కాబట్టి గోయల్‌కు ఆరు నెలల మెడికల్ బెయిల్ మంజూరు చేయాలని న్యాయవాది కోరారు. తన క్లయింట్ చికిత్స పొందిన తర్వాత పరిశుభ్రత సమస్యలు ఉంటాయని, ఫలితంగా అతను ఇతర ఖైదీలతో కలిసి జీవించలేరని పోండా కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అనంతరం పోండా విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ జెట్‌ఎయిర్‌వేస్ వ్యవస్థాపకుడు టాటా మెమోరియల్ హాస్పిటల్‌లో చికిత్స పొందవచ్చని, పోలీసు ఎస్కార్ట్ సౌకర్యాన్ని పొందవచ్చని తెలిపింది. కాగా ఈ పిటిషన్‌పై ప్రత్యేక కోర్టు వచ్చేవారం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. మోసం-అవినీతి ఆరోపణలు, వేలాది మందిని రోడ్డున పడేశారన్న అపఖ్యాతి, దేశం విడిచి వెళ్లకుండా ఆంక్షలు, కుటుంబానికిదూరమై జైలులో దుర్భర జీవితం, చచ్చిపోతా అనుమతించడంటూ కోర్టుకు విజ్ఞప్తులు..ఇదీ జెట్ ఎయిర్‌వేస్ అధిపతి నరేశ్ గోయల్ దుస్థితి. నరేష్ గోయల్‌తో పాటు ఆయన భార్యకు కేన్సర్, కుమార్తెకు అనారోగ్య సమస్యలు చుట్టుముడుతున్నాయి. ఆ ఇద్దరి బాగోగులు చూసుకుందుకు ఎవరూ లేక, జైలు జీవితం అనుభవించలేక దయచేసి జైల్లోనే చచ్చిపోయేందుకు నాకు అనుమతివ్వండి అంటూ కొద్దిరోజుల క్రితం కోర్టును ప్రాధేయపడ్డారు. ఇప్పుడు నరేష్ కూడా కేన్సర్ బారినపడడం వైద్యం నిమిత్తం బెయిల్ మంజూరుచేయడంపై ఆయన అభిమానులు విచారంవ్యక్తం చేస్తున్నారు. జజైలులో ఆయన దుర్భర జీవితం గురించి తెలుసుకున్న వారు కూడా నరేష్ గోయల్ కష్టం పగవాడికి కూడా రాకూడదని కోరుకుంటున్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ సంస్థ కెనరా బ్యాంకులో రూ.538 కోట్ల మోసానికి పాల్పడ్డారని నరేష్ గోయల్, ఆయన భార్య అనితతో పాటు ఇతర జెట్ ఎయిర్‌వేస్ మాజీ ఉద్యోగులపై కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. దీని ఆధారంగానే మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు దాఖలు చేసింది.

# చైనా స్మార్ట్‌ఫోన్ కంపెనీలకు ఢిల్లీ హైకోర్టు షాక్!

**చైనా, ఫిబ్రవరి 24:** భారత్‌లో చైనా స్మార్ట్‌ఫోన్ తయారీ సంస్థలకు భారీ షాక్ తగిలింది. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ సంస్థ ఇంటర్‌డిజిటల్‌కు పెండింగ్‌లో ఉన్న మొత్తం రాయల్టీలను మూడు నెలల్లో చెల్లించాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. లేని పక్షంలో సదరు చైనా సంస్థల ఫోన్ అమ్మకుండా కోర్టును ఆశ్రయించొచ్చని తెలిపింది. ఫిబ్రవరి 21న జారీచేసిన ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వుల్లో ఒప్పో ఇంటర్‌డిజిటల్‌కు సంబంధిత మొత్తాన్ని చెల్లించాలి. లేదంటే కోర్టు ఆదేశాల్ని భేఖతరు చేసినందుకు భారత్‌లో ఒప్పోతో పాటు ఇతర చైనా ఫోన్‌లు అమ్మకాలు జరగకుండా ఇంటర్ డిజిటల్ కోర్టులో ఇంజక్షన్ ఆర్డర్ కోసం నమోదు చేసుకునేందుకు అర్హత ఉందని సూచించింది. స్మార్ట్‌ఫోన్ కంపెనీలు ఇంటర్ డిజిటల్ సంస్థకు ఎంత మొత్తంలో చెల్లించాల్సి ఉందనే అంశంపై స్పష్టత లేదు. అయితే ఆ మొత్తాన్ని, అందుకు అయ్యే వడ్డీని బ్యాంకు అకౌంట్‌లలో జమ చేయాలని, ఈ కేసు విచారణను 2024 చివరి నాటికి పూర్తి చేయాలని కూడా స్పష్టం చేసింది. తమ హ్యాండ్‌సెట్‌లలో సెల్యులార్ టెక్నాలజీ, విడియో కోడింగ్ టెక్నాలజీ వినియోగంపై ఒప్పో, రియల్ మీ, వన్ ప్లస్ బ్రాండ్‌లకు వ్యతిరేకంగా ఇంటర్ డిజిటల్ కోర్టును ఆశ్రయించింది. కోర్టు తీర్పు ప్రకారం, ఇంటర్‌డిజిటల్ తన సాంకేతికతను ఉపయోగించడం కోసం న్యాయమైన, సహేతుకమైన, వివక్షత లేని నిబంధనలపై లైసెన్స్ ఒప్పందం కోసం ఒప్పో గ్రూప్‌తో కొన్ని సంవత్సరాలుగా చర్చలు జరుపుతోంది. చర్చలు విఫలం కావడంతో డిసెంబర్ 2021లో యూకే, జర్మనీ, భారత్‌తో పాటు ఇతర దేశాల్లో స్మార్ట్‌ఫోన్ కంపెనీలకు వ్యతిరేకంగా వాజ్యందాఖలు చేసింది. ఈ కేసుకు సంబంధించి ఢిల్లీ హైకోర్టు తాజాగా తన తీర్పును వెలువరించింది. జులై 2023లో ఢిల్లీ హైకోర్టు ద్విసభ్య బెంచ్ మొబైల్ ఫోన్ తయారీదారు ఒప్పో తన ఫోన్‌లలో నోకియా సాంకేతికతను అవసరమై అనుమతిలేకుండా ఉపయోగించినందుకు, నాలుగు వారాల్లోగా దాని భారతదేశ విక్రయాలలో 23శాతం డిపాజిట్ చేయాలని ఆదేశించింది. ఢిల్లీ హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టు సైతం సమర్థించింది.




# వాణిజ్యం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 24:** ఆన్‌లైన్‌లో వస్తువుల కొనుగోళ్లకు సంబంధించిన వార్తలు ఈ మధ్య తరుచూ వైరల్‌గా మారుతున్నాయి. ఓ వస్తువు బుక్ చేస్తే మరో వస్తువు డెలివరీ కావడం, లేదా వాడిన వస్తువో నకిలీదో తెచ్చి ఇవ్వడం వంటి ఘటనలు సోషల్‌మీడియా వేదికగా బయటకొస్తూనే ఉన్నాయి. తాజాగా అలాంటి అనుభవమే ఓ వినియోగదారుడికి ఎదురైంది. ఈ విషయానినన అతడు ఎక్స్ వేదికగా పంచుకున్నాడు. సోషల్‌మీడియాలో పాపులర్ అయిన గబ్బర్ సింగ్ అనే వ్యక్తి తాజాగా అమెజాన్ నుంచి ఐఫోన్ 15ను ఆర్డర్ చేశాడు. డెలివరీ అందాక అది నకిలీ ఫోన్ అని గుర్తించి ఆశ్చర్యపోయాడు. ఈ విషయాన్ని తన ఫాలోవర్లతో పంచుకున్నాడు.

# ఫేక్ ఐఫోన్ డెలివరీపై కస్టమర్ ఆగ్రహం..




'అమెజాన్ నాకు నకిలీఐఫోన్ 15ను డెలివరీచేసింది. ఇందులో కేబుల్ కూడా లేదు. మీరు కూడా ఎప్పుడైనా ఎలాంటి సమస్య ఎదుర్కొన్నారా?' అని ఎక్స్‌లో పోస్ట్ చేసి, అమెజాన్‌కు ట్యాగ్ చేశాడు. గబ్బర్ చేసిన పోస్ట్ అతితక్కువ సమయం లోనే సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. అమెజాన్ విషయంలో తమకు ఎదురైన అనుభవాలను నెటిజన్లు కామెంట్ రూపంలో పంచుకున్నారు. 'ల్యాప్‌టాప్ బుక్‌చేస్తే వాక్యూమ్ క్లీనర్ వచ్చింది' అని ఒకరు 'నోకియా42 5జి మొబైల్ ఆర్డర్‌చేస్తే ఛార్జర్ లేకుండా డెలివరీ చేశారని ఇంకొకరు పేర్కొన్నారు. అమెజాన్ సర్వీసులు బాగాలేవు అంటూ మరో నెటిజన్ కామెంట్ చేశాడు. దీనిపై అమెజాన్ స్పందించింది. 'ఇలా జరిగినందుకు మమ్మల్ని క్షమించండి. ఆర్డర్ వివరాలు తెలియచేస్తే 6-12గంటల్లో మీకు సాయం చేస్తాం' అంటూ సమాధానం ఇచ్చింది. ఐఫోన్ కోసం వెచ్చించిన మొత్తాన్ని పూర్తిగా రిఫండ్ చేయాలని గబ్బర్ అమెజాన్‌ను కోరాడు. దీంతో తన వద్ద ఐఫోన్ తీసుకుని, రిఫండ్‌ను ప్రాసెస్ చేసినట్లు ఆ వ్యక్తి మరో పోస్ట్‌లో పేర్కొన్నాడు.

# దిగిరానున్న పెట్రోడీజిల్ ధరలు

**ముంబై, ఫిబ్రవరి 24:** దేశంలో పెట్రోడీజిల్ ధరల తగ్గింపు గురించి ఊహాగానాలు ఎప్పటికప్పుడు వస్తూనే ఉన్నాయి. దేశంలో 2022 మే 22 నుంచి స్థిరంగా ఉన్న పెట్రోల్, డీజిల్ ధరలు రానున్న రోజుల్లో తగ్గే అవకాశం ఉంది. నాలుగో త్రైమాసికంలో చమురు మార్కెటింగ్ కంపెనీలు లాభాల్లోకి వస్తే దేశంలో ఇంధన ధరలు తగ్గే అవకాశం ఉందని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హార్దీప్ సింగ్ పూరి సూచన ప్రాయంగా తెలిపారు. యుఎన్ గ్లోబల్ కాంపాక్ట్ నెట్‌వర్క్ ఇండియా (యుఎన్‌జిసిఎన్ఐ) 18వ జాతీయ సమావేశాల సందర్భంగా కేంద్ర మంత్రి హార్దీప్ సింగ్ పూరి మాట్లాడుతూ, చమురు మార్కెటింగ్ కంపెనీలు గత నష్టాల నుంచి కోలుకున్నాయని, రాబోయే త్రైమాసికంలో లాభాలను చూడవచ్చని పేర్కొన్నారు. 'మీరు వారిని అడిగితే, వారు తమ లాభం తగ్గిందని చెబుతారు. కానీ వారు కోలుకున్నారు. నాలుగో త్రైమాసికం బాగుంటే ధరలను తగ్గించవచ్చని ఆశిస్తున్నాను' అని పూరి అన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వంటి చమురు మార్కెటింగ్ కంపెనీలు గత మూడు త్రైమాసికాల్లో నిలకడగా లాభాలను నమోదు చేశాయి. 2024 ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలోనే ఈ కంపెనీలు ఏకంగా 11,773.83 కోట్ల రూపాయల లాభాన్ని నమోదు చేశాయి. గత మూడు త్రైమాసికాల్లో వారి ఉమ్మడి లాభాలు 69వేల కోట్ల రూపాయలను అధిగమించాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.